కృష్ణకర్ణామృతము



శ్రీల బిల్వమంగళ ఠాకూర(లీలాశుక)విరచితము

కృష్ణకర్ణామృతము
శ్రీల బిల్వమంగళ ఠాకూర(లీలాశుక) విరచితము

శ్రీ గురు గౌరాంగౌ విజయేతామ్

శ్రీకృష్ణకర్ణామృతము

శ్రీల బిల్వమంగళ ఠాకూర(లీలాశుక)విరచితము

శ్రీ కృష్ణదాస కవిరాజ గోస్వామి వారి 'సారంగ-రంగదా'

వ్యాఖ్యానము



అంకితము

ప్రపంచమంతటా భగవత్ప్రేమ భక్తి మాధుర్యమును ఆస్వాదించుటకు భక్తియుక్త సేవామార్గమును అవలంబించునట్లుగా ప్రేరణ కలిగించిన పరమపూజ్యశ్రీ శ్రీమత్ ఏ.సి.భక్తివేదాంత స్వామి ప్రభుపాదుల వారికి ఈ గ్రంథము 'అంకితము'.

ముందుమాట

'శ్రీకృష్ణకర్ణామృతము' శ్రీకృష్ణుని పట్ల శుద్ధప్రేమ జ్ఞానమును ప్రసాదించును. దీనిని నిత్యము పఠించువారికి శ్రీకృష్ణుని సౌందర్య, మాధుర్యాది లీలల యొక్క సీమాపరిధిలు అవగాహన కాగలవు.

కొందరు శ్రీ బిల్వమంగళుడు(లీలాశుకుడు) 12వ,శతాబ్ధముకు చెందినట్లుగా చెబుతుందురు. అతడు శ్రీకృష్ణుని మాధుర్యము, లీలలు, సౌందర్యాది వైభవాలను ఆస్వాదిస్తూ, వాటిని వర్ణించుటలో లీనమైపోయిరి. అట్టి 'భావసమాధి' స్థితిలో 'శ్రీకృష్ణకర్ణామృతము' వంటి దివ్యకావ్యము ప్రకటమయ్యెను. ఈ కావ్య గ్రంథము లోని ప్రతి శ్లోకము లీలాశుకుని ప్రేమభక్తితో నిండి ఉండెను. అంతరార్థము మరియు బాహ్యార్థము శ్లోకాలలో సూచింపబడెను.

ప్రస్తుత ఈ గ్రంథము శ్రీ లీలాశుక విరచితమైన 'శ్రీకృష్ణకర్ణామృతము'లోని ప్రథమాశ్వాసము. దీనికి 'సారంగ-రంగదా' అను శ్రీ కృష్ణదాస కవిరాజ గోస్వామి వ్యాఖ్యానము ప్రఖ్యాతమైనది. ఇదే ప్రస్తుతము మనకు అందుబాటులో లభిస్తుండెను. ఈ గ్రంథము 'రస' వితరణకు, భావప్రకాశముకు, 'రాగానుగ' మార్గములోని మధురభావ విశిష్టమైన శ్రీరాధాకృష్ణుల ఆరాధనామార్గ విధాన ప్రదర్శనకు మరియు లీలాకథాస్వాదనకు సర్వశ్రేష్టమైనది. దక్షిణ భారతదేశములోని ఒక మందిరములో కొందరు భక్తులు ఈ గ్రంథమును పఠిస్తుండగా వినిన శ్రీ చైతన్య మహాప్రభువు ఆనందభరితులై, దానిని సేకరించి పూరీ జగన్నాథ క్షేత్రముకు తీసుకువెళ్ళి అక్కడి భక్తులకు వితరణ చేసిరి.

శ్రీ లీలాశుకుని భావనల చేత మరియు శ్రీల కృష్ణదాస కవిరాజ గోస్వామి వ్యాఖ్యానము చేత దీనిని పఠించిన భక్తులు శ్రీకృష్ణభగవానుని పాదపద్మాలను ఆశ్రయించ గలుగుదురు.

ప్రచురణకర్తలు.

శ్రీకృష్ణకర్ణామృతము

(1)

చిన్తామణిర్జయతి సోమగిరిర్గురుర్మే
శిక్షాగురుశ్చ భగవాన్ శిఖిపిచ్ఛమౌలిః
యత్పాదకల్పతరుపల్లవశేఖరేషు
లీలాస్వయంవరరసం లభతే జయశ్రీః

సర్వాభీష్టాలను సంకల్పానుసారము నెరవేర్చువాడు, గురురూపు అయిన చింతామణి జయమును పొందుగాక! చింతామణి దయను పొందిన నాకు జ్ఞానవైరాగ్యాలను బోధించిన సోమగిరి అను గురువు జయమును పొందుగాక! శిఖిపింఛ మౌళియైన శ్రీకృష్ణభగవానుడు నాకు శిక్షాగురువు, ఆతడు జయమును పొందుగాక! ఆ శ్రీకృష్ణుని పాదములనెడి కల్పవృక్షపు చిగురుటాకుల వంటి వ్రేళ్ళనఖములలో జయశ్రీ రూపిణియైన శ్రీరాధ విలాసముగా స్వయంవర *'రస'*ను అనగా *'సేవారస'*ను లేక *'స్వచ్ఛంద రస'*ను పొందుగాక!

మంగళాచరణము

మదనమోహనుడు, అచ్యుతుడు, ప్రణయోత్సాహము కొరకు ఆరాట పడునట్టి వాడు మరియు శ్రీరాధతో కూడి 'రస'ను ఆనందించువానికి నా ప్రణామములు. భక్తితో అట్టి భగవానుని ధ్యానించు వారి జ్ఞానము మరియు అట్టి భక్తి నుండి ఉత్పన్నమయ్యే వారి పలుకుల అర్థాలను గ్రహించుట మునులకు కూడ సులభ సాధ్యము కాదు.

శ్రీ చైతన్య మహాప్రభువును నేను ఆశ్రయించెదను, ఆతని కృపామృతము నదిరూపములో విశ్వమంతటా మిక్కిలి మారుమూల ప్రాంతాలను కూడ ముంచెత్తుతూ, నిరంతరము కాంతిని ప్రసరిస్తుండెను.

శ్రీకృష్ణుని మాధుర్యమును, లీలలను, సౌందర్య వైభవములను ఆస్వాదిస్తూ, బిల్వమంగళుని భావనలతో ఉత్పన్నమయ్యే ఆతని పలుకు లెవరికినీ సులభముగా అవగాహన కాలేవు.

మందమతియైనను, శ్రీల రూప గోస్వామి యొక్క పాదపద్మాల మధువుతో ఉన్మత్తుడైన వ్యక్తి తన అనుభూతి ననుసరించి 'శ్రీకృష్ణకర్ణామృతము' అను ఈ

గ్రంథముపై 'కృష్ణదాసు'డు వ్యాఖ్యానించెను.

బాహ్యార్థము స్పష్టముగా ఉన్నందున, నా దృఢనిశ్చయమును స్వేచ్ఛగా ప్రదర్శిస్తూ, ఈ వ్యాఖ్యానపు నిగూఢార్థమును నేను బలమైన అభిప్రాయముతో వివరించెదను.

గోవు గోకులము కొరకు ఆరాటపడుతున్నను, ఎడారిలో విహరించి అలసినట్లుగా ఉన్నట్టి నా నోటిని 'శ్రీకృష్ణకర్ణామృతము' అను కొలను ద్వారా ప్రేమిభక్తులు సంతృప్తిపరచుదురు గాక!

శుద్ధభక్తుల మనోభావాలతో అలంకరింపబడిన వ్యక్తులు గానము చేయు గీతాల *'రస'* పట్ల లోభమును కలిగి ఉండు హంసల వంటి భక్తుల చేత " 'సారంగ-రంగదా' అనగా హంసలకు ఆనందమును చేకూర్చువాడు"గా పిలువబడు ఈ వ్యాఖ్యానము పవిత్రమగు గాక!

వ్యాఖ్యానము

కవులలో రారాజుగా పిలువబడు బిల్వమంగళుడు అనే బ్రాహ్మణుడు దక్షిణ దేశములోని *'కృష్ణ-వేణి'* నది పశ్చిమ ఒడ్డున నివసించేవాడు. అతడు దర్భాసనములో సమయమును వెచ్చిస్తూ, సంగీత శిఖామణి, గాయిక శ్రేష్ఠురాలైన చింతామణి అను వేశ్య పట్ల ఆకర్షితుడయ్యెను. ఆమె నదికి తూర్పు ఒడ్డున నివసిస్తుండెను. వర్షపు అంధకారములోని మబ్బుల మెరుపులతో ఉత్తేజితమయ్యెను, దానితో అతడు గృహమును వీడి, అంధుడిలా, మార్గమధ్యములోని అడ్డంకులను లెక్కజేయకుండ నీటిపై తేలియాడుతున్న శవమును పట్టుకొని నదిని దాటి, ఆమె గృహవాకిలిని చేరుకొనెను. అక్కడి గోడరంధ్రములో సగము ప్రవేశించిన నల్లటి పాము పదేపదే బుసలు కొడుతున్నను వినకుండ, అతడు దాని తోకను పట్టుకొని గోడను అధిరోహిస్తూ నీటికాలువలో పడి స్పృహ కోల్పోయెను.

ఆమె మరియు ఆమె స్నేహితులు మెరుస్తున్న మెరుపుల నడుమ అతడిని చూచిరి. "ఏమి దురదృష్టము" అంటూ అతడిని లోనికి తీసుకువెళ్ళి, వివిధ రకాల పరిచర్యలతో స్వాంతన చేకూర్చిరి. అతడు ఎలా తన గృహమును చేరుకొనెనో వినిన ఆమె శరీరము కంపించగా, వికారముతో ఇట్లు పలికెను, "ధర్మ గ్రంథాలన్నింటిని ఎరిగినప్పటికినీ, నీ వంటి మూర్ఖుడు తప్ప ఎవరు క్రుళ్ళిన మద్యము కొరకు తమకుతాము హాని చేసుకొందురు. నేను శపింపబడుదును గాక! పాపాత్ముడా! నేను కపట ప్రేమను నటిస్తూ, పురుషులను మోసగిస్తూ, వారి

మనస్సులను మరియు సంపదలను అపహరిస్తుందును. ఏమైనను, నీవు కనుక శ్రీకృష్ణుని పట్ల ఆకర్షణను పెంపొందించుకొని ఉండినచో, ఈ విధముగా జరిగేది కాదు. రేపు, నేను నా సర్వస్వమును త్యజించి శ్రీకృష్ణుడిని ఆరాధించెదను." ఈ విధమైన నిశ్చయముతో, ఆమె ఆ రాత్రి శ్రీకృష్ణుడు శ్రీరాధతో కుంజములలో సలిపిన రాసక్రీడలకు సంబంధించిన గీతాలను గానము చేస్తూ అతడిని సేవించెను.

ఆమె పలుకులను వినిన అతడు తననుతాను నిందించుకొంటూ, "నేను కూడ రేపు నా సమస్తమును విడిచి భగవంతుని ఆరాధించెదను" అని యోచించెను. అతడు ఆ రాత్రి నిద్రించలేకపోయెను. చింతామణి గీతాలను వినిన అతనిలో భగవంతుని పట్ల నిద్రాణమై ఉన్నట్టి పూర్వపు 'ప్రేమ' అంకురించెను. దానితో కోట్లాది జన్మల కంటెను, శ్రీరాధకు ప్రియమైన శ్రీకృష్ణుని ధ్యానిస్తూ, ప్రాతఃకాలమున చింతామణికి నమస్కరించి, రహదారుల వెంట ప్రయాణిస్తూ, 'సోమగిరి'గా పిలువబడు గురువు నుండి మంత్రరాజమైన గోపాల మంత్రమును పొందెను. ఆ మంత్రమును పొందిన పిమ్మట శ్రీకృష్ణుని పట్ల అతని ఆకర్షణ జాగృతమయ్యెను. అతడు వృందావనముకు వెళ్ళదలచినంతనే, వియోగముతో కన్నీటి పర్యంతమై రోమాంచితుడయ్యెను. అయినను, అతడు తన గురువును సేవింపదలచి కొన్ని రోజులపాటు అక్కడే ఉండిపోయెను. అక్కడ అతడు శ్రీకృష్ణుని లీలలను వివరిస్తూ ఒక గ్రంథమును రచించెను. దానితో అతని గురువు 'లీలాశుక' అనగా 'లీలలను గానము చేసే చిలుక' అనే బిరుదమును అతనికి ఇచ్చెను. తరువాత అక్కడ అతడు బంధువులతో వేధింపబడుటతో సన్యాసమును స్వీకరించి, తన గురువు అనుమతితో వృందావనముకు గొప్ప ఉత్సాహముతో బయల్దేరెను.

రహదారి వెంట ప్రయాణిస్తుండగా, అంతరంగమున భగవంతుని హఠాత్తు దర్శనముతో, అతడు ఉవ్వెత్తున ఎగిసిపడు ప్రేమ ప్రవాహముల నుండి ఉద్భవించిన వియోగ తరంగాలలో చిక్కుకొని, అకించనునిగా భావిస్తూ, మొదట అతడు లీలలతో కూడిన భగవంతుని దర్శనము కొరకు ప్రార్థించెను.

మధుర ప్రాంతమును చేరుకొనినంతనే, అతడు అనురాగ సాగరములో ప్రకటమైన లోభము అను సుడిగుండములో చిక్కుకొనెను. హృదయమున హఠాత్తుగా భగవంతుని లీలలు ప్రకటమైనంతనే, ఉద్వేగముతో భగవంతుని సాక్షాత్తు దర్శనము కొరకు ప్రార్థించెను. అంతరంగములో భగవంతుడు సాక్షాత్కరించుటతో, అతడు వృందావనమును చేరుకొని భగవంతుని సాక్షాత్తు దర్శనమును పొందదలిచెను. అతడు వృందావనమును చేరుకొని శ్రీకృష్ణుడిని సాక్షాత్తుగా దర్శించుటయే కాకుండ

మనోవాక్కులకు అతీతమైన భగవంతుడిని వర్ణించెను. ఆ సమయములో అతని సహచర భక్తులు అతడు పలికిన దానిని అభిలేఖనము చేసి భద్రపరిచిరి. అతడు కొంతకాలము వృందావనములో నివసించిన పిమ్మట శ్రీకృష్ణుని నిత్యలీలల్లోకి ప్రవేశించెను. సాధారణముగా ఈ చారిత్రాత్మక కథనమే ప్రజాబాహుళ్యములో ప్రచారములో ఉండెను. ఇదే కథనము గురుపరంపర ద్వారా కూడ లభిస్తుండెను.

ప్రేమోన్మాదముతో తన నివాసము నుండి వృందావనముకు బయల్దేరిన బిల్వమంగళుడు మంగళాచరణ రూపములో ఆరంభ శ్లోకమును అందించెను. అతడు తన గురువుకు మరియు గురురూపమైన భగవంతునికి మంగళాచరణము చేసెను. ఈ మంగళాచరణము ఇతర రచయితల మంగళాచరణములకు వలె తమ వాంఛిత లక్ష్యమార్గములో ఆటంకాలను తొలగించుటకు ఉద్దేశింపబడినది కాదు, ఎందుకనగా అతడు దీనిని ప్రేమోన్మాదముతో పలికి ఉండెను, అంతేకాకుండ ఇది తన రచన ఉద్దేశ్యమును కూడ సూచింపకుండెను. దక్షిణదేశములో సాధారణముగా ప్రాఖ్యాతమైన సంస్కృత భాషలో అతడు ఈ రచనను సంభాషించెను. అతడు కవులలోకి రారాజు, కనుక అతడు దీనిని పద్యరూపములో అందించెను. ఏమైనను శుద్ధవైష్ణవులు నిద్రించునపుడు, భుజించునపుడు, నడుచునపుడు గురువు మరియు భగవంతుని స్మరించుట వారి స్వభావము. కనుకనే అతడు తన గురువు మరియు భగవంతునికి మంగళాచరణము చేస్తూ రచనను ఆరంభించెను.

శ్రేష్టమైనట్టి నాగురువు సోమగిరికి జయము *(జయతి)*! అతడెవరు? శ్రేష్టమైనందున అతడు 'చింతామణి'గా వర్ణింపబడెను. ఎందుకనగా ఎవరైనను అతడిని ఆశ్రయించి తన కోరికల నన్నింటిని నెరవేర్చుకోవచ్చును. లేక *'జయతి'* అనగా "అతనికి నా ప్రణామములు". *'కావ్యప్రకాశము'* కూడ ఇట్లు చెబుతుండెను, *"జయత్యర్థేన నమస్కార ఆక్షిప్యతే"*: *'జయతి'* అను పదము మర్యాదను సూచించును. కనుక *'సోమగిరిర్ జయతి'* – సోమగిరికి నా ప్రణామములు.

ఆరాధ్యవస్తు భగవానునకు నా ప్రణామములు. భగవానుడెవరు? శిరో భూషణముగా మదశిఖిపింఛమును ధరించినవాడు *(శిఖిపిచ్ఛమౌలిః)* ఇది వృందావన విహారీ శ్రీకృష్ణుడిని మాత్రమే సూచించును. వర్తమానకాలము ననుసరించి *'జయతి'* అనేది శ్రీకృష్ణుని నిత్యలీలలను సూచించును. ఈ క్రింది శ్లోకాల ద్వారా ఆతడు 'శిక్షా–గురువు' గా చూపబడును :

నైవోపయన్త్యపచితిం కవయస్తవేశ
బ్రహ్మాయుషాపి కృతమృద్ధముదః స్మరన్తః

యోఽన్తర్బహిస్తనుభృతామశుభం విధున్వన్న
ఆచార్యచైత్త్యవపుషా స్వగతిం వ్యనక్తి

"హే ప్రభు! కవులు, ఆధ్యాత్మిక జ్ఞానవేత్తలు బ్రహ్మదేవునికి వలె దీర్ఘాయువులైనప్పటికినీ, నీ పట్ల తమ కృతజ్ఞతను పూర్తిగా ప్రకటింపలేరు. ఎందుకనగా దేహధారియైన జీవునకు నిన్ను చేరుకొను మార్గమును చూపి వారిని ఉద్ధరించుట కొరకై నీవు బాహ్యమున గురువుగను, అంతరంగమున పరమాత్మునిగను రెండు రూపాలలో ప్రకటింపబడుదువు."(శ్రీమద్భాగవతము 11.29.6)

తేషాం సతతయుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్
దదామి బుద్ధియోగం తం యేన మాముపయాన్తి తే

"ప్రేమతో నా సేవయందు నిరంతరాసక్తులై ఉండువారికి, నన్ను చేరుకోగల బుద్ధి యోగమును నేనొసగెదను."(భ.గీ. 10.10)

ఆచార్యం మాం విజానీయాన్నావమన్యేత కర్హిచిత్
న మర్త్యబుద్ధ్యాసూయేత సర్వదేవమయో గురుః

"ఆచార్యుడిని స్వయంగా నన్ను గానే ఎరుగవలెను; ఏ విధముగను, ఎన్నడును ఆతడిని అవమానింపరాదు. సామాన్య వ్యక్తిగా భావిస్తూ ఆతని పట్ల అసూయను ప్రదర్శింపరాదు. ఎందుకనగా ఆచార్యుడు సర్వదేవతలకు ప్రతినిధియై ఉండును."
(శ్రీమద్భాగవతము 11.17.27)

కర్ణాకర్ణి సఖీజనేన విజనే దూతీస్తుతిప్రక్రియా
పత్యుర్వంచనచాతురీ గుణానికా కుంజప్రయాణే నిశి
వాధిర్యం గురువాచి వేణువిరుతావుత్కర్ణతేతి వ్రతాన్
కైశోరేణ తవాద్య కృష్ణ గురుణా గౌరీగణః పాఠ్యతే

"హే కృష్ణా! ఈరోజు నీ కైశోరము గురువు రూపమున సువర్ణవర్ణ గోపికలు ఒకరి నొకరు కర్ణములలో గుజగుజలాడు కళను, ఏకాంతములో దూతలను సుత్తించు పద్యాల కూర్పు ప్రక్రియను, భర్తలను వంచించు చాతుర్యమును, నిశి రాత్రుళ్ళలో కుంజవనాలకు ప్రయాణించు అభ్యాసమును, పెద్దల ఆదేశాలను నిరాదరించుటను, వేణునాదమును వినుటలో నిమగ్నమగుటను బోధించితివి."
(భక్తిరసామృత సింధువు 2.1.333)

ఆ విధముగా తన మాధుర్యమును వివిధ కోణముల నుండి అనుభూతి

చెందునట్లుగా చేసే శ్రీకృష్ణుడు కూడ నాకు గురువు. శ్రీకృష్ణుడెవరు? ఆతడే నా 'శిక్షా–గురువు'. అది కూడ ఈ శ్లోకాలలో ఇట్లు వివరింపబడెను :

ప్రేమదం చ మే కామదం చ మే
వేదనం చ మే వైభవం చ మే
జీవనం చ మే జీవితం చ మే
దైవతం చ మే దేవ నాపరమ్

"కృష్ణా! నీవే నా సర్వస్వము. నీవే నా ప్రేమను ప్రసాదించువాడవు, నీవే నా కోరికలను నెరవేర్చువాడవు. నీవే నాకు జ్ఞానమును బోధించువాడవు, నీవే నా ఐశ్వర్యము. నీవే నా ప్రాణము, నీవే నా జీవితము, నీవే నా దేవతవు. నీవు తప్ప ఇంకెవరును నాకు లేరు."(శ్రీకృష్ణకర్ణామృతము 104)

శ్రీకృష్ణుని హఠాత్తు దర్శనము చేత బిల్వమంగళుడు వివిధ కోణముల నుండి మాధుర్యానుభూతిని సాధించెను. అవి ఈ క్రింది శ్లోకాలలో వివరింపబడెను:

తాసామావిరభూచ్ఛౌరిః స్మయమానముఖామ్బుజః
పీతామ్బరధరః స్రగ్వీ సాక్షాన్మన్మథమన్మథః

"అపుడు, మందస్మితవదనుడైన శ్రీకృష్ణుడు గోపికల ఎదుట సాక్షాత్తు దర్శనమును కలిగించెను. పూమాలతో పీతవసనుడై స్వయం మన్మథునిగా సాక్షాత్కరించెను."
(శ్రీమద్భాగవతము 10.32.2)

యన్మర్త్యలీలౌపయికం స్వయోగ–
మాయాబలం దర్శయతా గృహీతమ్
విస్మాపనం స్వస్య చ సౌభగర్ద్ధేః
పరం పదం భూషణభూషణాంగమ్

"మర్త్యలోకమున భగవానుడు తన అంతరంగిక శక్తి*(యోగమాయ)* ద్వారా అవతరించును. ఆతడు తన లీలలకు అనువైన నిత్యరూపములోనే అరుదెంచును. వైకుంఠనాథుని రూపమున స్వయం భగవానునితో సహా అందరికినీ(చివరికి తమ సంపదను చూచి గర్వించువారికి సైతము) ఆ లీలలు పరమాద్భుతములై ఉండును. ఆ విధముగా ఆతని (శ్రీకృష్ణుని) దివ్యదేహము ఆభరణములకే ఆభరణమై ఉండెను."
(శ్రీమద్భాగవతము 3.2.12)

గోప్యస్తపః కిమచరన్ యదముష్య రూపం
లావణ్యసారమసమోర్ధ్వమనన్యసిద్ధమ్

దృగ్భిః పిబన్త్యనుసవాభినవం దురాపమ్
ఏకాన్తధామ యశసః శ్రియ ఐశ్వరస్య

"గోపికలు ఎట్టి తపస్సు నొనరించి ఉండిరో కదా! లావణ్యసారము, సమానాధిక రహితమునైన శ్రీకృష్ణరూపమను అమృతమును వారు తమ నేత్రాలతో నిత్యము పానము చేస్తుందురు. ఆ లావణ్యము సౌందర్యముకు, యశస్సుకు, ఐశ్వర్యముకు ఏకాంత ధామము. అది అనన్య సిద్ధము, నిత్యనూతనము, పరమ దుర్లభమై ఉండెను." (శ్రీమద్భాగవతము 10.44.14)

భగవానుడు శిరస్సున శిఖిపింఛమును ధరించునని బిల్వమంగళుడు వర్ణించెను. పిమ్మట అతడు శ్రీకృష్ణుని అవయవాలను పోల్చుటకు మనస్సులో తగిన వస్తువుల కొరకై పరిగణింపసాగెను. కాని ఏది కూడ ఆతనికి సరిపోలదని గ్రహించి, కేవలము శ్రీకృష్ణుని చరణ నఖకాంతితోనే సమస్త విషయాలు జయింప బడెనని అనుభూతి చెందెను. శ్రీరాధ హృదయము శ్రీకృష్ణుని మాధుర్యముతో మోహింపబడునను దృష్టితో అతడు ద్విపద పదాలతో శ్లోకమును ముగించెను.

శ్రీకృష్ణుని పద్మముల వంటి ఎర్రటి పాదాలు కల్పవృక్షపు చిగురుటాకుల వంటివి. ఎందుకనగా అవి సమస్త కోరికలను నెరవేర్చగలవు. జయదేవత విలాసముగ 'రస'ను ఆనందించును, కేవలము ఆతని చరణ నఖకాంతితో, అది తన లీలల నుండి ఉత్పన్నమయ్యే తన సొంత వస్తువును ఎంచుకొనును.(భగవంతుని చరణ నఖకాంతి ఇతర వస్తువులన్నింటి అందమును జయించును.) తరువాత ఇట్లు చెప్పబడెను, '*కమల–విపిన–వీథీ–గర్వ–సర్వం కషాభ్యామ్*' : "ఆతని చరణ నఖ కాంతి అనేది వరుస కమలతోటల గర్వమును మదించివేయును." (శ్లో. 12) ఆతని చరణ నఖకాంతిని కీర్తించు అనేక శ్లోకాలు ఇట్లు కలవు :

వదనేన్దువినిర్జితః శశీ
దశధా దేవ పదం ప్రపద్యతే
అధికాం శ్రియమశ్నుతేతరాం
తవ కారుణ్యవిజృమ్భితం కియత్

"హే ప్రభు! శ్రీకృష్ణా! నీ చంద్రవదనముచే పరాజితుడైన ఈ చంద్రుడు పది రకాలుగా నీ చరణాలపై పడి అధిక శోభను పొందుతుండెను. ఆహా! నీ కరుణా విలాసము ఎట్టిది?"(శ్రీకృష్ణకర్ణామృతము, 96)

'*జయశ్రీ*'కి మరోఅర్థము, "సౌందర్యము, మాధుర్యలీలలు, జలక్రీడలు,

హాస్యము మరియు జాదములో శ్రేష్టత్వము*(జయ)*, ఐశ్వర్యము*(శ్రీ)*తో కూడి ఉండుట. లేక *'జయ'* అనగా "ఇతర వ్రజకిశోరినుల సమూహాలతోపాటు అరుంధతి, పార్వతీలను కూడ ఆమె తన సౌందర్యము, పాతివ్రత్యము, సౌభాగ్యము మరియు చతురతతో జయించును". *'శ్రీ'* అనేది లక్ష్మీదేవిని సూచించునప్పటికినీ అది శ్రీరాధను కూడ సూచించును. ఎందుకనగా లక్ష్మీదేవి ఆమె అంశ. శ్రీకృష్ణుడు నారాయణునికి మూలము :

నారాయణస్త్వం న హి సర్వదేహినామ్
ఆత్మాస్యధీశాఖిలలోకసాక్షీ
నారాయణోఽఙ్గం నరభూజలాయనాత్
తచ్చాపి సత్యం న తవైవ మాయా

"ఓ పరమాధీశా! దేహధారులందరికినీ ఆత్మవు, సృష్టింపబడిన సమస్త లోకాలకు నిత్య సాక్షివగుట చేత నీవు ఆదినారాయణుడవు కావా? నిజమునకు నారాయణుడు నీ అంశము. విశ్వజలాలకు మూలమగుట చేతనే ఆతడు నారాయణునిగా పిలువ బడెను. ఆతడు సత్యమే గాని నీ మాయచే ఉత్పన్నమైనవాడు కాడు."

(శ్రీమద్భాగవతము 10.14.14)

యస్యైకనిశ్వసితకాలమథావలంబ్య
జీవంతి లోమవిలజా జగదండనాథాః
విష్ణుర్మహాన్ స ఇహ యస్య కలావిశేషో
గోవిందమాదిపురుషం తమహం భజామి

"ఆ మహావిష్ణు యొక్క రోమరంధ్రముల నుండి ప్రకటితులైన బ్రహ్మ మరియు బ్రహ్మాండములకు అధిపతులైన ఇతర ప్రభువులు ఆ మహావిష్ణువు యొక్క ఒక నిశ్వాసకాలము మాత్రమే జీవించుదురు. కాని ఆ మహావిష్ణువు కూడ ఆ గోవిందుని కళావిశేషమే. ఆదిపురుషుడైన అట్టి గోవిందుని నేను భజిస్తుంటిని."

(బ్రహ్మసంహిత 5.48)

అదేవిధముగా, ఆతని ప్రియమైన శ్రీరాధ లక్ష్మీదేవికి మూలము. ఈ విధముగా *'జయ-శ్రీ'* అనేది శ్రీరాధను సూచించును. ఆమె విలాసముతో స్వయంగా తన *'రస'* వస్తువును*(స్వయంవరం)* ఎంచుకొనెను. లజ్జాస్వభావము చేత శ్రీరాధ మొదట తన శ్రీముఖమును క్రిందకు వాల్చి గాఢానురాగముతో ఉండిపోయెను.

కాని, ఆమె ఆతని పదనఖకాంతిని దర్శించి, ఆతని రూపసౌందర్య సాగరములో మునిగిన నేత్రాలతో సమ్మోహితురాలయ్యెను. ఆ గాఢానురాగము*(లీలా)*, *'భావ'* కారణమున అంకురించిన విశేష గుణముల చేత ఆమె ధర్మమర్యాదలకు సంబంధించిన లజ్జాదిగుణాలను త్యజించి, విలాసముగా *'స్వయంవర రస'* ను పొందెను. వర్తమానకాలము ననుసరించి *'లభతే'* అను పదము ఆతని మాధుర్యము అనేది ఆమె స్వానురాగము చేత నవనవానుభూతులను పొందుతుండెనని సూచించుటకు ప్రయోగింపబడెను.

కొందరి అభిప్రాయము ననుసరించి ఇక్కడ పేర్కొనబడిన పదాలు సోమగిరిని సూచించును. ఆతని చరణ నఖకాంతి ఐదురకాల క్లేశాలు*(అవిద్య, అస్మితా, రాగ, ద్వేష, అభినివేశ)* మరియు ఇంద్రియాలతోపాటు ఆరురకాల శత్రువుల(కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యము) నుండి ఉద్భవించు అరవై రెండు రకాల ఆటంకాలను అధిగమించి విజయమును*(జయశ్రీ)* సాధించుదురు.

లేక ఈ శ్లోకము అతని ముగ్గురు గురువుల స్మరణను సూచించును. *'వర్త్మోద్దేశగురు'*(చింతామణి), *'మంత్రగురు'*(సోమగిరి) *'శిక్షాగురు'*(శ్రీకృష్ణుడు). చింతామణి అను పదము వేశ్యను సూచించునని కొందరు చెబుతుందురు. ఆమె పలుకుల చేతనే శ్రీకృష్ణుని పట్ల అతనిలో ఆకర్షణ చిగురించి నందున, అతడు ఆమెను శ్రేష్ఠమైనది*(జయతి)*గా భావించెను.

(2)

అస్తి స్వస్తరుణీకరాగ్రవిగలత్కల్పప్రసూనాప్లుతం
వస్తు ప్రస్తుతవేణునాదలహరీనిర్వాణనిర్వ్యాకులమ్
స్రస్తస్రస్తనిరుద్ధనీవివిలసద్గోపీసహస్రావృతం
హస్తన్యస్తనతాపవర్గమఖిలోదారం కిశోరాకృతి

స్వర్గస్త్రీల కంపించు హస్తాగ్రముల నుండి జారిబడుతున్నట్టి కల్పతరు పుష్పములచే కప్పబడి ఉండువాడు, గోపికల మనస్సులను హరించు వేణునాదలహరుల నుండి జన్మించిన పరమానందముచే నిశ్చలమైనవాడు మరియు పారవశ్యము చేత పదేపదే జారుచున్న వస్త్రాలను ఒడిసిపట్టుకొనినట్టి వేలాది గోపికలచే చుట్టబడినవాడు, శరణాగత భక్తులకు ప్రేమను ప్రసాదించువాడు, సర్వులలోకి మిక్కిలి ఉదారుడు; కిశోరాకారమును కలిగిన పరమ విషయ వస్తువు ఒకటి వృందావనములో నిత్యము విరాజిల్లుతుండెను.

వ్యాఖ్యానము

అతడు వృందావన రహదారి వెంట ప్రయాణిస్తూ ఒక ప్రకటన చేసెను. ఆ ప్రకటనలో అతడు సాధకుని బాహ్యస్థితి ననుసరించి ఉత్కంఠతతో భక్తి సిద్ధాంతమును ప్రకటించెను. అంతేకాకుండ, అతడు *'స్ఫూర్తి'* స్థితిలో ప్రవేశించినట్టి ఆ సమయములో పరిపూర్ణ భక్తుల లాలసతో కూడిన శుద్ధ*'రస'*ను కూడ ప్రకటించెను. ఈ రకముగా రెండు స్థితులను కలిగి ఉన్నందున, అతడు ఒక వాక్యను రెండు అర్థాలతో ప్రకటించును. అతని ఆంతరంగిక స్థితి ననుసరించి అర్థమును ప్రకటించిన పిమ్మట నేను అతని బాహ్యస్థితి ననుసరించి క్లుప్తముగా అర్థమును దర్శింపజేసెదను.

ఉన్మాదస్థితి ప్రలాపముల సమయములో అట్టి స్థితులు పరిశీలింపబడినను, *'భక్తి'* సిద్ధాంతము ననుసరించి శుద్ధప్రేమ సహజముగా విరుద్ధము కాని రసాలను వ్యక్తపరచును. *'మోహ'* లేక *'ఉన్మాద'* స్థితులలో *'భక్తి'* సిద్ధాంతాలకు విరుద్ధమైన *'రసాభాస'*ను స్పృశింపక పోవుటయే ప్రేమ స్వభావము.

ఎవరినైనా అనుసరించు భక్తులు నాయకుడిని ఇట్లు విచారిస్తుందురు, "హే ప్రభు! మీరు ఎందుకు అటు వెడుతుండిరి? అక్కడ ఉన్నదేమిటి?" ఆ సర్వోన్నత రూపము, అందరిచేత ఆరాధింపబడు పరమారాధ్యవస్తు. అది భాగవతములో *'ఆశ్రయ'*గా పిలువబడును. అది అన్ని అవతారములకు పరమాశ్రయావతారము. అవి *'ప్రభవ'* మరియు *'వైభవ'* అవతారములు, *'శక్త్యావేశ'* అవతారములు, శ్రీకృష్ణుని *'విలాస'* రూపములైన *'బాల్య'* మరియు *'పౌగండ'* రూపాలకు ఆశ్రయమే కాకుండ, ఆతని *'ప్రకాశ'* రూపాలకు మరియు ఆతని *'చిత్-శక్తి'* నుండి వెలువడు అనంతమైన వైకుంఠాలకు ఆశ్రయము. ఆతని శక్తి*(వైభవ)* ప్రదర్శన, అనంతమైన బ్రహ్మాండములకు ఆశ్రయము, అది ఆతని *'మాయా-శక్తి'* నుండి ఉద్భవించినది, మరియు *'జీవ-శక్తి'*కి పరమాశ్రయమైనది. ఆ సమయములో అంతరంగిక స్థితి ప్రవేశముతో, బిల్వమంగళుడు మరలా శ్రీకృష్ణుని వైభవమును దర్శించి, కొన్ని పదాలను ఉచ్చరింప నారంభించెను. ఆ పదాలే ఈ శ్లోకములో వర్ణింపబడెను.

ఇక్కడ బాహ్యార్థము ఇట్లు కలదు. వృందావనములో సదా విరాజమానుడై ఉండు*(అస్తి)* ఒక వస్తు*(వస్తు)* కలదు(ఈ పదబంధమును అందింపవలెను). *'వస్తు'* అనేది *'వాస్'* (వసించుట) అనే మూలము నుండి గ్రహింపబడవచ్చును. *'తు'* అనే ప్రత్యయాన్ని జోడిస్తే అది *'వస్తు'* అగును. ఈ విధముగా అది త్రికాలల్లోను ఏకరూపములో వృందావనములో నివసిస్తూ, దివ్యలీలలను సల్పునట్టి వస్తువును

సూచించును. '*వస్తు*' అనే పదము సాధారణ స్థితిని సూచింపదలచి నపుంసక లింగములో ఉండెను.

"ఈ వస్తు నిరాకార బ్రహ్మమా?" కాదు, అది అట్లు కాదు. ఇది యువకుని యవ్వన రూపమును(*'కిశోరాకృతి'*) కలిగి ఉండును. ఆతడు నూతన యవ్వనము (*'కిశోర'*) యొక్క శిఖరాగ్ర రూపమును కలిగి ఉండెను. ఆతని స్వరూపము లేక శరీరము ఆతనికి భిన్నము కాదు. కనుక జీవుని వంటి శరీరమును ఈ వాక్య తిరస్కరించును. ఈ వాస్తవాలు శ్రీమద్భాగవతములో కూడ ప్రస్తావింపబడెను : '*వేద్యం వాస్తవమత్ర వస్తు*': భగవంతుడు వాస్తవము(*సత్యము*), వస్తు(*వస్తు*) వీటిని స్వార్థపూరిత ఉద్దేశాలు లేనివారు మాత్రమే గ్రహింప గలుగుదురు(భాగ. 1.1.2). '*వినచ్యుతాద్ వస్తుతరాం న వాచ్యం*': భగవంతుని తప్ప ఇతర అన్యమైన వస్తువును (*వసుతరామ్*) వర్ణింపలేము(భాగ. 10.46.43). '*నాతః పరం పరమ యద్భావతః స్వరూపమ్*' : 'నిన్ను నీ స్వరూపముకు భిన్నముగా నేను చూచుట లేదు' (భాగ. 3.9.3).

"ఏమైనను భగవంతుని రూపాలన్నీ యవ్వనాకృతిలో ఉండును. ఆ రూపాలన్నింటిలో ఇది ఏ రూపము?" వ్రజస్త్రీలను ఆకర్షించుటకు రాసక్రీడ సమయములో ఆతని వేణునాదముల నుండి వెలువడు స్వరాలు, ప్రమాణాలు మరియు రాగాల తరంగాల ద్వారా ఏర్పడు పరమానందము '*నిర్వాణమ్*'ను కలిగి ఉండెను. '*నిర్వాణమ్*' అనగా ఆతని మనస్సు మరియు ఇంద్రియాలు పూర్తిగా ధ్వని తరంగాలలో విలీనమైపోవుట. కాని ఆతడు పూర్తిగా ఎట్టి వ్యాకులత లేకుండ (*నిర్వ్యాకులమ్*) ఉండును. '*నిర్*' అనగా 'లేకుండ' లేక '*నిర్గతమ్*' అనగా నిశ్చలత్వము. దీనర్థము శ్రీకృష్ణుడు తన మనస్సు మరియు ఇంద్రియాల నిమగ్నత చేత పూర్తి నిశ్చలత్వముతో ఉండును. '*విశ్వ-కోశ*' నిఘంటువు '*నిర్వాణమ్*' అనే పదముకు సుఖము మరియు విముక్తి అని అర్థమును తెలుపును.

సంధ్యా సమయములో, ఆతని వేణునాదము పట్ల ఆకర్షితులై, ఆతని మాధుర్య దర్శనముతో వివశులైనట్టి స్వర్గస్త్రీల కంపించు హస్తాగ్రముల నుండి జారిపడుతున్నట్టి కల్పతరు పుష్పాలతో ఆతడు కప్పబడును. బిల్వమంగళుడు '*ప్రేమ*' స్థితితో నియంత్రణను కోల్పోయి '*కల్పతరు*'కు బదులుగా '*కల్ప*'ము అని పేర్కొనెను. లేక స్నేహితుల నడుమ, ఒక పదమే సమస్త పదబంధమును వర్ణించునదిగా గ్రహింపవచ్చును.

ఆతని వేణునాద శ్రవణము చేత పెద్దలు మరియు పతుల ఎదుట గోపికల

వస్త్రాలు పదేపదే క్రిందకు జారుతుండెను. లజ్జాభయాలతో వస్త్రాలను సర్దుకొని నప్పటికినీ అవి పదేపదే అట్లు జారుతుండుటతో, వాటిని వారు పదేపదే తమ చేతులతో పట్టుకోసాగిరి. కొందరు అట్టి కాలవిలంబనను సహింపలేక వస్త్రాలను గట్టిగా ఒడిసి పట్టుకొనిరి. శ్రీకృష్ణుని చుట్టూ వస్త్రాలను ఎత్తి పట్టుకొనిన వేలాది గోపికలు యవ్వనము, సౌందర్యము, లావణ్యము మరియు గాఢానురక్తితో ప్రకాశిస్తుండిరి. ఈ 'వస్తు' భాగవతములో వివరించినట్లుగా *'రాసక్రీడ'* ఆరంభములోని శ్రీకృష్ణుడు. ఇది కేవలము శాస్త్రగ్రంథాలలో తెలుపబడినట్లుగా ధ్యానము కొరకు ఒక లీలను వర్ణింపదు, కాని *'రాస క్రీడ'* సమయములో ప్రత్యేకించి శ్రీకృష్ణుని గూర్చి తెలియజేయును. పిమ్మట తరువాతి వర్ణనలో ఈ విధముగా శ్రీకృష్ణుని పరివేష్టించి ఉన్నట్టి వారి ఇతరుల ప్రస్తావన కనిపించదు.

ఆతడు తన భక్తుల *(నాట)* హస్తాలలో ముక్తిని *(అపవర్గ)* పెట్టుటకు కారణము – స్వపార్షదులలో ఒకరిగా ఆధ్యాత్మిక దేహానందమును ప్రసాదించి వారి స్థూల మరియు సూక్ష్మ శరీరాలను నశింపజేయుట :

మర్త్యో యదా త్యక్తసమస్తకర్మా
నివేదితాత్మా విచికీర్షితో మే
తదామృతత్వం ప్రతిపద్యమానో
మయాత్మభూయాయ చ కల్పతే వై

"సర్వములైన సకామకర్మలను త్యజించి నన్ను సేవింపవలెనను పరమాసక్తితో తనను నాకే సమర్పించుకొనువాడు జన్మమృత్యువుల నుండి విముక్తిని పొందినవాడై నాతో సమానమైన ఐశ్వర్యమును పొందుటకు యోగ్యుడగును."

(శ్రీమద్భాగవతము 11.29.34)

లేక *'అపవర్గ'* అనగా ప్రేమభక్తి. ఈ వాక్యకు అర్థము, "ఆతడు తన భక్తులకు ప్రేమను ప్రసాదించును." *'యథావర్ణ విధానమపవర్గశ్చాపి భవతి'* : ఈ క్రింది వర్ణనలో తెలుపబడినట్లుగా *'అపవర్గ'* అనగా భక్తి. వైదిక గ్రంథాలలో సూచింపబడినట్లుగా *'భక్తి'* అప్పుడే సాధింపబడును(భాగ. 5.19.19). ఆ సందర్భములో *'అపవర్గ'* అనే పదమును శ్రీధర స్వామి ఈ విధముగా వివరించిరి.

అతడు అందరికంటెను మిక్కిలి ఉదారుడుగా గోచరించెను. ఎందుకనగా, ఆతడు కల్పతరువు (శ్లోకములోని *'అఖిలోదారమ్'*) కంటెను అధికముగా కోరికలను నెరవేర్చువాడు :

సత్యం దిశత్యర్థితమర్థితో నృణాం
నైవార్థదో యత్పునరర్థితా యతః
స్వయం విధత్తే భజతామనిచ్ఛతా-
మిచ్ఛాపిధానం నిజపాదపల్లవమ్

"సకామ భావనతో తన నాశ్రయించు భక్తుని కోరికలను భగవానుడు నెరవేర్చినను, ఏ వరదానము భక్తుని పదేపదే వరాలను అడుగునట్లుగా చేయునో, అట్టి దానిని ఆ దేవాదిదేవుడు ప్రసాదింపడు. ఏమైనను, అతడు సమస్తాభీష్టములను నెరవేర్చు తన పాదపద్మాశ్రయమును మాత్రము ఆ భక్తుడు వాంఛింపకున్నను ఇష్టపూర్వకముగా ఒసగును. అదే ఆతని విశేషానుగ్రహమై ఉండెను."

(శ్రీమద్భాగవతము 5.19.27)

మరోఅర్థము : "ఆతడు సర్వోన్నతుడు(శ్లోకములోని 'ఉదారమ్') ఎందుకనగా ఆతడి సమస్త సద్గుణములు ఆరాధింపదగిన నాయకునికి తగినట్లుగా ఉండెను."

అంతరార్థము ఈ క్రింది విధముగా కలదు. ఈ వస్తు గతములో ఉండేది *(వస్తు అస్తి)*. 'వస్తు' అనే పదము ఆ సౌందర్యము, మాధుర్యము, మృదుత్వము మరియు ఇతర సమస్త సద్గుణములు ఆతనిలో వసించును*(వసంతి)*. లేక 'వస్తు' అనగా 'వస్త్రాలు' అని కూడ చెప్పవచ్చును. ఆతడు ప్రాణులన్నింటి హృదయాలను 'ఆత్మరామ' నుండి జఢమైన వస్తువుల వరకు, ప్రత్యేకించి స్త్రీలు - ఇంకను విశేషముగా వ్రజస్త్రీలు ఆతని మాధుర్య వేణుగీతాల ద్వారా జనించు మోహమూర్ఛల భావనలతో పూర్తిగా కప్పివేయబడుదురు. ఆ వస్తువేమిటి? అది *'కిశోరాకృతి'* ని కలిగి ఉండును. ఆతడు ఇట్లు వ్యాకులతను పొంది ఉండవచ్చును. సాధ్వీలు, పరతంత్రులైన గోపికలు నా దగ్గరకు ఎలా రాగలరు? రాసక్రీడ ఎలా జరుగగలదు? అయినను, ఆతడు గోపికల కటిబంధము మరియు నూపురుల ధ్వనిని వినుట చేత కలిగిన ఆనందముతో ఎట్టి వ్యాకులత లేకుండ*(నిర్వ్యాకులమ్)* ఉండెను. ఆతని వేణునాద లహరులకు వారు ఆకర్షితులైరి.

ఆతడు తన పాదపద్మాలను ఆశ్రయించిన గోపికలకు పెద్దలు విధించిన లజ్జాది ధర్మముల వంటి శృంఖముల నుండి విముక్తిని *'అపవర్గ'* కలిగించేవాడు. దీనిని ఆతడు తన వేణునాదముతో సులభముగా ఉత్పాదించెను*(హస్త-న్యస్త)*. అది ఈ క్రింది విధముగా తెలుపబడెను :

న పారయేఽహం నిరవద్యసంయుజాం
స్వసాధుకృత్యం విబుధాయుషాపి వః

యా మాభజన్ దుర్జరగేహశృంఖలాః
సంవృశ్చ్య తద్వః ప్రతియాతు సాధునా

"బ్రహ్మదేవుని జీవితకాల పరిమితి సమయములోనైనా మీ నిష్కళంక సేవకు నేను ఋణమును తీర్చుకొనలేను. నాతో మీకు గల సంబంధము దోషాతీతమైనది. దుర్జనమైనట్టి గృహబంధనాలను ఛేదించుకొని మీరు నన్ను సేవించితిరి. కనుక మీ ఘనమైన కర్మలే మీకు ప్రతిఫలము కానిమ్ము."

(శ్రీమద్భాగవతము 10.32.22)

ఆతడు గోపికలందరి విషయములో గొప్ప ఉదారుడై *(అఖిలోదారమ్)* ఉండును. వారు వాంఛించు నట్లుగానే లీలలను చేస్తూ వారి మనోవాంఛ లన్నింటిని నెరవేర్చును. జయదేవుడు ఈ శ్లోకములో ఇట్లు తెలిపెను, "*విశ్వేషామనురంజనేన జనయన్ ఆనందమ్*" అనగా అతడు తన ప్రేమతో గోపికలలో ఆనందమును కలిగించును. (గీత–గోవింద 48)

లేక, ఈ శ్లోకము ఇట్లు చెబుతుండవచ్చును, "ఆరాధనకు యోగ్యమైన సమస్త సద్గుణాలను కలిగి ఉన్నందున ఆతడు పరమోదారుడు *(ఉదారమ్)*." మిగితా వ్యాఖ్యానము బాహ్యార్థమై ఉండును.

ఆకృష్య రాధాం వ్రజసుభ్రువాం గణాద్
భజ్గయా తయా గూఢ–విలాస–లాభతః
కుంజే రసాస్వాద–విశేష–లబ్దయే
ప్రారమ్భి రాసో రసకేన్ద్ర–మౌలినా

"వ్రజస్త్రీల సమూహము నుండి శ్రీరాధను ఉపాయముతో ఆకర్షించి, ఆమెతో ఆంతరంగిక లీలలను సలిపిన రసరాజు విశేషముగా రసాస్వాదనము చేయదలచి కుంజములలో రాసక్రీడను ఆరంభించెను."

నేను ఈ రచనకు సంగ్రహ కర్తనైనందున సాంప్రదాయిక అవగాహనతో (అక్షరార్థము) అర్థమును తరువాత చర్చించెదను. మొదట అంతరార్థమును వివరముగా తెలియజేసెదను, అట్టి అర్థముకు నేను ప్రాధాన్యతను ఇచ్చెదను. (ఆ విధముగా ఈ శ్లోకములో చేయబడలేదు, కాని అట్లు అనేక అర్థాలు కలిగిన శ్లోకాలు క్రింద చేయబడును.)

వేశ్యనోటి నుండి శ్రీకృష్ణుని పట్ల శ్రీరాధ అనురాగమును గూర్చి వినిన

బిల్వమంగళుడు శ్రీరాధ పట్ల లాలసను పెంచుకొనెను. ఇది *'రాగానుగ'* మార్గములో అతని ఆరాధనను ఉత్పన్నము చేసెను. ఈ *'రాగానుగ'* మార్గములో *'భావ'* ఉత్పన్నము కాని సాధకులు కూడ తమ మనస్సులో సిద్ధదేహమును ఉత్పన్నము చేసుకొని, అట్టి దేహముతో భగవంతుని సేవించుదురు. కాని, *'భావ'* లేక *'రతి'* స్ఫురించిన వ్యక్తులలో అట్టి దేహము సహజముగానే ఉత్పన్నమగును. బిల్వమంగళుడు, *'మాధుర్య'*ముకు చెందిన *'భావ'*మును ఉత్పన్నము చేసుకొనిన పిమ్మట *'అనురాగ'* స్థితిని (పిమ్మట *'ప్రేమ'*, *'స్నేహ'* మరియు *'రాగ'*) పొందెను. ఆ సమయములో ఆతని సిద్ధదేహము ఎల్లవేళలా కొనసాగెను.

ఇష్టే స్వారసకీ రాగః పరమావిష్టతా భవేత్
తన్మయీ యా భవేద్భక్తిః సాత్ర రాగాత్మికోచ్యతే

"*'రాగ'* అనేది స్వచ్ఛందము, *'ప్రేమ'* కొరకు గాఢతృష్ణ కలిగినట్టిదిగా నిర్వచింపబడెను. అట్టి తృష్ణతో ప్రత్యేకముగా ప్రేరేపింపబడిన భక్తియే *'రాగాత్మిక భక్తి'*."
(భక్తిరసామృత సింధువు 1.2.272)

విరాజన్తీమభివ్యక్తాం వ్రజవాసీ జనాదిషు
రాగాత్మికామనుసృతా యా సా రాగానుగోచ్యతే

"వ్రజవాసులలో విరాజమానమైన *రాగాత్మిక భక్తి'* ని అనుసరించునదియే *'రాగానుగ-భక్తి'*గా నిర్వచింపబడెను."(భక్తిరసామృత సింధువు 1.2.270)

రాగాత్మికైక నిష్ఠా యే వ్రజవాసిజనాదయః
తేషాం భావాప్తయే లుబ్ధో భవేదత్రాధికారవాన్

"*'రాగాత్మిక-భక్తి'*లో నిష్ఠ కలిగిన వ్రజవాసుల 'భావ'మును పొందుటకు లోభమును కలిగిన వ్యక్తి *'రాగానుగ భక్తి'* కి యోగ్యుడగును." (భక్తిరసామృత సింధువు 1.2.291)

తత్తద్భావాది మాధుర్యే శ్రుతే ధీర్యదపేక్షతే
నాత్ర శాస్త్రం న యుక్తిం చ తల్లోభోత్పత్తిలక్షణమ్

"వ్రజవాసుల మాధుర్య భావమును కొంతవరకు శాస్త్రగ్రంథాల నుండి శ్రవణము చేసి గ్రహించిన పిమ్మట యుక్తి అనేది శాస్త్రనియమాలు మరియు తర్కముపై ఆధారపడదని అట్టి లోభప్రకటన సూచించును."
(భక్తిరసామృత సింధువు 1.2.292)

స్యాద్దృఢేయం రతిః ప్రేమా ప్రోద్యన్ స్నేహః క్రమాదయమ్
స్యాన్మానః ప్రణయో రాగోఽనురాగో భావ ఇత్యపి

"'రతి' దృఢమైనపుడు అది 'ప్రేమ'గా మార్పుచెందును. క్రమముగా 'ప్రేమ' అనేది 'స్నేహ', 'మాన', 'ప్రణయ', 'రాగ', 'అనురాగ' మరియు 'మహాభావ'గా పరిణామము చెందును."

బీజమిక్షుః స చ రసః స గూఢః ఖణ్డ ఏవ సః
సా శర్కరా సితా సా చ సా యథా స్యాత్ సితోపలా

"ఇది చెరుకు, చెరుకు రసము, మొలాసిస్(బెల్లపు ద్రావకము), ఎండిన మొలాసిస్, శుద్ధిచేయబడని చక్కెర, శుద్ధిచేయబడిన చక్కెర మరియు ఖండ చక్కెరగా మధుర పదార్థముగా మార్పుచెందు బీజముకు వలె ఉండును."

(ఉజ్వల-నీల-మణి 14.59,60)

'అనురాగ' ఈ క్రింది విధముగా వివరింపబడెను :

సదానుభూతమపి యః కుర్వన్నవనవం ప్రియమ్
రాగో భవన్నవనవః సోఽనురాగ ఇతీర్యతే

"'రాగ' నిత్యనూతమైనప్పుడు మరియు ఒకరు ప్రేమికుని సదానుభూతిని పొందుతూ నిరంతరము ప్రేమికునికి నవనవానుభూతులను కలిగించునదియే 'అనురాగ' ముగా పిలువబడును."(ఉజ్వల-నీల-మణి 4.146)

ఇది రాబోవు శ్లోకములో స్పష్టమగును.

(3)

చాతుర్యైకనిదానసీమ చపలాపాఙ్గచ్ఛటామన్థరం
లావణ్యామతవీచిలోలితదృశం లక్ష్మీకటాక్షాదృతమ్
కాలిన్దీపులినాఙ్గనప్రణయినం కామావతారఙ్కురం
బాలం నీలమమీ వయం మధురిమస్వారాజ్యమారాధ్నుమః

చాతుర్యముకు స్థానమై చంచలములైన కటాక్షకాంతులచే స్తంభింప జేయువాడు, శ్రీరాధ కటాక్షములచే ఆదరింప బడినవాడు, లావణ్యమనే అమృత తరంగములచే కదల్చబడు చంచలములైన నేత్రాలను కలిగినవాడు, యమునా నది యొక్క ఇసుక తిన్నెలలో విహరించువాడు, మన్మథుని జన్మకు కారణమైనట్టివాడు, నల్లనైనవాడు, సౌందర్య నిధియైన ఆ బాలుని ఆరాధిస్తుంటిమి.

వ్యాఖ్యానము

శ్రీకృష్ణుని పార్శ్వ సఖిలందరిలోకి ప్రధానమైనది మరియు పూర్వము తాను విని ఉన్నట్టి, అనురాగ సౌభాగ్యముతో నిండి ఉన్నట్టి శ్రీరాధ పార్శ్వస్థ సఖిలలో తాను ఒక సఖిగా బిల్వమంగళుడు జ్ఞాపకము తెచ్చుకొనెను. తరువాత అతడు ఈ శ్లోకమును పలికెను.

మేము *(అమీ వయం)*, పరివారము, ఆ కిశోరునికి *(బాలం)* 'చామర' వీచుట మరియు తాంబూల మందించుట వంటి సేవలతో సేవించెదము. *'బాలం'* అనే పదము పసిబాలుని కాకుండ యువకుడిని ఉద్దేశించును, పూర్వశ్లోకములో ఆతడు ఇదివరకే *'కిశోరాకృతి'*గా వర్ణింపబడెను మరియు తరువాతి శ్లోకములో కూడ అతడు అట్లే వర్ణింపబడెను. అట్లే స్మృతి మరియు అలంకార గ్రంథాలలోను ఒక వ్యక్తికి సంబంధించిన మూడు వయస్సులను పరిగణించినచో, *'బాల'* అనే పదము యవ్వనమును సూచించునని అందరూ ఎరుగుదురు. "*బాల్యమాషోడశాబ్దాన్తమ్*" : *'బాల్యమ్'* అనగా 'పదహారేళ్ళ వయసు చివరిదశ అని అర్థము.' ఎవరైనా అర్థమును మరోలా వివరించినచో, శ్రీకృష్ణుడు తన *'శృంగార ప్రేమ భావ'* ములను ప్రకటించుట సాధ్యపడదు.

ఆతడు నలుపు రంగు అనగా నీలమణి *(నీలం)*. ఎందుకనగా, శ్యామ దాని నిర్దిష్ట రంగు. కనుక ఆతడు *'శృంగార-రస'* స్వరూపుడని అర్థము. ఇంకను ఇట్లు తెలుపబడెను, *'శృంగారః సఖి మూర్తిమాన్'* : "ఓ మిత్రమా, శ్రీకృష్ణుడు శృంగార రసస్వరూపుడు"(గీత-గోవింద 1.48). ఆతడు యమునా నది ఒడ్డున నాలుగు మాధవి లతలతో రూపొందింపబడిన కుంజములలో లీలలను *(ప్రణయినమ్)* ఆనందించును. ఆమె ఆతని పట్ల పరమ ఉత్కంఠతతో ఉన్నప్పటికినీ, లజ్జామానాల చేత ముఖమును క్రిందకు వ్రాల్చి ఉండెను *('వామ్య-భావ'*గా పిలువబడెను) ఆతడు అట్టి శ్రీరాధ యొక్క కటాక్షముతో *(లక్ష్మీకటాక్షాధృతమ్)* గౌరవము పొందెను. ఆతడు తన చుట్టూగల వారందరిలోకి శ్రీరాధ కొరకై ఆతని నేత్రాలు తృష్ణతో లావణ్యామృత తరంగాలతో కంపించసాగెను.

ఆతడు శ్రీరాధతో ఆంతరంగిక లీలలను సల్పదలిచి ఇతర గోపికలను విడిచి, ఎవరి దృష్టిలో పడకుండ, వారిరువురు నిష్క్రమింప వలెనను సంకేతము నందిస్తూ ఆతడు తన చతురతను ప్రదర్శించెను. ఆతడు తన పరమ చంచలతతో (సిమా పరిథి) కూడిన తన క్రీగంటి సౌందర్యముతో ఆమెను స్తంభింపజేసెను.

ఇది ఆతని చాతుర్యము యొక్క ప్రాథమిక మూలాలలో *(నిదాన)* మొదటిది. అట్లు ఆతడు ఆమె కటాక్షాలతో గౌరవింపబడెను *(ఆధృతమ్).* ఇది సంకేతాలు లేక శకున శాస్త్రము. ఆతడు తన క్రీగంటి చూపులతోనే, "దీనిని ఈ విధముగా గ్రహించుము" అని తెలుపును.

దీనికి మరొక అర్థమును 'బ్రహ్మ-సంహిత' ననుసరించి చెప్పవచ్చును, ఈ శ్లోకాలలో వ్రజస్త్రీల చూపులచే శ్రీకృష్ణుడు ఆరాధింపబడుతుండెను. దీనిని *"శ్రియః కాన్తాః కాన్తః పరమపురుషః"* మరియు *"లక్ష్మీసహస్ర శత సంభ్రమ సేవ్యమాన"* వంటి శ్లోకాలలో చూడవచ్చును. ఏమైనను శ్రీకృష్ణుడు శ్రీరాధ లీలల్లో మునిగి ఉండును. ఆతనితో లీలల కొరకై చాతుర్యముకు సీమయైన చతురతను *(చతుర్యైక)* కలిగిన శ్రీరాధ యొక్క క్రీగంటిచూపు సౌందర్యముకు ఆతడు స్తంభించుకుపోవును.

శ్రీరాధ పట్ల విశేష *'ప్రేమ'(కామ)* యొక్క శ్రీకృష్ణుని అభివ్యక్తి(అవతారము) ప్రకటమయ్యేను. ఇక్కడ *'కామ'* అనగా *'ప్రేమ'* అని ఈ క్రింది శ్లోకములో వివరింపబడెను :

ప్రేమైవ గోపరామాణాం కామ ఇత్యగమత్ ప్రథామ్
ఇత్యుద్ధవాదయోऽప్యేతం వాంఛన్తి భగవత్-ప్రియః

"గోపికల అనన్య ప్రేమను 'కామ' అనే పేరుతో రమించుదురు. ఉద్ధవుడు నాయకుడుగా భగవంతుని ప్రియ భక్తులు, ఆ ప్రేమను చవిచూడదలచుదురు."
(భక్తిరసామృత సింధువు 1.2.285)

బిల్వమంగళుడు శ్రీకృష్ణుని మాధుర్యమును అనుభూతి చెందుతుండెను. శ్రీకృష్ణునిలో అన్నిరకాల మాధుర్యములు *(మధురిమ)* సులభముగా ప్రాప్తమగునని *(స్వరాజ్యమ్)* చెబుతుండెను. శ్రీరాధతో ఆతని సన్నిహిత స్నేహము చేత ఆ మాధుర్యము ఆతడిని అనుసరిస్తుండెను. ఈ సన్నిహిత స్నేహము తరువాతి శ్లోకాలలో ఈ విధముగా ప్రకటింప బడుతుండెను, *"రాధా-పయోధరోత్సంఘ"*- "ఆతడు శ్రీరాధ పయోధరమును విడిచిపెట్టడు"(శ్రీకృష్ణకర్ణామృతము 76). *"యే వా శైశవ చాపల్యవ్యతికరా రాధావరోధోన్ముఖాః"*: "ఆతడు శ్రీరాధను అడ్డుకొనుట వంటి బాల్య చేష్టలలో నెలకొని ఉండును."(శ్రీ కృష్ణకర్ణామృతము, 106)

బాహ్యార్థము ఈ క్రింది విధముగా కలదు. అట్టి ఆకర్షణీయమైన వస్తు (పూర్వపు శ్లోకము యొక్క 'వస్తు') శ్రీకృష్ణుని సహచరులకు మాత్రమే కాకుండ ఆ

వస్తును పూజించు మనకు కూడ *(అమీ వాయం)* లభిస్తుండెను. బ్రహ్మ మరియు శుక్రాచార్యులచే స్తుతింపబడిన కిశోరుని *(బాలం)* మనము ఆరాధించెదము :

జానన్త ఏవ జానన్తు కిం బహూక్త్యా న మే ప్రభో
మనసో వపుషో వాచో వైభవం తవ గోచరః

"బ్రహ్మ ఇట్లు పలికెను : 'శ్రీకృష్ణుని గూర్చి మేము పూర్తిగా ఎరుగుదుము' అని పలుకు జనులు కలరు. వారిని అట్లే భావింపనిమ్ము. నాకు సంబంధించినంత వరకు ఈ విషయమును గూర్చి నేను అధికముగా చర్చింపదలచను. హే ప్రభు! నీ వైభవము నా మనో వాక్కు కాయములకు అతీతమైనదని మాత్రమే పలికెదను."
(శ్రీమద్భాగవతము 10.14.38)

నాయం సుఖాపో భగవాన్ దేహినాం గోపికా-సుతః
జ్ఞానినాం చాత్మభూతానాం యథా భక్తిమతామిహ

"యశోదాసుతుడగు శ్రీకృష్ణుడు స్వచ్ఛంద ప్రేమభక్తిలో నెలకొనిన భక్తులకు మాత్రమే సులభుడు. జ్ఞానులకు, తీవ్రతపస్సుతో ఆత్మానుభూతిని సాధించుటకు యత్నించు యోగులకు, దేహాత్మబుద్ధి కలిగినవారికి ఆతడు సులభముగా లభింపడు."
(శ్రీమద్భాగవతము 10.9.21)

స్వరపరివర్తనలు ఆశ్చర్యమును కలిగించును. బిల్వమంగళుడు తన పూర్వపు భౌతిక స్థితిని స్మరించినందున ఇక్కడ పులింగము బహువచనములో ప్రయోగింపబడెను *(అమీ)*. శ్రీకృష్ణుని ఆరాధింపదలిచిన ఇతరులను కూడ క్రియావాచకములో చేర్చదలచి బహువచనము ప్రయోగింపబడెను. పిమ్మట అతడు తన ప్రేమ వస్తువైన శ్రీకృష్ణుని దివ్యగుణాలను విస్తారముగా వివరించెను. ఆతడు యమునా నది తీరములోని కుంజములో ఆనందించు స్వభావమును కలిగినట్టి వాడు *(కాలిన్దీ పులినాఙ్గన ప్రణయినం)*. ఆతని స్వభావము మాధుర్యము *(మధురిమ-స్వరాజ్యం)*. ఆతడు తన వక్ర ప్రార్థనలతో, దృఢవాక్పటిమతో గోపికలను ఆకర్షించుటలో తన చతురతను *(చతుర్యైక-నిదాన)* ప్రదర్శించెను. అది ఆతని ఉపాయాలను మరియు చతుర స్వభావమును ప్రదర్శించును. ఆతని చపలదృష్టి శ్రీరాధను మోహముకు గురిజేయును. ఇది ఆతని మోహితశక్తిని ప్రదర్శించును. ఆతడు గోపికల కటాక్షశోభ లేక కాంతిచేత స్తంభించుకుపోవును *(మన్తరమ్)*. ఇది ఆతని ప్రేమ చేత నియంత్రింపబడు స్వభావమును ప్రదర్శించును.

ఆతని కారణమున, శ్రీరాధ ముఖారవిందమును దర్శించుట చేత ప్రకటమైన ఆ సౌందర్య సాగరములోని మధుర కెరటాల కారణమున, ఆతడిని చూస్తున్నట్టి శ్రీరాధ మరియు ఇతరుల నేత్రాలు తృష్ణతో కదలాడసాగెను. ఇది ఆతని సౌందర్యమును ప్రకటించును. ఆతని వేణునాదము పట్ల ఆకర్షితురాలై గగనములో వసించునట్టి లక్ష్మీ కటాక్షములచే ఆరాధింపబడువాడు. దానితో ఆతడు లాలసతో వీక్షింపబడెను. నారీజనుల మనస్సులను హరించుటలో ఆతని చతురతను ఇది ప్రదర్శించును.

ఆతడు ఒక వృక్షపుకాండము నుండి వెలువడు ప్రథమ అంకురము వంటివాడు. అది లేత అంకురము నుండి వెలువడు పత్రముకు వలె ఆతని అవతారముల ప్రకటన మరియు ప్రాకృత కామముకు మూలము. అవి ఆతడు అనంత బ్రహ్మాండపు 'చాతుర్వ్యూహము'లోని ప్రద్యుమ్నుని యొక్క అనేక స్వరూపాల కోమల ప్రతిబింబములు. దీనర్థము, ఆ వృందావన బాలుడు, శ్రీకృష్ణుడు ఆది మన్మథుడు, ప్రాకృత మరియు అప్రాకృత మన్మథులందరికిని మూలము. ఆతడు '*కామబీజ*' మరియు '*కామ-గాయత్రీ-మంత్ర*' ద్వారా గ్రంథాలలో పూజింపబడెనను సత్యమును ఇది సూచించును. అట్లే ఆతడు ఇప్పటికినీ వృందావనములో మధన(మన్మథుడు) గోపాలుని రూపములో విరాజమానుడై ఉండును. ప్రేమ యొక్క మహాభావముతో సుసంపన్నమైనవాడు. లావణ్యామృత సాగరుడు తన సహజ మధురిమతో, కోటిమధనుల మరియు అనంతమైన జనుల హృదయాలను ఆకర్షించువాడు. '*కామావతారంకురమ్*' అనే పదబంధము సమస్త ప్రేమసారము మరియు సమస్త అవతారాలకు మూలము శ్రీకృష్ణుడని సూచించును.

రాసలీలా జయత్యేషా యయా సంయుజ్యతేఽ నిశమ్
హరేర్వైదగ్ధతాభేర్యా రాధా-సౌభాగ్య-దున్దుభిః

"శ్రీరాధ యొక్క సౌందర్య దున్దుభితో శ్రీకృష్ణుని చాతుర్యపు భేరీల సమ్మేళనమైన '*రాసలీల*'లకు సమస్త జయము."

(4)

బర్హోత్తంస-విలాస-కున్తల-భరం మాధుర్యమగ్నాననం
ప్రోన్మీలన్నవ-యౌవనం ప్రవిలసద్వేణుప్రణాదామృతమ్
ఆపీనస్తనకుట్మలాభిరభితో గోపీభిరారాధితం
జ్యోతిశ్చేతసి నశ్చకాస్తు జగతామేకాభిరామాద్భుతమ్

శిఖిపింఛముచే శోభిల్లు కేశపాశముతో, అందమైన ముఖము మరియు చక్కగా వికసించిన నూతన యౌవ్వనముతో కూడినది, మిక్కిలి మధురమైన మురళీనాదము అను అమృతము కలిగినది(అంతటా), కొందరి స్థూలములైన మొగ్గల వంటి స్తన్యములు గల గోపికలచే అన్నివైపుల నుండి సేవింపబడునది, లోకాలలో సాటిలేని సౌందర్యముతో ఆశ్చర్యమును గొల్పునది అయిన ఒకానొక చిన్మయజ్యోతి(వెలుగు) మా హృదయములలో శాశ్వతముగా ప్రకాశించుగాక!

వ్యాఖ్యానము

భగవంతుడు ఇతరులకు తననుతాను ప్రకటించుకొనుటలో మూడు దశలను కలిగి ఉండును. ఆతడు మొదట *'స్ఫూర్తి'*గా ప్రకటమగును. పిమ్మట అట్టి *'స్ఫూర్తి'* మరియు ఆతని *'సాక్షాత్కారము'*కు నడుమ భేదమును గ్రహింపలేని అసమర్థత విభ్రమముకు గురిజేయును. ఆతడు ప్రత్యక్షముగా ప్రకటమగును*(సాక్షాత్కార)*. శ్రీకృష్ణుడు *'మాధుర్య రస'* కు సంబంధించిన భావోద్వేగాలకు ఆశ్రయమైనందున, ఒక గోపిక శ్రీకృష్ణుని ప్రత్యక్షముగా*(పూర్వరాగ)* మొదటిసారి కలుసుకొనుటకు పూర్వమే లోభ*(లాలస)* స్థితిని పెంపొందించుకొనెను. ఇపుడు బిల్వమంగళుడు సాక్షాత్తుగా శ్రీకృష్ణుడిని దర్శించుకొనిన గోపికలలో ఉత్పన్నమైన దీనత మరియు వైకల్యముతో కూడిన మనస్తత్త్వముతో 'రాసలీల'లో క్రీడించిన 'శ్రీకృష్ణుని దర్శనము' కొరకు పద్దెనిమిది శ్లోకాలలో ప్రార్థిస్తుండెను. ఆ సమయములో అది కేవలము 'అంతరంగ దర్శనము' మాత్రమే. ఇది 'గీత–గోవిందము'(3.15)లో కూడ వర్ణింప బడెను (శ్రీకృష్ణుడు ఈ క్రింది శ్లోకములో విరహవేదనను అనుభవిస్తుండెను) :

తాని స్పర్శసుఖాని తే చ తరలాః స్నిగ్ధా దృశోర్విభ్రమస్
తద్–వక్త్రామ్బుజ–సౌరభం స చ సుధా–స్యంధి గిర–వక్రిమా
సా భిమ్బాధర–మాధురీతి విషయాసక్తేఽ పి చేన్మానసం
తస్యాం లగ్న–సమాధి హన్త విరహ–వ్యాధిః కథం వర్ధతే

"ఆమె దివ్యస్పర్శ సుఖమును అనుభవిస్తున్నప్పుడు నా చర్మము పులకించును. ఆమె కంపించు, చంచలమైన, ఆప్యాయతతో కూడిన నేత్రాలను నేను చూస్తుంటిని. ఆమె పద్మముఖ సౌగంధమును నేను అఘ్రాణిస్తుంటిని. ఆమె వక్రపలుకుల సుధాధారలు నాకు వినవస్తుండెను. నేను బింబాధరాలను చవి చూస్తుంటిని. నా ఇంద్రియాలు సంతృప్తి చెందినప్పటికినీ, నా మనస్సు ఆమెలో నిమగ్నమై ఉండెను. విరహ వేదనతో నా బాధ ఎందుకు ప్రతిక్షణము వృద్ధి చెందుతుండెను?"

అప్పుడు ఒక శ్లోకము శ్రీరాధపై బిల్వమంగళుని స్థిరనిశ్చయమును దృఢపరుస్తుండెను. (శ్రీరాధ పట్ల తన నిశ్చయమును 22వ శ్లోకములో నిర్ధారించెను.) శ్రీకృష్ణుని దర్శనము కొరకు గోపికల ప్రార్థనలు 55వ, శ్లోకము వరకు కొనసాగును. 56-60 శ్లోకాలు అంతరంగ దర్శనము మరియు సాక్షాత్కార విభ్రమము. 61-67 శ్లోకాలు సాక్షాత్కారము కొరకు చేసే ప్రార్థనలు. పిమ్మట 95వ, శ్లోకము వరకు శ్రీకృష్ణుని సాక్షాత్కార వర్ణన కొనసాగును.) శ్రీకృష్ణుడు 'రాస' మండలము నుండి అదృశ్యమైన పిమ్మట గోపికలు తిరిగి విలపిస్తూ ఆతని సాక్షాత్తు దర్శనము కొరకు ప్రార్థించుటను ముప్పై మూడు శ్లోకాలు చూపును. ఐదు శ్లోకాలు శ్రీకృష్ణుని 'అంతరంగ దర్శనము' మరియు బాహ్య దర్శనము *(సాక్షాత్కార)* నడుమ విభ్రమను కలిగించును. పిమ్మట ఏడుశ్లోకాలు తిరిగి ఆతడిని దర్శింప ప్రార్థించును. ఆతడిని సాక్షాత్తుగా దర్శించు కొనిన పిమ్మట ఇరవై ఎనిమిది శ్లోకాలు శ్రీకృష్ణుడు అనిర్వచనుడని వర్ణించును. పదిహేడు శ్లోకాలు శ్రీకృష్ణుని వాదనలకు బిల్వమంగళుడు సమాధానాల నిచ్చును. ఇది శ్లోకాల అనుక్రమణ.

మొదట కవి తనతో(ఆమెకు) స్వసమాన మనోస్థితిని కలిగి ఉన్నట్టి సఖిలతో, వారితో క్రీడించు శ్రీకృష్ణుని అంతరంగ దర్శనమును గూర్చి చర్చించిరి. అట్లు శ్రీకృష్ణుని పట్ల వారి మరియు శ్రీరాధ యొక్క ఉత్కంఠ వృద్ధితో తమ వాంఛలన్నింటిని నెరవేర్చుకోదలిచిరి - శ్రీకృష్ణుడు శ్రీరాధతో ఏకాంతలీలల్లో పాల్గొనును. ఇది శ్రీమద్భాగవతములో ఇట్లు తెలుపబడెను :

బాహుప్రసార-పరిరమ్భకరాలకోరు-
నీవీ స్తనాలభన నర్మ నఖాగ్రః పాతైః
క్ష్వేల్యావలోక హసితైర్వ్రజసుందరీణామ్
ఉత్తమ్భయన్ రతి పతిం రమయాం చకార

"శ్రీకృష్ణుడు గోపికలను తన బాహువులతో చుట్టి ఆలింగనము చేసుకొనెను. హస్తాలను, ముంగురులను, ఊరువులను, ధామాలను, స్తనములను స్పృశిస్తూ, క్రీడగా నఖక్షతముల చేతను, ప్రణయ పరిహాసము చేతను, వీక్షణము చేతను, దరహాసము చేతను ఆ సుందర వ్రజగోపికల పట్ల ఆతడు కామోద్దీపము కావించి లీలానురక్తుడయ్యెను."(శ్రీమద్భాగవతము 10.29.46)

బిల్వమంగళుడు మొదట గోపికల సౌందర్యము మరియు ఆభరణముల నుండి శ్రీకృష్ణుని వస్త్రాలు, ఆభరణముల మరియు ఆతని సౌందర్యము నుండి

వెలువడు నిరాకార కాంతిపుంజపు అనుభూతిని పొంది ఆనందించెను. అతడు 'లాలస' చేత భ్రమకు గురయ్యెను. ఇది తనను మరియు ఇతరులను ప్రకాశింపజేయు మనో నేత్రాలకు రసాయనమైన ఆ కాంతి మన హృదయాలను ప్రకాశింపజేయుగాక!

పిమ్మట అతడు స్వల్ప భేదమును వివరించును. ఆ వస్తు కిశోర వయస్సుకు సంబంధించిన చరమదశను *(నవ-యౌవ్వనం)* పరిపూర్ణముగా ప్రకటించును *(ప్రోన్మీలాత్).* మృదువాయువులు మరియు నృత్యగతుల కారణమున *(విలాస)* కేశముడులలోని శిఖిపింఛము ఊగిసలాడుతుండును.

స్వరాలాపాదుల వలన శక్తివంతముగా *(ప్రవిలసద్)* వెలువడు దివ్యమైన వేణునాదము *(ప్రణాద)* చేత శ్రీకృష్ణుని నుండి అమృతము వెలువడుతుండెను. ఎందుకనగా అది మిక్కిలి మధురమైనది మరియు నిర్జీవ వస్తువులకు మరియు శుష్కించిన జీవులకు జీవము పోయునది.

ఆతడు మొగ్గలకు వలె స్తన్యములు కలిగిన గోపికలచే అన్ని వైపుల నుండి పూర్తిగా చుంబనాలింగనాదులతో *(ఆరాధితం)* సేవింపబడును. ఆతడు తనను స్పృశించు కోరికతో అటుఇటు భ్రమిస్తున్నట్టి *(జగతాం)* గోపికలందరిలోకి, ఆతడు ఒక గోపిక *(ఏకా)* శ్రీరాధకు గాఢ ప్రేమికుడు *(అభిరామం).* ఆతడిని దర్శించిన మరియు స్మరించిన గోపికలకు ఆశ్చర్యమును కలిగిస్తుండును *(అద్భుతం).* ఆతడు పూర్వము తన బాహువులతో వారి బాహువులను చుట్టి నర్తించెనని ఇది సూచించును.

బాహ్యార్థములో బిల్వమంగళుడు శ్రీకృష్ణుని గుణగణాలను గణిస్తుండెను. అర్థము స్పష్టము. *'జగతామేకాభిరామాద్భుతమ్'* అనగా 'త్రిలోకముల ఆశ్చర్యముకు మరియు పరమానందముకు కారణము.'

(5)

మధురతర స్మితామృత విముగ్ధ ముఖామ్బురుహం
మదశిఖి పిఛ్ఛలాంఛిత మనోజ్ఞ కచ ప్రచయమ్
విషయ విషామిషగ్రసన గృధ్నుని చేతసి మే
విపుల విలోచనం కిమపి ధామ చకాస్తు చిరమ్

మృదుస్మితము అను అమృతముచే మనోహరమైన ముఖపద్మము కలిగినది, మద శిఖిపింఛముచే శోభిల్లు కేశవిన్యాసము కలిగినది, విశాల నేత్రాలను కలిగినది,

అట్టి అపూర్వ తేజస్సు శబ్దాది విషయములనే విషముతో కూడిన ఆమిషమును భుజించుటలో ఆసక్తి కలిగిన నా మనస్సున ఉజ్జ్వలముగా ప్రకాశించుగాక!

వ్యాఖ్యానము

బిల్వమంగళుడు హృదయమున మాధుర్య దర్శనము(స్ఫూర్తి) కొరకు గోపికలతో తీవ్రమైన లాలసతో తిరిగి పలికెను. గత శ్లోకమున అతడు, "అనిర్వచనీయమైన ఆ కాంతిపుంజము నా హృదయమున శాశ్వతముగా ప్రకాశించు గాక!" అని పలికెను. ఆతడు తన హృదయమును దూషించుకొనెను, ఎందుకనగా హృదయము సంతాపబాధను మాత్రమే అనుభవించునందున *'స్ఫురతి లాలస'* ను వాంఛించుట వృథా. అతడు తన హృదయమును వర్ణిస్తుండెను. *'విషయ'* అనే పదముకు అర్థము, 'శ్రీకృష్ణుని మాధుర్య మకరందము మనోభృంగమును *(విశేషేణ సినోతి)* పూర్తిగా బంధించును'. విషముకు వలె దహించు శక్తిని కలిగి ఉన్నందున ఇది విషము. ఆ తేజస్సు మధురమైన వస్తు*(ఆమిషమ్)*, అమృతముకు వలె వాంఛింప బడును. ఆ తేజోకాంతితో*(గ్రసనము)* వెంటనే సహవాసము చేయవలెనని నా హృదయము లోభముతో ఉండెను, అది ఒక ప్రసన్న వస్తు, కాని అది దహించుశక్తిని కలిగినట్టిది మరియు నా మనస్సును బంధించునట్టిది. అది ఇట్లు చెప్పబడెను :

పీడాభిర్నవకాల కూటకటుతాగర్వస్య నిర్వాసనో
నిఃష్యన్దేన ముదాం సుధామధురిమహాంకార సంకోచనః
ప్రేమాసున్దరినన్ద నన్ద పరో జాగర్తి యస్యాన్తరే
జ్ఞాయన్తే స్ఫుటమస్య వక్రమధురాస్తేనైవ విక్రాన్తయః

"ఓ మనోహరా! కృష్ణభక్తుడు హృదయములో ప్రేమను పెంపొందించు కొనినచో, అక్కడ విషపూరితమైన గర్వభంగమును స్పష్టముగా చూడవచ్చును. పీఢానుభవముచే మిథ్యాహంకారము సంకోచింపబడును మరియు మధురమైన అమృతము వివిధ రకముల ఆనందములకు వెల్లువగును – దానితో కఠినత్వము మరియు మాధుర్యత వక్రీకరింపబడును."(విదగ్ధ–మాధవము 2.18)

అందుకు కారణము వివరింపబడెను. ఆ కాంతిపుంజము మధురమైన ముఖపద్మముతో, మందస్మితముతో, ముగ్ధ మనోహరముగా ఉండెను. అది విశాల నేత్రాలను కలిగి ఉండెను. శిఖిపింఛము గర్వముతో ఇట్లు భావించెను, "మేము శ్రీకృష్ణుడిని అలంకరిస్తుంటిమి." అవి తమ సౌభాగ్యమును తలచుకొని మత్తెక్కి

పోతుండును. నవవేషమును తలదన్ను శ్రీకృష్ణుని కాంతిని దర్శించుట ద్వారా కలిగిన ప్రేమభావనలతో మరియు తమ సౌభాగ్యముకు మత్తిల్లిన శిఖిపింఛములతో అలంకరింపబడిన ఆతని శిఖముడులు సహజముగానే ఆకర్షణీయముగా ఉండెను. *'మద–శిఖి–పింఛిత'* సమ్మేళనములో *'మద'* పిమ్మట *'యుక్త'* అను పదము కనిపించక పోవుటతో సరియైన అర్థము కొరకు దానిని జోడింపవలసి ఉండును. లేక *'మద'* అనగా *'మదాతిశయత్త'* లేక *'మద–రూప'*: శిఖిపింఛము మద రూపము. పిమ్మట దానర్థము ఇట్లు ఉండును, "శ్రీకృష్ణుడు మదశిఖి పింఛములు కలిగిన శిఖముడులను కలిగినట్టివాడు."

బాహ్యార్థము అదే అయినప్పటికినీ *'విషమ–విష'* అను పదము స్త్రీలకు విషము *(విషయా)* అయిన శ్రీకృష్ణుని సూచించును. పిమ్మట దానర్థము, "ఆ కాంతిపుంజము మా హృదయమున శాశ్వతముగా ప్రకాశించుగాక! స్త్రీలకు విషమైనట్టి వాంఛిత వస్తును పొందు లోభము." ఆతడు కృపతో దర్శనమిచ్చినచో, నేను ఆతడిని సమీపించెదను. కాని అది మిక్కిలి దుర్లభము. దానితో బిల్వమంగళుడు మిక్కిలి దైన్యతను పొందును. మేదినీ *'ఆమిష'* అనగా మాంసము లేక వాంఛిత వస్తు అని తెలుపును. *'ఆమిష'* యొక్క నిఘంటువు అర్థము కూడ 'వాంఛిత వస్తు'.

(6)

ముకులాయమాన నయనామ్బుజం విభో–
ర్మురలీనినాద మకరన్ద నిర్భరమ్
ముకురాయమాణ మృదుగణ్డ మణ్డలం
ముఖపఙ్కజం మనసి మే విజృమ్భతామ్

అరమోడ్పు నేత్రాలతో, వేణునాదమను అమృతముచే నిండినట్టిది, అద్దముల వంటి చెక్కిళ్ళు కలిగిన శ్రీకృష్ణుని ముఖపద్మము నా మనస్సున ప్రకాశించుగాక!

వ్యాఖ్యానము

ఈ శ్లోకములో, బిల్వమంగళుడు స్ఫూర్తికొరకు లాలసతో శ్రీకృష్ణుని ముఖపద్మము పట్ల ఆసక్తమైన మనస్సుతో పలుకుతుండెను. మాధుర్యము మరియు చతురత యొక్క సంపదతో నిండిన భగవంతుని ముఖపద్మము నా మానస సరోవరమున నివసించుగాక! ఆ శ్రీముఖము ఎట్టిది? అది ఆతని వేణునాదపు మకరందముతో నిండి ఉండెను. ఆ శ్రీముఖము రెండు కోమల చెక్కిళ్ళను కలిగి ఉండెను; అవి మెరిసే నీలమణి అద్దాలకు *(ముకురాయమాణ)* వలె ఉండెను.

మరొక అర్థమేమనగా, "ఆ చెక్కిళ్ళు అనేవి రెండు వికసిస్తున్నట్టి పద్మములు*(ముకుర)* మరొక పూర్తిగా వికసించిన ముఖపద్మముపై నెలకొని ఉండుట వంటిది." ఇది ఒక అద్భుత సారూప్యము*(అద్భుత ఉపమేయ)*. లేక, భావవిస్ఫోటనము చెందకుండ దరిజేరుతున్నట్టి గోపికల అరమోడ్పు నేత్రాలు, ఆతని ముఖపద్మముతో అవి స్నేహము చేస్తున్నట్లుగా ఆతని చెక్కిళ్ళపై ప్రతిబింబించును. లేక, శ్రీరాధ యొక్క నేత్రాలు ఖంజన పక్షికి వలె ఆ చెక్కిళ్ళపై ప్రతిబింబించును.

బాహ్యార్థము స్పష్టము. చివరి మూడుశ్లోకాలలో ఉత్కంఠ క్రమముగా అధికమవుతుండును. నాలుగవ శ్లోకములో తన హృదయములో భగవానుడు దర్శనమీయవలెనని కోరుకొనును. ఐదవ శ్లోకములో, భగవానుడు అక్కడే శాశ్వతముగా నిలిచి ఉండిపోవలెనని కోరుకొనును. ఈ శ్లోకములో, భగవానుడు తన శ్రీముఖముతో తన హృదయములో నిలిచి పోవలెనని ఆశించెను. ఉత్కంఠ మరింత అధికమగుటను ఈ క్రింది శ్లోకాల నుండి గ్రహింపవచ్చును(పదకొండవ శ్లోకము వరకు).

(7)

కమనీయ కిశోరముగ్ధమూర్తేః
కలవేణు క్వణితాదృతాననేన్దోః
మమ వాచి విజృమ్భతాం మురారే -
ర్మధురిమ్ణః కణికాపి కాపి కాపి

కమనీయమైన బాలసుందర రూపము కలిగినవాడు, మధురమైన వేణునాదముచే సేవింపబడిన ముఖచంద్రము కలిగినవాడు అయిన శ్రీకృష్ణుని మాధుర్యము లేశమైనను నా వాక్కునందు ఉదయించు గాక!

వ్యాఖ్యానము

"శ్రీకృష్ణుని దర్శింపకుండుట చేత కలత చెందిన ప్రియ-సఖిలకు నేను ఈ వర్ణన ద్వారా ప్రియము చేకూర్చెదను, ఆ మాధుర్య సాగరమును హృదయములో దర్శించుటతో అది ఆనందమును కలుగజేయును." ఈ విధముగా చూచినచో, బిల్వమంగళుడు తన వర్ణనల యొక్క అట్టి అమేయ ఫలితముల ప్రకటనకు స్తంభించుకు పోయెను. పిమ్మట అతడు ఇట్లు పలుకుతుండెను.

శత్రుదమనుడు, శత్రురహితుడు*(మురారిః)* అయిన పరమ సౌందర్య మూర్తి *(మధురిమ్ణః)* యొక్క అల్పకణము*(కణికాః)* నా వర్ణనలలో వ్యక్తమగుగాక! ఏవైనను

కొన్ని *(కాపి కాపి)*, ఆతని కిశోర వయస్సుకు సంబంధించిన సౌందర్యము, అధరముల నడుమ వేణువుతో కూడిన శ్రీముఖము నా వర్ణనలలో వ్యక్తమగు గాక! అతడు ఆ కళల అంశాలలో కొన్నింటిని ప్రకటించెను. ఆతడు అందమైన, యవ్వన, మనోహరమైన ముగ్ధస్వరూపమును కలిగి శ్రావ్యమైన వేణునాద ధ్వనులచే సేవింపబడు లేక స్తుతింపబడు శ్రీముఖచంద్రుడు*(ఆధృత)*.

బాహ్యార్థము ఇట్లు కలదు. నా హృదయములో స్వల్పముగానైనా శ్రీకృష్ణుడు దర్శనమిచ్చుగాక! అని బిల్వమంగళుడు దైన్యతతో పలికెను. అతడు తనను మిక్కిలి హీనునిగా మరియు ధీనునిగా భావిస్తుండెను. అతడు అనేక అంశాలతో కూడిన మాధుర్య స్వరూపమును అతడు అర్థించుట లేదు, కేవలము ఆతని మధురిమను మాత్రమే ఆశిస్తుండెను. అతడు దైన్యత చేత మాధుర్య సాగరమును కాకుండ బ్రహ్మాండమంతటిని ముంచెత్తు తున్నట్లుగా ఆ మధురిమలోని అల్పకణమును మాత్రమే అర్థిస్తుండెను. అతడు ఏమైనను కొన్ని *(కాపి కాపి)* అని మాత్రమే కోరుతుండెను.

(8)

మదశిఖణ్డి శిఖణ్డ విభూషణం
మదనమన్థర ముగ్ధముఖామ్బుజమ్
వ్రజవధూ నయనాంజన రంజితం
విజయతాం మమ వాఙ్మయజీవితమ్

భగవానుడు మద శిఖిపింఛమును శిరస్సున ధరించి, మన్మథుని తిరస్కరించు మనోహరమైన ముఖపద్మముతో, వ్రజస్త్రీల నేత్ర అంజనముచే రంజితమైనది, నా కవిత్వముకు లేక నా సాహిత్య జీవితముకు ప్రాణస్వరూపమైన వస్తు(శ్రీకృష్ణుడు) జయము పొందుగాక!

వ్యాఖ్యానము

బిల్వమంగళుడు తన మనస్సులో భగవానుని మాధుర్యమును స్తుతిస్తూ, హఠాత్తుగా శ్రీరాధతో శ్రీకృష్ణుని ఆంతరంగిక లీలలను దర్శింపవలెనను ఉత్కంఠ స్ఫురించుటతో అతడు హర్షముతో వర్ణిస్తుండెను. నా సాహిత్య జీవితముకు జీవన హేతువుయైన భగవంతునికి సమస్త జయము! ఎందుకనగా నా మనస్సు భగవంతుని వర్ణనలతో నిండినపుడు, పదాలు మరియు పదాల ఉద్దేశ్యము ఏకకాలములో ప్రకటమగును. అది ఇట్లు సూచింపబడెను, “ఇప్పుడు అట్టి ఆంతరంగిక లీలల్లో

అతడిని పాల్గొననిమ్ము." లేక మరొక అర్థము, "నా కవిత్వముకు లేక నా సాహిత్య జీవితముకు కారణమైన దానికి సమస్త జయము!" ఇది "ఘృతమే జీవితము" అనే భావప్రకటనకు వలె ఉండును. అనగా ఘృతము దీర్ఘాయువుకు కారణము. ఈ వాక్య, "నేను వర్ణించు దానికి సంబంధించి నేను ఎందుకు చింతింపవలెను?" అని సూచించును.

అతడు ఏ విధముగా వర్ణింపబడెను? అతడు మద శిఖిపింఛముతో అలంకరింపబడి ఉండెను. ఇది ఐదవ శ్లోకములోని శిఖిపింఛ వర్ణనను పోలి ఉండెను. హృదయములో ప్రేమభావనలు అధికమవుతుండుట చేత ఆతడు మన్థర ముగ్ధ ముఖపద్మమును*(మన్థర)* కలిగి ఉండెను. లేక, ఆతడు*(మన్థర)* మన్మథుని *(మదన)* ఆశ్చర్యపరిచే ఆకర్షణీయమైన ముఖపద్మమును కలిగి ఉండెను. ఆతడు వ్రజ స్త్రీలను చుంబించుట చేత వారి నేత్రాల కాటుకతో రంజితుడయ్యెను.

నయనగోలకపోలం దన్త వాసో ముఖాన్తః
స్తన-యుగల-లలాటం చుమ్బన స్థానమాహుః

"నేత్రాలు, గళము, కపోలము, దంతములు, అధరములు, స్తన్యములు, లలాటము చుంబన స్థానములుగా చెప్పబడెను."(రతిరహస్య 7.1)

బాహ్యార్థము ఇట్లు కలదు, భగవంతుని దర్శనము దుర్లభమని పలుకు సహచరులతో పలికెను. ఒక వ్యాకరణ వివరణ ఇట్లు కలదు, "*కృద్విహితో భావో ద్రవ్యవత్ ప్రకాశతే*": " '*కృత్*' అను దానితో అకృతిక క్రియాపదమును జోడించినచో అది స్వకర్తను మరియు కర్మను ప్రకాశింపజేయును."(మహా-భాష్యము 3.1.67) అట్లే బిల్వమంగళుడు తన వర్ణనలు భగవంతుని ప్రకటింప జేయునని విశ్వసిస్తుండెను. ఈ శ్లోకములో భగవంతుని మాధుర్యమును వర్ణించు తన వర్ణనలు భగవంతునికి అభిన్నములనే స్ఫూర్తితో హర్షముతో వర్ణిస్తుండెను. ఇది అతని మనోస్థితిని "నేనెందుకు చింతింపవలెను?" అని కనపరచును.

(9)

పల్లవారుణపాణిపఙ్కజసఙ్గివేణురవాకులం
ఫుల్లపాటలపాటలీపరివాదిపాదసరోరుహమ్
ఉల్లసన్మధురాధరద్యుతి మంజరీ సరసాననం-
వల్లవీకుచకుమ్భకుంకుమపంకిలం ప్రభుమాశ్రయే

చిగురుటాకుల కంటెను ఎర్రనైనా పద్మహస్తములలోని వేణువు యొక్క ధ్వనులచే గోపికలను కలవరపెట్టువాడు, వికసించిన గులాబీపూల లేదా కలిగొట్టుపూల

ఎరుపును తిరస్కరించు పాదపద్మములను కలిగినవాడు, ప్రకాశిస్తున్నట్టి సుందరమైన అధరకాంతుల సమూహముచే ఒప్పాడుతున్నట్టి ప్రసన్న ముఖారవిందమును కలిగినవాడు, గోపయువతుల కుచకలశముల కుంకుమచే చర్చితమైన దేహము కలిగినవాడు, అయోగ్యుని కూడ యోగ్యునిగా జేయు సామర్థ్యము కలిగినవాడు అయిన ఆ శ్రీకృష్ణుడిని ఆశ్రయిస్తుంటిని.

వ్యాఖ్యానము

రాసలీలలో నర్తించు భగవంతుని పరిశీలించిన పిమ్మట ఆతని మాధుర్య స్ఫూర్తితో, ప్రేమవివశతతో, ఆసక్తితో భగవంతుని బాహ్యముగా దర్శింపదలచిన మనస్సుతో రెండు శ్లోకాలలో బిల్వమంగళుడుఆంతరంగిక దర్శనము(స్ఫూర్తి) కొరకు లాలసతో ప్రార్థిస్తుండెను.

కోట్లాది గోపికల వాంఛలను పూరింప సమర్థుడైన శ్రీకృష్ణుని(ప్రభు) నేను ఆశ్రయించెదను. ఆతడు ఏ విధముగా వర్ణింపబడెను? లేత చిగురుటాకుల వంటి ఎర్రనైనా తన హస్తాలలోని వేణునాద ధ్వనులచే గోపికలను కలతపెట్టువాడుగా వర్ణింపబడెను.

నిశమ్య గీతం తదనఙ్గవర్ధనం
వ్రజస్త్రియః కృష్ణగృహీతమానసాః
ఆజగ్మురన్యోన్యమలక్షితోద్యమాః
స యత్ర కాన్తో జవలోలకుండలాః

"కామవర్ధకమగు శ్రీకృష్ణుని వేణుగీతమును వినినంతనే వ్రజవనితల చిత్తములు ఆతని పట్ల ఆకర్షితమయ్యెను. ఒకరు మరొకరికి తెలియకుండ వారు తమ ప్రియుడు వేచియున్నట్టి ప్రదేశముకు చేరుతుండగా శీఘ్రగతిన వారి కర్ణకుండలములు డోలాయమానముగా కదలాడుతుండెను."(శ్రీమద్భాగవతము 10.29.4)

గోపికలు నర్తించునప్పుడు దహింపబడుతున్న వారి స్తన్యములపై ఆతడు పాదాలు ఉంచుటతో, అవి అసాధారణమైన కాంతితో వెలుగొందు తుండెనని బిల్వమంగళుడు వివరించెను. ఆతని పాదాలు సహజముగానే ఎర్రగులాబీ రంగులో ఉన్నప్పటికినీ, అవి వారి స్తన్యముల స్పర్శతో ప్రఫుల్లితమయ్యెను. కర్పూర చందనాదులతో కూడిన ఆతని పాదాలు గోపికల స్తన్యములపై ఘనీభవించిన స్వేదగంధముతో అభిషేకింపబడుటతో అవి మరింత ఎర్రగా మారిపోయెను *(పాటల)*. 'అమర–కోశము' ప్రకారము, *'పాటల'* అనగా తెలుపు మరియు ఎరుపుల

కలయిక. ఆ పాదపద్మాలు ఎర్రని పాఠల పుష్పమును ధిక్కరించును. లేక ఆతని పాదపద్మాలు *'పాఠలి'* మొక్కను మరియు దాని గులాబీరంగు పుష్పాలను *(పుల్ల-పాఠల)* కూడ ధిక్కరిస్తుండెను, లేక ఎవరైనా *'పాఠల'* మరియు *'పాఠలీ'* పుష్పాలను స్వల్పముగా భిన్నమైన జాతులకు చెందిన రెండు ఎరుపు రంగు పుష్పాలకు వలె గ్రహింపవచ్చును.

ఆతడు తెలుపు, నలుపు మరియు ఎరుపు రంగుల పుష్పాలకు వలె రెండు కాంతివంతమైన అదరములతో ప్రసన్నమైన ముఖారవిందమును కలిగి ఉండెను, అంతేకాకుండ అవి సుధారస సరోవరము కంటెను మధురముగా ఉండెను మరియు గోపికల నేత్రాలను చుంబించుట చేత అంటుకొనిన అంజనపు లేపనముతో ఆతని మందస్మితము ప్రకాశిస్తుండెను. గోపికల కుచకలశముల కుంకుమ చేత చర్చితమైన దేహము కలిగినవాడు. ఆతడు తన వేణునాద ధ్వనులతో గోపికలను కలతపరచి, వారిని చుంబించి ఆలింగనము చేసుకొనెను. బాహ్యార్థము స్పష్టము.

(10)

అపాఙ్గరేఖాభిరభఙ్గురాభి-
రనఙ్గరేఖారసరఞ్జితాభిః
అనుక్షణం వల్లవసున్దరీభి-
రభ్యస్యమానం విభుమాశ్రయామః

గోపవధువుల యొక్క దివ్యసౌందర్య రసచే అనురంజితములై, నిరంతర క్రీగంటి చూపుల ప్రవాహములచే ప్రతిక్షణము సేవింపబడుతున్నట్టి ప్రభువైన శ్రీకృష్ణుడిని ఆశ్రయించెదను.

వ్యాఖ్యానము

అతడు పూర్వము గోపికలు లాలసతో దర్శించినట్టి భగవంతుని హృదయములో దర్శనము కొరకు ప్రార్థిస్తుండెను. గత శ్లోకములోకి వలె, గోపికలను సంతృప్తిపరచగల సమర్థుడైన *'ప్రభు'*వుగా శ్రీకృష్ణుని అతడు ఆశ్రయిస్తుండెను. ఆతడు ఏ విధముగా వర్ణింపబడెను? వ్రజసుందరీమణుల నిరంతర నేత్ర ప్రవాహ ధారలను కొంతదూరము నుండియే నిరంతరాయముగా ఆస్వాదిస్తుండును. ఈ దృష్టి ధారలనేవి వారి క్రీగంటి చూపుల నుండి వెలువడు గంభీర అమృత పద్మములకు వలె ఉండెను. లేక, దినము ఆరంభమైనంతనే తమ ప్రభువు నుండి వియోగము ఏర్పడునను భయముతో, వారు పదేపదే తమ క్రీగంటి చూపులతో

ఆతని దర్శనమును ఆస్వాదిస్తుందురు. వారి కనుబొమ్మలు వక్రములు గాని వారి చూపుల ప్రవాహములు వక్రములు కావు*(అభంగురాభిః)*. ఆ ప్రవాహధారలు కూడ మన్మథుని పరంపర*(రేఖ)* వాంఛలతో నిండి ఉండెను. దానర్థము ఆ చూపుల ప్రవాహములు కోట్లాది మన్మథుల కోరికను వెదజల్లుతుండెను.

మరొక నిర్వచనము ఇట్లు కలదు, శ్రీకృష్ణుని స్వరూపము గోపికల నేత్రాంత దృష్టి రూపములో బాణప్రవాహములకు లక్ష్యముగా ఉండెను, అట్టి బాణాలు మాధుర్యలీలల చేత అలదబడిన కుంకుమతో ఉండెను. మరొక అర్థము ఈ క్రింది విధముగా కలదు. గోపికలు వారి నేత్రాల అంచులలో ఎర్రటి రేఖలను మరియు బయట అంచులలో నల్లటి అంజన రేఖలను*(అపాంగ రేఖాభిః)* కలిగి ఉండిరి. గోపికలు ఎన్నడును పరాజయమును ఎరుగరు*(అభంగురాభిః)* మరియు వారు కోట్లాది మన్మథుల*(అనంగ రేఖ–రస–రంజితాభిః)* వాంఛతో నిండి ఉందురు. బాహ్యార్థము స్పష్టము.

(11)

హృదయే మమ హృద్యవిభ్రమాణాం
హృదయం హర్షవిశాలలోలనేత్రమ్
తరుణం వ్రజబాలసున్దరీణాం
తరలం కించన ధామ సన్నిధత్తామ్

మనోహరమైన విలాసములు గల గోపయువతుల మనస్సును ఎరిగినది, చంచలమైనది, ఆనందముచే విప్పారి కదలాడుతుండు నేత్రాలు కలిగినది, తరుణ వయస్సు కలిగినది అయిన అట్టి అనిర్వచనీయమైన దివ్యకాంతి నా హృదయమున నిలుచుగాక!

వ్యాఖ్యానము

శ్రీకృష్ణుడు రసికశేఖరుడు, ఆతడు శ్రీరాధతో తన ఆంతరంగిక లీలావాంఛను నెరవేర్చుకోదలచి గోపికల ఉత్కంఠతను పెంపొందింప జేసేందుకు వారిని విడిచెను. బిల్వమంగళుడు శ్రీకృష్ణుడు గోపికలతో క్రీడించుటను దర్శింపదలచి, గొప్ప ఉత్కంఠతతో పలుకుతుండెను.

ఈ క్రింది శ్లోకములో అది ఇట్లు వర్ణింపబడెను :

శ్లిష్యతి కామపి చుంబతి కామపి కామపి రమయతి రామామ్
పశ్యతి స స్మిత–చారు పరామపరాయనుగచ్ఛతి వామామ్

"శ్రీకృష్ణుడు తన ప్రియురాలు ఒకరిని ఆలింగనము చేసుకొంటుండెను; ఒకరిని చుంబిస్తుండెను; మరొకచోట మరొకరితో ఆనందిస్తుండెను. మరొకచోట మధుర స్మితముతో మరొకరి వైపునకు ఆశగా చూస్తుండెను. మరొకచోట తనను విడిచి వెడుతున్నట్టి స్త్రీని వెంబడిస్తుండెను."(గీత–గోవిందము 1.44)

గతశ్లోకాలలోకి వలె అతడు శ్రీకృష్ణుని ఒక కాంతిపుంజముగా సంబోధించెను. అనిర్వచనీయమైన *(కించన)* ఆ కాంతిపుంజము *(ధామ)* సంచరించునందున, అది నా హృదయమున ప్రవేశించుగాక! శ్రీకృష్ణుడు విశేషలీలల కొరకు తన హృదయములో ప్రవేశించవలెను. *(మంచః క్రోశన్తి ఇతి న్యాయ* – మండపము అరుపులు అనగా మండపములోని జనుల అరుపులు అని అర్థము.) శ్రీకృష్ణుని గూర్చి ప్రస్తావించునపుడు, ఆతని లీలలను కూడ చర్చింపవలెను. ఈ శ్లోకములో బిల్వమంగళుడు ఇంకను ఇట్లు తెలుపదలిచెను, "దయచేసి ఇతర గోపికలను విడిచి వెంటనే శ్రీరాధతో అక్కడకు వెళ్ళుము." లేక 'నా హృదయములో ప్రవేశించుము' అనే వ్యక్తీకరణను అలంకారికముగా గ్రహింపవచ్చును. "శ్రీకృష్ణుడు నా హృదయ సమానమైన, శ్రీరాధ యొక్క సఖి సమూహములోకి ప్రవేశింపవచ్చును."

ఆతడు ఏ రకముగా వర్ణింపబడెను? ఆతడు నవకిశోరుడు *(తరుణం).* ఆతడు వ్రజయువతులను *(హృదయం)* ఎరుగును. *'హృద్'* అనగా 'ఎరుగుట' అని అర్థము కావచ్చును. ఎందుకనగా, అది వెడుతుండెనను క్రియాపదముతో జోడింపబడుట చేత 'ఎరుగుట'గా సూచింపబడును. లేక శోభ *(హృద్య)* మరియు సౌందర్యము *(విభ్రమ)* కలిగిన స్త్రీలకు ఆతడు మంగళకరునిగా భావింపబడును.

ఆతడు నృత్యముకు సంబంధించిన గతుల నన్నింటిని నెరవేర్చుట కొరకు *(తరలం)* నర్తిస్తుండును. ఆతడు గోపికలందరికి నాయకుడు, ఆభరణములలో నీలమణి *(తరలం)* వంటివాడు. లేక 'ఆతడు గోపికలను సమీపించువాడు'గా కూడ భావింపబడును. ఆతడు హర్షముతో చంచలమైన విశాలనేత్రాలను కలిగినట్టివాడు *(హర్ష–విశాలలోల– నేత్రమ్).*

"హృద్య–విభ్రమాణాం హృదయం" అనే పదబంధమును రూపొందించుట ద్వారా – అతడు హృదయము కలత చెందిన గోపికల *(విభ్రమణం)* భావోద్వేగాలను *(హృద్య)* ఎరిగినవాడని మరొక అర్థము కూడ కలదు.

బాహ్యార్థము, "అట్టి దివ్యకాంతి నా హృదయమున ప్రకాశించుగాక!" మిగతా వర్ణన సమస్తము యథాతథము.

(12)

నిఖిల భువన లక్ష్మీ నిత్యలీలాస్పదాభ్యాం
కమలవిపిన వీథీగర్వసర్వం కషాభ్యామ్
ప్రణమదభయదాన ప్రౌఢిగాఢాదృతాభ్యాం
కిమపి వహతు చేతః కృష్ణపాదామ్బుజాభ్యామ్

సమస్త భువనముల యందలి లక్ష్మీదేవి యొక్క నిత్యలీలలకు ఆశ్రయములైనట్టి, పద్మవనశ్రేణుల గర్వమును అణచునట్టి, నమస్కరించు జనులకు అభయమిచ్చుటలో నేర్పు కలిగినట్టి శ్రీకృష్ణుని పాదపద్మాలు నా మనస్సుకు అనిర్వచనీయమైన ఆనందమును చేకూర్చుగాక!

వ్యాఖ్యానము

ఈ క్రింది వర్ణనలో తెలిపినట్లుగా, ఒక గోపిక శ్రీకృష్ణుని పాదమును ఆమె యెదపై నిలుపుకొనుటను చూచిన బిల్వమంగళుడు హర్షలాలసలతో ఈ విధముగా పలికెను :

కాచిదంజలినాగృహ్ణాత్తన్వీ తాంబూలచర్వితమ్
ఏకా తదంఘ్రికమలం సన్తప్తా స్తనయోరధాత్

"అందమైన ఒక గోపిక ఆతడు నములుచున్న తాంబూలమును ఆదరముగా తన చేతులతో గ్రహించెను. కామేచ్ఛతో సంతృప్తయైన మరొక గోపిక ఆతని పాదాలను తన యెదపై నిలుపుకొనెను." (శ్రీమద్భాగవతము 10.32.5)

తరువాత ఇంకను ఇట్లు తెలుపబడెను, "*మదీయహృదయేఽరుణపాద సరోరుహాభ్యామాక్రీడతామ్*": "ప్రేమచేత మృదువైన తమ హృదయాలలో హర్షముతో ఆతడు తన ఎర్రటి పాదపద్మాలతో క్రీడించుగాక!"(శ్రీకృష్ణకర్ణామృతము 15) ఈ శ్లోకములో పేరును ప్రస్తావింపకున్నను, ఆ గోపికను శ్రీరాధగా గ్రహింపవలెను.

ఆ పాదాలు ఏ విధముగా వర్ణింపబడెను? ఆ రెండు పాదాలు వాటి శీతలము, సుగంధము, మృదుత్వము, సౌందర్యము, మకరందము మరియు మత్తు కలిగించు భ్రమర ధ్వనులతో పంచేంద్రియాలకు ఆహ్లాదమును కలిగించు పద్మ వనముల క్రమవరుసల గర్వమును అణచును. ఆ పాదపద్మాలు సమస్త భువనముల సౌందర్యశోభ సంపద*(లక్ష్మీ)* యొక్క ఆనంద నిధి*(ఆస్పద).* ఆ పాదాలు ఆరాధింప బడును. ఎందుకనగా వాటి శక్తి*(ప్రౌఢి)* శ్రద్ధగా తమను సమర్పించుకొనిన వారికి

(ప్రణమద్) మరియు హృదయపూర్వకముగా శరణువేడిన వారికి మన్మథబాధల నుండి అభయమును ప్రసాదించును.

మరొక అర్థము ఇట్లు కలదు : శ్రీరాధతో ఆంతరంగిక లీలల అనంతరము నేను ఆతని పాదాలకు మర్ధనము చేస్తున్నందున, నా హృదయము లేక మనస్సు ఆతని పాదపద్మముల స్పర్శాసుఖమును పట్టుకొని ఉండుగాక!

బాహ్యార్థము ఇట్లు కలదు : ఆతని పాదస్పర్శ చేత కలిగిన సుఖమును నా హృదయము ధరించి ఉండుగాక! ఆ పాదాలు వైకుంఠ లోకాలతోపాటు సమస్త భువనముల సమస్త సంపదలకు ఆనంద నిధి. లేక ఆ పాదాలు మనస్సుకు ఆశ్రయము అనగా మనస్సున రాసలీలల్లో పాల్గొను ఉత్కంఠతను కలిగి ఉన్నట్టి శ్రీకృష్ణుని విస్తరణయైన నారాయణుని దేవేరీలకు, లక్ష్మీదేవికి ధ్యానవస్తు.

కస్యానుభావోఽ స్య న దేవ విద్మహే
తవాంఘ్రిరేణుస్పర్శాధికారః
యద్వాంఛయా శ్రీర్లలనాచరత్తపో
విహాయ కామాన్ సుచిరం ధృతవ్రతా

"హే భగవన్! నీ పాదపద్మధూళిని స్పృశించెడి మహాద్భాగ్యమును ఈ కాళీయుడు ఎట్లు పొందగలిగెనో మేమెరుగలేము. దీనికొరకు లక్ష్మీదేవి సమస్త కోరికలను త్యజించి కఠోరవ్రతాలను బూని చిరకాలము తపస్సు నొనరించెను."

(శ్రీమద్భాగవతము 10.16.36)

భక్తులకు అభయమును ప్రసాదించు శక్తి కలిగినందున ఆ పాదాలు పూజింపబడును.

సకృదేవ ప్రపన్నో యస్తవాస్మీతి చ యాచతే
అభయం సర్వదా తస్మై దదామ్యేతద్వ్రతం మమ

"ఎవరైనా నన్ను ఆశ్రయించి, ఒక్కసారైనా, 'నేను నీవాడను' అని పలికినచో, నేను ఆ వ్యక్తికి అభయమిచ్చెదనని వాగ్దానము చేసి ఉంటిని." (శ్రీరామాయణము 6.18.33) మిగితా సమస్త వర్ణన యథాతథము.

(13)

ప్రణయపరిణతాభ్యాం శ్రీభరాలమ్బనాభ్యాం
ప్రతిపదలలితాభ్యాం ప్రత్యహం నూతనాభ్యామ్

ప్రతిముహురధికాభ్యాం ప్రస్ఫురల్లోచనాభ్యాం
ప్రవహతు హృదయే నః ప్రాణనాథః కిశోరః

ప్రేమచే నిండినట్టిది, శోభకు ఆలంబనమైనట్టిది, అడుగడుగున లలిత సుందర మైనట్టిది, ప్రతిదినము నూతనమైనట్టిది, ప్రతిక్షణము సుఖమును పెంపొందింప జేయునట్టిది ప్రకాశించు నేత్రాలతో ప్రాణనాథుడు, కిశోరుడు, శ్రీకృష్ణుడు మా హృదయమున ప్రవహించుగాక!

వ్యాఖ్యానము

శ్రీకృష్ణుడు అట్టి రహస్య సంకేతముల ద్వారా శ్రీరాధను కుంజము వైపునకు ప్రేరేపించుటను చూచిన బిల్వమంగళుడు ఆశ్చర్యము, హర్షము మరియు ఉత్కంఠతతో వర్ణింపసాగెను. మన ప్రాణనాథుడు, కిశోరుడు, తన ప్రకాశించు నేత్రాలతో–శ్రీరాధ పట్ల ప్రణయరస ప్రవాహరూపములో మన సఖీలందరి హృదయాలలోకి ప్రవహించుగాక! ఆతడు మనలను ఆ ప్రవాహముతో ముంచెత్తు గాక! లేక, ఆతడు శ్రీరాధలోకి ప్రవహించుగాక! ఎందుకనగా శ్రీరాధ మనకు హృదయ సమానురాలు. మరొక అర్థము,"ఆతడు, తన నేత్రాలతో అద్భుతముగా ప్రకాశిస్తూ, మన హృదయాలలోకి ప్రవహించు గాక!" ఆ నేత్రాలు శ్రీరాధ పట్ల ప్రేమతో ఉత్పన్నమయ్యెను. ఆ నేత్రాలు శోభకు ఆలంబనము. అతడు తిరిగి సవిమర్శనాత్మకముగా పలుకుతుండెను. ఆ నేత్రాలు నిత్యనూతనములై ఉండెను. ఈ రోజు ఆ నేత్రాలను చూచినచో, అవి నిన్నటికంటెను మిక్కిలి అందముగా ఉండును. ప్రతిక్షణము ఆ నేత్రాలు ప్రేమ మరియు సౌందర్యమును వృద్ధిచేస్తుండును. ఈ క్షణములో కనుపించునట్టివి, మరుక్షణములో గతక్షణము కంటెను మరింత అధికముగా మధురమగును. అటుపిమ్మట బిల్వమంగళుడు తన పూర్వ ప్రకటనను సందేహిస్తూ వర్ణిస్తుండెను. ప్రతిక్షణము ఆ నేత్రాలు మిక్కిలి లలితములై ఉండును *(లలితాభ్యామ్)*. క్షణకాలము పిమ్మట చూచినచో, అవి మరింత అధిక ఆకర్షణీయములై ఉండును. ఇదే *'అనురాగ'* స్వభావము. ప్రేమవస్తు సౌందర్యాభివృద్ధి ప్రతిక్షణము నవంనవమగును.

గోప్యస్తపః కిమచరన్ యదముష్య రూపం
లావణ్యసారమసమోర్ధ్వమనన్యసిద్ధమ్
దృగ్భిః పిబన్త్యనుసవాభినవం దురాపమ్
ఏకాన్తధామ యశసః శ్రియ ఐశ్వరస్య

"గోపికలు ఎట్టి తపస్సు నొనరించి ఉండిరో కదా! లావణ్యసారము, సమానాధిక రహితమునైన శ్రీకృష్ణరూపమనే అమృతమును వారు తమ నేత్రాలతో నిరంతరము పానము చేస్తుందురు. ఆ లావణ్యము సౌందర్యముకు, యశస్సుకు, ఐశ్వర్యముకు ఏకాంతధామము. అది అనన్యసిద్ధము, నిత్యనూతనము, పరమ దుర్లభమై ఉండెను."
(శ్రీమద్భాగవతము 10.44.14)

యద్యప్యసౌ పార్శ్వగతో రహోగత–
స్తథాపి తస్యాంఘ్రియుగం నవం నవమ్
పదే పదే కా విరమేత తత్పదా–
చ్చలాపి యచ్ఛ్రీర్న జహాతి కర్హిచిత్

"దేవాదిదేవుడైన శ్రీకృష్ణుడు ఒంటరిగా తమ చెంతనే ఎల్లప్పుడు నిలిచి ఉన్నను, ఆ దేవాదిదేవుని పాదయుగలము వారికి నిత్యనూతనములుగా తోచుచుండెను. చంచల స్వభావము గల లక్ష్మీదేవియే ఆతని పాదపద్మాలను వీడలేకున్నచో, ఒకసారి ఆ పాదాలకు శరణువేడిన ఏ స్త్రీయైనను వాటికి ఎట్లు దూరము కాగలదు?"
(శ్రీమద్భాగవతము 1.11.33)

బాహ్యార్థములో 'శ్రీ' సర్వసంపత్తిని సూచించును(సౌందర్యముకు బదులుగా సౌభాగ్యాలను సూచించును). ఆ నేత్రాలు సకల సౌభాగ్యాలకు ఆశ్రయము. కేవలము ఆతని కటాక్షము చేతనే ఒకరికి సకల సౌభాగ్యాలు సంప్రాప్తించును. మిగితా వర్ణన సమస్తము యథాతథము.

(14)

మాధుర్యవారిధిమదామ్బుతరఙ్గభఙ్గీ –
శృంగారసంకులితశీతకిశోరవేషమ్
ఆమన్దహాసలలితాననచన్ద్రబిమ్బ –
మానన్దసంప్లవమను ప్లవతాం మనో మే

సౌందర్యము అనే సముద్రము నుండి పైకి మదించిన జలతరంగముల రూపమైనట్టి శృంగారముతో కూడిన వేషరచనతో చల్లనైనా లేక అన్నిరకముల తాపాలను హరించునట్టి కిశోరవేషము కలిగినది, అధికమైన ఆనందము చేత కలిగిన మందహాసముతో సుందరమైన చంద్రబింబము వంటి శ్రీముఖము కలిగినట్టిది అయిన ఆనందరస ప్రవాహమున నా మనస్సు తేలియాడుగాక!

వ్యాఖ్యానము

శ్రీరాధను కుంజము వైపునకు ప్రేరేపించి, శ్రీకృష్ణుడు ఆనందముతో ప్రఫుల్లితుడగుటను బిల్వమంగళుని స్మితవదనము నుండి వెడువడుతున్న ప్రేమతో, హర్షముతో వర్ణిస్తుండెను. అది ఆనందము యొక్క నది ప్రవాహము లన్నింటిని ముంచెత్తుటకు వృద్ధి చెందునట్లుగా, నా మనస్సును నిరంతరము ముంచెత్తుగాక! అనగా, "ఆ ఆనందపు నది వరద ప్రవాహము నా మనస్సును ముంచెత్తి అక్కడ క్రీడించుగాక!" ఆ ఆనందపు ప్రవాహమేమిటి? ఎవరి భావనలు శ్రీరాధ చేత గ్రహింప బడవలెనని వాంఛించునో, అట్టి ఆతడు మందస్మితముతో కూడిన లలిత మనోహరమైన చంద్రబింబము వంటి శ్రీముఖమును కలిగి ఉండెను. ఆతడు యవ్వనశరీరమును *(కిశోర-వేషమ్)* కలిగి ఉండెను, అది మిక్కిలి శీతలము మరియు సమస్త తాపాలను నశింపజేయునది. అది చక్కటి వస్త్రాలతో అలంకరింపబడ *(భంగి-శృంగార)* అలలతో మదింపబడి ఉండెను. మన్మథరస, ఆతని చంద్ర బింబము వంటి శ్రీముఖము నుండి వెలువడు కిరణములచే కలత చెందబడిన మాధుర్య సాగరము నుండి ఉద్భవించెను. 'వేశ' అనగా నిఘంటువు ప్రకారము శరీరము. లేక ఆతడు మాధుర్య సాగరము నుండి ఉత్పన్నమైన మన్మథ రస యొక్క మనోహరమైన తరంగాలతో అలంకరింపబడిన వస్త్రాలతో యవ్వన శరీరమును కలిగి ఉండును. లేక ఆతడు మనోహరమైన వస్త్రాలు మరియు మన్మథ రసతరంగాలతో కూడిన యవ్వన శరీరమును కలిగి ఉండును. బాహ్యార్థము యథాతథము.

(15)

అవ్యాజమంజులముఖామ్బుజముగ్ధభావై-
రాస్వాద్యమాననిజవేణువినోదనాదమ్
ఆక్రీడతామరుణపాదసరోరుహాభ్యా-
మార్ద్రేమదీయహృదయే భువనార్ద్రమోజః

సహజ సుందరమైన శ్రీముఖపద్మము యొక్క మనోహర భావనలతో తన వేణునాద వినోదమును ఆస్వాదిస్తూ, లోకములకు చల్లదనమును చేకూర్చునట్టి తేజోరూపము తన ఎర్రనైనా పాదపద్మములతో నా హృదయమున క్రీడించుగాక!

వ్యాఖ్యానము

శ్రీకృష్ణుడు సంకేతాలతో కూడిన వేణునాదాలతో యమునా నది సమీపములోని నిర్మలమైన, ప్రకాశవంతమైన వానీర కుంజము వద్దకు శ్రీరాధను ప్రేరేపించుటను చూచిన బిల్వమంగళుడు సునిశ్చితతో వర్ణింపసాగెను. ఇక్కడ భావ వ్యక్తీకరణ పూర్వపు శ్లోకాలను పోలి ఉండును. ఆ కాంతిపుంజము*(ఓజః)* నా సఖిల*(మదీయ– హృదయే)* హృదయాలలో*(ఆ)* ఆనందముగా*(క్రీడతామ్)* క్రీడించుగాక! లేక శ్రీరాధతో ఆ కాంతి క్రీడించుగాక! ఎందుకనగా శ్రీరాధ మా హృదయము లేక మా హృదయ గుణలక్షణము. ఆతడు – తన రెండు ఎర్రనైనా పాదపద్మాలతో క్రీడించుగాక! ప్రేమ చేత మా హృదయాలు మృదువయ్యెను*(అర్ద్రే)*. లేక, ఆతని పాదస్పర్శతో మృదువుగా మారిన మా హృదయాలలో ఆ తేజోకాంతి క్రీడించుగాక! వియోగములో వారి హృదయములు బాధతో దహింపబడెను మరియు ఆతని పాదాల స్పర్శతో వారి హృదయాలు మృదువుగా మారెను.

ప్రణతదేహినాం పాపకర్షణం
తృణచరానుగం శ్రీనికేతనమ్
ఫణిఫణార్పితం తే పదాంబుజం
కృణు కుచేషు నః కృన్ధి హృచ్ఛయమ్

"నీ పాదపద్మాలను శరణువేడినట్టి శరీరధారుల పూర్వ పాపమును నీ పాదపద్మాలు నశింపజేయును. ఆ పాదములే పచ్చికబయళ్ళలో గోవుల వెంట నడచినవి, లక్ష్మీ దేవికి నిత్యనివాస స్థానములైనవి. నీవు ఒకసారి ఆ పాదాలను కాళీయుని పడగలపై ఉంచినందున, దయచేసి ఇపుడు వాటిని మా గుండెల పైన నిలిపి మా హృదయాలలోని కామమును తొలగించివేయుము."(శ్రీమద్భాగవతము 10.31.7)

అందుకు కారణమేమిటి? శ్రీకృష్ణుడు జగత్తునంతటిని మృదుకోమలము చేయును. లేక ఆతని వేణునాదము జగత్తునంతటిని మృదుకోమలము చేయును. ఆతడు ఆనందముగా వేణునాదము చేయును. అది ఆతనికి స్వప్రేరణను కలిగించును మరియు శ్రీరాధకు ఆతని భావవ్యక్తీకరణలు మరియు దోషరహిత సౌందర్యము(కనుబొమ్మలు, నేత్రాల కదలికలు, నిరక్షర కథనాలు ఆమెకు సంకేతాలుగా పనిజేయును) మిక్కిలి ఆస్వాదనీయములు. ఆతని వేణునాదము యొక్క గూఢప్రేరణ సంకేతాలు ఈ క్రింది విధముగా ఉండును :

కాంచనవల్లి సజ్జిని త్వరయాబ్జవనీం విహాయ తా భ్రమరీః
మధుప మధుసూదనస్త్వాం రమయితుమేష్యత్యసౌ నిభృతమ్

"ఓ కాంచనవల్లీ! ఆడ భ్రమరములు పద్మవనమును త్వరత్వరగా విడిచి వెడుతుండెను మరియు మధుసూదనుడు అనే భ్రమరము మీకు ఏకాంత ప్రదేశములో ఆనందమును చేకూర్చుటకు రాబోతుండెను."

లేక శ్రీరాధ ఎక్కడకు మరియు ఎప్పుడు వెళ్ళవలెనో తెలిపే ఆతని ముఖపద్మ వ్యక్తీకరణలను ఆస్వాదించు వేణునాదమును పోలిన నాదమును చేస్తుండెను.

బాహ్యార్థము, "ఆ తేజోకాంతి నా హృదయమున ప్రకటమగుగాక!" బిల్వ మంగళుడు తన హృదయము యొక్క కఠిన స్వభావముకు భయపడు తున్నప్పటికినీ, శ్రీకృష్ణుని పాదపద్మాల స్పర్శతో అది మృదు కోమలమగునని మరియు అది శ్రీకృష్ణుడు ప్రవేశించుటకు యోగ్యమగునని ముగించెను.

మిగితా వర్ణన సమస్తము యథాతథము.

(16)

మణినూపురవాచాలం వన్దే తచ్చరణం విభోః
లలితాని యదీయాని లక్ష్మాణి వ్రజవీథిషు

వ్రజ వీథులంతటా సుందర మణిమయములైన నూపుర ధ్వనులచే మారుమ్రోగు శ్రీకృష్ణుని పాదాలకు నమస్కరిస్తుంటిని.

వ్యాఖ్యానము

వారిరువురు ఒంటరిగా బయల్దేరిరని, శ్రీకృష్ణుడు ఇతరుల చేత చూడబడకుండ, శ్రీరాధను అనుసరిస్తూ కుంజములో ప్రవేశించెనని గ్రహించిన బిల్వమంగళుడు శ్రీకృష్ణుడిని దూరము నుండి అనుసరిస్తున్నట్లుగా భావిస్తూ, శ్రీకృష్ణుని నూపురుధ్వనులను వినిన హర్షముతో వర్ణిస్తుండెను. శ్రీరాధను అనుసరించే పాదాలకు, ఆమె మార్గమును అనుసరింప సమర్థులైన ఇతరులచే చూడబడకుండునట్టి వారి పాదాలకు *(విభోః)* నేను నమస్కరిస్తుంటిని. ఆతని ఆ పాదాలు మణినూపురుల ధ్వనితో సవ్వడి చేస్తుండెను. దారుల వెంట ఆతని పాదాలను దర్శించిన బిల్వమంగళుడు పలుకుతుండెను. ఆ పాదముద్రలు ఇక్కడ మాత్రమే కాదు, వ్రజ వనములంతటా విరాజమానమై ప్రకాశించును. ఇక్కడ క్రియాపదము *'విరాజమానము'*ను జోడింపబడెను. అవి ఏ విధముగా

వర్ణింపబడెను? అవి మనోహరములు*(లలితాని)*, ఎందుకనగా అవి ధ్వజవజ్రాది వంటి ఇతర చిహ్నముల చేత గుర్తింపబడెను. బాహ్యార్థము స్పష్టము.

(17)

మమ చేతసి స్ఫురతు వల్లవీ విభో-
ర్మణినూపురప్రణయి మంజు శింజితమ్
కమలావనేచరకలిన్ద కన్యకా-
కలహంస-కంఠ-కల-కూజితాదృతమ్

లక్ష్మీదేవికి విహార స్థలమైన పద్మవనమున సంచరించునట్టిది, యమునా నదిలోని రాజహంసల కంఠముల యొక్క మధుర ధ్వనిచే సేవింపబడినట్టిది, శ్రీరాధ యొక్క నూపురధ్వనులతో కూడిన గోపికావల్లభుడైన శ్రీకృష్ణుని అలంకారముల మనోహరమైన ధ్వని నా మనస్సున స్ఫురించుగాక!

వ్యాఖ్యానము

సఖిలతోపాటు వీచ్చేసి బయట వేచి ఉన్నప్పుడు, పద్మవనాలతో అలంకరింప బడిన యమునా నది తీరములోని కుంజవనాలలో శ్రీరాధతో పాటు శ్రీకృష్ణుడు ఆనందిస్తుండగా, శ్రీకృష్ణుని నూపురుల ధ్వనిని వినిన బిల్వమంగళుడు లాలసతో పలుకుతుండెను. గోపస్త్రీలలో శ్రేష్టురాలైన*(వల్లవీ)* శ్రీరాధావల్లభుని*(విభోః)* ఆభరణముల ధ్వని నా మనస్సున ప్రకటమగుగాక! ఆభరణములు ఈ విధముగా వర్ణింపబడెను. విశేషక్రీడ కొరకు ఊర్ధ్వస్థితమైన శ్రీచరణ నూపురముల నుండి ఉద్భవించిన*(ప్రణయి)* ధ్వని*(మంజు)* మనోహరమైనది. లేక *'ప్రణయి'* అనగా 'ఆమె పట్ల ఆతని ప్రేమను సూచించును.' ఆతని మణినూపురుల ధ్వని మనోహరమైనది మరియు అది ఆమె పట్ల ప్రేమను సూచించును.

పద్మవనాలలో నివసిస్తూ కూచుచున్నట్టి కలహంసలచే నూపురధ్వనులు ఆదరణతో ప్రశంసింప బడుతుండెను(యమునా నది యొక్క *కమలా-వనేచర*), అవి చక్కగా కూయదలచి*(కల-కంఠ-కూజితైః)* ధ్వనులను శ్రద్ధతో అభ్యసిస్తుండెను. లేక, బాహ్యార్థము బిల్వమంగళుని హృదయములో భగవంతుని దర్శనముకు సంబంధించిన అతని భావములను వ్యక్తపరచును.

(18)

తరుణారుణకరుణామయవిపులాయతనయనం
కమలాకుచకలశీభరవిపులీకృతపులకమ్

మురలీరవతరలీకృతమునిమానసనలినం
మమ ఖేలతు మదచేతసి మధురాధరమమృతమ్

కొంత ఎఱ్ఱనైనది, కరుణాపూరితమైనది, విశాలనేత్రాలు కలిగినది; శ్రీరాధ యొక్క కలశముల వంటి స్తన్యముల బరువుచే విపులీకృతమైన పులకరింత కలిగినది, వేణునాదముచే చంచలము చేయబడిన మునుల మనస్సులు కలిగినది, మధురమైన అధరము(నందు) కలిగినది అయిన అమృతము(శ్రీకృష్ణుడు) నా మత్తిల్లిన మనస్సున క్రీడించుగాక!

వ్యాఖ్యానము

రాధాకృష్ణుల విశేషక్రీడ ముగిసెనని గ్రహించిన బిల్వమంగళుడు కుంజ రంధ్రములోకి తన ముఖమును దూర్చి, శ్రీకృష్ణుడు శ్రీరాధను పుష్పతల్పముపై కూర్చుండబెట్టి, శ్రమను పోగొట్టుతూ, ఆమెను పునరుత్తేజ పరుస్తుండుటను చూచెను. దానితో ఆనందపు ఉన్మత్తతో ఆ మధుర వస్తువు స్మరిస్తూ వర్ణిస్తుండెను. నా సఖిల యొక్క సౌభాగ్యముకు ఆనందించిన నా హృదయములో ఈ అమృతము క్రీడించుగాక! అమృతసరస్సు ఆస్వాదన కంటెను ఆకర్షణీయముగా మరియు రుచికి ఆహ్లాదకరముగా ఉండే అధరములు ఆ మకరందమును కలిగి ఉండెను. 'విశ్వకోశము' ననుసరించి, *'మధుర'* అనగా "*'రస'*కు వలె మిక్కిలి ప్రియమైనది, మరియు మనోహరమైనది".

ఆ మధుర వస్తు యవ్వనముతో కూడిన నయనాలను కలిగి ఉండెను, అవి మకరందమును గ్రోలి ఎఱ్ఱగా ఉండెను మరియు మన్మథుడు మత్తును వెదజల్లుటతో అవి సహజముగానే ఎఱ్ఱనివై ఉండెను. నేత్రాలు కరుణతో నిండి, ఆ కరుణను వెదజల్లుతుండెను, ఆమెకు వింజామరను వీస్తూ శ్రమను పోగొట్ట దలచుటతో, ఆతని హృదయములో అది అట్లు ఉద్భవించెను. శ్రీరాధను పొందిన ఆనందముతో ఆతని సహజ విశాలనేత్రాలు మరింత అధికముగా విశాలము లయ్యెను*(విపుల)*. శ్రీరాధ సౌందర్యమును చూచినందున ఆతని నేత్రాలు దీర్ఘము లయ్యెను*(ఆయత)*. శ్రీరాధ యొక్క కుచకలశముల పూర్వ స్పర్శాతిశయము చేత ఆమె ఆతని ప్రక్కన కూర్చుండినప్పుడు ఆతడు పులకించిపోయెను*(విపులీ)*.

ఆమెకు శ్రమ నుండి ఉపశమనము కలిగిస్తూ, రాసక్రీడ కొరకు ఆమెను తిరిగి మరలా ఉత్తేజపరచుటకు ఆతడు మృదువుగా వేణునాదము చేస్తుండెను. అది చూచిన బిల్వమంగళుడు 'కైముత్యము'(ఇంకెంత)తో ఇట్లు పలుకుతుండెను,

"ఆ మధుర వస్తు తన వేణునాదముతో మౌనముగా ఉండువారి*(ముని)* పద్మ హృదయాలను కూడ ద్రవింపజేయును." అంతేకాకుండ, ఎవరైనా ఆతని పాదాల పడినచో అహంకారమును ప్రదర్శించుటకు సిద్ధముగా ఉండును. ఏమైనను ఇది శ్రీరాధను మరింకెంత అధికముగా ప్రభావితము చేయవలెను.

బాహ్యార్థము ఈ క్రింది విధముగా కలదు. ఆతని మాధుర్యము మేరు పర్వతముకు వలె కఠినముగా మరియు స్థిరముగా ఉండు జ్ఞానుల మనస్సులను, పద్మాలకు వలె మృదువుగా మరియు అస్థిరముగా*(తరలీ)* చేయును.

(19)

ఆముగ్ధమర్ధనయనామ్బుజచుంబ్యమాన -
హర్షాకులవ్రజవధూమధురాననేన్దోః
ఆరబ్ధవేణురవమాత్తకిశోరమూర్తే-
రావిర్భవన్తు మమ చేతసి కేఽ పి భావాః

మురళీనాదముచే మైమరచి ఉన్నట్టి వ్రజస్త్రీల ముఖములను అరమోడ్పు పద్మ నేత్రాలతో విలాసముగా వీక్షిస్తూ వేణునాదము చేసున్నట్టి కిశోరుని అనిర్వచ నీయములైన భావనలు నా మనస్సులో ఆవిర్భవించుగాక!

వ్యాఖ్యానము

శ్రీరాధ క్రీడింపవలెనను లాలసను తిరిగి పునరుజ్జీవితము చేసుకొనినంతనే, శ్రీకృష్ణుడు తన వామ పార్శ్వభాగమున ఉన్నట్టి ఆమె వైపు అరమోడ్పు నేత్రాలతో వీక్షించెను. ఆ దృశ్యమును దర్శించిన బిల్వమంగళుడు వర్ణింపసాగెను. శ్రీకృష్ణుని అనిర్వచనీయమైన ఆ భావము నా హృదయములో ప్రకటమగుగాక! ఆతడు కోట్లాది మన్మథుల కంటెను అధికముగా కలవరపెట్టు కిశోర రూపమును, పూర్వము కంటెను మరింత అధికముగా మధురమైన వేణురావముతో ప్రకాశింపజేయును. ఆతడు తన అర్ధనయనామ్బుజాలతో, హర్షముకు గురైన, శ్రేష్ఠవ్రజవధువు యొక్క ముఖచంద్రమును ముగ్ధముగా చుంబించెను. బాహ్యార్థము స్పష్టము.

(20)

కలక్వణితకఙ్కణం కరనిరుద్ధపీతామ్బరం
క్లమప్రసృతకున్తలం గలితబర్హభూషం విభోః
పునః ప్రకృతిచాపలం ప్రణయినీభుజాయన్త్రితం
మమ స్ఫురతు మానసే మదనకేలిశయ్యోత్థితమ్

హస్తకంకణములు ధ్వని చేస్తుండగా, నిద్రలో జారిన పీతవస్త్రాలను పట్టుకొని, జుట్టును సవరించుకొని, శిఖిపింఛమును భూషణముగా ధరించి, మదనకేళి శయ్య పై నుండి లేవబోవునంతలో, ప్రియురాలు నిరోధిస్తూ, తన హస్తభుజాలతో ఆలింగనము చేసుకొనగా, కొంతసమయము అట్లే ఉండిపోయి, మరలా పైకి లేచునట్టి శ్రీకృష్ణుడు నా మనస్సున స్ఫురించుగాక!

వ్యాఖ్యానము

శ్రీరాధ యొక్క రాసకేళి పట్ల లాలసను చూచిన 'రసికశేఖరుడు' అయిన శ్రీకృష్ణుడు ఆమె ఉత్కంఠను తిరిగి ఉద్దీపన చేసేందుకు మరియు ఆమె ఉత్కంఠ ప్రభావమును వీక్షించుటకు ఆతడు రాసరంగముకు వెడుతున్నట్లుగా పైకి లేవబోయెను. ఆమె ఆతడిని వెళ్ళకుండ నిరోధిస్తుండుటను చూచిన బిల్వమంగళుడు వర్ణింపసాగెను. ప్రేమ అను శయ్యపై నుండి పైకి లేచునట్టి మదనకేళి సమర్థుడైన శ్రీకృష్ణుడు *(విభోః)* నా మనస్సున స్ఫురించుగాక! *'ఉత్థితమ్'* అనే పదము('ఆతడు లేచెను' అనే అర్థము కాకుండ) పైకి లేచు ఆతని స్థితిని వ్యక్తీకరించుటకు వినియోగించుదురు. అట్లు పైకి లేస్తూ ఆతడు తన రెండు హస్తాలతో పీతవస్త్రాలను సర్దుకొనెను. పూర్వపు లీలలో వారు వస్త్రాలను మార్పిడి చేసుకొనిరి, ఆమె ఆతని పీతవస్త్రాలను ధరించి ఉండెను. దానితో ఆతడు తన వస్త్రాలను వెనక్కి తీసుకోదలచుటతో, ఆమె ప్రతిఘటించెను, దానితో ఆతడు తన వస్త్రాల కొరకు తన హస్తాలను రెండింటిని వినియోగించెను. పైకి లేచునప్పుడు కంకణముల సవ్వడి వినిపించెను. అలసట చేత, ఆమె కొప్పుముడి, ఆతని ముంగురులు చెదిరెను. ఆతని శిఖిపించము, ఆమె ఆభరణము రాలిపడెను. అనగా ఆమె కొప్పుముడిలో శిఖి పింఛ ఆభరణమును మరియు ఆతని ముంగురులు రత్నాలపట్టితో బంధింపబడి ఉండెనని గ్రహింపవలెను. శయ్యపై నుండి లేచునప్పుడు వారిరువురిలో సహజముగానే చాపల్యము కనిపించును *(ప్రకృతి–చాపలమ్).* అటుపిమ్మట ఆ వస్త్రాలను విడిచి, ఆతడు తన రెండు హస్తాలతో ఆమె కంఠమును ఆలింగనము చేసుకొని, శయ్యపై కూర్చుండబెట్టెను. *'ప్రకృతి–చాపలమ్'* అనగా శ్రీకృష్ణుడు ఆమె స్తన్యమును లేక అదరాలను అందుకొనుట వంటి సాహసోపేతమైన చర్యలలో *(ప్రకృతి–ప్రకృష్ట కృతి)* మిక్కిలి వేగవంతుడని కూడ గ్రహింపవచ్చును. శ్రీకృష్ణుని హస్తాలను శ్రీరాధ తన హస్త భుజాలతో *(భుజ యంత్రితమ్)* నిరోధించెను, ఇది ప్రేమికుని కోరికలను అవిరోధిత పద్ధతిలో నిరోధించుట.

స్తనాధరాదిగ్రహణే హృత్ప్రీతావపి సంభ్రమాత్
బహిః క్రోధ వ్యధితవత్ ప్రోక్తం కుట్టమితం బుధైః

" 'కుట్టమిత్థా' అనగా ప్రేమికుడు తన ప్రియురాలి స్తన్యమును లేక అదరములను బలవంతముగా స్పృశించినపుడు ఉద్రేకములో బాహ్యాకోపమును ప్రదర్శించుట."
(ఉజ్వల–నీలమణి 11.49)

'మమ' అనే పదముకు బదులుగా, 'మహః' (వైభవము) అనే పదము కూడ గోచరించును. శయ్యపై నుండి పైకి లేచు ఆతని వైభవము నా మదిలో స్ఫురించు గాక!

బాహ్యార్థములో, బిల్వమంగళుడు తన మనసులో అట్టి దృశ్యము స్ఫురింప వలెనని అర్థిస్తుండెను. కొందరు శ్రీకృష్ణుడు శయ్యపై నుండి పైకి లేచు లీల రాత్రి ముగిసే సమయముకు జరుగుతుండునని చెబుతుందురు.

(21)

స్తోకస్తోక–నిరుధ్యమానమృదులప్రస్యన్దిమన్దస్మితం
ప్రేమోద్భేదనిరర్గలప్రసృమరప్రవ్యక్తరోమోద్గమమ్
శ్రోతుం శ్రోత్రమనోహరం వ్రజవధూలీలామిథో జల్పితం
మిథ్యాస్వాపముపాస్మహే భగవతః క్రీడానిమీలద్దృశః

అంతరంగము నుండి ఉబుకువస్తున్నట్టి మందస్మితమును నిరోధింపలేనట్టివాడు, గోపస్త్రీల పట్ల ప్రేమచేత రోమాంచితుడై, శ్రోత్రమనోహరమైన వారి పరస్పర సంభాషణలను వినదలచి క్రీడగా మూసుకొనినట్టి నేత్రాలు గల శ్రీకృష్ణుని కపట నిద్రను ఉపాసిస్తుంటిమి.

వ్యాఖ్యానము

శ్రీరాధ మరియు శ్రీకృష్ణుడు తిరిగి లీలలను ఆరంభించుటను చూచిన బిల్వమంగళుడు సఖిలతో కూడి దూరముగా వెళ్ళెను. లీలలు చివరి దశకు చేరుకొనెనని గ్రహించిన బిల్వమంగళుడు తిరిగి కుంజమును సమీపించెను. శ్రీకృష్ణుడు బయట ప్రియ సఖిల నూపుర ధ్వనులను విని, శ్రీరాధ వారితో చేసే పరిహాస చతురతను వినదలచి కపటనిద్రను నటించెను. అది చూచిన బిల్వమంగళుడు కాల్పనికతతో వర్ణింపసాగెను. సమస్త సంపదలు సౌందర్యము *(భాగవతః)* వంటి వాటితో కూడిన శ్రీకృష్ణుడిని మనము దర్శించెదము *(ఉపాస్మహే)*, ఆతడు కపట నిద్రతో వ్రజస్త్రీల క్రీడాప్రజల్పాలను వినదలిచెను. ఆ ప్రజల్పాలు ఏ

విధముగా వర్ణింపబడెను? అది కర్ణములు మరియు మనస్సులను హరించునట్లుగా ఉండెను :

"ఆహా! వారు మమ్మల్ని విడిచి, 'పున్నాగ' పూలను(తెల్లతామర లేక ఉత్తమ పురుషుల) కోసేందుకు ఒంటరిగా వనమున ప్రవేశించిరి. ఏమైనను, అదృష్టవశాత్తు వారు అక్కడి దర్భగ్రాసము చేత మన నుండి విడిపోలేదు. సుద్యుమ్నుడు(స్త్రీగా మారినవాడు) మరియు శిఖండి(పురుషునిగా మారినవాడు) అక్కడకు వచ్చిరని విని ఉంటిమి. వారిరువురు వారి విద్యలను అభ్యసించిరి. అది నిజమేనా?" ఈ విధముగా సఖిలు పరిహాసముగా పలుకుటను వినిన, ఆతడు ముసిముసి నవ్వులతో *(స్తోకా–స్తోకా)* ఉబుకువస్తున్నట్టి*(ప్రస్యంది)* మందస్మితమును నిరోధించెను.

"ఆహా! వారు శిఖండికి శిక్షణనిచ్చినట్టి శిక్షకులు. నన్ను కూడ వారికి నన్ను కళంకినీగా మార్చదలచి, ఆతడు నన్ను చేతితో బంధిస్తూ, చూపులతో భ్రష్టుపట్టిస్తుండెను. నిద్రతో ఆలింగనము చేసుకోబడిన శిఖండి మన నగరముకు ఒంటరిగా వచ్చెను – నా ప్రియసఖుడు మరియు నా ధర్మసంరక్షుడు – మీ చేత గమనింపబడకుండ నాతో ఈ విధముగా పలికెను :

'నేను నా మిత్రుడైన సుద్యుమ్నునితో కలిసి సఖిలచే నియమింపబడిన కుంజమును చేరుకొంటిని. సఖిలచే ప్రార్థింప బడినందున, నేను వారికి నా విద్యను బోధించితిని. ఇప్పుడే నేను నా మిత్రుని విద్యానైపుణ్యతను పరీక్షించుటకు వారి వద్దకు వెళ్ళివచ్చితిని. వారు ఇప్పుడు ఆ విద్యలో నిన్ను దీక్షితుని చేయమని ప్రార్థిస్తూ నన్ను ఇక్కడకు పంపిరి. దయచేసి ఈ విద్యను అభ్యసింపుడు.'

"అది వినిన నేను, వారిపై ఆగ్రహించి, వారి గురువును దూషించితిని. నీవు దూషితుడవు మరియు ఆతని చేత కామముతో చూడబడినందున, నేను నీతో పలుకకూడదు."

ఈ విధమైన చతురతతో కూడిన పలుకులను వినిన ఆతని శరీరమంతయు రోమాంచితమయ్యెను. ప్రేమ ఉద్భవించుటతో, దానిని ఆతడు ప్రయత్నించినను నిరోధింప లేకపోయెను.

బాహ్య లేక సాంప్రదాయిక అర్థములో *'శ్రోత్రమనోహరం'* అనగా 'సంభాషణలు ఆతని కర్ణములకు మనోహరములై ఉండెను'. 'బ్రహ్మసంహిత' ఇట్లు చెబుతుండెను, "*అంగానీ యస్య సకలేంద్రియ వృత్తిమన్తి*" అనగా 'భగవంతుని జ్ఞానేంద్రియాలు ఇతర ఇంద్రియాల విధులను నిర్వహించును'. అందుచేత శ్రవణము ద్వారా శ్రీకృష్ణుని ఇతర ఇంద్రియాలు కూడ ప్రీతిచెందును. మిగితా వర్ణన సమస్తము యథాతథము.

(22)

విచిత్రపత్రాంకురశాలిబాలా-
స్తనాన్తరం యామ వనాన్తరం వా
అపాస్య బృందావనపాదలాస్య-
ముపాస్యమన్యం న విలోకయామ

మకరాది పత్రరచనలచే శోభిల్లు గోపకన్యకల స్తన్యముల మధ్యమముకు గాని విచిత్రములగు పత్రాలు అంకురములతో విలసిల్లు అరణ్య మధ్యమముకు గాని వెళ్ళుదుము గాక! వృందావనమున కోమల శ్రీకృష్ణపాదాల సుందర నృత్యమును విడిచి మరొక ఉపాసన రూపమును దర్శింపలేము.

వ్యాఖ్యానము

రాసక్రీడ సమయములో త్యజింపబడిన గోపికలు అక్కడకు వచ్చునేమోనని సందేహిస్తూ, శ్రీరాధ కొంతమంది సఖిలను బయటకు పంపుతూ, "కొన్ని చంపక పుష్పాలను కోసుకొని, శీఘ్రముగా రమ్ము" అని ప్రేరేపించెను. ఇతర అనేక సఖిలతో కూడి బయటకు వస్తూ బిల్వమంగళుడు శ్రీకృష్ణుని పట్ల కంటెను శ్రీరాధ పట్ల అధిక స్నేహము గల సఖిగా సవిచారము చేయసాగెను. ఆ సమయములో శ్రీరాధ సేవ నుండి తాత్కాలికముగా వంచింపబడినట్టివాడు.(ఈ శ్లోకములో శ్రీరాధ పట్ల తన విశ్వాసమును ధ్రువపరిచెను. దాని తరువాత మూప్పైమూడు శ్లోకాలలో గోపికలు శ్రీకృష్ణుని దర్శనము కొరకు ప్రార్థిస్తుండిరి.)

మనము శ్రీకృష్ణుని చెంతనే*(యమ)* ఉండిపోవలెను. ఆతడు తన హృదయములో చిత్రపత్రాంకురాలతో అలంకరింపబడిన శ్రీరాధ*(బాలా)* యెదను వహించి ఉండును. ఎందుకనగా ఆతడు ఆ విధముగా ఆమెను ఆ కుంజములో అట్లు అలంకరించి ఉండెను. లేక మనము మరొక వనములో పూలు కోసెదము. *'వృందావన-పాదం'* అనగా 'నియంత్రించువాడు*(దా)* వృందావన సంరక్షకుడు *(వృందావన-ప)* శ్రీకృష్ణుడు'. ఇది వారసత్వమును నియంత్రించే *'దాయా-ద'* అనే పదమును పోలి ఉండును. ఆమె నర్తించి*(లాస్యమ్)* ఆతడిని తన ఆధీనములోకి తెచ్చుకొనును. ఇక ఇతరులెవరినీ తమ ఆరాధనకు యోగ్యులుగా*(ఆపాస్యమ్)* పరిగణింపకుండ ఆతడు ఉపాసించు వ్యక్తియైన శ్రీరాధను మనము ఉపాసించెదము.

మరొక అర్థము కూడ కలదు. బిల్వమంగళుడు మొదట అక్కడకు వెళ్ళి రాధాకృష్ణుల సద్గుణములను ప్రకటించిన సఖిలను కొందరిని వినిన పిమ్మట వారి

పట్ల సమ ప్రేమ స్వభావముతో ఆశ్రయిస్తూ సునిశ్చితతో వర్ణిస్తుండెను. వారు ఇట్లు పలికిరి: "హే సఖి! మనము దుఃఖిత గోపికలు శ్రీకృష్ణుని కలుసుకొనునట్లుగా చేసి వారిని సంతోషపెట్టవలెను."

ఆతడు తనను ఈక్రింది విధముగా ప్రకటించుకొనును. వియోగము చేత, నీరసముతో పాండువర్ణములోని వ్రజస్త్రీలు శ్రీకృష్ణునితో ఏకాంత లీలలకు అవకాశము లభింపక, ఇంకను చిత్రవిచిత్ర పత్రాలను మరియు అంకురాలను పట్టుకొని, శరదృతువు మేఘాలకు*(స్తనా)* వలె విలాపధ్వనుల చేస్తున్నట్టి వారి నడుమ మనము పడిపోయెదము గాక! లేక మనము వనముకు వెళ్ళి పూలను సేకరించెదము. అతడు దారిలో శ్రీరాధ మరియు శ్రీకృష్ణుని పాదముద్రలను గుర్తించి, "యుగళకిశోరుల జంట ఇక్కడ కలదు" అని తెలిపేందుకు ఉత్సాహముగా ఉండెను. దానితో అతడు ఇట్లు పలికెను, "ఎవరి పాదముద్రలు వృందావనములో నర్తించునో, ఆ యువ ద్వంద్వరత్నమును తప్ప ఇతర అన్యోపాసనను మనకు యోగ్యముగా భావింపరాదు*(పద-లాస్యమ్).* మనము వారిరువురినే సేవింపవలెను."

శ్రీకృష్ణుని పై కంటెను శ్రీరాధ పట్ల అధిక ప్రేమను కలిగి ఉండు సఖిలను *'సఖి-స్నేహాధిక'* లుగా పిలువబడుదురు. శ్రీకృష్ణుడు మరియు శ్రీరాధ పట్ల సమ ప్రేమను కలిగి ఉండు ఇతరులు *'సామ-స్నేహ'* లుగా పిలువబడుదురు.

బాహ్యార్థము ఈ విధముగా కలదు. బిల్వమంగళుడు మూర్ఛిల్లి దారిలో పడిపోవుటను చూచి, అతని సహచరులలో ఒకరు ఇట్లు పలికిరి, "కృపాలుడైన శ్రీకృష్ణుడు *'అంతర్యామి'* గా సమస్తము. కనుక మీరు 'విఠలుడు' లేక 'శ్రీరంగనాథుని' విగ్రహరూపాలను దర్శించుట లేక స్మరించుటను చేయవలెను." పిమ్మట అతడు తనకు స్వాంతన కలిగిస్తున్నట్టి తన స్నేహితులతో సునిశ్చితితో పలికెను. మనము ఒక స్త్రీ స్తన్య మధ్యమున విషయమగ్నము కావలెనా లేక వృందావనముకు *(వనాన్తరమ్)* వెళ్ళవలెనా లేక వృందావనముకు వెళ్ళు యోగ్యత లేనందున మరో వనముకు వెళ్ళవలెనా అని పలికెను. వృందావనములో నర్తించు శ్రీకృష్ణుని తప్ప ఇతరులెవరినీ మనము ఉపాసింపదలచరాదు. ఈ అర్థములో, *'విచిత్ర-పాత్రాం కురశాలీ'* (రంగురంగుల పత్రాలు మరియు రెమ్మలతో కూడినది) అనే పదము స్తన్యమును మరియు వనమును రెండింటినీ సవరించును. 'కృష్ణ' అను విషయము, విశేషముగా ప్రస్తావింపబడకున్నను తాత్పర్య విశేషణము *'వృందావన-పద-లాస్యమ్'* (వృందావనములో నర్తించుట) ద్వారా అవగాహన చేసుకోవచ్చును.

(23)

సార్ధం సమృద్ధైరమృతాయమానై –
రాతాయమానైర్మురలీనినాదైః
మూర్ధాభిషిక్తం మధురాకృతీనాం–
బాలం కదా నామ విలోకయిష్యే

అమృతము వలె క్రియాశీలము, రాగతానాదుల చేత సమృద్ధిశీలము, అంతటా విస్తరించునట్టి మధురములైన వేణునాదములతో అందరికినీ ఆనందమును కలిగింప జేస్తూ, సుందరరూపము కలిగిన వారలలో శ్రేష్టుడగు ఆ బాలకృష్ణుని నేను ఎప్పుడు చూచెదనో కదా!

వ్యాఖ్యానము

బిల్వమంగళుడు పూలను సేకరించి సఖిలతో కుంజము వద్దకు తిరిగి వస్తూ, ధ్యానములో శ్రీరాధ *'రస'* ను ఆస్వాదించుటకు ఉత్సాహము లేకుండుటను చూచెను (శ్రీకృష్ణుడు విడిచి వెళ్ళినందున), ఆమె సమస్త సన్మంగళకరమైన గర్వము మరియు మాన గుణముల చేత పరమ స్వతంత్ర ప్రేమికురాలు*(స్వాధీన– భర్తృక).* *'రస'* పోషకులైన యుగళజంట(శ్రీరాధ మరియు శ్రీకృష్ణులు) లేకుండుటతో *'రస'* శుష్కించినట్లుగా అనిపించును. బిల్వమంగళుడు తనను కూడ అట్టి స్థితిలోనే చూచుకొనెను. దానితో అతడు చర్చలను వినదలచి ఉత్కంఠతో కుంజము నుండి బయటకు వెళ్ళినప్పుడు, శ్రీకృష్ణుని పట్ల వియోగముతో ఆ ఉత్కంఠను పెంచుకొను కోరికతో, ఆతడిని వెదుకుటకు బయటకు వెళ్ళిన దుఃఖిత సఖిలను చేరుకొనును. శ్రీకృష్ణుని వెదుకునప్పుడు, ఆతని వినికిడైనంతనే, ఆతడిని దర్శించు ఉత్కంఠతో వారు ప్రేరేపింపబడిరి. బిల్వమంగళుడు అట్టి శ్రీకృష్ణుని దర్శించు ఉత్కంఠతో కూడిన వారి చర్చలను బాహ్యాంతర అర్థాలతో వర్ణిస్తూ ప్రకటించెను. ఇది ముప్పై మూడు శ్లోకాల వరకు కొనసాగును. ఒకరు ఈ శ్లోకాల నుండి మూడు రకాల అర్థాలను గ్రహింపవచ్చును(సఖి యొక్క ప్రకటన, అతని అంతరంగ ప్రకటన మరియు బహిరంగ ప్రకటన). అది ఈ విధముగా తెలుపబడెను, *'సంభోగో విప్రలంభశ్చ శృంగారో ద్వివిధో మతః'* : మాధుర్యరస రెండు రకాలు – సంభోగము మరియు విప్రలంబము.

న వినా విప్రలమ్భేన సమ్భోగః పుష్టిమశ్నుతే
కాషాయితే హి వస్త్రాదౌ భుయాన్ రాగో వివర్ధతే

"విప్రలంభము లేకుండ సంభోగము పుష్టినొందదు, ఒక వస్త్రముకు రంగును అలదినప్పుడు దాని తేజస్సు పెంపొందును."(ఉజ్జ్వల–నీల–మణి 15.3)

వియోగము*(విప్రలంభ)* నాలుగు రకములు : *'పూర్వ–రాగ'* (సమావేశముకు ముందుగానే), *'మాన'*(గోపికల కోపము చేత ఏర్పడిన వియోగము), *'ప్రేమ–వైచిత్య'* (ప్రేమలో కలత) మరియు *'ప్రవాస'*(సమావేశానంతర వియోగము). *'ప్రవాసము'*లో రెండురకములు : ఉద్దేశ్యపూర్వకముగా శ్రీకృష్ణుని చేత ఏర్పాటు చేయబడిన వియోగము, మరియు ఎట్టి ఉద్దేశ్యము లేకుండ ఏర్పడిన వియోగము. ఉద్దేశ్య పూర్వకమైన వియోగము రెండు రకములు. అవి స్వల్పదూర ప్రవాసము మరియు సుదూర ప్రవాసము(మథురా వంటి). సుదూర ప్రవాసము వలన ఏర్పడిన వియోగ దుఃఖము చేత పది దశలు ఏర్పడును.

చింతాత్ర జాగరోద్వేగో తానవం మలినాంగతా
ప్రలాపో వ్యధిరున్మాదో మోహో మృత్యుర్దశా దశ

పది దశలు : "చింత, జాగృదావస్థ, ఉద్రేకము, సన్నబడుట, మలిన శరీరము, ప్రలాపనలు, వ్యాధి, ఉన్మాదము, మోహము మరియు మృత్యువు."

(ఉజ్జ్వల–నీల–మణి 15.167)

ఈ దశలు ఈ పుస్తకములోని వివిధ శ్లోకాలలో వివరింపబడెను. ప్రస్తుత ఇరవై మూడవ శ్లోకము ఆందోళన*(చింతా)*ను వివరించును. ఇరవై ఏడవ శ్లోకము ప్రలాపనలను వివరించును. ముప్పైరెండవ శ్లోకము ఆందోళన*(ఉద్వేగ)*ను వివరించును. ముప్పై ఏడవ శ్లోకము మోహము*(మోహ)* మరియు నలభైయవ శ్లోకము అనారోగ్యము*(వ్యాధి)*ను వివరించును. నలభై మూడవ శ్లోకము శారీరక శ్రమతో సన్నబడుటను*(తానవమ్)* వివరించును.

ముందుగా బిల్వమంగళుడు తనను స్వాంతన పరుస్తున్నట్టి సఖిలతో పలుకు తుండెను, గోపికలు చిన్తోత్కంఠతతో శ్రీకృష్ణుని దర్శనము కొరకై ధ్యానించు వారి పలుకులను సూచిస్తూ, నేనెప్పుడు బాలకిశోరుని వేణునాద ధ్వనుల ప్రాకట్యమును చూచెదను? ఆ వేణునాద ధ్వనులు శృతి మరియు స్వరాల మాధుర్యతల చేత పుష్టి*(సమృద్ధైః)* నొందును. ఆ ధ్వనులు అమృతము*(అమృతాయ మానైః)*కు వలె పనిచేయును. ఆ ధ్వనులు లక్ష్మీదేవిని కూడ ఆకర్షించునందున, అవి తమ మాధుర్యతతో బ్రహ్మాండము యొక్క కవచమును ఛేదించుకొని వైకుంఠము వరకు వ్యాపించును*(ఆతాయమానైః)*. అది ఈ విధముగా చెప్పబడెను :

రున్దన్నంబు-భృతశ్చమత్కృతి-పరం కుర్వన్ ముహుచ్చుంభురుం
ధ్యానాదంతరయన్ సనందన-ముఖాన్ విస్మపాయన్ వేదసమ్
ఔత్సుక్యావలిభిర్ బలిం చతులయన్ భోగేంద్రమ్ ఆఘుర్ణయన్
భిన్దనన్ద-కటాహ-భిత్తిమభితో బభ్రామ వంశీ-ధ్వనిః

"శ్రీకృష్ణుని వేణునాద ప్రకంపనము అంతటా సంచరిస్తూ వర్ష మేఘాల కదలికలను నిరోధించెను. గంధర్వులను పూర్తి ఆశ్చర్యముకు గురిజేసెను. సనకసనాదుల వంటి గొప్ప సాధువుల ధ్యానమును కదిలించెను. అది బ్రహ్మదేవునిలో అద్భుతమును సృష్టించెను. బలి మహారాజును తీవ్రలాలసకు గురిజేసెను. అనంతునికి మైకము కలిగించెను మరియు విశ్వ ఆవరణలోకి చొచ్చుకుపోయెను."

(విదగ్ధ-మాధవము 1.27)

శ్రీకృష్ణుడు ఆ అందమైన రూపాలలో శ్రేష్టమైనట్లుగా*(మూర్ధాభిషిక్తమ్)* విశ్వవ్యాప్తముగా గుర్తింపబడెను. శ్రీకృష్ణుడు శ్రీరాధకు ఎక్కడకు వెళ్ళవలెనో తెలుపుటకు రహస్య సంకేతాలను పంపునని బిల్వమంగళుని అంతరార్థము. మిగితా వర్ణన సమస్తము యథాతథము. ఏమైనను బాహ్యార్థము ఈ శ్లోకము అతడిని స్వాంతనపరచుటకు ప్రయత్నిస్తున్నట్టి సఖిలకు సమాధానముగా ఉండును.

(24)

శిశిరీకురుతే కదా ను నః
శిఖిపిచ్ఛాభరణః శిశుర్దృశోః
యుగలం విగలన్మధుద్రవ-
స్మిత-ముద్రామృదునా ముఖేందునా

శిఖి పింఛమును ఆభరణముగా ధరించిన బాలకృష్ణుని తేనెలొలుకు చిరునవ్వుతో కూడిన మృదువైన ముఖచంద్రము ఎప్పుడు మా కన్నులను చల్లబరచునో కదా!

వ్యాఖ్యానము

ఈ శ్లోకములో బిల్వమంగళుడు శ్రీరాధకు సఖిలు చేసిన ప్రతిపాదనను వర్ణించెను, ఆ సఖిలు శ్రీకృష్ణుని దర్శనము కొరకు జ్వలిస్తున్నట్టి నేత్రాలతో, "విలపించకుము, కరుణతో మృదువైనవాడు, ఇప్పుడు కలత చెందిన స్త్రీలకు తిరిగి దర్శనమిచ్చును" అని ఆమెకు స్వాంతన కలిగిస్తుండిరి.

ఆ కిశోరుడు*(శిశుః)* తన ముఖచంద్రముతో మన జంట నేత్రాలను ఎప్పుడు చల్లపరచును? ఆతడు ఏ రకముగా వర్ణింపబడెను? ఆతని కిరీటముపై శిఖిపింఛము

ఆభరణముగా కలదు. ఆతని శ్రీముఖము ఏ విధముగా వర్ణింపబడెను? మృదు స్మితముతో తేనెలొలుకుతుండెను. అంతరార్థము, శ్రీరాధకు సంకేతాలను అందించుట చేత, ఆతని మృదువైన, శ్రీముఖచంద్రము హర్షముతో చిరునవ్వులు చిందిస్తుండెను, ఏమైనను అది*(ముద్ర)* ఇతరులచే చూడబడకుండును. బాహ్యార్థము యథాతథము.

(25)

కారుణ్య కర్బుర కటాక్ష నిరీక్షణేన
తారుణ్య సంవలిత శైశవ వైభవేన
ఆపుష్ణతా భువనమద్భుత విభ్రమేణ
శ్రీకృష్ణచంద్ర శిశిరీకురు లోచనం మే

శ్రీకృష్ణచంద్రా! కారుణ్యరసను ఒలికించు క్రీగంటి చూపుతో జగత్తును అద్భుతములైన లీలలతో పోషిస్తూ, శైశవముతో కూడిన బాల్యవైభవముతో నా నేత్రాలకు చల్లదనమును కలిగించు గాక!

వ్యాఖ్యానము

బిల్వమంగళుడు ఇప్పుడు తీవ్ర ఉత్కంఠతతో శ్రీకృష్ణుడిని ప్రార్థిస్తున్నట్టి ప్రతి ఒక్క సఖి పలుకులను ప్రకటిస్తుండెను. అది "హే కృష్ణచంద్రా! నీ కారుణ్యము మరియు *'కర్బూర'* కటాక్షమును ప్రసరించి నా నేత్రాలను చల్లబరుచుము." *'కరుణ-రస'* వైవిధ్యమైనది. కనుక ఆతని కటాక్షము *'కర్బూర'* అనగా రంగురంగులని తెలుపబడెను. ('భక్తిరసామృతము'లో *'కరుణ-రస'* రంగు *'ధూమ్ర'* అనగా బూడిద, ఊదా, లేత ఎరుపు లేక ఎరుపు మరియు నలుపుల మిశ్రమము). ఆ కటాక్షము *'కిశోర'* వైభవము*(శైశవమ్)*తో నిండి పూర్తి యవ్వనముతో కూడినట్టిది. ఇది భువనమంతటికినీ పుష్టిని కలిగించును మరియు అద్భుత సౌందర్యముతో*(విభ్రమేణ)* నిండినట్టిది. శ్రీకృష్ణచంద్రుడు నిరీక్షణ అను సూర్యుని చేత జ్వలింపబడుతున్న పద్మనేత్రాలను చల్లబరుచునని సూచింపబడెను.

మొదటి మూడు పంక్తులను భిన్న మూలకాలుగా గ్రహిస్తూ మరొక అర్థమును పొందవచ్చును : "హే కృష్ణచంద్రా! నీ కారుణ్యపు చూపుతో, నీ కిశోర వైభవముతో మరియు నీ అద్భుత సౌందర్యముతో నా నేత్రాలను చల్లబరచుము. ఇవన్నీ భువన మంతటికినీ పుష్టిని కలిగించును." చంద్రుడు కూడ అదేవిధముగా వర్తించునని తెలిపే ఒక దృష్టాంతము కలదు.

అంతరార్థము,"నీ ప్రేయసీకి ప్రేరణనిచ్చు కటాక్షముతో నేత్రాలను చల్లబరుచుము." మిగితా శ్లోకవర్ణన సమస్తము యథాతథము. బాహ్యార్థము స్పష్టము.

(26)

కదా వా కాలిన్దీ కువలయదలశ్యామలతరాః
కటాక్షా లక్ష్యన్తే కిమపి కరుణావీచినిచితాః
కదా వా కన్దర్ప ప్రతిభటజటాచంద్రశిశిరాః
కమప్యన్తస్తోషం దధతి మురలీకేలినినదాః

శ్రీకృష్ణా! యమునా నదిలోని నల్లకలువలకు వలె మిక్కిలి నల్లనైనా, అనిర్వచనీయములైన కరుణా తరంగములచే వ్యాప్తములైన నీ క్రీగంటి చూపులను ఎప్పుడు చూచెదనో? మన్మథుని గర్వమణచిన శివుని జటాజూటములోని చంద్రునికి వలె చల్లనైనా నీ మధుర మురళీనాద ధ్వని నా హృదయముకు ఎప్పుడు ఆనందమును చేకూర్చునో?

వ్యాఖ్యానము

ఈ శ్లోకములో బిల్వమంగళుడు "విలపించకుము! త్వరలోనే శ్రీకృష్ణుడు తన మురళీరావముతో, కటాక్షములతో మనలను ఆనందింపజేయును" వంటి పదాలతో వారికి స్వాంతన చేకూర్చుతూ, ఉత్కంఠతో, ప్రశ్నలు వేస్తున్నట్టి, కలత చెందిన సఖిల సంభాషణలను చిత్రించెను."ఓ, ఆ కటాక్షము ఎప్పుడు లభించును? దయచేసి మాకు తెలుపగలవు!"(దీనిని జోడింపవలెను). ఇది ఉత్కంఠతో కూడిన ప్రకటన. లేక ఇది క్రింద తెలుపబడినట్లుగా అట్టి మనోస్థితిని ప్రకటింపవచ్చును:

నాలీకినీం నిశి ఘనోత్కలికామశంకం
క్షిప్త్వా వృతీరతనువన్యగజః క్షుణత్తి
అత్రానురాగిణి చిరాదుదితేఽ పి భానౌ
హా హన్త కిం సఖి సుఖం భవితా వరాక్యాః

"నిశి రాత్రివేళ, సుందర స్త్రీల యొక్క కాంక్ష అను తామరతూడులను ఎట్టి భయము లేకుండ త్రుంచిన వన్యగజము మోహపు కంచెలను తొక్కివేసెను. అయ్యో, హే సఖి! చివరకు ఎర్రటి సూర్యుడు ఉదయించినపుడు ఈ సఖిలు సుఖమును సాధింప గలుగుదురా?"(విదగ్ధ–మాధవము 3.13)

"ఇపుడు మనము మరణింప బోతుంటిమి. మనము ఎప్పుడు అట్టి

కటాక్షాలను పొందెదము? వేణునాదధ్వనులు ఎప్పుడు సుఖమును కలిగించును?” ఇది నైరాశ్యపు ప్రకటన. ఆ కటాక్షములు యమునా నదిలోని నీలికమలాల రేకుల కంటెను ముదురుగా*(శ్యామలతరా)* ఉండెను. మరొక వివరణ*‘శ్యామ–తరలాః’* అనగా ఆ నేత్రాలు నీలితామర రేకులకు వలె ముదురుగా ఉండి కదలాడు తుండెను. *‘శ్యామ’* అనే పదముతో కూడిన *‘కువల’* అనగా నీలికమలము. అవి వర్ణాతీతమైన*(కిమ్ అపి)* కరుణా తరంగాలతో*(నిచితాః)* నిర్మింపబడెను.

దూరము నుండియైనను మురలీకేళి నాదధ్వనులు(*‘దదాతి’* ఈ సందర్భములో భవిష్యత్తును సూచించును) స్వల్పముగానైనా*(కమ్ అపి)* ఎప్పుడు *‘అంతఃకరణ’*లో సంతృప్తిని లేక ఆత్మసంతృప్తిని కలిగించును.

పిమ్మట వారు వియోగము అనే కామాగ్నితో ఎలా పూర్తిగా జ్వలింపబడిరో వర్ణింపబడెను. ఆ ధ్వని మన్మథుని శత్రువైన శివుని జటలలో స్థితుడైన చంద్రునికి వలె శీతలములై ఉండెను. శివుని జటలలోని గంగానది యొక్క శీతల జలాల ప్రవాహము చేత చంద్రుడు మిక్కిలి శీతలమయ్యెనని ఇది సూచించును. శివుడిని మన్మథుని శత్రువుగా వర్ణించుట ద్వారా, ఇది కామాన్ని అధిగమింప వచ్చునని సూచించును.

వేణునాదము మరియు కటాక్షము శ్రీరాధకు ప్రేరణ సంకేతాలను అందించునని అంతరార్థము. బాహ్యార్థము స్పష్టము.

(27)

అధీరమాలోకితమార్ద్రజల్పితం
గతం చ గంభీర విలాస మన్థరమ్
అమందమాలింగితమాకులోన్మద–
స్మితం చ తే నాథ వదన్తి గోపికాః

శ్రీకృష్ణా! గోపికలు చంచలమైన నీ చూపులను, ప్రేమపూర్వకమైన నీ సంభాషణలను, గంభీరము, విలాసవంతమైన నీ నడకను, నీ గాఢాలింగనమును, మోహజనకమైన నీ మృదుస్మితమును వర్ణించి చెబుతుండిరి.

వ్యాఖ్యానము

ఈనాటినుండి శ్రీకృష్ణుడు దర్శనమిచ్చు వరకు(శ్రీకృష్ణుడు 68వ, శ్లోకములో దర్శనమిచ్చును), శ్రీరాధ యొక్క ‘ఉన్మాదావస్థ’ నుండి ఉత్పన్నమయ్యే సంభాషణ వివరణలు కలవు. మొదట ఐదు శ్లోకాలలో *‘చిత్రజల్ప’* (రంగురంగుల

మాటలు) అను ఆమె సంభాషణల వర్ణన కలదు."

ఇతర వ్రజస్త్రీలు ఈ క్రింది శ్లోకములోకి వలె శ్రీకృష్ణుని దివ్యగుణములను ఆశ్రయించిరి :

జయతి తేఽధికం జన్మనా వ్రజః
శ్రయత ఇన్దిరా శశ్వదత్ర హి
దయిత దృశ్యతాం దిక్షు తావకాస్
త్వయి ధృతాసవస్త్వాం విచిన్వతే

"ఓ ప్రియా! నీ జన్మము ఈ వ్రజభూమిని గొప్ప మహిమాన్వితము కావించెను. అందుచేత లక్ష్మీదేవి ఎల్లప్పుడు ఇక్కడే నివసించును. కేవలము నీ కొరకే నీ దాసీ జనులమైన మేము ప్రాణాలను నిలుపుకొని ఉంటిమి. నీ కొరకు మేము సర్వత్రా వెదుకుతుంటిమి, కనుక మాకు నీ దర్శనమును కలిగించుము."

(శ్రీమద్భాగవతము 10.31.1)

శ్రీరాధ మూర్ఛిల్లినప్పుడు, సఖిలు శ్రీకృష్ణుని కంఠమాలను ఆమె నాసిక వద్ద ఉంచి ఆమెను మేల్కొల్పిరి. సఖిలు, "ఓ సరళా! ఆ వంచకుని గూర్చి చింతింపరాదు. అది కేవలము దుఃఖమును మాత్రమే కలిగించును. అట్లు చేసినచో మీరు క్షణములో సుఖమును సాధించుదురు." ఆమె అట్లు ప్రయత్నించి, పిమ్మట ఆతని గుణముల శ్రవణముతో నిరాశ చెందెను. ఆమె "ఇక చాలును" అనెను. ఆమె 'దివ్యోన్మాదము'తో తన సఖిలతో పలుకనారంభించెను. శ్రీకృష్ణుడు తన ఎదుట నిలిచినట్లుగా మరియు ఆతడు ఇతర స్త్రీలతో సుఖించి కుంకుమతో అలదబడిన వక్షఃస్థలముతో, "ఓ ప్రియా! నీవు నా గుణములను కీర్తించుటను విని వచ్చితిని. నీవు ప్రీతి చెందుము" అని స్వాంతన పరుస్తుండెనని ఆమె భావించెను. పిమ్మట కోపముతో ఆతని పట్ల ఉదాసీనతను ప్రదర్శిస్తూ బిగ్గరగా పలుకనారంభించెను, ఆతడిని గూర్చి తనకు తెలిసిన విషయాలను బహిర్గతము చేయసాగెను. అట్టి స్థితిని బిల్వమంగళుడు ఈ శ్లోకములో వర్ణించెను.

ఉదాసీనతతో శ్రీరాధ "హే నాథా!" అని పిలిచెను. *'గోపిక'* అను పదము, 'ఈ అపరిఫక్వ గోపికలు' అని సూచించును. ఇది విమర్శనాత్మకము. వారు ఏ విధముగాను విజ్ఞులు కారు. వారు తమ సర్వస్వమును త్యజించి, తనను ఆశ్రయించిన వారందరిలోని ఏ స్త్రీ పట్ల కూడ స్థిరత్వము*(అధిరమ్)* లేని వ్యక్తిని గూర్చి గానము చేస్తుండిరి. ఆతడు మిక్కిలి అరుదుగా కనిపించును*(ఆలోకితమ్).*

'అధిరమ్' అనగా నర్తించు కంజనపక్షికి వలె మనోజ్ఞముగా ఉండునని అర్థము. ఈ రకమైన స్తుతి ఈ క్రింది శ్లోకములో ప్రకటింపబడెను :

శరదుదాశయే సాధుజాతసత్–
సరసిజోదరశ్రీముషా దృశా
సురతనాథ తేఽ శుల్కదాసికా
వరదనిఘ్నతో నేహ కిం వధః

"ఓ సురతనాథా! నీ వీక్షణము శరత్కాల జలాశయమున జన్మించిన చక్కని కమల కర్ణిక సౌందర్యమును అతిశయించును. ఓ వరదా! ఎట్టి మూల్యము లేకుండ స్వేచ్ఛగా నీకు తమను అర్పించుకొనిన దాసీబృందమును నీవు వధిస్తుంటివి. ఇది వధ కాదా?"(శ్రీమద్భాగవతము 10.31.2)

వారందరు *'వదన్తి'*(వారు చెబుతుండిరి)కి బదులు *'జానన్తి'*(వారు ఎరుగుదురు) అనే క్రియాపదమును ఉపయోగించుట కనిపించును. మూర్ఖపు గోపికలు ఆ వంచకుని ప్రసంగమును గానము చేస్తుందురు, అది ఒక విధముగా కోమలమైనది(ఆ మరియు *ఆర్ద్రమ్*). ధూర్తుల పలుకులు కూడ మృదువుగా ఉండును. ఆతడు వాస్తవముకు గూఢమైనవాడు*(మన్థరమ్)*, గంభీర ఉద్దేశాలతో *(గంభీర–విలాస)* పూతనను వధించుటతో మనస్సుపై పడిన ముద్ర చేత, ఆతడు స్త్రీలను వధించు వాంఛతో ఉండెను. వారు ఆతని వంకరతనమును*(మన్థరమ్)* కోమల గంభీర ప్రేమ పూర్వకమైన శబ్దార్థపు రూపవిలాసముతో*(గంభీర–విలాస)* స్తుతించుదురు. వారు శ్రీమద్భాగవతములో ఆతడిని ఇట్లు స్తుతిస్తుందురు :

మధురయా గిరా వల్గువాక్యయా
బుధమనోజ్ఞయా పుష్కరేక్షణ
విధికరీరిమా వీర ముహ్యతీర్
అధరసీధునాప్యాయయస్వ నః

"హే కమల నయనా! బుధజనుల మనస్సును ఆకర్షించునట్టి నీ మధుర స్వరము, మనోహరమైన వాక్కులు మమ్ము అధికాధికముగా మోహితులను జేస్తుండెను. ఓ వీరుడా! నీ అధరామృతమును ఒసగి ఈ దాసీజనులకు జీవన దానము జేయుము."
(శ్రీమద్భాగవతము 10.31.8)

ఇంకను ఇట్లు చెప్పబడెను :

ముఖం పద్మదలాకారం వాచః పీయూషశీతలాః
హృదయం కర్తరీతుల్యం త్రివిధం ధూర్తలక్షణమ్

"ధూర్తుని మూడు గుణములు : ఆతని ముఖము పద్మపత్రాకారముతో ఉండును. వచనము అమృతశీతలము మరియు హృదయము కత్తి వంటిది."

ఆతడు రాసనృత్యము మరియు కుంజమును విడిచి వెళ్ళుటను *(గతమ్)* స్తుతించిరి, అది ఎవరి చేతను గ్రహింపలేనట్టి *(గంభీర)* వక్రక్రీడ *(విలాస–మన్థరమ్)*, ఎందుకనగా ఆతడు ఎవరూ చూడనపుడు అదృశ్యమగును. ఏమైనను, ఇంకను వారు ఆతని మంద గమనమును *(మన్థరమ్)*, గంభీరము మరియు సౌందర్యతను *(గంభీర– విలాస)* స్తుతించుదురు. వారు ఈక్రింది శ్లోకములో ఆతని మంద గమనమును ఇట్లు స్తుతిస్తుందురు :

నిజపదాబ్జదలైర్ధ్వజవజ్ర
నీరజాంకుశవిచిత్రలలామైః
వ్రజభువః శమయన్ ఖుర–తోదం
వర్ష్మధుర్యగతిరీడితవేణుః

వ్రజతి తేన వయం సవిలాస
వీక్షణార్పిత మనోభవ వేగాః
కుజ–గతిం గమితా న విదామః
కశ్మలేన కవరం వసనం వా

"పద్మదళముల వంటి పాదాలతో శ్రీకృష్ణుడు వ్రజలో సంచరించునపుడు భూమి, ధ్వజము, వజ్రము, కమలము, అంకుశము వంటి విశేష చిహ్నాలతో చిహ్నితమై గోవుల గిట్టలచే ధరణికి కలిగిన క్లేశమును తొలగించును. ప్రఖ్యాత వేణునాదముతో ఆతడు గజగమనముతో కొనసాగుతుండును. ఆతని విలాసదృక్కులచే కామ విచలితమయ్యే మనము ఆ విధముగా వృక్షాలకు వలె చలనరహితమై మన కొప్పుముడులు, వస్త్రాలు వదులగుటను గమనింపకుందుము."

(శ్రీమద్భాగవతము 10.35.16,17)

ఎట్టి దుర్బలత లేకుండ *(అమన్దమ్)* ఆలింగనము చేసుకొను వ్యక్తిని వారు స్తుతిస్తుందురు, ఎందుకనగా అట్టి ఆలింగనములు గోపికల గౌరవమును నశింప

జేస్తుండును. ఏమైనను ఆ ఆలింగనములు గాఢమైనవి *(అమన్దమ్)*. ఎందుకనగా అవి నిండైన స్తన్యములు గల స్త్రీలకు సుఖముల నందించును.

నద్యస్తదా తదుపధార్య ముకుందగీతమ్
ఆవర్తలక్షితమనోభవభగ్నవేగాః
ఆలిఙ్గనస్థగితమూర్మిభుజైర్మురారేర్
గృహ్ణన్తి పాదయుగలం కమలోపహారాః

"శ్రీకృష్ణుని వేణుగీతమును వినినంతనే నదుల మనస్సులు ఆతడిని పొందదలచును. ఆ విధముగా వాటి ప్రవాహము భంగపడును; సుడులు తిరుగుతూ వాటి జలము కల్లోలితమగును. పిమ్మట తమ భుజ తరంగములచే నదులు మురారి పాదపద్మాలను ఆలింగనము చేసుకొనును. అవి ఆ పాదయుగళమును పట్టుకొని పద్మాలను కానుకగా అర్పించును."(శ్రీమద్భాగవతము 10.21.15)

ఆతడు స్త్రీలను పూర్తిగా కలవరపరిచే *(ఉన్మాద)* మందస్మితమును కలిగి ఉండెను మరియు చూచువారలకు వ్యాకులతను *(ఆకుల)* కలిగించును. ఆ మంద స్మితము చలాకీయై మరియు గాఢమై ఉండును *(అమన్దమ్)*, ఇతరులకు బాధ కలిగింపకుండ సుఖమును కలిగించును. మూర్ఖపు స్త్రీలు ఈ క్రింది శ్లోకములో ఆ మందస్మితమును ఇట్లు స్తుతిస్తుందురు :

వ్రజజనార్తిహన్ వీర యోషితాం
నిజ జన స్మయ ధ్వంసన స్మిత
భజ సఖే భవత్కింకరీః స్మ నో
జలరుహాననం చారు దర్శయ

"వ్రజ జనుల ఆర్తిని హరించువాడా, వీర యోషితా, నీ మందస్మితము నీ భక్తుల గర్వమును ధ్వంసమొనర్చును. సఖుడా! మమ్ము నీ దాసీలుగా స్వీకరించి నీ సుందర ముఖారవిందమును మాకు చూపుము."(శ్రీమద్భాగవతము 10.31.6)

'మద్' అనే మూలము నుండి *'ఉన్మాద'* అను పదము ఉద్భవించెను, అనగా 'కంపించునది'. ఇది *'ఘటాది'* వర్గముకు చెందినది మరియు స్వరమును పొడిగింపదు. (పాణిని 6.4.92)

లేక ఈ శ్లోకము వ్యంగ్యతను ప్రకటించును. గోపికలు ఎట్టి స్థిరత్వము *(అధిరమ్)* లేకుండ నీ అంతర్ధానమును స్తుతిస్తుందురు. కాని నేను నీ గూర్చి ఆకర్షణీయముగా పలుకుతుందును. ఇది *'దివ్యోన్మాద'* గుణము. ఉజ్వల-నీల-మణి,

ఇది ప్రేమ యొక్క చరమ స్థితిని చర్చిస్తూ రెండు స్థితులను వివరించును. అవి *'రూఢ'* మరియు *'అధిరూఢ'. 'అధిరూఢ'* రెండు రకములు: *'మోదన'* మరియు *'మాదన'.* వియోగ స్థితిలో *'మోదన'* అనేది *'మోహన'* అగును.

ఏతస్య మోహనాఖ్యస్య గతిం కామప్యుపేయుషః
భ్రమభాకాపి వైచిత్రీ దివ్యోన్మాద ప్రకీర్తితః
ఉద్ఘూర్ణాచిత్రజల్పాద్యాస్తద్భేదా బహవో మతాః

"మోహన యొక్క పారవశ్య భావోద్వేగము వృద్ధి చెందినపుడు, అది వైచిత్రికి వలె మారిపోవును. దీనిని *'దివ్యోన్మాద'* అందురు. దీని రకములు *'ఉద్ఘూర్ణ'* మరియు *'చిత్ర-జల్ప'."* (ఉజ్వల-నీల-మణి 14.190,191)

'చిత్ర-జల్ప' ఇట్లు వివరింపబడెను :

ప్రేష్ఠస్య సుహృదాలోకే గూఢరోషాభిజృమ్భితః
భూరిభావమయో జల్పశ్చిత్రజల్పః స ఉచ్యతే

"తీవ్రమైన క్రోధము మరియు గాఢమైన ప్రేమను కలిగి ఉండు స్నేహితుల సాంగత్యములో ప్రియమైన వ్యక్తికి సంబంధించిన సంభాషణను *'చిత్ర-జల్ప'* అందురు." (ఉజ్వల-నీల-మణి 14.195)

'స్నేహితుల సాంగత్యములో' అనగా 'శ్రీకృష్ణుడు లేక ఆతని స్నేహితుల సమక్షము' అని కూడ అర్థము కావచ్చును. *'చిత్ర-జల్ప'*లో పది దశలు కలవు : *'ప్రజల్ప', 'పరిజల్ప', 'విజల్ప', 'ఉజ్జల్ప', 'సంజల్ప', 'అవజల్ప', 'అభిజల్ప', 'రుజల్ప', 'ప్రతిజల్ప'* మరియు *'సుజల్ప'.* ఇవి శ్రీమద్భాగవతపు దశమ స్కంధములోని, *'భ్రమర గీతా'* అధ్యాయములో వ్యక్తమగును. ప్రస్తుత శ్లోకము *'ప్రజల్ప'*కు ఉదాహరణ. దీని లక్షణములు ఈ క్రింది విధముగా ఉండును :

అసూయేర్ష్యా మదయుజా యోఽవధీరణ-ముద్రయా
ప్రియస్యాకౌశలోద్గారః స ప్రజల్పః ఇతీర్యతే

"*'ప్రజల్ప'* అనేది అమర్యాదపు పలుకులతో ప్రేమికుని అసమర్థతను కించపరిచే ప్రసంగము. ఇది ఈర్ష్య, అసూయ మరియు గర్వపు భావనతో పలుకబడును."
(ఉజ్వల-నీల-మణి 14.199)

ఒక గోపిక ఈ క్రింది శ్లోకపు భావనతో ఇట్లు పలుకుతుండెను :

మధుప కితవబన్ధో మా స్పృశాంఘ్రిం సపత్న్యాః
కుచవిలులితమాలాకుంకుమశ్మశ్రుభిర్నః
వహతు మధు-పతిస్తన్మానినీనాం ప్రసాదం
యదుసదసి విడంబ్యం యస్య దూతస్త్వమీదృక్

గోపిక పలికెను : "ఓ మధుపా! దుర్జన మిత్రమా! నీ మీసములతో నా పాదాలను స్పృశింపకుము. సవతి కుచముల యందు నలిగిన శ్రీకృష్ణుని మాలకు అంటుకొనిన కుంకుమరాగము వాటికి అంటుకొని ఉండెను. శ్రీకృష్ణుడు మధురాపుర స్త్రీలకు సుఖము నొసగుగాక! నీ వంటి దూతను పంపినవాడు యదుసభలో నిక్కముగా అపహాస్యముకు గురగును."(శ్రీమద్భాగవతము 10.47.12)

'ఆర్ద్ర-జల్పితమ్' అనే పదబంధము పైన గల *'అజల్ప'*ను సూచించెను? ఇది ప్రియుని పట్ల జుగుప్సయే ప్రకోపముగా వర్ణింపబడెను, ఆతడు ఇతరులకు ఆనందమును కలిగించునని సూచించును.

వయమృతమివ జిహ్మవ్యాహృతం శ్రద్దధానాః
కులికరుతమివాజ్ఞాః కృష్ణవధ్వో హరిణ్యః
దదృశురసకృదేతత్తన్నఖస్పర్శతీవ్ర-
స్మరరుజ ఉపమన్త్రినే భణ్యతామన్యవార్తా

"ఆతని కపటపూరితమైన పలుకులను సత్యమని విశ్వసించి మేము క్రూరుడైన వ్యాధుని గానమును విశ్వసించు నల్లజింక యొక్క మూర్ఖపు పత్నులమైతిమి. ఆ విధముగా ఆతని నఖస్పర్శచే కలిగెడి తీవ్రమైన కామబాధను మేము పదేపదే అనుభవించితిమి. కనుక ఓ దూతా! శ్రీకృష్ణునికి అన్యమైన విషయమును గూర్చి నీవు పలుకుము."(శ్రీమద్భాగవతము 10.47.19)

అపరిపక్వ గోపికలు ఆ విధముగా స్తుతిస్తుందురు, కాని తానట్లు స్తుతింప లేనని శ్రీరాధ తెలిపినపుడు, అది ఆమె చతురతను సూచించును, దానిని *'పరిజల్ప'* అందురు. ప్రేమికుని వంచనను మరియు కనికరములేని స్వభావమును ప్రకటించుట చేత ఇది వాక్చాతుర్యమును ప్రదర్శించు ప్రసంగముగా తెలుపబడెను.

సకృదధరసుధాం స్వాం మోహినీం పాయయిత్వా
సుమనస ఇవ సద్యస్తత్యజేఽస్మాన్ భవాదృక్
పరిచరతి కథం తత్పాదపద్మం ను పద్మా
హ్యపి బత హృతచేతా హ్యుత్తమశ్లోకజల్పైః

"నీవు పుష్పాలను వెంటనే త్యజించినట్లుగా, మనోహరమైన తన అధరామృతమును కేవలము ఒక్కసారి మాకొసగి శ్రీకృష్ణుడు హఠాత్తుగా మమ్మ త్యజించెను. కాని లక్ష్మీదేవి ఆతని పాదపద్మాలను ఎలా ఇష్టపూర్వకముగా సేవిస్తుండెను? అయ్యో! ఆతని కపటవాక్కులచే ఆమె మనస్సు హరింపబడినదనుట తప్పక ఇందుకు సమాధానము కాగలదు."(శ్రీమద్భాగవతము 10.47.13)

'అధీరమ్' అనే పదాలు *'సంజల్ప'*ను సూచించును. ఇది నింద మరియు వ్యంగ్య సంకేతాలతో ప్రేమికుడు కృతజ్ఞత లేకుండుటను ప్రదర్శించును.

విసృజ శిరసి పాదం వేద్మ్యహం చాటుకారై–
రనునయవిదుషస్తేఽభ్యేత్య దౌత్యైర్ముకుందాత్
స్వకృత ఇహ విసృష్టాపత్యపత్యన్యలోకా
వ్యసృజదకృతచేతాః కిం ను సన్ధేయమస్మిన్

"నీ శిరస్సుతో నా పాదాలను స్పృశింపకుము! నీవు ఏమి చేస్తుందువో నేనెరుగుదును. నీవు ముకుందుని నుండి చక్కటి చతురతను అభ్యసించి ప్రశంసపూర్వకమైన పలుకులతో ఇపుడు ఆతని దూతగా వచ్చితివి. కాని ఆతని కొరకే తమ సంతానమును, భర్తలను, ఇతర బంధువులను త్యజించినవారిని ఆతడు త్యజించెను. ఆతడు కృతఘ్నుడు. ఆతడితో ఇప్పుడు నేను ఎందుకు సంధి చేసుకోవలెను?"
(శ్రీమద్భాగవతము 10.47.16)

'అమన్దమాలింగితమ్' అనే పదబంధము *'అవజల్ప'*ను సూచించును. *'అవజల్ప'* అనేది భయము మరియు ఈర్ష్యతో కూడిన ప్రకటన, అది ప్రేమికుని కామము మరియు కఠినత్వమును నిందించును.

మృగయురివ కపీంద్రం వివ్యధే లుబ్ధధర్మా
స్త్రియమకృత విరూపాం స్త్రీ–జితః కామ–యానామ్
బలిమపి బలిమత్త్వావేష్టయద్ధ్వాంక్షవద్య–
స్తదలమసితసఖ్యైర్దుస్త్యజస్తత్కథార్థః

"ఆతడు వ్యాధునికి వలె వానరరాజును బాణాలతో క్రూరముగా వధించెను. స్త్రీచే జయింపబడినందున ఆతడు కామవాంఛతో తనను సమీపించిన మరొక స్త్రీని కురూపిగా మార్చెను. బలిమహారాజు నుండి కానుకలను పొందిన పిమ్మట కూడ అతడిని కాకికి వలె త్రాళ్ళతో బంధించెను. కనుక ఆ నల్లనివాడిని గూర్చి

చర్చించుటను మేము త్యజింపకున్నను, ఆతనితో చెలిమిని త్యజించెదము గాక!" (శ్రీమద్భాగవతము 10.47.17)

'ఆకులోన్మదస్మితమ్' అనేది 'ఉజ్జల్ప'ను సూచించును. ప్రియుని కపట పలుకులకు ఆతడిని అహంకారము మరియు కోపముతో నిందించుటగా తెలుపబడెను. అది ఈ క్రింది శ్లోకములో కనిపించును :

దివి భువి చ రసాయాం కాః స్త్రియస్తద్దురాపాః
కపటరుచిరహాసభ్రూవిజృంభస్య యాః స్యుః
చరణరజ ఉపాస్తే యస్య భూతిర్వయం కా
అపి చ కృపణపక్షే హ్యుత్తమః శ్లోకశబ్దః

"దివిలో, భువిలో లేక రసాతలములో ఆతనికి లభించని స్త్రీలెవరు? ఆతడు కేవలము తన భ్రుకుటిని ఆడిస్తూ, కపట చిరుహాసము చేసినంతటనే వారందరూ ఆతని వశమగుదురు. స్వయంగా లక్ష్మీదేవియే ఆతని పాదపద్మాలను సేవిస్తుండెను. అయినచో మేమెంతటివారము? కాని ధీనులైనట్టి వారు ఆతడిని ఉత్తమ శ్లోకుడనే నామముతోనైనా కీర్తించగలరు." (శ్రీమద్భాగవతము, 10.47.15)

బిల్వమంగళుని యొక్క అంతరార్థము, ఈ శ్లోకములో శ్రీరాధను శ్రీకృష్ణుడు త్యజించుటతో గోపికలు క్రోధమును ప్రకటించుదురు. బాహ్యార్థము, గోపికలు శ్రీకృష్ణుని మాధుర్యతను ఎట్లు స్తుతింపవలెనో ఎరుగుదురు.

(28)

అస్తోకస్మితభరమాయతాయతాక్షం
నిశ్శేషస్తనమృదితం వ్రజాఙ్గనాభిః
నిస్సీమస్తవకితనీలకాన్తిధారం
దృశ్యాసం త్రిభువనసున్దరం మహస్తే

కృష్ణా! అనల్పమైన మృదుస్మితముతో మిక్కిలి విశాలములైన నేత్రములు కలిగినది, గోపస్త్రీల కఠిన స్తన్యములచే మర్దింపబడినది, ఉజ్జ్వలమైన నీలకాంతులు కలిగినది, త్రిభువనాల్లోకి మిక్కిలి సుందరమైనది అయిన నీ తేజస్సును చూచెదను గాక!

వ్యాఖ్యానము

ఆ సమయములో, శ్రీకృష్ణుని చూడలేకపోవుటతో, ఆమె తన ప్రవర్తనతో ఆతడు అవమానింపబడి తిరిగి మరలిపోయి ఉండవచ్చునని భావిస్తూ, ఆతడు

అదృశ్యమగుటతో ఉత్పన్నమైన పాశ్చాత్తాపము ననుభవిస్తూ, ఆమె ఉత్కంఠతో పలికెను. ఈ ఉత్కంఠ చతుశ్లోకాలలో వివరింపబడెను. ఈ ప్రస్తుత శ్లోకము 'సుజల్ప'కు ఉదాహరణ. అది ఈ క్రింది విధముగా నిర్వచింపబడెను :

యత్రార్జవాత్ స-గామ్భీర్యం స-దైన్యం సహ-చాపలమ్
సోత్కంఠం చ హరిః పృష్టః స సుజల్ప ఇతి స్మృతః

"'సుజల్ప' అనగా గాంభీర్యత, దైన్యత, కలత మరియు ఉత్కంఠతో కూడి భగవంతుని శ్రద్ధతో ప్రశ్నించుట."(ఉజ్వల-నీల-మణి 14.217)

ఈ క్రింది శ్లోకము 'సుజల్ప' కు ఉదాహరణ :

అపి బత మధుపుర్యామార్యపుత్రోఽధునాస్తే
స్మరతి స పితృగేహాన్ సౌమ్య బన్ధూంశ్చ గోపాన్
క్వచిదపి స కథా నః కింకరీణాం గృణీతే
భుజమగురుసుగన్ధం మూర్ధ్న్యధాస్యత్కదా ను

"ఓ ఉద్ధవా! శ్రీకృష్ణుడు మథురలో నివసించుట నిజముగా విచారకరము. ఆతడు తన తండ్రి గృహమును, మిత్రులైన గోపబాలురను స్మరిస్తుండునా? ఓ మహాత్మా! దాసీజనులమైన మా గూర్చి ఆతడు ఎన్నడైనను పలుకుతుండునా? ఆతడు తన అగరు సుగంధితమగు హస్తమును ఎప్పుడు మా శిరస్సులపై నిలుపును?"
(శ్రీమద్భాగవతము 10.47.21)

శ్రీమద్భాగవతపు నాలుగు పంక్తులు వరుసగా, *'గాంభీర్యత', 'దైన్యత', 'కలత', 'ఉత్కంఠ'* అను ప్రతి అంశమును వివరించును. అట్లే, 'శ్రీకృష్ణకర్ణామృతము'లోని ఈ చతుశ్లోకాలు ఈ నాలుగు స్థితులకు ప్రాతినిధ్యము వహించును, శ్రీకృష్ణుని దర్శించు లాలసతో, మొదటి భాగవత శ్లోకపు ప్రథమ పాదములోని ప్రసంగములో *(అపి బత)* గాంభీర్యత వ్యక్తమగును. నేను నీ సౌందర్య సమృద్ధిని*(మహాన్)* దర్శించెదను గాక! మథురలో నివసించు వ్యక్తి కొన్నిసార్లు ఇక్కడ ప్రకటమగుట ఎట్లు సాధ్యమో(అది మిక్కిలి సమీపములో నెలకొనినట్టిది), అట్లే ఆతని అందమైన కాంతి కొంత వ్యక్తమగుట చేత ఇక్కడ ఆతడిని ప్రత్యక్షముగా దర్శించుట సాధ్యపడును. ఇది గాంభీర్యతను ప్రకటించును.

మీ సౌందర్యము వంటి ఇతర లక్షణాలకు సీమాపరిథిలు*(నిస్సీమ)* ఉండవు. నన్ను త్యజించి ఇతర ప్రదేశముకు వెళ్ళిన మీకు ఎట్టి సీమాపరిథిలు ఉండవు.

ఇతర స్త్రీలతో సహవాసము చేయుటతో చందనము, కుంకుమ, యవక రూపములో గల పూలగుచ్ఛములో ముదురు నీలి కాంతి లత*(ధార)* అట్టి సౌందర్యములో కలదు. ఆ ప్రదేశములో మీరు నన్ను వంచిస్తూ, ఇతర స్త్రీలతో రహస్యసంపర్క కారణము చేత చిందించు అనేక చిరునవ్వులకు*(అస్తోక)* సీమాపరిధిలు లేకుండెను. దానిచేతనే నీ నేత్రాలు విశాలములయ్యెను.

''ఇతర స్త్రీలతో భోగించినందుకు నన్ను నిందిస్తూ, మీరు ఏమి దర్శింపదలిచిరి?" అని అతడు పలుకునని భావించి, ఆమె ధీనతతో పలుకసాగెను. నీవు ఒక స్త్రీ యెదతో మాత్రమే కాకుండ, వ్రజ స్త్రీలందరి యెదల చేత నలుపబడితివి. అనగా, "నీవు నాకు కూడ ఆనందమును కలిగించితివి". ఆతడు త్రిభువన సౌందర్యముకు*(త్రిభువన సుందరమ్)* కారణమయ్యెను.

అంతరంగ స్థితిలో శ్రీకృష్ణుడు తన ప్రేయసీకి ప్రేరణ కల్పించుట కొరకై విశేష కటాక్షములు మరియు మందస్మితాలతో కూడి ఉండెను. బాహ్యార్థము స్పష్టము.

(29)

మయి ప్రసాదం మధురైః కటాక్షై-
ర్వంశీనినాదానుచరైర్విధేహి
త్వయి ప్రసన్నే కిమిహాపరైర్న-
స్త్వయ్యప్రసన్నే కిమిహాపరైర్నః

వేణునాదములను అనుసరించునట్టి మనోహరములైన నీ క్రీగంటి చూపులతో నాపై అనుగ్రహమును చూపుము. నీవు ప్రసన్నుడవు అయినచో ఈ లోకమున నాకు ఇతరులతో ఏమి ప్రయోజనము ఉండును? నీవు ప్రసన్నుడవు కానిచో ఈ లోకమున నాకు ఇతరులతో ఏమి ప్రయోజనము ఉండును?

వ్యాఖ్యానము

పూర్వము కుంజములో శ్రీకృష్ణుడు ఇచ్చిన ప్రేరణ సంకేతాల స్మరణతో గొప్ప లాలస ఉత్పన్నమై శ్రీరాధ *'సుజల్ప'* నిర్వచనముగా తెలుప బడిన *'గాంభీర్యత', 'దైన్యత', 'కలత',* మరియు *'ఉత్కంఠ'* యొక్క సూచికలో చేయబడిన గొప్ప ఉత్కంఠను ప్రదర్శిస్తూ పలుకసాగెను. ఈ ఉత్కంఠ శ్రీమద్భాగవత శ్లోకము (10.47.21) వలె ఉండును, *"భుజమగురు-సుగంధం మూర్ధాన్యా-దాస్యాత్ కదా ను"*: "ఆతడు తన అగరు పరిమళ హస్తమును మన శిరస్సులపై ఎప్పుడు ఉంచును?" *'సుజల్ప'*

యొక్క ఈ ఉత్కంఠ అంశము బిల్వమంగళుని వర్ణనకు ప్రాతినిధ్యము వహించును.

"హే ప్రాణనాథ! కుంజమును చేరుటకు ప్రేరేపించు నీ కటాక్షాలతో నాపై కృపను వర్షించుము. మరలా తిరిగి వచ్చి మీ కటాక్షాలతో ప్రేరణనీయుము. వారు సంకేత రూపమైన వంశీనాదమును అనుకరించుదురు. ఆ కటాక్షాలు మధుర ఆహ్లాదముకు హేతువులు *(మధురైః).*"

"నేను గోపికలందరి నడుమ అట్లు చేసినచో, వారు మీ పైనను మరియు నా పైనను క్రోధము బూనుదురు. సఖిలతో సుఖించుము. ఇట్టి ప్రార్థనలతో ఏమి ప్రయోజనము ఉండును?"

ఇతర గోపికల క్రోధము ఈ క్రింది శ్లోకాలలో వర్ణింపబడెను :

తస్యా అమూని నః క్షోభం కుర్వన్త్యుచ్చైః పదాని యత్
యైకాపహృత్య గోపీనాం రహో భుంక్తేఽచ్యుతాధరమ్
న లక్ష్యన్తే పదాన్యత్ర తస్యా నూనం తృణాంకురైః
ఖిద్యత్సుజాతాంఘ్రితలామున్నిన్యే ప్రేయసీం ప్రియః

"ఆ ప్రత్యేక గోపిక యొక్క ఈ పాదముద్రలు మనకు తీవ్రక్షోభను కలిగించును. గోపికలందరిలోను ఈమె ఒకతియే ఏకాంత ప్రదేశముకు గొనిపోబడినది. అక్కడ ఆమె శ్రీకృష్ణుని అధరామృతమును అనుభవిస్తుండును. చూడుము! ఇక్కడ ఆమె పాదముద్రలు కనబడుట లేదు. తృణాంకురములచే ఆమె కోమలమగు అరికాళ్ళు బాధకు గురగుటతో ప్రియుడు ఆ ప్రియురాలిని తప్పక ఎత్తుకొని ఉండును."

(శ్రీమద్భాగవతము 10.30.30)

కేశప్రసాధనం త్వత్ర కామిన్యాః కామినా కృతమ్
తాని చూడయతా కాన్తాముపవిష్టమిహ ధ్రువమ్

"శ్రీకృష్ణుడు తప్పక తన ప్రియురాలి కేశములను అలంకరించుటకు ఆమెతో పాటు ఇక్కడ కూర్చుని ఉండవచ్చును. తాను కోసిన పూలతో ఆ కాముకుడు ఆ కామిని కొరకు పూలకిరీటములను తయారు చేసి ఉండవచ్చును."

(శ్రీమద్భాగవతము 10.30.33)

శ్రీకృష్ణుని నుండి అట్టి ప్రకటనకు భయపడి ఆమె గర్వముతోపాటు దైన్యతను కూడ ప్రదర్శించును.

మీరు పూర్తి సంతృప్తితో సమీపించి ఉండినచో(ప్రసన్నే), ఇప్పుడు ఈ సమయములో మరియు ప్రదేశములో *(ఇహ)* మరో ఇతర వేయిమంది గోపికలకు

అవసరమేముండును. మాకు వారితో ఏ రకమైన అవసరము ఉండదు. నీవు అసంతృప్తితో ఉండినచో, ఈ స్థితిలో*(ఇహ)* దర్శనమీయకుము. ఇతర గోపికల సమూహాలకు లేక నా స్వసఖీ సమూహముకు ఏమి అవసరము. ఏమైనను కేవలము సఖిలు నా దుఃఖమును మరింత అధికము చేసెదరు. జయదేవుడు (గీత–గోవింద 7.40)లో ఇట్లు తెలిపెను,*"రిపురివ సఖీసంవాసోఽ యం"* : "సఖిలతో సహవాసము విరోధితో ఉన్నట్లుగా ఉండెను." *"ప్రియ–సఖీ– మలాపి జ్వాలయతే"*: "ప్రియసఖి యొక్క పూలహారము కూడ జ్వలిస్తుండెను." (గీత–గోవింద 4.10)

బిల్వమంగళుని అంతరార్థము, "నీవు మరలా విచ్చేసి, తిరిగి ఆమెకు ప్రేరణ నిచ్చినచో, అది నాపై చూపు కృప అనబడును."

"ఇతరులు అట్టి ప్రార్థనకు క్రోధము బూనుదురు." బిల్వమంగళుడు ఇట్లు సమాధానమిచ్చును, "నీవు ప్రీతిచెందినచో, ఇక నాకు ఇతరమైన వాటితో అవసరమేమిటి? నీవు అసంతృప్తితో దర్శనమీయకున్నచో నా స్వ*'ప్రియ–సఖి'*ల సమూహముతో ఏమి ప్రయోజనము ఉండును? వారు నాకు దుఃఖమును మాత్రమే కలిగించెదరు. శ్రీరాధ మరియు శ్రీకృష్ణుల పట్ల సమ స్నేహమును చూపు సఖిలు శ్రీకృష్ణుడు లేని శ్రీరాధను చూచి వ్యథ చెందుట వారి స్వభావము. అది ఇట్లు తెలుపబడెను :

వినా కృష్ణం రాధా వ్యథయతి సమన్తాన్మను మనో
వినా రాధాం కృష్ణోఽ ప్యహహ సఖి మాం విక్లవయతి
జనిః సా మే మా భూత్ క్షణమపి న యత్ర క్షణదుహౌ
యుగేనాక్ష్ణోలిహ్యాం యుగపదనయోర్వక్త్ర–శశినౌ

"ఒకవేళ శ్రీరాధ శ్రీకృష్ణునితో కూడి లేకున్నచో, శ్రీరాధ నా హృదయముకు తీవ్ర వ్యథను కలిగించును. హే సఖి, శ్రీకృష్ణుడు శ్రీరాధతో కూడిలేకున్నచో, ఆతడు కూడ నాకు తీవ్ర వేదనను కలిగించును. శ్రీరాధ మరియు శ్రీకృష్ణుల శశి వదనముల అమృతమును నా నేత్రాలతో గ్రోలుటకు క్షణకాలము కూడ అవకాశమీయని జన్మను నేను ఎన్నడును కూడ పొందకూడదని ప్రార్థిస్తుంటిని."(ఉజ్జ్వల–నీల–మణి 8.36) బాహ్యార్థము స్పష్టము.

(30)

నిబద్ధమూర్ధాఞ్జలిరేష యాచే
నీరన్ధ్రదైన్యోన్నతిముక్త–కణ్ఠమ్

దయానిధే దేవ భవత్కటాక్ష-
దాక్షిణ్యలేశేన సకృన్నిషిఞ్చ

దయాసాగరా! దేవా! శ్రీకృష్ణా! శిరస్సున దోసిలి కట్టుకొని, మిక్కిలి ధీనతతో ముక్త కంఠముతో నేను నిన్ను ఒకటి యాచిస్తుంటిని. నీ కటాక్షముల ఔదార్యలేశముతో నన్ను ఒక్కసారి సంప్రోక్షించుము.

వ్యాఖ్యానము

పిమ్మట తీవ్ర లాలస మరియు దైన్యతలు ఉదయించుట చేత బిల్వమంగళుడు మిక్కిలి ధీనతతో పలికిన పదాలను చిత్రీకరించును. శ్రీమద్భాగవతపు శ్లోకములోని రెండవ పంక్తి(10.47.21) ఇట్లు చెబుతుండెను, "ఆతడు తన తండ్రి గృహ కార్య బాధ్యతలను మరియు ఆతని స్నేహితులు, గోపకుమారులను స్మరించునా?" అట్లే ఒక గోపి ఈ క్రింది విధముగా పలుకుతుండెను :

హా నాథ రమణ ప్రేష్ఠ క్వాసి క్వాసి మహా-భుజ
దాస్యస్తే కృపణయ మే సఖే దర్శయ సన్నిధమ్

ఆమె ఇట్లు ఆక్రందించెను : "హే నాథా! రమణా! ప్రియా! నీవు ఎక్కడ, ఎక్కడ? ఓ మహాభుజుడా! సఖా! ధీనురాలైన ఈ దాసీకి నీ దర్శనమీయుము!"

(శ్రీమద్భాగవతము 10.30.39)

ఓ అనేక స్త్రీలతో*(దేవా)*రాసక్రీడను ఆస్వాదించువాడా! ఈ వ్యక్తి*(ఈష)*, నేను, నా శిరస్సుపై చేతులను జోడించి, నేను నీ సేవకుడనని సూచిస్తూ, నిరంతర *(నిరన్తరమ్)* వినయం*(దైన్య)* కారణమున బిగ్గరగా*(ముక్త-కంఠ)* రోదిస్తూ యాచిస్తుంటిని.

"మీరు దేనిని అభ్యసిస్తుంటిరి?" మీరు మీ భక్తుని గూర్చి ఆలోచించు వారగుటచేత రాసక్రీడను సూచించు మీ కటాక్షములోని ఔదార్య లేశమును నాపై ఒకసారి చిలుకరించుము. ఆ రాసక్రీడను ఆస్వాదించుటలో మీకు ఏదైనా విఘ్న మేర్పడినచో, మాకు ప్రేరణనిచ్చు ఆ కటాక్షము లభింపదు. అట్టి కటాక్షము లభించు గాక! శోఖాగ్నిని ఆర్పివేయు అట్టి ఔదార్య లేశము నాపై నిరంతరము వర్షించుగాక! ఇది "నీవు విచ్చేసి, గోపికలందరితో కూడి రాసక్రీడలో పాల్గొనుము" అని సూచించును. నేను అపరాధినైనను, నీవు అట్లు చేయవలెను. ఎందుకు? నీవు కృపాలుడవు.

అంతరంగములో బిల్వమంగళుడు ఇట్లు పలుకుతుండెను, "నా సఖి,

శ్రీరాధపై నీ కటాక్షమును వర్షించుము." మిగితా సమస్తము యథాతథము. బాహ్యార్థము స్పష్టము.

(31)

పిచ్ఛావతంసరచనోచితకేశపాశే
పీనస్తనీ-నయనపఙ్కజ-పూజనీయే
చన్ద్రారవిన్దవిజయోద్యతవక్త్ర-బింబే
చాపల్యమేతి నయనం తవ శైశవే నః

శ్రీకృష్ణా! శిఖిపింఛమును ధరించుటకు ఉచితమైన కేశపాశము కలిగినది, యువతుల నేత్రాలచే పూజింపదగినది, చంద్రుని మరియు పద్మములను జయించుటలో నెలకొని ఉన్నట్టి సుందరమైన ముఖమండలము కలిగినది అయిన నీ శైశవరూపము మా నేత్రాలను ఆకర్షిస్తుండెను.

వ్యాఖ్యానము

"నీవు మానినీమణులందరికినీ నాయకుడవు. నీవు ఎందుకు నాపట్ల అనాదరణను, ఆ పై ధీనతను చూపెదవు. ఇతరులు నిన్ను పరిహసించెదరు." బిల్వమంగళుడు ఈ సరదా పలుకులను తన మనస్సులో స్మరించుటతో, కలతతో కూడిన శ్రీరాధ సంభాషణ*(చాపల్యము)* కళ్ళెదుట కదలాడెను. ఇది భాగవత శ్లోకములోని మూడవ పంక్తి. శ్రీమద్భాగవతము(10.47.21)లో, "ఆతడు ఎన్నడైనను తన దాసీల గూర్చి చర్చించునా?"

మీ *'శైశవే'* కిశోర సంబంధింత వేశలీలాదుల చేత మా నేత్రాలు చంచలమయ్యెను. ఇది "కంచె పులిపై దాడి చేసెను" అన్నట్లుగా ఉండును. 'కంచె' అను పదము బాణాలను, శూలాలను కూడ సూచించును. నీ కిశోర రూపమును దర్శించుట కొరకు మా నేత్రాలు చంచలత్వముతో నిండి ఉండెను. మేమేమి చేయవలెను? ఈ విధముగా వ్యాకులత చెందుట సూచింపబడెను. లేక, ఈ స్థితికి చేరుకొనిన అభాగిని స్త్రీల దృష్టిలో దోషమేమిటి?

ఆ రూపము ఎట్టిది? ఆ రూపము కిరీటము మరియు పింఛముతో అలంకరింపబడిన కేశపాశాలతో రమణీయముగా సమృద్ధమై ఉండెను. చంద్రుని మరియు పద్మమును జయించినందున, ఆ శ్రీముఖ బింబము గర్వముతో ఉండెను. విజయోత్సాహుడైన సామ్రాట్టు శిరస్సున కిరిటముతో, యువతుల నేత్రాలు మరియు

పుష్పవృష్టితో పూజింపబడినట్లుగానే, నిండైన స్తనములు గల యువతుల నేత్ర పంకజాలకు ఈ రూపము పూజింపబడునదియై ఉండెను. కనుక నీవు మాకు దర్శనమీయుము.

అంతరంగములో బిల్వమంగళుడు శ్రీరాధతో కూడిన *'శైశవే'* కిశోరుని ధ్యానిస్తుండెను. శ్రీకృష్ణుడు నిండైన స్తనములు గల శ్రీరాధ యొక్క పంకజ నేత్రాలకు పూజార్హుడు. బాహ్యార్థము స్పష్టము.

(32)

త్వచ్ఛైశవం త్రిభువనాద్భుతమిత్యవైహి
మచ్చాపలఞ్చమమ వా తవ వాధిగమ్యమ్
తత్కిం కరోమి విరలం మురలీవిలాసి
ముగ్ధం ముఖామ్బుజముదీక్షితుమీక్షణాభ్యామ్

శ్రీకృష్ణా! నీ శైశవ రూపము త్రిభువనాలలోకి అద్భుతము. దీనిని నీవెరుగుము. నా చిత్తచాంచల్యతను గూర్చి నేను మరియు నీవు ఎరుగుదుము. కనుక వేణు నాదముతో విలాసవంతమగు నీ మనోహరమైన ముఖపద్మమును నా నేత్రాలతో దర్శించుటకు నేనేమి చేయవలెను?

వ్యాఖ్యానము

శ్రీకృష్ణుడు దర్శనమిచ్చేంత వరకు శ్రీరాధ అస్థిరత*(ఉద్ఘూర్ణ)* స్థితిలో ప్రవేశించి ఉండును. నాలుగు శ్లోకాలు ఆమె*'ఉద్వేగ'* స్థితిని వర్ణించును, "ఏమైనను, నీకు నేత్రచాపల్యమైనచో ఏమిటి? మాకు ఇతరులలో ఇట్టి చాపల్యము గోచరించుట లేదు. మీరు మర్యాదస్థుల కుటుంబాలకు చెందినవారు. కనుక గంభీరులు కావలెను. దీనినే మీ సఖిలు కూడ బోధిస్తుండిరి." శ్రీకృష్ణుడు ఈ విధముగా ఆమెను సుస్మితముగా మందలిస్తుండెనని భావించి, ఆమె ఉద్వేగముతో ఆతడిని సంబోధింప నారంభించెను.

నీ *'శైశవమ్'* కిశోరరూపము(నాలో ఉద్వేగము, *'మద–చాపలమ్'*ను ఉత్పన్నము చేయునది) యొక్క మాధుర్యత మరియు ఇతర గుణములతో పాటు, దాని మత్తు ఆకర్షణల శక్తి కూడ త్రిభువనాలను అద్భుతముకు గురిచేస్తుండెనని గ్రహింపుము*(అవైహి)*. నీవు ఆ గుణములు మరియు శక్తులను ఎరుగుదువు. లేక నేను దాని గుణములు మరియు శక్తులను ఎరుగుదును. లేక నీవు వాటిని ఉత్పన్నము

చేస్తున్నందున నా కలతను*(మచ్చాపలమ్)* ఎరుగుదువు. *"అన్యోవేద న చాన్య-దుఃఖమఖిలమ్"* : "ఎవరును ఏమాత్రము అన్యుల వేదనలను ఎరుగలేరు" అను తర్కముపై ఆధారపడి ఉండును(జగన్నాథ-వల్లభ-నాటకము 3.9). అర్థమేమనగా, "నా సఖిలు ఈ విధముగా సంభాషిస్తుండుట చేత వారు దానిని పూర్తిగా గ్రహించి ఉండలేదు."

'ఉద్వేగ' యొక్క తీవ్ర ప్రేరేపణ చేత ఆమె తరువాత దుఃఖముతో*(దైన్య)* పలుకుతుండెను. "కనుకనే*(తత్)* నా రెండు నేత్రాలతో నీ ముఖ పద్మమును తీవ్రతతో దర్శించుటకు*(ఉదీక్షితుమ్)* నేనేమి చేయవలెను? ఆ శ్రీముఖమును దర్శించుటకు నేనేమి చేయవలెనో నీవే తెలుపుము."

"నీవు నా శ్రీముఖమును దర్శింపకున్నచో ఏమి జరుగును?" ఆ శ్రీముఖము మనోహరమైనది*(ముగ్ధమ్)*. నేను దానిని దర్శింపలేకున్నచో, నేత్రాలు వ్యర్థములు.

శ్రీ గోప్య ఊచుః
అక్షణ్వతాం ఫలమిదం న పరం విదామః
సఖ్యః పశూననువివేశయతోర్వయస్యైః
వక్త్రం వ్రజేశ సుతయోరనువేణు జుష్టం
యైర్వా నిపీతమనురక్త కటాక్ష మోక్షమ్

గోపికలు పలికిరి : "సఖిలారా! నందసుతుల సుందరవదనాలను దర్శించు నేత్రాలు తప్పక సౌభాగ్యవంతములు. ఆ నందతనయులు ఇరువురును మిత్ర పరివృత్తులై గోవులను ముందుంచుకొని తోలుతూ, అరణ్యమున ప్రవేశించునపుడు వేణు నాదమును చేస్తూ వృందావన వాసులపై ప్రేమకటాక్షములను ప్రసరించుదురు. ఇది నేత్రాలు కలిగినవారికి మహోన్నత దృశ్యమని మేము భావించెదము."

(శ్రీమద్భాగవతము 10.21.7)

భవతు మాధవ-జల్పమశృణ్వతోః శ్రవణయోరలమశ్రవణిర్మమ
తమవిలోకయతోరవిలోకనిః సఖి విలోచనయోశ్చ కిలానయోః

"హే సఖి! నేను శ్రీకృష్ణుని మహిమాన్వితమైన లీలలను శ్రవణము చేయకుండుట కంటెను కర్ణశూన్యములుగా ఉండుటయే ఉచితము. నేను ఇప్పుడు ఆతడిని దర్శింప లేనందున, నేను అంధురాలిగా ఉండుటయే ఉచితము."

(దాన-కేళి-కౌముది 20)

"నీవు ఇపుడే నా ముఖమును చూచితివి. స్వల్ప సమయానంతరము తిరిగి మరలా చూచెదవు." నీవు గోచరణకు వెళ్ళినపుడు ఆ శ్రీముఖ దర్శనము మిక్కిలి దుర్లభము. కనుక ఇప్పుడు అట్టి అవకాశము వచ్చినను, నీవు నీ శ్రీముఖమును చూపకున్నచో, నీవు క్రూరడవగుదువు. లేక, "మీరు నా ముఖమును పోలిన మరొక ముఖమును చూడవలెను." లేదు, ఆ శ్రీముఖము మిక్కిలి దుర్లభము. అటువంటి శ్రీముఖము మరొకటి ఉండదు. నీవు మురళీని వాయించుటయే అందుకు కారణము.

బిల్వమంగళుని అంతరార్థము అట్టి శ్రీకృష్ణుని కిశోర రూపమే శ్రీరాధతో సాంగత్యముకు కారణముగా దర్శించును. అట్టి కిశోర రూపమును దర్శించిన బిల్వమంగళుని నేత్రాలు కూడ చాపల్యతకు గురయ్యెను. మిగితా సమస్తము యథాతథము. బాహ్యార్థము స్పష్టము.

(33)

పర్యాచితామృతరసాని పదార్థభఙ్గీ-
వల్గూని వల్గిత-విశాల-విలోచనాని
బాల్యాధికాని మదవల్లవభావినీభిః
భావే లుఠన్తి సుకృతాం తవ జల్పితాని

అంతటా వ్యాపించిన అమృతరసము కలిగినవి, శబ్దార్థముల కలయికచే సుందరములైనవి, త్రిప్పబడు విశాలమైన నేత్రాలు కలిగినవి, బాల్యము కంటెను మించినవి, యవ్వనముతో మత్తిల్లిన గోపకాంతలతోడి నీ పలుకులు పుణ్యస్త్రీల మనస్సులలో పొరలుతుండెను.

వ్యాఖ్యానము

ఆమె తన మనస్సులో శ్రీకృష్ణుని పలుకులను వినుటతో, శ్రీరాధ తనతో మరియు తన సఖిలతో దాన్‌ఘాటు నుండి వెడుతున్నప్పుడు లేక పూలు కోయునప్పుడు ఆతని ప్రేమనర్మ కలహాలను స్మరించి 'ఉద్వేగము'ను పొందెను. పిమ్మట ఆమె ఆతడిని స్మరింపలేనట్టి నిస్సహాయ స్థితికి చేరుకొనెను. ఆమె 'విషాదము'తో పలుక నారంభించెను. శ్రీమద్భాగవతములో గోపికలు కూడ ఈ విధముగానే పలికిరి :

తవ కథామృతం తప్తజీవనం
కవిభిరీడితం కల్మషాపహమ్

శ్రవణమంగళం శ్రీమదాతతం
భువి గృణన్తి యే భూరిదా జనాః

"నీ కథామృతము ఈ భౌతిక జగత్తున దుఃఖితులైన జనులకు జీవనము. ఋషి వర్ణితమైన ఆ కథలు మానవుని సమస్త పాపమును నశింపజేసి శ్రోతకు మహాద్భాగ్యమును కలిగించును. ధరణి అంతటా కీర్తింపబడు ఈ కథలు ఆధ్యాత్మికముగా శక్తివంతములు. వీటిని సర్వత్రా ప్రచారము చేయువారే నిజమునకు పరమ ఉదారులు."(శ్రీమద్భాగవతము 10.31.9)

అట్టి మనోభావనను బిల్వమంగళుడు ఈ శ్లోకములో వర్ణించెను.

గోపాలురుల భావకాంతలతో మీ ప్రేమవినిమయము *(లుఠన్తి)* ప్రేమతో *(భావే)* జయింపబడిన పుణ్యస్త్రీల *(సుకృతాం)* హృదయాలు కంపించెను. దీనర్థము, "నా హృదయము మిక్కిలి కలత చెంది ఉన్నందున, అట్లు నా విషయములో ఎన్నటికినీ జరుగబోదు." ఏమైనను, ప్రేమవినిమయము మాత్రమే కాదు, అట్టి కలతకు కారణమైన ఆతడు ఆమె హృదయములోకి ప్రవేశించును మరియు ఆమె దానిని భరింపలేదు. అది *"కున్తాః ప్రవిశన్తీతితీతిన్యాయా"* (శూలములు సభలోకి ప్రవేశించెను) అన్నట్లుగా ఉండును. *'భావ'* అను పదము *'భావ'*ముతో నిండిన హృదయాలను సూచించును *(భావ-సరోరుహమ్).* అది ఈ క్రింది భాగవతపు శ్లోకముకు వలె ఉండును:

ప్రవిష్టః కర్ణ-రంధ్రేణ స్వానాం భావసరోరుహమ్
ధునోతి శమలం కృష్ణః సలిలస్య యథా శరత్

"అఖిలాత్ముడగు శ్రీకృష్ణభగవానుని శబ్దావతారము(శ్రీమద్భాగవతము) ఆత్మానుభూతిని పొందిన భక్తుని హృదయమందు ప్రవేశించి, ఆతని ప్రేమమయ సంబంధము అను కమలమున ఆసీనమై కామ, క్రోధ, లోభ అనే భౌతిక సంపర్క కల్మషమును తొలగించును. ఆ విధముగా అది కలుషిత జలాశయాలను శరదృతు వర్షముకు వలె శుభ్రపరచును."(శ్రీమద్భాగవతము 2.8.5)

'భావినీభిః' అనే పదముకు బదులుగా *'భామినీభిః'* (అందమైన స్త్రీలచే) అను పదము కూడ కనిపించును. ఇది ఆ స్త్రీలలోని గర్వమును *(మద)* సూచించును. "మేము పత్నులుగా ఇచ్ఛానుసారము వనాలలో విహరిస్తూ పరకీయ భావమును ఆనందిస్తుందుము. కనుక ఆతడు మమ్ములను ఎలా నియంత్రించగలడు?" వారు ప్రణయ రోషముతో ఉండిరి, అహంతో సంతృప్తి చెందుదురు. ఇది *'కిల-కించిత-భావ'* ఉద్గమమును సూచించును.

గర్వాభిలాష రుదితస్మితాసూయా భయ క్రుధామ్
సంకరీకరణం హర్షాదుచ్యతే కిలకించితమ్

"హర్షము చేత ఉత్పన్నమైన గర్వము, అప్యాయత, రోదన, స్మితము, అసూయ, భయము, క్రోధముల మిశ్రమము చేత దీనిని *'కల-కించిత-భావ'* అందురు."
(ఉజ్జ్వల నీల మణి 11.44)

శ్రీకృష్ణుని అట్టి సంభాషణలు ఏ విధముగా వర్ణింపబడెను? అవి పదాల భావము మరియు ఆకర్షణీయమైన శ్లోకాలతో*(పదార్థ-భంగీ-వాల్గూని)* క్రీడగా ఆకర్షణీయముగా ఉండెను. *'విలాస-మంజరి'*లోని శ్లోకాల ద్వారా ఆకర్షణీయమైన ఆ శ్లోకాలు వివరింపబడెను :

సదాత్ర చినుమః ప్రసూనమజనే
వయం హి నిరతాః సురాభిభజనే
న కోఽ పి కురుతే నిషేధ-వచనం
కిమద్య తనుషే ప్రగల్భ-వచనమ్

"మేము ఎల్లప్పుడు ఈ ఏకాంత ప్రదేశముకు దేవతారాధన కొరకై పూలను సేకరించుటకు విచ్చేస్తుందుము. ఎవరూ కూడ మమ్ములను నిరోధింపరు. నీవు ఎందుకు ఈ విధముగా ప్రగల్భాలు పలుకుతుంటివి?"(స్తవ-మాలా 5.13)

పరిజ్ఞాతమద్య ప్రసూనాలిమేతాం
లునీషే త్వమేవం ప్రవాలైః సమేతామ్
ధృతాసౌ మయా కాంచన-శ్రేణి-గౌరి
ప్రవిష్టాసి గేహం కథం పుష్ప-చౌరి

"ఈరోజు పూలు, పత్రాలను నీవు అధికముగా సేకరించితివని నేను ఎరుగుదును. ఓ కాంచనవర్ణ పుష్పచోరుడా! నీవు ఇప్పుడు నా గుప్పెట్లో బంధింపబడితివి. ఇక నీవు గృహముకు ఎట్లు వెళ్లగలవు?"(స్తవ-మాలా 5.16)

'దానకేళి-కౌముది'(88) అర్థముపై నాటకము వివరింపబడెను :

కృష్ణ-కుండలినిశ్చణ్డి కృతం ఘట్టనయానయా
పూత్కృతి క్రీయయాప్యస్య భవితాసి విమోహితా

"ఓ క్రోధితా! ఈ వంకర నల్లపాముపై దాడిచేయ ప్రయత్నించి, ఏమి ప్రయోజనము?

ఇది గట్టిగా బుసలు కొట్టినచో మీరు మూర్ఛిల్లుదురు.”

(మరొక అర్థము : క్రోధితా అందమైన చెవిరింగులతో అలంకరింపబడిన శ్రీకృష్ణునిపై దాడికి ప్రయత్నించి మీరేమి సాధించెదరు? ఆతని గుసగుసలు కూడ మీకు ఆతనిపై ప్రేమను కలిగించి కలతకు గురిజేయును.)

ధర్షణేన కులస్త్రీణాం భుజంగేశః క్షమః కథమ్
యదేతా దశనైవేష దశన్నాప్నోతి శోభనమ్ (42)

“ముంగిసపై దాడిలో నాగరాజు(దుర్మార్గుడు) ఎలా విజయము సాధింపగలడు? అది పళ్లతో కొరికినను, ఆ పాము ఎట్టి సత్ఫలితాలను సాధింపదు.”

ఈ పదాలు పూర్తిగా అమృతముతో నిండి *‘శృంగార’* మరియు ఇతర రసాలను *(రసాని)* ఉత్పన్నము చేయును. ఆ పలుకులు ఆతడిని మరియు గోపికల విశాలనేత్రాలను కంపింపజేయును. లేక ఆతడు సంభాషించునపుడు, ఆతని మరియు గోపికల నేత్రాలు రహస్య సందేశాలను పంపుకొనును. కైశోర వయస్సు *(బాల్య)* చంచల స్వభావము చేత ప్రత్యర్థిని జయింపవలెనను పరస్పర కోరికతో అట్టి సంభాషణలు నిరంతరము కొనసాగును.

అంతరంగిక వ్యాఖ్యానములో, చర్చలు కర్ణముల నుండి బిల్వమంగళుని హృదయములోకి ప్రవేశించి హర్షముకు కారణమగును. మిగితా శ్లోకము సమస్తము యథాతథము. బాహ్యార్థము స్పష్టము.

(34)

పునః ప్రసన్నేన్దుముఖేన తేజసా
పురోఽవతీర్ణస్య కృపామహామ్బుధేః
తదేవ లీలామురలీరవామృతం
సమాధివిఘ్నాయ కదా ను మే భవేత్

మిక్కిలి నిర్మలమైన ముఖచంద్రుని కాంతితో ఉద్భవించి, కృపాసముద్రుడైన శ్రీకృష్ణుని వేణునాదామృతము నా మనోవేదనను ఎప్పుడు తొలగించునో కదా?

వ్యాఖ్యానము

శ్రీకృష్ణుడిని హృదయములో దర్శించి తీవ్ర మానసిక వేదనతో కూడిన మూర్ఛానంతరము, ఆమెకు స్వాంతన కలిగించుటకు ప్రయత్నించు తన సఖీలను తీవ్ర వియోగ లాలసతో ప్రశ్నించునట్టి శ్రీరాధను ఈ శ్లోకము వర్ణించును.

పూర్వము ప్రత్యక్షమైనట్టిది*(పురః – అవతీర్ణస్య),* ఆతని లీలాసూచకమైన మురళీ రవామృతముతో నన్ను కుంజము వైపునకు ప్రేరేపించినది, ప్రసన్న ముఖ చంద్రకాంతితో నిండినది, నా మనస్సులోని*(ఆధి)* తీవ్రమైన పీడను*(సమ)* నశింప జేసేందుకు ఎప్పుడు తిరిగి ప్రత్యక్షమగును? ఆమె క్షణకాలము అట్లు సాధ్యపడదని లేనిచో ఆతడు కృపాసాగరుడైనందున*(కృపా–మహామ్బుధేః)* బహుశా సాధ్యపడ వచ్చునని కూడ భావించెను.

అంతరార్థము బిల్వమంగళుడు వేణునాదామృత ధ్వనులను శ్రీరాధకు ప్రేరణలుగా భావించెను. మిగితా సమస్తము యథాతథము. బాహ్యార్థము, "ఎప్పుడు ఆ ధ్వని నా ధ్యానముకు*(సమాధి)* అంతరాయము కలిగించునో కదా?"

(35)

బాలేన ముగ్ధ–చపలేన విలోకితేన
మన్మానసే కిమపి చాపలముద్వహన్తమ్
లోలేన లోచనరసాయనమీక్షణేన
లీలాకిశోరముపగూహితుముత్సుకాః స్మః

కోమల మనోహర చంచల చూపులతో నా మనస్సుకు అనిర్వచనీయమైన చపలతను కలిగిస్తూ కన్నులకు రసాయనము(అమృతము) వంటి లీలాకిశోరుడైన శ్రీకృష్ణుడిని ప్రీతి గల చూపుతో ఆలింగనము చేసుకొనుటకు ఉత్సాహపడుతుంటిమి.

వ్యాఖ్యానము

సఖిలు ఇట్లు పలికిరి, "హే సఖి! ఆతడు కృపాలుడైనచో, 'స్వయంగా విచ్చేయునా?' అని ఆలోచిస్తూ, నీవు చాపల్యతకు గురవుతుంటివి." శ్రీరాధ వారికి "ఇది ఆతని దోషము" అని బదులిచ్చెను. అదే ఈ శ్లోకములో వర్ణింపబడెను. నన్ను ప్రేరేపించు*(లీలాకిశోరమ్)* లీలలను సలుపు ఆ యువకుడిని ఆలింగనము చేసుకొనుటకు ఉత్సాహముగా ఉంటిని. నేనే కాదు, మీరందరు కూడ ఉత్సాహముతో ఉందురు(*'ఉత్సుకాః స్మః'* అనేది బహువచనము). ఆతడిని ఎట్లు ఆలింగనము చేసుకొనేది? ఆతడిని చూడవలెనను గొప్ప లోభముతో లేక అస్థిరమైన చూపులతో *(లోలేనా ఈక్షనేన)* ఆతడిని ఆలింగనము చేసుకొందును. ఎందుకనగా ఆతడు లోచనరసాయనుడు.

"మేము ఆతడిని గొప్పగా స్తుతించినప్పటికినీ, రెండుసార్లు శాంతిని కోల్పోతిమి." అది ఆమె దోషము కాదని బదులిచ్చెను. ఆ కిశోరుడు ప్రత్యక్ష

దర్శనముతో కాకుండ హృదయమున సాక్షాత్తు దర్శనముతో నన్ను కుంజము వైపునకు మరలిస్తూ అనిర్వచనీయమైన*(కిమపి)* చాపల్యతకు గురిజేస్తుండెను.

హృదయమున దర్శనమిచ్చిన బాలస్వరూపము*(బాలేన)* కోమలమైనది లేక సూక్ష్మమైనది. ఎందుకనగా అది ఇతర సఖిల ద్వారా కాకుండ కేవలము శ్రీరాధ చేతనే గ్రహింపబడును.

అంతరార్థము, "మేము ఆతడిని దర్శించుటకు ఉత్సాహముతో ఉంటిమి." మిగితా సమస్తము యథాతథము. బాహ్యార్థము స్పష్టము.

(36)

అధీరబిమ్బాధర విభ్రమేణ
హర్షార్ద్రవేణుస్వరసమ్పదా చ
అనేన కేనాపి మనోహరేణ
హా హన్త హా హన్త మనో దునోషి

మనోహరమైన అనిర్వచనీయమైన నీ ఈ కంపించు క్రింది పెదవి విలాసముచేత, హర్షముతో నిండిన నీ ఈ వేణునాద స్వరసంపదల చేత నా మనస్సుకు బాధను కలిగిస్తుంటివి.

వ్యాఖ్యానము

ఆతని పూర్వప్రేరణలను స్మరిస్తూ శ్రీరాధ*'ఉన్మాద'* స్థితికి చేరుకొనెను, మరియు ఆతడిని దర్శింప లేకుండుటతో పూర్తి మనోశ్చపలతకు గురయ్యెను, మరియు పూర్వదర్శన సమయములో, "నేనెందుకు మీ మనస్సు స్థిరత్వమును కోల్పోవునట్లుగా చేయవలెను?" అని ఆతడిని నిందింపసాగెను. అది ఈ శ్లోకములో వర్ణింపబడెను.

నిరక్షర సంకేత పదాలతో నీ బింబాధరముల సౌందర్యముతో నా మనస్సును భ్రమింపజేస్తుంటివి. "ఓ ధూర్తా!" దీనిని ఆమె పలుకులకు జోడింపవలెను. ఆమె బాధతో*"హా"* అని పలికెను. ఆమె విషాదముతో *"హన్త"* అని పలికెను. గాఢమైన తీవ్రతను వ్యక్తీకరించుటకు అక్షరాలు పునరావృతమయ్యెను.

"మీరు భ్రాంతి చెందితిరా?" లేదు. నేను ప్రత్యక్షముగా ఆ రూపమును దర్శిస్తుంటిని. నేను ఇప్పుడు దర్శిస్తున్నట్టి ఆ రూపము*(అనేనా)* ద్వారా నీవు నాకు బాధను కలిగిస్తుంటివి. "అలాగైనచో, కుంజము వైపునకు వెళ్ళుము." అది అక్కడ ప్రకటమైనను, అది వాస్తవము కానందున*(కేన అపి)* వివరించుట సాధ్యపడదు.

కనుక, అది నా మనస్సును మాత్రమే హరించును*(మనోహరేణ)*. ఇది ఏదోఒక ఐంద్రజాలము వంటిది, దాని ప్రభావమును అనుభవించలేము. ఇది కుంజములో సమావేశమును సూచించు వేణునాదస్వర సంపదలతో కూడి ఉండును, ఇది దాని హర్షము చేత బాధను కలిగించును(ఇది భ్రమ కనుక) మీరు ఆ విధముగా వర్తించుదురు. స్త్రీవధ హాస్యమైన నీకు భయమేమిటి? అని అట్టి వాక్యకు అర్థము.

"అనుభవపూర్వకమైనను, మిథ్యాదర్శనముతో మీరు మనస్సును భ్రమింప జేస్తుందురు" అని అందులోని అంతరార్థము. బాహ్యముగా, ఇది శ్రీకృష్ణుడిని హృదయమున దర్శించి చేసిన వాక్య. అర్థము స్పష్టము.

(37)

యావన్న మే నిఖిలమర్మదృఢాభిఘాతం
నిస్సన్ధిబన్ధనముపైతి న కోఽపి తాపః
తావద్విభో భవతు తావకవక్త్రచన్ద్ర-
చన్ద్రాతపద్విగుణితా మమ చిత్తధారా

శ్రీకృష్ణా! మర్మస్థానముల నన్నింటిని బాధిస్తూ అవయవముల సంధిబంధములు సడలునట్లు చేయు మరణవేదన నాకు కలుగక మునుపే నీ ముఖచంద్రపు వెన్నెలను నాపై ప్రసరింపుము.

వ్యాఖ్యానము

ఈ శ్లోకములో బిల్వమంగళుడు శ్రీరాధ పలుకులను వర్ణిస్తుండెను. అవి సూర్యతాపముచే స్పృశింపబడి ప్రగాఢస్థితికి పూర్వపు మోహపు స్థితికి చేరుకొనెను. *'మోహ'* లక్షణము వర్ణింపబడెను. *"మోహో విచిత్తతా ప్రోక్తః"* : *'మోహః'* అనేది అపస్మారక స్థితిని సూచించును. (ఉజ్జ్వల-నీల-మణి 15.40)

హే కృష్ణా! సర్వతాపహరణ సమర్థా*(విభోః)* అనిర్వచనీయమైనంత వరకు (*కోఽపి*), మోహ*(తాపః)* అది నా హృదయముకు మరియు ఇంద్రియాలకు (*నిఖిల-మర్మ*) తీవ్రఘాతమును కలిగించి, గట్టిబంధమును కలిగిస్తూ, మిక్కిలి తీవ్ర బంధముగా (*నిఃసన్ధి-బన్ధనమ్*), ఉత్పన్నము కాలేదు, నా చిత్తపుధారలు నీ ముఖ చంద్ర వితానముతో రెండింతలు రెట్టింపుగా ఆచ్ఛాదితమై ఉండును. అనగా నీ ముఖ చంద్రదర్శనముతో నా తాపము తొలగింపబడవలెను. చిత్తవృత్తి వివిధ రకాలైనందున, నా 'చిత్తధార'లు బహువచనముగా ప్రయోగింపబడెను. ఈ

శ్లోకము 'వ్యాధి'గా పిలువబడు 'వ్యభిచారి-భావ'మును కూడ వివరించును. బాహ్యార్థము స్పష్టము.

(38)

యావన్నమే నరదశా దశమీ కుతోఽపి
రన్ధ్రాదుపైతి తిమిరీకృతసర్వభావా
లావణ్యకేలిసదనం తవ తావదేవ
లక్ష్యాసముత్క్వణిత వేణు ముఖేన్దుభిమ్బమ్

మానవునికి పదవ దశ, సర్వభావములను అంధకార బంధురముగా చేస్తూ వృద్ధాప్యములో ఏర్పడు మరణావస్థ ఏదో ఒక దోషము చేత నాకు ఏర్పడక మునుపే, సర్వ సౌందర్యాదులకు క్రీడా మందిరమైన వేణువును మ్రోగించు నీ ముఖచంద్ర బింబమును దర్శించెదను గాక!

వ్యాఖ్యానము

ఈ శ్లోకము శ్రీరాధ యొక్క సంభాషణను వర్ణించును, ఆమె మోహముతో ఆచ్ఛాదితమైన మనస్సు మరియు ఇంద్రియాలతో మరణము ఆసన్నమయ్యెనని భీతిల్లుతూ, బాధతో శ్రీకృష్ణుడిని పిలుస్తుండెను. మృత్యువు అశుభమైనందున, అట్టి మృత్యువుకు పోలిన స్థితిని కూడ మృత్యుస్థితి *(వ్యభిచారి-భావ)* అని విజ్ఞులు తెలుపుదురు. ఆమె ఇట్లు వర్ణిస్తుండెను, మృత్యువుకు పూర్వస్థితి అనినచో సముచితముగా ఉండును. మానవుని పదవ స్థితియైన మృతి అనేది బలహీనత *(రన్ధ్రాత్)* చేత సమీపింపదు. నేను మీ ముఖచంద్రమును దర్శింపదలిచితిని. అది ఆమె ఆకాంక్ష.

"ఏమైనను, ఉత్కంఠను ఎందుకు వ్యక్తపరుస్తుంటివి? కొంత సమయము వేచినచో, నీవు నా ముఖమును దర్శింపగలుగుదువు." *"తిమిరీకృత-సర్వ-భావాః"* అనగా ఆ స్థితి దేహేంద్రియాలను నాశము చేయును(కనుక ఇకపై నేను పీడింపబడను). "మృత్యువు ఆసన్నమైనచో, మీరు నన్ను దర్శింపలేరు, అప్పుడు మీరేమి చేసెదరు?" అప్పుడు ఆమె ఉత్కంఠతో పలికెను. ఆ శ్రీముఖము లావణ్యకేళి సదనమ్, అక్కడ వేణువు ఉచ్చస్వరముతో వినిపించును. ఆతని మధుర శ్రీముఖమును దర్శింపకుండ మరణించుట ధన్యతను సూచింపదు. ప్రేమాకాంతమైన హృదయము అనగా ఒకరు శాశ్వత వియోగ భయము చేత మరణమును వాంఛింపరు. వృందావనవాసులు దావానలముకు గురైనపుడు చేసిన

ఈ క్రింది ప్రకటనకు అర్థము ఇదే :

సః దుస్తరాన్నః స్వాన్ పాహి కాలాగ్నేః సుహృదః ప్రభో
న శక్నుమస్త్వచ్చరణం సన్త్యక్తుమకుతోభయమ్

"హే ప్రభు! మేము నీ నిజమైన బంధువులము, భక్తులము. దయచేసి మమ్మ ఈ దుస్తరమైన కాలాగ్ని నుండి రక్షింపుము. సర్వభయహరమగు నీ పాదపద్మాలను మేము ఎన్నడును విడువము."(శ్రీమద్భాగవతము 10.17.24)

అంతరంగ స్థితిలో, శ్రీకృష్ణుని ముఖచంద్రము, ప్రేమతో మధురమైనది, శ్రీరాధకు సంకేతాలను అందించునది. మిగితా సమస్తము యథాతథము. బాహ్యార్థము స్పష్టము.

(39)

ఆలోలలోచనవిలోకితకేలిధారా-
నీరాజితాగ్రచరణైః కరుణామ్బురాశేః
ఆర్ద్రాణి వేణునినదైః ప్రతినాద పూరై-
రాకర్ణయాణి మణినూపుర-శింజితాని

కరుణామ్బురాశియైన శ్రీకృష్ణుని కరుణార్ద్రములగు వేణునాద ధ్వనులను వినుచుంటిని. ఆ ధ్వనులు ఆతని మణిమయ నూపుర ధ్వనులతో కూడి ప్రతిధ్వనిస్తుండెను. ఆ వేణుగాన సమయమున చంచల నేత్రాల యొక్క అవిచ్ఛిన్నమైన విలాసములు పాదాగ్రముల పైబడి నీరాజనమిస్తున్నట్లుగా ఉండెను. కృపానిధానుడైన శ్రీకృష్ణుడు నా ప్రార్థనను నెరవేర్చుటకు దర్శనమీయ వస్తుండెను కాబోలు.

వ్యాఖ్యానము

ఆమె అట్లు పలుకుతూ మూర్ఛిల్లెను. సఖిలు శ్రీకృష్ణుడు నమిలిన తాంబూలమును తెచ్చి ఆమె నోటిలో పెట్టి ఇట్లు పలికిరి, "ఇదిగో నీ ప్రియతముడు విచ్చెసెను" అనిరి. మేల్కొనినప్పటికినీ, మిక్కిలి అలసటతో, మూసిన నేత్రాలతో ఆమె సంభాషిస్తుండెను. "దయచేసి ఇది సత్యమో కాదో తెలుపుము." ఈ స్థితి శ్లోకములో వివరింపబడెను.

ఆతడు నర్తిస్తూ వస్తుండుట చేత, ఆతని మణినూపురముల ధ్వనిని నేను వింటుంటిని. నేను దానిని ఎరుగుదును. ఆతని రాకకు గల కారణములు వివరింప

బడెను. ఆతడు కరుణాసాగరుడు(*కరుణాంబు రాశేః*), ఆతని వేణునాద స్వరాలతో ధ్వని నూతనమవుతుండెను. అవి ఆతని పాద, తాళ, వలయ, కంకణధ్వనుల ప్రతినాద స్వరాలతో మిశ్రితమై*(పూర)* ఉండెను. ఆతని చంచల నేత్రలోచనల కేలి ధారలు నీరాజనమిచ్చుటతో ఆ ధ్వని పాదాగ్రములను చేరి నూతనమయ్యెను. దీనర్థము, ఆతడు నర్తిస్తూ వంశీనాదము చేయునప్పుడు తాళము తప్పకుండుటకు ఆతడు తన పాదాగ్రములను దర్శిస్తుండును. లేక, స్త్రీలు ఆతని పాదాగ్రములను దర్శిస్తుందురు. ఆతడు లయగతుల కొరకై తన పాదాగ్రములను దర్శించును.

అంతరార్థము, బిల్వమంగళుడు ఇట్లు యోచించెను, "నేను ఆ ధ్వనిని వింటుంటినా?" బాహ్యార్థము, "నేను ఎప్పుడు ఆతని నూపుర ధ్వనులను వినగలుగుదును?"

(40)

హే దేవ! హే దయిత! హే భువనైకబన్ధో!
హే కృష్ణ! హే చపల! హే కరుణైకసిన్ధో!
హే నాథ! హే రమణ! హే నయనాభిరామ!
హా! హా! కదాను భవితాసి పదం దృశోర్మే

హే దేవా! హే ప్రియా! హే భువనైక బన్ధో! హే కృష్ణా! హే చపలా! హే కరుణైక సిన్ధో! హే స్వామి! హే రమణా! హే నయనాభిరామ! నా నేత్రములకు ఎప్పుడు నీవు దృశ్యమానమగుదువో కదా? (కన్పింతువో కదా?)

వ్యాఖ్యానము

ఆమె పైకి లేస్తూ చుట్టూచూచి ఇట్లు పలుకుతుండెను, "నా సఖిల నూపురుల ధ్వనులు నాకు వినిపిస్తుండెను. అయినను నేను ఆతడిని చూడలేకుంటిని. ఆ వాచాలుడు ఎవరితోనో కుంజములో భోగిస్తుండెను." ఆమె తిరిగి *'ఉన్మాద'* వేశితు రాలై, ఆతనితో రోషముగా*(అమర్ష)* పలుకుతుండెను, ఆమె ఎదుట ఆతడు మరొక స్త్రీతో భోగించిన చిహ్నాలతో నిలుచున్నట్లుగా దర్శిస్తుండెను. పిమ్మట ఆతడు వెళ్ళిపోయెనని భావించుటతో, పశ్చాత్తాపము చేత అసహనము*(ఔత్సుక్య)* ఏర్పడెను. అప్పుడు భావ మిశ్రమము*(భావ–సంధి)* జరుగును. *'స్వరూపయోర్భిన్నయోర్వా సన్ధిః స్యాద్భావ యోర్యుతిః'* : ఒక భావముకు సంబంధించిన రెండు రూపాలు లేక రెండు విభిన్న భావాలు కలిసినచో, దానిని *'భావ–సంధి'* అందురు. (భక్తిరసామృత సింధువు 2.4.235)

'అమర్ష' ఈ క్రింది విధముగా నిర్వచింపబడెను : *"ఆధిక్షేపాపమానాదేః స్యాదమర్షోఽ సహిష్ణుతా"* – ధిక్కారము లేక అవమానము లేక ఇతర కారణముల చేత ఉత్పన్నమయ్యే అసహనమును 'అమర్ష' అందురు. (భక్తిరసామృత సింధువు 2.4.159) *'ఔత్సుక్య'* ఈ విధముగా నిర్వచింపబడెను : *'కాలాక్షమత్వమౌత్సుక్య-మిష్టేక్షాప్తిస్పృహాదిభిరితిః'* – కాలము గడుచుటను సహింపకుండుట, వాంఛిత వస్తును చూచుట లేక వాంఛిత వస్తును సాధింపదలుచుట చేత కలుగు దానిని అసహనము *(ఔత్సుక్యము)* అందురు(భక్తిరసామృత సింధువు 2.4.151). ఆమె రెండు విరుద్ధ భావోద్వేగాలను ఆశ్రయించినపుడు దానిని *'భావ-శావల్యమ్'* అందురు. అది ఈ విధముగా నిర్వచింపబడెను, *'శబలత్వం తు భావానాం సమ్మర్దః స్యాత్ పరస్పరమ్'* – అనేక భావాలు ఒకదానితో ఒకటి విభేదించినపుడు, ఆ స్థితిని *'శావల్య'* అందురు. (భక్తిరసామృత సింధువు 2.4.244) ఈ విషయములో *'అసూయ'*(దోషములెన్నుట), *'ఔగ్ర్యా'* (ఉగ్రత), *'అవహిత్థా'*(గోప్యముగా ఉంచుట) పిమ్మట 'అమర్ష' మరియు *'మతి'* (పరిగణన), *'దైన్య'* (అనర్హత అనుభూతి), మరియు *'చాపల'*(అవమానం) 'ఔత్సుక్యత'తో మిశ్రితమై ఉండును. ఈ శ్లోకము, శ్రీరాధ *'భావ-సంధి'*తో సంభాషణను మరియు *'ఉన్మాద'* నుండి ఉద్భవించు *'భావ-శావల్య'*ను వర్ణించును.

శ్రీకృష్ణుడు ఇతర స్త్రీలతో ఆనందించెనని భావించి ఆమె క్రోధముకు గురయ్యెను(*అమర్ష*). ఆమె తన సహజ గుణమైన *'ధీరాధీర-మధ్యా'* ను ఆశ్రయించును. కన్నీటితో మరియు వక్రపదాలతో సంబోధించెను. ఓ అన్యస్త్రీ భోగా(*హే దేవా*)! దీనర్థము "అది అలాగైనచో, వారి వద్దకే వెళ్ళుము!" *'ధీరాధీర తు వక్రోక్త్యా సబాష్పం వదతి ప్రియం'* : *'ధీరాధీర'* అనగా ప్రియమైన వారితో కన్నీళ్ళు మరియు వక్రపదాలతో సంభాషించుట. (ఉజ్జ్వల-నీల-మణి 5.39)

ఆమె తాను అమర్యాదగా నడుచుకొనుట చేతనే విడిచి వెళ్ళెనని భావిస్తూ పశ్చాత్తాపముతో, అసహనముతో ఆతని దర్శనము కొరకు ఔత్సుక్యతతో పలుకు తుండెను. "ఓ రక్షకా(*హే దయిత*)! నీవు నా ప్రాణరక్షకుడవు. నీవు నన్ను ఎలా త్యజించెదవు? దయచేసి తిరిగి దర్శనమీయుము!"

ఆతడు ఆమెను ఓదార్చుటకు తిరిగి వచ్చెనని భావిస్తూ, దోషాలను ఎన్న సాగెను(*అసూయ*). దానితో ఆమె *'ధీర-మధ్యా'*ను ఆశ్రయించి వ్యంగ్యము మరియు వక్రపదాలతో సంభాషించును : "హే *భువనైకబన్ధో!* మీ దోషమేమిటి? మీరు కేవలము నాకు మాత్రమే కాదు, గోపికలందరికీ చెందినవాడవు. అంతేకాకుండ,

నీ వేణు నాదముకు ఆకర్షితులైన భువనమందలి స్త్రీలందరికినీ నీవు బంధువుడవు. కనుక అందరిని ఆనందింప జేయుటకు వెళ్ళుము.” *‘ధీరా తు వక్తి వక్రోక్త్యా సోత్ప్రాసం సాగసం ప్రియమ్’*: *‘ధీర’* స్త్రీ తన ప్రేమికునితో వక్రపదాలు, వ్యంగ్యతతో దోషములెన్నుతూ సంభాషించును. (ఉజ్వల–నీల–మణి 5.34)

ఆమె ఆతడు తిరిగి మరలిపోయెనని భావిస్తూ, అసహనము *(ఔత్సుక్య)* పిమ్మట పరిశీలన *(మతి)* యొక్క అభివ్యక్తితో సంభాషించును. “హే కృష్ణా! హే శ్యామసుందరా! చిత్తాకర్షకా! నీవు నా చిత్తచోరుడవు. నా గర్వముకు ప్రయోజనమేమిటి? ఒక్కసారైనా దర్శనమీయుము.”

ఆతడు మరలా తిరిగి వచ్చి, “ప్రియా! నేను బయట వేచి ఉంటిని. నేను ఎక్కడకు వెళ్ళలేదు. దయచేసి ప్రసన్నము కమ్ము” అని ఆమెను స్వాంతన పరుస్తున్నట్లుగా భావిస్తుండెను. పిమ్మట ఆమె *‘అధీర–మధ్యా’* గుణమును ఆశ్రయించి రోషముతో పలుకుతుండెను, “హే చపలా! గోపస్త్రీ లంపటా! పరస్త్రీ చోరా! వెళ్ళుము! వెళ్ళుము.” *‘అధీరా పరుషైర్వాక్యైర్నిరస్యేద్వల్లభం రుషా’*: *‘అధీర’* స్త్రీ కోపము మరియు పరుష పదాలతో ప్రియుని తరిమివేయును. (ఉజ్వల–నీల–మణి 5.37)

పిమ్మట ఆతడు తిరిగి మరలిపోయెనని భావిస్తూ, ఆమె ధీనతతో ఇట్లు పలుకసాగెను, “అయ్యో! అనాదరణకు గురగుటతో ఆతడు మరలిపోయెను, ఆతడు మరలా తిరిగిరాడు.” “*హే కరుణైక సిన్ధో!* నేను అపరాధియైనను, నీవు కరుణతో కోమలుడవు అయినందున తిరిగి దర్శనమీయుము.”

ఆతడు తిరిగి మరలా ఆమెతో ఈ విధముగా పలుకుతూ స్వాంతన పరుస్తుండెనని భావించెను, “ప్రియా! కోపముతో నన్ను ఎందుకు హింసిస్తుంటివి? దయచేసి ప్రసన్నము కమ్ము.” ఆవేదన *(అవహిత్థా)* నుండి ఉత్పన్నమయ్యే *‘ధీర–ప్రగల్భ’* గుణమును ఆశ్రయిస్తూ ఆమె ఉదాసీనతతో పలుకుతుండెను : “హే నాథా! వ్రజ వాసులమైన మాకు నీవే సంరక్షకుడవు. ఏ బుద్ధిహీనురాలు మీతో సంభాషింపకుండును? ఏమైనను, నేను బ్రాహ్మణ స్త్రీలతో కూడి మౌనవ్రతమును చేపట్టితిని. మీరు నా అపరాధమును మన్నింపవలెను.” *‘ఉదాస్తే సురతే ధీరా సావహిత్థా చ సాదరేతి’* : *‘ధీర–ప్రగల్భ’* కథానాయికకు తన ప్రేమికునితో కూడి రాసక్రీడలను ఆస్వాదించుటలో ఆసక్తి లేకున్నను తన ప్రేమికుడిని గౌరవిస్తున్నట్లుగా నటిస్తూ ఆమె అసూయతో రగిలిపోతుండును. (ఉజ్వల–నీల–మణి 5.53)

పిమ్మట ఆతడు మరలా తిరిగి మరలిపోయెనని భావించుటతో, దర్పము ఉదయించుటతో *(చాపలమ్)*, ఆమె ఇట్లు భావింపసాగెను, “ఆతడు ప్రతిసారి తరిమి

వేయబడెను, ఇక ఆతడు తిరిగిరాడు.” పిమ్మట ఆమె దీనతతో పలుకును, “ఆతడు కృపతో తిరిగి దర్శనమిచ్చినచో, నేను ఆతడిని కంఠముతో ఆలింగనము చేసుకొందును. *‘హే రమణా!’* నాతో ఎల్లప్పుడు రమింపుము. నీవు రమణుడవు. ఇప్పుడు తిరిగి వచ్చి నాతో రమింపుము!”

ఆతడు తిరిగి వచ్చెనని భావిస్తూ, గ్రహపీడితకు వలె, హఠాత్తు స్పందనతో *(అమర్ష)*, మనస్సు బలమైన, సహజ అసహనము*(ఔత్సుక్య)*తో అధిగమింపబడిన, ఆమె ఆతడిని ఆలింగనము చేసుకొనుటకు తన బాహువులను విస్తరించినను ఆతడిని పొందలేకపోయెను. తాత్కాలిక బాహ్యప్రకటనతో ఆతడిని దర్శించిన పిమ్మట ఆమె ఇట్లు గొప్ప కలతతో పలుకసాగెను, “హే *నయనాభిరామ!* నీవు ఎప్పుడు నా నేత్రాలకు దర్శనమిచ్చెదవు!” *‘హా హా’* అనేది ఆమె తీవ్రబాధను సూచిస్తుండెను.

బిల్వమంగళుని అంతరార్థము ఈ విధముగా వివరింపబడెను, శ్రీరాధను కలుసుకొనుటకు శ్రీకృష్ణుడు అతడిని స్వాంతన పరుస్తుండెనని భావిస్తూ, అతడు ఆతని పట్ల ఆగ్రహమును ప్రకటించును. పిమ్మట శ్రీకృష్ణుడు మరలిపోయెనని భావించి, ఆతడిని వెనుకకు రప్పింపదలచి అసహనముకు గురయ్యెను. ఒకరు మిగితా పదాలను తగినట్లుగా గ్రహింపవలెను. *‘అనురాగ’* స్థితిని సాధించుట చేత అట్టి స్థితులు సాధకుని శరీరములో కూడ ఉత్పన్నమగును. బాహ్యార్థము, వివిధ నామాలతో సంబోధించుట భక్తునిలోని దీనత, ఔత్సుక్యతతో పాటు ఇతర భావోద్వేగాలను సూచించును.

(41)

అమూన్యధన్యాని దినాన్తరాణి
హరే త్వదాలోకనమన్తరేణ
అనాథబన్ధో! కరుణైకసిన్ధో!
హా హన్త! హా హన్త! కథం నయామి

అనాథబన్ధో! కరుణైకసిన్ధో! హేకృష్ణా! నీ దర్శనము లేక ధన్యములు గాని (వ్యర్థములగు) ఈ రాత్రులను అయ్యో నేనెట్లు గడుపుదునో కదా!

వ్యాఖ్యానము

వియోగాగ్ని జ్వాలలతో తిరిగి కలత చెందుతూ, క్షణమును అనేక దినములుగా భావిస్తూ, శ్రీరాధ ఉత్కంఠతతో పలుకసాగెను. అది ఈ శ్లోకములో వివరింపబడెను. హే భగవన్*(హరే)*! ఈ పగలు మరియు రాత్రుల నడుమ నిడివి

(దినాన్తరణి) కేవలము క్షణముల సమాహారము. లేక మరొక అర్థమేమనగా, "కోటి కల్పాలకు సమానమైన ఈ పగలు మరియు రాత్రులను గడుపుట సాధ్యపడదు." 'హా' అనేది కలత మరియు బాధను సూచించును. 'హన్త' విషాదమును సూచించును. భావోద్వేగాల తీవ్రతను సూచించుటకు పదాలు పునరావృతమగును. "నిన్ను దర్శింపకుండ నా సమయమును ఎట్లు గడుపగలను? ఎట్లో దయచేసి తెలుపుము." కారణము తెలుపబడెను. ఈ రోజులు అమంగళములు.

"నీవు కామముతో రగిలిపోతున్నచో, నీ భర్తను సమీపించుము." ఇదే శ్రీమద్భాగవతములో ఆతని ఆదేశము :

మాతరః పితరః పుత్రా భ్రాతరః పతయశ్చ వః
విచిన్వన్తి హ్యపశ్యన్తో మా కృధ్వం బన్ధు-సాధ్వసమ్

"గృహమున మీరు కనిపించకున్నచో మీ తల్లులు, తండ్రులు, పుత్రులు, సోదరులు, భర్తలు తప్పక మీ కొరకు అన్వేషించుదురు. మీ బంధువులకు మీరు ఆందోళనను కలిగింపరాదు."(శ్రీమద్భాగవతము 10.29.20)

శ్రీకృష్ణుడు ఇలా చెబుతుండెనని భావిస్తూ, ఆమె శ్రీమద్భాగవతములో గోపికలకు వలె పలుకుతుండెను :

కుర్వన్తి హి త్వయి రతిం కుశలాః స్వ ఆత్మన్
నిత్యప్రియే పతిసుతాదిభిరార్తిదైః కిమ్
తన్నః ప్రసీద పరమేశ్వర మా స్మ ఛిన్ద్యా
ఆశాం ధృతాం త్వయి చిరాదరవిందనేత్ర

"నీవే తమ ఆత్మవు, నిత్యప్రియుడవని గుర్తించినందున ఆధ్యాత్మిక కోవిదులు ఎల్లప్పుడు నీ పట్లనే అనురాగమును చూపుదురు. కేవలము దుఃఖాలను కలిగించు భర్తలు, సంతానము, బంధువులతో మాకు ప్రయోజనము ఏముండును? కనుక ఓ పరమేశ్వరా! మమ్ము అనుగ్రహించుము. ఓ కమలనేత్రా! నీ సహచర్యమును పొందవలెనను మా చిరకాల వాంఛను భంగపరచరాదు."

(శ్రీమద్భాగవతము 10.29.33)

"హే అనాథబన్ధో! మా భర్తలను త్యజించి వచ్చిన గోపస్త్రీలకు నీవు బంధుడవు (మిత్రుడవు). వారు దుఃఖాలను కలిగించునందున మేము వారిని త్యజించితిమి."

"కాని ఇది ఉచితము కాదు." శ్రీమద్భాగవతములో శ్రీకృష్ణుడు ఇట్లు చెబుతుండెను :

భర్తుః శుశ్రూషణం స్త్రీణాం పరో ధర్మోహ్యమాయయా
తద్భన్ధూనాం చ కల్యాణః ప్రజానాం చానుపోషణమ్

"శ్రద్ధతో పతిని సేవించుట, బంధువులందరి పట్ల మర్యాదగా వర్తించుట, సంతానమును చక్కగా పోషించుట స్త్రీల పరమ ధర్మము."

(శ్రీమద్భాగవతము 10.29.24)

ఆమె ఇట్లు బదులిస్తుండెను :

చిత్తం సుఖేన భవతాపహృతం గృహేషు
యన్నిర్విశత్యుత కరావపి గృహ్యకృత్యే
పాదౌ పదం న చలతస్తవ పాదమూలాద్
యామః కథం వ్రజమథో కరవామ కిం వా

"నేటి వరకు మా మనస్సులు గృహకలాపములందే లగ్నమై ఉండెను. కాని అట్టి గృహకలాపముల నుండి మా చిత్తములు, హస్తములు రెండింటిని నీవు సులభముగా హరించితివి. ఇప్పుడు మా పాదాలు నీ పాదపద్మముల నుండి ఒక్క అడుగైనను వెనక్కు మరలలేవు. మేము వ్రజకు ఎట్లు తిరిగి వెళ్ళగలము? అక్కడ మేము చేసేదేమిటి?"(శ్రీమద్భాగవతము 10.29.34)

"చిత్తేన్ద్రియాలను హరించువాడా! *హే హరే!* ఇది నీ దోషము!"

"స్థిరత్వము లేని కామినులారా! నేను ధర్మమును ఎలా ఉల్లంఘించగలను?" దానితో ఆమె ధీనతతో బదులిస్తుండెను :

తన్నః ప్రసీద వృజినార్దన తేఽ ంఘ్రిమూలం
ప్రాప్తా విసృజ్య వసతీస్త్వదుపాసనాశాః
త్వత్ సున్దరస్మితనిరీక్షణతీవ్రకామ-
తప్తాత్మనాం పురుషభూషణ దేహి దాస్యమ్

"ఓ దుఃఖవినాశకా! దయచేసి మా పట్ల కృపజూపుము. నీ పాదపద్మాలను చేరుటకు మేము మా కుటుంబాలను, గృహాలను వీడితిమి. నీ సేవకు మించిన మరొక అభిలాష మాకు లేదు. నీ సుందర దరహాస చూడ్కులచే ఉత్పన్నమైనట్టి తీవ్రవాంఛచే మా హృదయాలు దహింపబడుతుండెను. ఓ పురుషభూషణా! మమ్ము నీ దాసీలుగా చేసుకొనుము."(శ్రీమద్భాగవతము 10.29.38)

"*'హే కరుణైక సిన్ధో!'* నీవు కృపాసింధుడవు అయినందున ధర్మమును ఉల్లంఘించి, ఈ ధీనురాంద్రను స్వీకరించుము."

అంతరార్థము, "నిన్ను దర్శింపలేనందున, నీవు ఇప్పుడు ఇతర స్త్రీలతో క్రీడిస్తున్నందున, శ్రీరాధ రోజులను అసహనముగా గడుపుతుండెను." బాహ్యార్థము స్పష్టము.

(42)

కిమిహ కృణుమః కస్య బ్రూమః కృతం కృతమాశయా
కథయత కథామన్యాం ధన్యామహోహృదయేశయః
మధురమధురస్మేరాకారే మనోనయనోత్సవే
కృపణకృపణా కృష్ణే తృష్ణా చిరం బత లమ్బతే

సఖులారా! ఇప్పుడు ఏమి చేసెదము?ఎవరికి చెప్పెదము? అతడిని పొందు ఆశతో విహితమైనదంతయు చేయబడెను. ఇతరమైన పుణ్యకథను చెప్పుము. ఆహా! అతడు హృదయేశయుడు. మిక్కిలి సుందరమైన మధుర స్మితముతో కూడిన ఆకారము కలిగినవాడు. మనస్సుకు నేత్రాలకు ఉత్సవమైనవాడు అయిన శ్రీకృష్ణుని పట్ల అతిదీనమైన ఆశ చిరకాలముగా ప్రతిక్షణము వృద్ధిచెందుతూనే ఉండెను.

వ్యాఖ్యానము

ఈ శ్లోకము వ్యాకులత చేత కలిగిన భావోద్వేగాల సమిశ్రమముతో కూడిన శ్రీరాధ యొక్క సంభాషణలను వివరించును. మొదట విభ్రమ *(ఆవేగ)* ఆమె సంభాషణలో వ్యక్తమగును. "హే సఖిలారా! ఈ విపత్కర స్థితి *(ఇహ)*లో, మనము ఆతడిని దర్శించుకొనుటకు ఏమి చేయవలెను?" అపుడు వారు విచారించుటను చూచినంతనే ఆలోచన *(చింత)* వ్యక్తమగును. "మనమెవరితో సంభాషింపవలెను? మీరు కూడ ఇదే స్థితిలో కలరు. కనుక మనము ఇతరులను ఎవరినైనను విచారింపవలెను, దానితో సత్ఫలితాలను సాధింపవచ్చును." అప్పుడు ఆమె విచారణను కప్పివేస్తూ, తాత్త్విక పరిశీలన *(మతి)* ప్రకటమగును. ఇది క్రింద తెలుప బడినట్లుగా పింగళ స్థితిని పోలి ఉండును :

ఆశా హి పరమం దుఃఖం నైరాశ్యం పరమం సుఖమ్
యథా సంఛిద్య కాన్తాశం సుఖం సుష్వాప పింగళా

"నిస్సందేహముగా భౌతిక వాంఛయే పరమ దుఃఖముకు కారణము మరియు అట్టి కోరిక నుండి విడుదలయే పరమ సుఖముకు కారణము. కనుక విటులతో భోగించెడి ఆశను పూర్తిగా ఛేదించినదై పింగళ సుఖముగా నిద్రలోకి జారుకొనెను."

(శ్రీమద్భాగవతము 11.8.44)

ఆమె *'మతి'* భావము ప్రకటమగుటతో ఇట్లు పలికెను, "ఆ కోరికతో ఏమి సాధింపబడవలెనో అదే నెరవేరబడును *(కృతం కృతమాశయా).* ఇప్పుడు ఇంకను ఏమి చేసేది లేదు." లేక ఈ పదబంధము, "ఆ కోరిక ద్వారా సాధింపబడేది వృథా ఫలితాలను కలిగించును." అనగా, "నీవు ఆ కోరికను త్యజింపవలెను."

అప్పుడు ఆమె మనస్తాపము *(అమర్ష)*తో ప్రకటించెను. "ఆ కృతఘ్నునికి సంబంధించిన వార్తాచర్చలను విడిచి, మీరు సఖీలు పుణ్య*(ధన్యాం)* కథలను చర్చింపవలెను." మరొక కథాచర్చ *(కథాయతు)* కలదు. "ఆ సఖి ఇతర కథాచర్చలపై చర్చింపవలెను" అని ఆ సందర్భములో ఆమె ఒక సఖితో పలికెను.

పిమ్మట శ్రీకృష్ణుడు ఆమె హృదయమున దర్శనమిచ్చెను(స్ఫూర్తి) మరియు మన్మథుడు ఆతడిని బాణాలతో బాధిస్తుండెనని ఆమె భావించెను. ఆమె ఆగ్రహము ఆకస్మిక భయము *(త్రాస)*తో కప్పివేయబడెను. ఆమె తీవ్ర ఆందోళనతో పలుకసాగెను. "ఏమి కష్టము *(అహో)!* హృదయములో శయనించువాడు *(హృదయే శయః)*, మన్మథుడు, విరోధి, ఆతడిని వధిస్తుండెను. మనమేమి చేయవలెను?"

లేక, హృదయములో శ్రీకృష్ణుడు దర్శనమిచ్చినపుడు ఆమె 'ఆశ్చర్యము'తో పాటు 'విషాదము'తోను పలుకును. "ఓ మనము ఎవరిని గూర్చి చర్చింపరాదని వాంఛించితిమో ఆతడు నా హృదయములో కలడు *(హృదయేశయః).*"

అటుపిమ్మట, అట్టి ఆకస్మిక భయమును కప్పిపుచ్చుతూ, సహజమైన అసహనము('ఔత్సుక్యము') వృద్ధిచెందును. అంతేకాకుండ ఆమె 'విషాదము'తో, శ్రీమద్భాగవతములోని గోపికలకు వలె పలుకసాగెను :

పరం సౌఖ్యం హి నైరాశ్యం స్వైరిణ్యప్యాహ పింగళా
తజ్జానతీనాం నః కృష్ణే తథాప్యాశా దురత్యయా

"సమస్త కోరికలను త్యజించుటయే నిజమైన పరమసుఖము. దీనిని పింగళ అను వేశ్య కూడ ప్రకటించెను. ఏమైనను ఈ విషయమును ఎరిగి ఉన్నప్పటికినీ, మేము శ్రీకృష్ణుని పొందు ఆశను విడువలేకుంటిమి."(శ్రీమద్భాగవతము 10.47.47)

'బత' అను పదము ఆమె బాధను సూచించును.

ఆమె 'విషాదము'తో పలుకసాగెను, "శ్రీకృష్ణుని గూర్చి చర్చించుటను మానుకొనినను, ఆతని కొరకు తృష్ణా ప్రతిక్షణము వృద్ధి చెందుతుండెను *(చిరం లమ్బతే).* ఆ తృష్ణ ఏమిటి? ఇది కృపణుని కంటెను కృపణుడు *(కృపణ కృపణా).* ఉత్కంఠ చేత అది మరింత దయనీయమగును. శ్రీకృష్ణుడెవరు? ఆతడు *'మధు'*

కంటెను మధురమైన చిరునవ్వును మరియు మన్మథ మధిరతో స్ఫుటితమైన ఆకృతిని కలిగి ఉండెను. ఆతడు మనస్సు మరియు నేత్రాలకు గొప్ప ఆనందమును చేకూర్చును*(మనో-నయనోత్సవే)*."

అంతరార్థము గత శ్లోకమును పోలి ఉండును. బాహ్యార్థము స్పష్టము.

(43)

ఆభ్యాం విలోచనాభ్యామమ్బురుహ విలోచనం బాలమ్
ద్వాభ్యామపి పరిరబ్ధుం దూరే మమ హన్త దైవ-సామగ్రీ

అయ్యో! పద్మముల వంటి విశాల నేత్రాలు కలిగిన బాలకృష్ణుడిని నా రెండు కన్నుల కరువు దీరునట్లుగా ఒక్కసారి ఆలింగనము చేసుకోదలచినను నాకు ఎన్నటికినీ అట్టి అదృష్టము కలుగలేదు కదా!

వ్యాఖ్యానము

బలహీనత*(గ్లాని)* ఆందోళనల యొక్క అత్యధిక భారము చేత ఆమె తీవ్రముగా సన్నబడుట కనిపించును. దాని ప్రభావములు మూడు శ్లోకాలలో వివరింపబడెను. మొదట శ్రీరాధ నేలపైబడి మూసిన నేత్రాలతో, విషాదము మరియు శ్రీకృష్ణుని దర్శింప లేకుండుటతో ఉత్పన్నమయ్యే ధీనతతో, ఆమె తనను స్వాంతన పరచు సఖిలతో నైరాశ్యముతో పలికెను. దానితో సఖిలు, "ఇప్పుడు ఆతడు విచ్చేస్తుండెను, నీవు ఆతనితో సంభాషింపగలవు, కనుక నియంత్రించు కొనుము" అని ఆమెను స్వాంతన పరుస్తుండిరి. ఈ దృశ్యము వర్ణింపబడెను.

ఒకవేళ ఆతడు వచ్చినచో, నేరుగా ఆతడిని ఆలింగనము చేసుకొనుటను గూర్చి ఏమి తెలిపేది, నా భుజాలను కదల్చలేనందున, ఆ బాలకిశోర శేఖరుని ఆలింగనముకు, ఆ భాగ్యరూప దర్శనముకు కావల్సిన సాధనలను*(దైవ-సామగ్రి)* నేనెరుగను. 'హన్త' విషాదమును ప్రకటించును. ఆమె విషాదముకు కారణము వివరింపబడెను : "ఆతడు కమలనేత్రాలను కలిగినవాడు. కొంత ప్రేమను ప్రసరిస్తూ, నా వామనేత్రపు అంచుల నుండైనా ఆతడిని దర్శింపనీయుము. ఇతర జనులు దర్శించునట్లుగా రెండు నేత్రాలతో దర్శించు భాగ్యము నాకు లేదు."

"ఇప్పుడు నీవు ఆతడిని దర్శించెదవు. ఎందుకు విలపించెదవు?" ఆమె తన నేత్రాలను తెరుస్తూ ఆతడిని దర్శింప యత్నించినను దర్శింపలేకుండెను. పిమ్మట ఆమె ఇట్లు పలికెను, "ఆతడు వచ్చినచో, ఆతడిని రానిమ్ము. ఏమైనను నేను ఇప్పటికినీ, నేనతడిని నా నేత్రాలతో దర్శింపలేకుంటిని*(ఆభ్యామ్)*."

బిల్వమంగళుని అంతరార్థము, "శ్రీరాధతో కూడి క్రీడించుటను నేను దర్శింప లేకుంటిని." మిగితా సమస్తము యథాతథము. బాహ్యార్థము స్పష్టము.

(44)

అశ్రాన్తస్మితమరుణారుణాధరోష్ఠం
హర్షార్ద్రద్విగుణమనోజ్ఞవేణుగీతమ్
విభ్రామ్యద్విపులవిలోచనార్ధముగ్ధం
వీక్షిష్యే తవ వదనామ్బుజం కదా ను

హే కృష్ణా! నిరంతర మందస్మితముతో, మిక్కిలి ఎర్రనైనా పెదవులు కలిగినది, హర్షముచే రెట్టింపైన వేణుగాన మాధుర్యము కలిగినది, చంచలమైన అరమోడ్పు నేత్రాలతో మనోహరమైనది అయిన నీ ముఖపద్మమును నేను ఎప్పుడు వీక్షింపగలనో కదా?

వ్యాఖ్యానము

అంతరంగమున శ్రీకృష్ణుని శ్రీముఖము ఆమెకు ప్రేరణలందిస్తూ దర్శన మీయగా, ఆమె ఆతడితో 'విషాదము' మరియు అసహనము *(ఔత్సుకత)* తో పలుక నారంభించెను. శ్రీమద్భాగవతము ఇట్లు చెబుతుండెను :

యస్యాంఘ్రి పంకజరజః స్నపనం మహాన్తో
వాంఛన్త్యుమాపతిరివాత్మతమోఽపహత్యై
యర్హ్యంబుజాక్ష న లభేయ భవత్ప్రసాదం
జహ్యామసూన్ వ్రతకృశాన్ శతజన్మభిః స్యాత్

"ఓ పద్మనేత్రా! శివుని వంటి మహాత్ములే నీ పాదపద్మ రజస్సులో స్నానమాచరించి తమ అజ్ఞానమును పోగొట్టుకోదలచుదురు. ఒకవేళ నేను నీ అనుగ్రహమును పొందలేకున్నచో తీవ్ర తపస్సుచే కృశిస్తూ నా ప్రాణమును విడిచెదను. అటుపిమ్మట వందలాది జన్మల యత్నముచే నీ కృపను సాధించెదను."(శ్రీమద్భాగవతము 10.52.43)

సించాంగ నస్త్వదధరామృతపూరకేణ
హాసావలోకకలగీతజహృచ్ఛయాగ్నిమ్
నో చేద్వయం విరహజాగ్న్యుపయుక్తదేహా
ధ్యానేన యామ పదయోః పదవీం సఖే తే

"హే కృష్ణా! నీ దరహాస దృష్టితోను, మధుర వేణుగాణముతోను మా హృదయాలలో రగుల్కొనిన వియోగాగ్నిపై నీ అధరామృతమును వర్షింపుము. హే సఖా! నీవు అట్లు చేయనిచో, యోగులు ధ్యానముచే నీ పాదపద్మాలను సాధించినట్లుగా, నీ వియోగాగ్నికి మా దేహాలను సమర్పించుకొందుము."(శ్రీమద్భాగవతము 10.29.35)

"హే కృష్ణా*(ను)*! నేను ఈ జన్మలో నీ ముఖపద్మమును దర్శింపలేకుంటిని. నేను మరుజన్మలలో ఎప్పుడు దానిని దర్శింపగలను? ఆ శ్రీముఖము ఎల్లప్పుడు చిరునవ్వులు చిందిస్తుండును*(అశ్రాన్త-స్మితమ్).* అది వేణుగీతముతో, నాకు ప్రేరణను కలిగిస్తున్నందున హర్షానుభూతితో*(హర్షద్ర)* ద్విగుణ మనోహరముగా ఉండెను. నాకు ప్రేరణలందించుటకు అటుఇటు తిరుగాడు అరమోడ్పు నేత్రాలచే నీ ముఖ పద్మము ముగ్ధమోహనముగా కలదు."

బిల్వమంగళుని అంతరార్థము గతశ్లోకమును పోలి ఉండును. బాహ్యార్థము స్పష్టము.

(45)

లీలాయితాభ్యాం రసశీతలాభ్యాం
నీలారుణాభ్యాం నయనామ్బుజాభ్యామ్
ఆలోకయేదద్భుతవిభ్రమాభ్యాం
కాలే కదా కారుణికః కిశోరః

లీలావిలాసముల చేత విశాలములైనవి, ప్రేమరస ప్రవాహముచేత చల్లనైనవి, కనుగ్రుడ్డు కాంతులచే నీలమైనది, కనుగొనల ఎరుపుచే ఎర్రనైనది, ఆశ్చర్యకరములైన విలాసములు కలిగినది, నయనామ్బుజములచే కరుణ కలిగిన కిశోరుడు నన్ను ఎప్పుడు చూచునో?

వ్యాఖ్యానము

శ్రీరాధ నైరాశ్యముకు లోనైనపుడు సఖిలు ఇట్లు పలుకుతుందురు, "హా! ఆతడు వచ్చి నిన్ను కలుసుకొనును. అప్పుడు మీరు శక్తిమంతులవుదురు." పిమ్మట ఆమె ఉత్కంఠతో వారిని ప్రశ్నించును. అది ఈ శ్లోకములో వర్ణింపబడెను.

కిశోరుడు నన్ను ఎప్పుడు తన పద్మనయనాలతో చూచును? "నాపై" అను పదబంధమును జోడింపవలెను. సంభావ్య శక్తి భావన*(ఆలోకయేత్)* ఆమె నైరాశ్యమును చూపుటకు ప్రయోగింపబడెను. లేక దీనర్థము, "ఇప్పుడు నేను

ప్రాణమును కోల్పోతుంటిని. అతడు ఎప్పుడు నాపై దృష్టిని సారించును?" అని ఆమె తన నైరాశ్యమును వ్యక్తపరచును. ఆ నేత్రాలు 'శృంగార' మరియు 'కరుణరస' ధారలతో శీతలమవుతుండెను. ఆ కన్నులు వాటి అంచులలో ఎరుపును మరియు కనుపాపలు నలుపును కలిగి ఉండెను. ఆ నేత్రాలు జిట్టంగి పక్షులకు వలె *(మదిర)* అద్భుతరీతిలో చంచలములై ఉండెను. లీలల్లో వాటి గంభీర ప్రమేయము కారణముగా, నేత్రాలు లీలలను నిర్వహిస్తున్నట్లుగా గోచరించును. "ఆతడు నన్ను అపరాధిగా భావించి, నన్ను విడిచి వెళ్ళునా?" ఈ విధముగా పరిగణిస్తూ, ఆమె దీనతతో *(దైన్య)* పలుకసాగెను. "ఆతడు గొప్పకరుణను *(కారుణికః)* కలిగినవాడు. ఆతని కృపతో మాత్రమే ఆతడిని దర్శింప సాధ్యపడును."

అంతరార్థము,"ఆతడు శ్రీరాధను ఎప్పుడు చూచును?" బాహ్యార్థము, "ఆతడు కృపతో నన్ను ఎప్పుడు చూచును."

(46)

బహలచికురభారం బద్ధపిచ్ఛావతంసం
చపలచపలనేత్రం చారుబిమ్బాధరోష్ఠమ్
మధురమృదులహాసం మన్దరోదారలీలం
మృగయతి నయనం మే ముగ్ధవేషం మురారేః

దట్టమైన కేశసమూహమును, శిరోభూషణమైన శిఖిపింఛమును, చంచల నేత్రాలను, అందమైన దొండపండు వంటి అందమైన అధరములను, మధుర మృదు స్మితముతో మందర పర్వతముకు వలె ఉదారమైనది, మనోహరమై ప్రకాశించు శ్రీకృష్ణుని వేషమును నా కన్నులు వెదుకుతుండెను.

వ్యాఖ్యానము

శ్రీరాధ తిరిగి మరలా మూర్ఛిల్లెను. "ఓ సఖి! లెమ్ము! చూడుము! శ్రీకృష్ణుడు విచ్చేసెను!" సఖిల ఇట్టి స్వాంతన పలుకులను వినిన ఆమె ఉద్వేగముతో కళ్ళుతెరిచి పైకి లేస్తూ చుట్టూ చూచెను. ఆతడు కనిపించక పోవుటతో ఆమె తన సఖిలతో పలుకును. అది ఈ శ్లోకములో వర్ణింపబడెను.

"హే సఖిలారా! *'మురారి'* అనగా హేయమైన శత్రువు. ఆతడు పరమ సుందరుడు. *'మురారి'* అనే ముగ్ధవేశుని కొరకు నా నేత్రాలు వెదుకుతుండెను. దయచేసి ఆతడిని నాకు వెంటనే చూపగలరు." అది ఎలా ఉండును? దట్టమైన కేశ సమూహముతో *(బహల)* ఉండును. అది శిఖిపింఛముతో కూడిన ముకుటమును

కలిగినది. అది మీనాలకు వలె చంచలమైన నేత్రాలతో ఉండును.('విశ్వకోశ' నిఘంటువు ననుసరించి 'చపల' అనగా మీనము మరియు పాదరసము అని అర్థము.) ఆతడు అందమైన ఎఱ్ఱటి పెదాలతో మధురమైన మందస్మితమును కలిగి ఉండెను. అట్టి వేషము యొక్క గాంభీర్యత మరియు క్షోభస్వభావము వివరింపబడెను. అది మందర పర్వతముకు వలె గొప్ప లీలలను కలిగి ఉండెను. పర్వతముతో క్షీర సముద్రమును చిలికి, అందులోని రత్నాలను మరియు ఇతర వస్తువులను వెలికి తీసినట్లుగానే, శ్రీకృష్ణుడు మన హృదయాలను చిలికి మన మనోస్థిరత్వమును మరియు ఇతర గుణలక్షణాలను అపహరించును. అట్టి వేశము మహాక్షోభకు కారణము.

అంతరార్థము, "నేను అట్టి సస్సాంగత్యము కొరకు గల ఆ మధుర వేషమును చూడదలిచితిని." బాహ్యార్థము స్పష్టము.

(47)

బహలజలదచ్ఛాయాచౌరం విలాసభరాలసం
మదశిఖిశిఖానీలోత్తంసం మనోజ్ఞముఖామ్బుజమ్
కమపి కమలాపాఙ్గోదగ్రప్రసఙ్గజడం జగ-
న్మధురిమపరీపాకోద్రేకం వయం మృగయామహే

దట్టమైన మేఘపు కాంతిని హరించువాడు, మిక్కిలి విలాసముచే మందమైనవాడు, మద శిఖిపింఛమును శిరోభూషణముగా ధరించువాడు, సుందరమైన ముఖపద్మము కలిగినవాడు, లక్ష్మీయొక్క(శ్రీరాధ), కటాక్షములచే(జడమైనది) వశమైనవాడు, జగత్తులోని సౌందర్య పరిపాకముచే విజృంభనము కలిగిన ఒకానొక అనిర్వచనీయమైన వ్యక్తిని మేము వెదుకుతుంటిమి.

వ్యాఖ్యానము

"ఆతడు విచ్చేసెను, కాని మీతో పరిహసిస్తూ, ఆతడు ఏదో కుంజములో దాగుకొని ఉండెను. ఆతడిని వెంటనే వచ్చి వెదుకవలెను. మనము ఆతడిని కనుకొనగలము." సఖిల యొక్క ఈ పలుకుల ననుసరించి, ఆమె వారితోపాటు ఆతని కొరకు వెదుకుతూ అంతటా భ్రమిస్తుండెను. ఆమె స్థిరచరా వస్తువుల నన్నింటిని కూడ విచారిస్తుండెను. వారి ప్రశ్నలను ఊహించుకొంటూ, ఆమె సమాధాన మిస్తుండెను, ఆ దృశ్యము ఈ శ్లోకములో వర్ణింపబడెను.

"రాత్రివేళ ఎందుకు ఉన్మత్తురాలికి వలె అంతటా భ్రమిస్తుంటివి?" ఆమె

గోప్యతతో *(అవహిత్థా)* సమాధానమిచ్చును. "చోరునికి వలె ప్రవర్తించు ఎవరో పేరు తెలియని వ్యక్తికొరకు వెదుకుతుంటిమి. ఏమైనను ఆతడిని గుర్తింపవచ్చును. దయచేసి మీరు ఆతడిని కనుక చూచినచో మాకు తెలుపగలరు.

"ఆ వంచకుడు ఎక్కడో ఏదోఒక గోపికతో రమిస్తుండును. నీవు ఆతడిని అన్వేషించుటను మానుకొనుము. అదేమీ ముఖ్యము కాదు." ఆమె హేళన మరియు గర్వముతో పలుకసాగెను. "ఆతడు తన కటాక్ష తీవ్రతతో లక్ష్మీదేవిని స్తంభింపచేసి వశపరచుకొనెను. ఇక మా గోపికలను నియంత్రించుటను గూర్చి తెలిపేదేమిటి? ఆతడు మాతో ఆనందించును. ఆతడు మా మనోరత్నాలను అపహరించుకు పోయెను. ఇప్పుడు మనమేమి చేయవలెను?" అని విచారిస్తుంటిమి.

"మీరు ధర్మవిషయములో సంస్కారవంతులైనచో, ఎందుకు చోరుడిని విమర్శిస్తుంటిరి?" ఆమె తలనాడిస్తూ నవ్వుతూ పలుకసాగెను. ఆతడు దట్టమైన మేఘముల అందమును మరియు దాని ఇంద్ర ధనస్సును అపహరించెను. ఇక మా యువతుల మనోరత్నాలను అపహరించుటను గూర్చి ఏమి చెప్పవలెను. ఆతడు మన్మథుడు, చంద్రుడు, పద్మ, హంస, జింక, మీనము మరియు పూల మొగ్గలు, తన అందము *(మధురిమ–పరీపాక)* ద్వారా గొప్ప భయమును *(ఉద్గత రేక–ఉద్రేక)* కలిగించును. వాటి సౌందర్యమును ఆతడు అపహరించెను. *'విశ్వకోశ'* నిఘంటువు *'మధుర'* అనగా మనోహరమైనది, రుచికరమైనది లేక ప్రియమైనదని చెప్పును. ఇంకను *'విశ్వకోశ'* వివక్ష, భయము లేక నిమ్నకులజుడని కూడ తెలుపును.

"అలాగైనచో, ఆతడు దూరముగా నిలిచి ఉండవచ్చును, ఆతడు చోరుడై నందున మిమ్ములను ఎందుకు చూచును?" ఆతడు మద శిఖిపింఛపు ముకుటమును ధరించి ఉండును. ఆతని ముకుటము పైని శిఖిపింఛము చేత, ఆతడు చాలా దూరము నుండి కూడ చూడబడును.

"నీవు ఆతడిని వెంబడించినచో, ఆతడు పారిపోకుండ ఉండునా?" ఆతడు మితిమీరిన భోగవిలాసము *(విలాస భరాలసమ్)* చేత వేగముగా పరుగెత్తలేడు.

"ఆతడు ఏదైనా మందపాటి, అంధకారముతో గల కుంజములో దాగి ఉండవచ్చునా?" ఆతని ముఖపద్మము కోటిచంద్రులకు వలె అందముగా ఉండును. కనుక దాని ప్రకాశము చేత అతడు చూడబడును.

లేక మరొక అర్థము ఇట్లు కలదు. "నీవు ప్రాతఃకాలములో వ్రజలో ఆతనితో సంభాషిస్తుందువు. అపుడు నీవు నీ ఆత్మసంపదను బంధింపవచ్చును. ఆతడు

రాత్రిళ్ళు మీ శరీరాలను కూడ బలవంతముగా అపహరింపవచ్చును. రాత్రివేళ ఆతడిని అన్వేషించుటను మీరు విరమింపవలెను." పిమ్మట ఆమె తన పేరును ప్రస్తావింపకుండ, పరోక్షపదాలతో సూచిస్తూ పలుకసాగెను. "ఆతడు తన గాఢమైన కటాక్షాలతో ఉత్తమ పరస్త్రీలను *(కమలా)* వశపరచుకొనును. ఆతనికి సంభవము కానిదేమిటి?" *'విశ్వకోశము'* ఇంకను ఇట్లు తెలుపును, *'కమల'* అనే పదముకు అర్థము 'లక్ష్మి' మరియు 'ఉత్తమ స్త్రీ'.

అంతరార్థము ఈ విధముగా కలదు. బిల్వమంగళునితో స్వసమాన స్థితి కలిగిన సఖిలకు ఇది ప్రకటన. "హే సఖిలారా! రమ్ము. శ్రీరాధను ఇంతటి కలతకు గురిజేసిన శ్రీకృష్ణుడిని మనము అన్వేషించెదము. మనము ఎందుకు ఆతనితో రాత్రివేళ సంభాషింపవలెను?" ఐదురకాల వివరణాత్మక పదాలు సమాధానమిచ్చును. "ఒకవేళ మనము ఆతడిని కనుగొనినను, ఆతడు వచ్చునా? శ్రీరాధ తన కటాక్ష ప్రస్తావనలతో *(ప్రసంగ)* ఆతని చిత్తమును వశపరచుకొనును. మనలను వినినచో, ఆతడు తిరిగి వచ్చును." బాహ్యార్థము స్పష్టము.

(48)

పరామృశ్యం దూరే పథిపథి మునీనాం వ్రజవధూ-
దృశాదృశ్యం శశ్వత్ త్రిభువన మనోహారి వదనమ్
అనామృశ్యం వాచా మునిసముదాయానామపి కదా
దరీదృశ్యే దేవం దరదలిత నీలోత్పలరుచిమ్

వ్యాసాదిమునులు చూపిన మార్గాలలో కూడ లభింపనివాడు, ఎల్లప్పుడు ముల్లోకాల్లోని జనుల మనస్సులను హరించు శ్రీముఖము కలిగినవాడు, స్వల్పముగా వికసించిన నల్లకలువల కాంతి వంటి కాంతి కలిగినవాడు. వ్రజస్త్రీల నేత్రాలకు చక్కగా కనిపించువాడు, మునుల వాక్కులకు అతీతుడైన ఆ శ్రీకృష్ణుని నేను ఎప్పుడు చక్కగా చూచెదనో?

వ్యాఖ్యానము

హఠాత్తుగా శ్రీరాధ ఆతడిని కుంజము వద్ద దర్శించినంతనే, ఆతడు అదృశ్యమయ్యెను. ఆమె ఉద్రేకముకు గురగుటతో, ఆమె సఖిలు ఇట్లు స్వాంతన పరచసాగిరి, "ఆతడిని దర్శించిన మీకు ఎందుకు బాధ కలుగుతుండెను?" అప్పుడు ఆమె ఈ శ్లోకముతో అందుకు సమాధానమిచ్చును. అది ఇక్కడ వర్ణింపబడెను.

"హే సఖిలారా! క్రీడలో పాల్గొను వ్యక్తిని*(దేవం)* నేనెప్పుడు దర్శించెదను?" ఏ గనిష్ఠ క్రియరూపం*(దరీదృశ్యే)* ఆమె పూర్తి వాంఛను సూచించును. ఆమె కోరికకు కారణము చెప్పబడెను. ఆతని శ్రీముఖము త్రిభువనమంతటిని ఆకర్షించును మరియు ఆతని దేహవర్ణన స్వల్పముగా విప్పారిన నీలిపద్మముకు వలె ఉండును. మహాకవులలో చక్రవర్తులైన వ్యాసదేవుని వచనాలు కూడ ఆతడిని స్పృశింపలేవు. ఆతడిని గూర్చి వర్ణించుట సాధ్యపడదు. ఎందుకనగా ఆతడు అంతటి సౌందర్య విశిష్టతను కలిగి ఉండును.

లేదా మరొక అర్థము కలదు. "నీ హృదయములో నెలకొనినందున ఆతడు నీవాడు. కొన్నిసార్లు నీవు ఆతడిని దర్శించెదవు."

న ఖలు గోపికానన్దనో భవన్
అఖిలదేహినామన్తరాత్మదృక్

"సఖా! నిజమునకు నీవు యశోదా తనయుడవు కాదు, నీవు అందరి శరీరధారుల హృదయాలలో నెలకొని ఉండు సాక్షివి."(శ్రీమద్భాగవతము 10.31.4)

కాని అది దుర్లభము. మునుల వచనములు కూడ ఆతడిని స్పృశింపలేవు.

"అలాగైనచో, నీవు ఆతడిని ఎందుకు దర్శింపదలిచితివి?" వ్రజస్త్రీలైన మా నేత్రాలకు ఆతడు ఎల్లప్పుడు గోచరించును. దీనర్థము వారు ఎల్లప్పుడు ఆతడినే వాంఛిస్తుండిరి. ఇది *'లాలస'*ను సూచించును.

"కాలక్రమమున నీవు ఆతడిని చూచెదవు. ఇపుడు ఆతడు ఎక్కడ లభించును?" ఆతడు అక్కడ కలడు. పిమ్మట ఆమె ఆతని నివాసమును వర్ణించును. మునులకు*(మునీనాం)* వలె విహంగము చేస్తున్నట్టి పక్షులు శ్రీకృష్ణుని దర్శించి స్తంభమోహాలకు గురై మౌనముగా ఉండిపోయెను.

ప్రాయో బతామ్బ విహగా మనయో వనేఽస్మిన్
కృష్ణేక్షితం తదుదితం కలవేణుగీతమ్
ఆరుహ్య యే ద్రుమభుజాన్ రుచిరప్రవాలాన్
శృణ్వన్తి మీలితదృశో విగతాన్యవాచః

"ఓ తల్లి! శ్రీకృష్ణుని దర్శించుట కొరకై ఈ వనములోని పక్షులన్నీ సుందరమైన తరు శాఖలపై నిలిచినవి. అవి మూసిన నేత్రాలతో నిశ్శబ్దముగా ఆతని మధుర వేణునాద ధ్వనులను వింటూ, అన్యశబ్దముల పట్ల విముఖతను చూపుతుండెను. నిజమునకు ఈ పక్షులు మహామునులతో సమానములు."(శ్రీమద్భాగవతము 10.21.14)

ఎక్కడైనా దారిలో వృక్షాలపై స్తంభమోహాలకు గురైనట్టి పక్షులను చూచినచో, ఆతడు దూరము నుండియే ఊహింపబడును*(పరామృశ్యమ్)*.

అంతరార్థము బిల్వమంగళునితో స్వసమాన స్థితి గల సఖిలకు చేస్తున్నట్టి ప్రకటన. నేను ఎప్పుడు తిరిగి ఆతడిని*(దేవం)* సాక్షాత్తుగా శ్రీరాధతో క్రీడించుటను దర్శించెదను? మిగితా సమస్తము యథాతథము. బాహ్యార్థము అనేది మిశ్రమ *'వ్యభిచారి–భావ'*ముల నుండి వెలువడు ప్రకటన. నేనెప్పుడు ఆతడిని దర్శించెదను? అందుకు కారణము తెలుపబడెను. ఆతడు సగము విప్పారిన నీలికమలము యొక్క కాంతిని కలిగి ఉండెను. పిమ్మట ఆతడు నైరాశ్యముతో పలుకును. ఆతడు మునుల వచనాలకు దూరముగా, పరమనియంతగా*(పర)* ఊహింపబడెను. దానిని పరిగణిస్తూ, ఆతడు *'లాలస'*తో పలుకును. వ్రజస్త్రీల నేత్రాలతోనే ఆతడు దర్శింపబడును. నేను కూడ అట్టి ప్రేమను కలిగి ఉన్నచో, ఆతడిని దర్శింప గలుగుదును. పిమ్మట అతడు తిరిగి నైరాశ్యముతో పలుకును. మునుల వచనాలకు అందని పురుషుడిని నేను వాంఛిస్తుంటిని. ఓ! నాది మూర్ఖత్వము. అతడు మరలా తిరిగి *'లాలస'*తో పలుకుతుండెను. ఆతని శ్రీముఖము త్రిభువనాలను ఆకర్షించును. ఆతడు మునులకు దూరముగా ఊహింపబడును మరియు వచనాతీతుడు. కాని నీలోత్పలునిగా ఆతడు వ్రజస్త్రీల నేత్రాలతోనే దర్శింపబడును. ఇది బిల్వమంగళునికి ఆశ్చర్యమును కలిగిస్తుండెను.

(49)

లీలాననామ్బుజమధీరముదీక్షమాణం
నర్మాణి వేణువివరేషు నివేశయన్తమ్
దోలాయమాననయనం నయనాభిరామం
దేవం కదాను దయితం వ్యతిలోకయిష్యే

ఆహా! లీలావిలాసముతో గూడిన ముఖపద్మము కలిగినవాడు, చంచల వీక్షణుడు, వేణురంధ్రముల ద్వారా గోపికలకు సంకేతమును పంపువాడు, దోలాయమానమైన నయనాలను కలిగినవాడు, నయనాభిరాముడు, ప్రియమైనవాడు, శ్రీకృష్ణుడిని నేనెప్పుడు దర్శించుకోగలనో?

వ్యాఖ్యానము

శ్రీరాధ శ్రీకృష్ణుని పూర్వ సమావేశస్మృతితో సఖిలను ఉత్కంఠతో ప్రశ్నించుటను ఈ శ్లోకము చిత్రీకరించును. "హే సఖిలారా*(ను)*! క్రీడించే నా

ప్రియమైన శ్రీకృష్ణుని*(దేవం)* నేను ఎప్పుడు చూచెదను? ఆతడు కుంజము వైపునకు ప్రేరేపించుటకు నన్ను ఎప్పుడు చూచును. ఏమైనను, నేను నా అంగీకారమును ఆతనికి తెలుపుటకు ఎప్పుడు ఆతడిని చూచెదను? ఆతడు అనేకమైన పరోక్ష, నిరక్షర సంకేతాలతో*(లీల)* నానాభావాలతో కూడిన ముఖపద్మమును కలిగి ఉండెను. ఆతడు చంచలముగా*(అధీరమ్),* అటుఇటు చూచువాడు*(ఉదీక్షమానం),* ఊర్ధ్వ ముఖముగా నేత్రాలను కదలాడిస్తూ నన్ను కుంజము వైపునకు ప్రేరేపిస్తుండెను. ఇతరులు గ్రహించుదురనే భయముతో ఆతడు కన్నులను దోలాయమానముగా త్రిప్పుతుండెను. ఆతడు తన వేణురంధ్రాల ద్వారా నన్ను కలుసుకొనుటకు ప్రేమ సంకేతాలను పంపుతుండును(సంగీత గమకములుగా ఉత్పన్నమగును). ఆతడు నయనాభిరాముడు."

అంతరార్థము, "ఆతడు శ్రీరాధను కుంజము వైపునకు తీసుకువెళ్ళుటకు నన్ను చూచును. ఆమె అంగీకారమును తెలియజేసెందుకు నేను ఎప్పుడు ఆతడిని చూచెదను?" మిగితా సమస్తము యథాతథము. బాహ్యార్థము, "ఆతని కృపా కటాక్షమును నేను ఎప్పుడు పొందెదను మరియు నేను ఆతడిని ఎప్పుడు విస్మయముతో చూచెదను?" అనే భావనను కలిగి ఉండును.

(50)

లగ్నం ముహూర్మనసి లమ్పటసమ్ప్రదాయ-
లేఖావలేహిని రసజ్ఞమనోజ్ఞవేషమ్
రజ్యన్మృదుస్మితమృదూల్లసితాధరాంశు
రాకేన్దులాలితముఖేన్దుముకున్దబాల్యమ్

రసికుల యొక్క మనస్సులను హరించునది, రాగయుక్తమైన మందస్మితము చేత ఉల్లసితమగు అధరకాంతులను కలిగినది, పూర్ణచంద్రుని చేత సేవింపబడిన ముఖ చంద్రము కలిగినది అయిన ముకుందుని బాల్యము లంపట సంప్రదాయము యొక్క సంఖ్యను తుడిచివేయునట్టి మహాలంపటములో నా మనస్సు పదేపదే లగ్నమగుతుండెను.

వ్యాఖ్యానము

ఆతని మాధుర్య సాగరములో ఆమె తన మనస్సు మరియు తన ఇంద్రియా లన్నింటిని విలీనము చేయుటతో, శ్రీరాధ తిరిగి మరలా మోహస్థితిలోకి ప్రవేశించెను. సఖిలు ఆమెకు ఇట్లు చెబుతూ స్వాంతన కలిగిస్తుండిరి, "హే సఖి!

క్షణకాలము ఆతడిని విస్మరించి సుఖముగా ఉండుము!" పిమ్మట ఆమె ఆతని పట్ల తన అనుబంధమును వివరించును. అది ఈ శ్లోకములో వివరింపబడెను.

శ్రీముఖముపై కున్దపుష్పముకు వంటి చిరునవ్వుతో గల ముకుందుని యొక్క కైశోరం లేక చాపల్యం*(బాల్యం)* నా మనస్సులో చిక్కుకుపోయెను. అది వస్త్రాలలో రంగు అలదబడినట్లుగా అతుక్కుపోయెను. "నేనేమి చేయవలెను? దానిని ఆతని నుండి ఉపసంహరించి మరొక ప్రదేశములో నిలుపుము. అది నా నియంత్రణలో లేదు. నేను అట్టి స్థితిని పొందినచో, ఇందులో ఆ అథముని దోషమేమిటి? ఆతడు రసజ్ఞానముకు సంబంధించిన మనోజ్ఞమైన వేషమును కలిగి ఉండెను. ఆతని అధరముల నుండి వెలువడు కాంతి రాగయుక్తముగా మృదు మందస్మితముతో (రాజ్యము) ప్రకాశించును." ఇది తరువాతి వాక్యకు ఉపవాక్య కావచ్చును. పున్నమి చంద్రుని చేత సేవింపబడు ముఖచంద్రము కలిగినవాడు.

అంతరార్థము, స్వసమాన స్థితి గల సఖిలకు ఇది ఒక ప్రకటన. శ్రీరాధతో కుంజములో ప్రదర్శింపబడిన కైశోర చాపల్యముకు నా మనస్సు ఆకర్షింపబడెను. బాహ్యార్థము, వృందావనముకు వెళ్ళు మార్గములో ఆతని సహచరులకు ఇదొక ప్రకటన.

(51)

అహిమకరకరనికరమృదుముదిత లక్ష్మీ-
సరసతర సరసీరుహ సదృశ దృశి దేవే
వ్రజయువతి రతికలహ విజయి నిజలీలా
మదముదిత-వదన శశి-మధురమణి లీయే

సూర్యకిరణ సముదాయము చేత మృదువుగా వికసించిన శోభ చేత మెరిసే కమల రేకుల వంటి నేత్రాలను కలిగినవాడు, వ్రజస్త్రీలతోడి రతికలహాలలో విజయము పొందుటచే కలిగిన మదముచే మరింత అధికముగా ప్రకాశించుచున్న ముఖ చంద్రుని సౌందర్యము కలిగినవాడు అయిన శ్రీకృష్ణుని యందు లీనమగుచుంటిని.

వ్యాఖ్యానము

శ్రీకృష్ణుని పట్ల ఆమె మనస్సు విలీనమగుట చేత తిరిగి మృత్యు భయముతో కలవరపడుతూ, ఆమె తన స్నేహితులకు మూడు శ్లోకాలలో వర్ణించెను, ఆమె ఇట్లు తెలుపుతుండెను, "అట్టి వ్యక్తితో నీకు సంపర్కము కలదు." ఈ శ్లోకములో హఠాత్తుగా ఆమె తన మనస్సులో తనకు సంబంధించిన శ్రీకృష్ణుని మాధుర్యమును

దర్శిస్తూ, ఆమె ఆతడిని ముందుకు పురోగమించుటను నిరోధిస్తున్నట్లుగా నటిస్తూ *(కుట్టమిత్తా)* కలహము, ప్రేమ, క్రీడ, పరోక్ష ప్రసంగము, ఆలింగనము, మొండి వైఖరి మరియు వారి వస్త్రాలను లాగినట్లుగా పలుకుతుండును.

నేను రతికలహాలలో విజయ కాంక్షతో ఆకర్షణీయమైన లీలల్లో *(దేవే)* నెలకొనినట్టి శ్రీకృష్ణునిలో విలీనమై *(లియే)* ఉంటిని. ఆమె అట్లు ఎందుకు విలీనమై ఉండెనో వ్యాఖ్యాత వివరించును. ఎందుకనగా ఆతడు మాధుర్య సాగరము. ఆతడు ఏ విధముగా వర్ణింపబడెను? వ్రజ యువతులారా, మీతో ప్రేమకలహాలకు దారితీసే చుంబనము, చోరత్వము మరియు మీ వస్త్రాలను సరదాగా లాగుట వంటి విజయాల కారణమున *(విజయి-నిజ-లీలా)*, ఆతడు గర్వముతో *(మద)*, హర్షముతో కూడిన శశి వదనమును కలిగినట్టివాడు. ఆతని నేత్రాలు పద్మముల వంటివి, చల్లదనము *(లక్ష్మి)* వంటి గుణముల సంపదలతో నవీనమైనవి *(సరసతర)*, ప్రాతఃకాల సూర్య కిరణముల *(అహిమకార-కార)* శ్రేణి *(నికార)* చేత మృదువుగా స్వల్పముగా తెరవబడెను *(మృదు ముదితం)*.

తన ప్రేమికుడిని తిరస్కరించు *(కుట్టమిత్తా)* స్త్రీ ఇట్లు వర్ణింపబడెను :

స్తనాధరాదిగ్రహణే హృత్ప్రీతావసి సమ్భ్రమాత్
బహిః క్రోధో వ్యథితవత్ ప్రోక్తం కుట్టమితం బుధైః

"ప్రేమికుడు తన స్తన్యాలను మరియు అధరాలను స్పృశింప ప్రయత్నించునపుడు ఏర్పడిన సంభ్రమ స్థితితో కూడిన యువతి ప్రదర్శించు క్రోధమును కుట్టమిత్తా లక్షణముగా వివేకవంతులు వర్ణించుదురు."(ఉజ్జ్వల నీలమణి 11.49)

అంతరార్థము, "శ్రీరాధతో చేయు లీలల్లో *(దేవే)* విలీనమైనట్టి శ్రీకృష్ణునిలో నేను విలీనమై ఉంటిని." బాహ్యార్థము స్పష్టము.

(52)

కరకమల-దల-కలిత లలితతరవంశీ-
కలనినద-గలదమృత-ఘనసరసి దేవే
సహజ-రసభర-భరితదరహసిత-వీథీ-
సతత-వహదధరమణి మధురిమణి లీయే

పద్మము వంటి చేతిలో ధరించినట్టి సుందరమైన వేణువు మధుర ధ్వని నుండి వచ్చు అమృతముకు బానిసయైనవాడును, సహజసిద్ధమైన మధుర రస భారముచే

నిండిన చిరునవ్వు వరుసలను ఎల్లప్పుడు తాల్చు కెంపువంటి అధర మాధుర్యమును కలిగిన శ్రీకృష్ణుని యందు విలీనమగుచుంటిని.

వ్యాఖ్యానము

ఆతని మందస్మితము మరియు వంశీధ్వని చేత చేయబడిన ప్రేరణ స్ఫూర్తి ఒక్కసారిగా గోచరమగుటతో కృష్ణమాధుర్యములో విలీనమయ్యెనని భావిస్తూ ఆమె పలుకుతుండెను.

ఆతని లీలల్లో మునిగి నేను శ్రీకృష్ణునిలో *(దేవే)* విలీనమవుతుంటిని. ఇది గత శ్లోకమును పోలి ఉండెను. ఆతడు ఏ విధముగా వర్ణింపబడెను? ఆతని కర కమలదలములలోని 'కలిత లలితము'లైన వంశీధ్వనులు ఘనసరోవర అమృతమును స్రవిస్తుండెను.

ఆతడు అధరముల మణిమధురిమతో నిండి ఉండును. ఆతని మంద స్మితము సహజరసభరిత ప్రవాహము లేక మార్గాలలో(వీతి) నిరంతరము విస్తరించి ఉండును.

అంతరార్థము గతశ్లోకమును పోలి ఉండును. బాహ్యార్థము స్పష్టము.

(53)

కుసుమశర-శరసమర-కుపిత-మదగోపీ-
కుచకలస-ఘుసృణరస-లసదురసి దేవే
మదముదిత-మృదుహసిత-ముషిత-శశి-శోభా
ముహురధిక-ముఖకమల-మధురిమణి లీయే

రతిక్రీడల యందు గోపికలు రసావేశముచే మదించినవారై కుచకలశములతో రొమ్మున క్రుమ్మగా, అక్కడి చందనపంకము అంటుకొనిన వక్షఃస్థలము కలిగిన వాడు, యవ్వన మదముచే పుట్టి చంద్రకాంతిని అధిగమించు మృదు స్మితముతో అధిక మధురిమతో నిండిన చూడచక్కటి ముఖము కలిగిన శ్రీకృష్ణుని యందు విలీనమగుచుంటిని.

వ్యాఖ్యానము

ఈ శ్లోకములో శ్రీరాధ శ్రీకృష్ణునితో ఆనందించిన పిమ్మట ఆతని మాధుర్య స్ఫూర్తిలో విలీనమై ఉన్నట్లుగా భావిస్తూ పలుకుట వర్ణింపబడెను. నేను తన లీలల్లో నెలకొనిన శ్రీకృష్ణునిలో విలీనమై ఉంటిని. ఇది గత శ్లోకమును పోలి ఉండును.

ఆతడు ఏ విధముగా వర్ణింపబడెను? మన్మథ*(కుసుమ–శర)* బాణాలతో*(శర)* కొట్టబడిన ప్రణయ యుద్ధములో రసావేశముచే ప్రేమ*(మద)* మత్తిల్లిన గోపికల ఆలింగనాదులతో వారి కుచకలశముల కుంకుమ చేత అలదబడిన ఆతని వక్షః స్థలము ప్రకాశిస్తుండెను. ఆమె తన చతురతతో తనకు బదులుగా గోపికల గూర్చి సామాన్య ప్రకటన చేస్తుండెను. ఆతని ముఖకమలము మాధుర్యముతో నిండి ఉండెను. శ్రీకృష్ణుని ధైర్యసాహసాల ప్రదర్శన చేత ప్రేమ మత్తు*(మద)*తో హర్షించు *(ముదిత)* మృదుహాసితముతో ఆతని ముఖకమల మాధుర్యము చంద్రుని ఆకర్షించునట్టి శోభతో క్షణక్షణము వృద్ధి చెందుతుండును. లేక ఆతడు తన ముఖకమల మాధుర్యమును కలిగి ఉండును, ఆతని అందము నిరంతరము వృద్ధి చెందుతుండును, ఆతని మృదుహాసితము చంద్రుని కూడ ఆకర్షించును.

అంతరార్థము గతశ్లోకమును పోలి ఉండును. బాహ్యార్థము స్పష్టము.

(54)

ఆనమ్రామసితభ్రువోరుపచితామక్షీణపక్ష్మాఙ్కురే–
ష్వాలోలామనురాగిణోర్నయనయోరార్ద్రాం మృదౌ జల్పితే
ఆతామ్రామధరామృతే మదకలామమ్లానవంశీస్వనే–
ష్వాశాస్తే మమ లోచనం వ్రజ–శిశోర్మూర్తిం జగన్మోహినీమ్

నల్లనైనా కనుబొమ్మల యందు కుటిలమైనది, అక్షీణమైన రెప్పలయందు వృద్ధి చెందినది, అనురాగము చిందించు నేత్రాలతో చంచలమైనది, కోమలమైన పలుకుల యందు ఆర్ద్రమైనది, అధరామృతముకు వలె ఎర్రనైనది, వాడిపోని వేణుగానము నందు అవ్యక్త మధురమైనది, జగన్మోహనాకారుడైన ఆ బాలకృష్ణుడు నా నేత్రాలకు గోచరించుగాక!

వ్యాఖ్యానము

పిమ్మట మూర్ఛిల్లిన శ్రీరాధ సఖిలచేత పూర్వస్థితికి తీసుకురాబడెను. ఆతని మాధుర్యస్ఫూర్తి చేత నేలపడిపోయెను, దానితో ఆమె అసహనముతో కళ్ళు మూసుకొనెను. పిమ్మట ఆమె వారితో పలుకును. అది ఈ శ్లోకములో వర్ణింపబడెను.

"ఓ! నా ఈ దయనీయ స్థితిలో కూడ వ్రజ *(వ్రజ–శిశోః)* కిశోర రూపమును నా నేత్రాలు చూడవాంఛిస్తుండెను. ఆతడు జగన్మోహనుడు. కనుక ఇందులో ఆతని దోషమేమిటి?" అందుకు కారణము తెలుపబడెను. నల్లనైనా కనుబొమ్మలతో ఆ రూపము వంకరగా ఉండును. అది ఆతని దట్టమైన కనురెప్పల గొలుకులతో

సమృద్ధమై ఉండెను. ఆ రూపము అద్భుతమైన, దట్టమైన కనుబొమ్మలతో చంచలమై రెండు బంధింపబడిన కంజన పక్షులకు వలె ఎగిరిపోదలిచెను. మృదువాక్కులతో రూపము కోమలమై ఉండెను. ఇది అధరామృతముతో కూడి ఎఱ్ఱనైనది. వంశి నాదముల యొక్క స్పష్టమైన గమకముల చేత ఇది మత్తిల్లి ఉండును *(మద-కాలామ్)*. *'మత్తు'* అనగా వేణువులోని ప్రేమ మదిర ప్రవాహాలతో గంభీరముగా ఉండును లేక ప్రేమ మత్తును వృద్ధి చేయును. అంతరార్థము మరియు బాహ్యార్థాలను సులభముగా గ్రహింపవచ్చును.

(55)

తత్కైశోరం తచ్చ వక్త్రారవిన్దం
తత్కారుణ్యం తే చ లీలాకటాక్షాః
తత్సౌన్దర్యం సా చ సాన్ద్ర-స్మిత-శ్రీః
సత్యం సత్యం దుర్లభం దైవతేఽపి

శ్రీకృష్ణుని ఆ బాల్యము, ఆ ముఖారవిందము, ఆ కారుణ్యము, ఆ విలాస వంతములైన కటాక్షములు, ఆ సౌందర్యము, ఆ మందస్మిత శోభ దేవతలలోనూ గోచరింపవు. ఇది సత్యము, ఇది సత్యము.

వ్యాఖ్యానము

గత మూడు శ్లోకాలలో మాధుర్య స్ఫూర్తి పిమ్మట శ్రీరాధ ఇప్పుడు శ్రీకృష్ణుడు ప్రాప్తింపబడనందుకు వైక్లవ్యముతో విలపిస్తున్నట్లు చిత్రీకరింపబడెను. అదే ఈ శ్లోకములో వర్ణింపబడెను. స్వర్గము నుండి వైకుంఠము వరకు సమస్త దేవతలకు కూడ ఆతని కిశోరరూపము మరియు ముఖకమలము వాస్తవమునకు మిక్కిలి దుర్లభములు. ఆతని కారుణ్యము మరియు ఆతని లీలాకటాక్షములు కూడ మిక్కిలి దుర్లభములు. ఆతని సౌందర్యము మరియు ఆతని మందస్మిత శోభ కూడ మిక్కిలి దుర్లభములు.

లేక, మరలా ఆతని దర్శనము మరియు ఆతనితో వ్యక్తిగత లీలలు దుర్లభమని భావించినంతనే ఆమె వామపార్శ్వపు ఉరువు, నేత్రము, స్తన్యము స్పందింప నారంభించెను, వారు తమ అదృష్టమును నైరాశ్యముతో దూషిస్తూ పలుకసాగిరి. ఆతనితో సమావేశము ఏర్పరచినట్టి హే దైవమా*(దైవ)*! నీకు*(తే అపి)*, ఆతని కైశోరము, ఆతని ముఖకమలము మరియు ఆతని దర్శనము మిక్కిలి దుర్లభములు.

"అదృష్టముకు కూడ ఆతడిని దర్శించుట మిక్కిలి దుర్లభమని మీరు

పలుకరాదు.” అందుకు ఆమె ఇట్లు బదులిచ్చును, “కాని ఇది సత్యము. ఆతడిని కలుసుకొనుట మిక్కిలి దుర్లభము. మీరు ఆతడిని దర్శించుట మిక్కిలి దుర్లభము. విధిచే నియంత్రింపబడు మా వంటి నిమ్నస్థులకు ఇది మరింత దుర్లభము. ఒకవేళ ఆతడిని దర్శించుట దుర్లభమైనచో, ఇతరులందరినీ త్యజించి, నాతో ఒంటరిగా ఆనందించిన ఆతని కారుణ్యము మరియు నన్ను రహస్యముగా ప్రేరేపించిన ఆతని లీలాకటాక్షములు మరింత అధిక దుర్లభములు. ఏమైనను, ప్రేమ రసస్వాదన పిమ్మట ఆతని సౌందర్యము మరియు విశేషకేళి వేషధారణ, ఆతని మందస్మిత సౌందర్యము మరింత అధిక దుర్లభమగును.”

అంతరార్థము, శ్రీరాధతో క్రీడిస్తున్నట్టి శ్రీకృష్ణుని *(తత్)* యొక్క సమస్త అంశాలను వివరించును. బాహ్యార్థము, అతని నైరాశ్యమును పోగొట్టుటకు విరల మరియు ‘శ్రీరంగనాథ’ మూర్తులను దర్శింపమని బిల్వమంగళుడు తన సహచరులకు చేయు ప్రకటనను వర్ణించును. *‘దైవ’* అనగా నారాయణునికి సంబంధించిన విషయాలను మరియు వారి ఇతర మూర్తులను సూచించును. ఆతని యవ్వనము మరియు ఇతర గుణాలు అన్య దేవతావిగ్రహాలకు కూడ దుర్లభము. “కాని అవి కూడ నిత్యకిశోరములు.” పిమ్మట ఆతడు శ్రీకృష్ణుని కారుణ్యము వంటి ఇతర గుణాలు మరియు లీలాకటాక్షాలు మన్మథునికి కూడ ఏ విధముగా ఉద్వేగముకు గురిజేయునో వివరించెను. మిగితా సమస్తము యథాతథము.

(56)

విశ్వోపప్లవశమనైకబద్ధదీక్షం
విశ్వాసస్తవకితచేతసాం జనానామ్
ప్రశ్యామ-ప్రతినవ-కాన్తి-కన్దలార్ద్రం
పశ్యామః పథి పథి శైశవం మురారేః

భక్తివిశ్వాసములు కలిగినవారికి సమస్తములైన ఉపద్రవములను నశింపజేసి, శుభమును కలుగుజేయునది, ప్రతిక్షణము క్రొత్తక్రొత్తగా గోచరించు కాంతుల యొక్క అంకురముల చేత సరసమైనది అయిన శ్రీకృష్ణుని బాల్యము ప్రతి వీథిలోను మాకగుబడుగాక!

వ్యాఖ్యానము

ఐదు శ్లోకములు ఇప్పుడు భగవంతుని హఠాత్తు దర్శనముకు సంబంధించిన శ్రీరాధ యొక్క భ్రమను వివరించును. ఆమె నైరాశ్యముతో మూర్ఛిల్లెను. సఖిలు

ఇట్లు పలికిరి, "హే సఖి! ఆ కారుణ్యుడు ఏ మాత్రము మనలను ఆపదల నుండి రక్షింపలేదు. ఇప్పుడు ఆతడు హఠాత్తుగా ఏదైనా మార్గము నుండి వచ్చి మనలను సంతోషపెట్టును" అని పలికిరి. ఈ క్రింది శ్రీమద్భాగవతపు శ్లోకములో తెలుప బడినట్లుగా, శ్రీరాధ ఆతడిని గానము చేస్తూ అన్ని వీథుల్లో వెదకసాగెను :

విషజలాప్యయద్వ్యాలరాక్షసా-
ద్వర్షమారుతాద్వైద్యుతానలాత్
వృషమయాత్మజాద్విశ్వతో భయాద్
ఋషభ తే వయం రక్షితా ముహుః

"ఓ పురుషశ్రేష్టా! అనేకరకాల ఆపదల నుండి అనగా విషజలాల నుండి, ఘోర రూపుడగు అఘాసురుని నుండి, తీవ్రవర్షము నుండి, తృణావర్తుని నుండి, ఇంద్రుని పిడుగుల నుండి, అరిష్టాసురుని నుండి, మయదానవ సుతుని నుండి పదేపదే మమ్ము రక్షించితివి."(శ్రీమద్భాగవతము 10.31.3)

శ్రీకృష్ణుడిని అక్కడ ఇక్కడ హఠాత్తుగా దర్శించుటతో, ఆమె తన సఖిలతో పలుకుతుండెను. ఈ దృశ్యము వర్ణింపబడెను."ఓ సఖిలారా! మేము మార్గ మధ్యము లోని వివిధ ప్రాంతాలలో పరమ సుందరాకారుడైన మురారి యొక్క 'శైశవ'ము, అట్లే 'కైశోర'పు సౌందర్యమును దర్శించితిమి." *'కైశోరము'* లేక *'శైశవము'* అనే పదాలు "కున్తాః *ప్రవిశన్తీ"* అని తెలుపు న్యాయ విధానములోని ఇతర అంశాలను సూచించును(బల్లెము ప్రవేశించెను అనినచో బల్లెముతో వ్యక్తి ప్రవేశించెనని అర్థము).

ఆతడు ఏ విధముగా వర్ణింపబడెను? ఆతడు రసభరితముగా దట్టమైన నల్లటి బుగ్గలతో క్షణక్షణము మరింత అధిక సుందరుడవుతుండెను. ఆతడు మనతో సహా జనులందరికినీ, వ్రజవాసుల ఆపదలను తొలగించుటకు ఏకబద్ధుడై *(ఏక-బద్ధ-దీక్షమ్)* ఉండెను.

వీరు ఎటువంటి వ్యక్తులు? వారి హృదయాలు పూర్తిగా విశ్వాసముతో వికసించి ఉండెను. గర్గముని ఇట్లు తెలిపెను :

ఏష వః శ్రేయ ఆధాస్యద్గోపగోకులనన్దనః
అనేన సర్వదుర్గాణి యూయమంజస్తరిష్యథ

"గోకులములోని గోపాలకుల దివ్యానందమును వృద్ధి కావించుటకు ఈ శిశువు ఎల్లవేళలా శుభకరముగా వర్తింపగలడు. ఆతని అనుగ్రహము చేత మీరు అన్ని

ఆపదలను దాటగలరు."(శ్రీమద్భాగవతము 10.8.16)

ఈ క్రింది శ్లోకము వారి విశ్వాసముకు ఉదాహరణగా తెలుపబడెను :

సుదుస్తరాన్నః స్వాన్ పాహి కాలాగ్నేః సుహృదః ప్రభో
న శక్నుమస్త్వచ్చరణం సన్త్యక్తుమకుతోభయమ్

"హే ప్రభు! మేము నీ వాస్తవ బంధువులము, భక్తులము. దయచేసి మమ్ము ఈ దుస్తారమైన కాలాగ్ని నుండి రక్షింపుము. సర్వభయహరమగు నీ పాదపద్మాలను మేము ఎన్నడును విడువలేము."(శ్రీమద్భాగవతము 10.17.24)

బిల్వమంగళుని అంతరార్థము శ్రీరాధతో కూడిన శ్రీకృష్ణుని దర్శనమును ప్రకటించును. బాహ్యార్థము, అతడు మథురను సమీపించగనే, సర్వత్రా శ్రీకృష్ణుని దర్శించి చేసిన ప్రకటన. ఈ క్రింది శ్లోకములో వివరింప బడినట్లుగా విశ్వాసము కలిగిన జనుల బాధలను ప్రభువు ఉపశమింపజేయును :

ప్రతిజ్ఞా తవ గోవిన్ద న మే భక్తః ప్రణశ్యతి
ఇతి సంస్మృత్యా సంస్మృత్యా ప్రాణాన్ సంధారయామ్యహమ్

"హే గోవిందా! నీ భక్తుడు ఎన్నటికినీ నశింపడనే నీ ప్రతిజ్ఞను పదేపదే స్మరిస్తూ, నా ప్రాణమును నేను నిలుపుకొందును."(మహాభారతము)

ఆతని ప్రతిజ్ఞను(దీక్షమ్) ఈ క్రింది విధముగా గ్రహింపవలెను :

సకృదేవ ప్రపన్నో యస్తవాస్మీతి చ యాచతే
అభయం సర్వదా తస్మై దదామ్యేతద్వ్రతం మమ

"ఒకరు నన్ను ఆశ్రయించి, 'నేను నీ వాడను' అని పలికినచో, నేను ఎల్లప్పుడు అభయమిచ్చెదనని ప్రతిజ్ఞ చేసి ఉంటిని."(శ్రీరామాయణము 6.18.33)

(57)

మౌలిశ్చన్ద్రకభూషణో మరకతస్తమ్భాభిరామం వపు-
ర్వక్త్రం చిత్రవిముగ్ధహాసమధురం బాలే విలోలే దృశౌ
వాచః శైశవశీతలా మదగజశ్లాఘ్యా విలాసస్థితి-
ర్మన్దం మన్దమయే క ఏష మథురా వీథీం మిథో గాహతే

ఓ బాలికా! శిరస్సున శిఖిపింఛము ఆభరణముగా కలిగినది; శరీరము ఇంద్రనీల మణిమయమైన స్తంభముకు వలె సుందరమైనది; శ్రీముఖము మృదుస్మితముతో

మనోహరమైనది; చూపులు చంచలములైనవి. పలుకులు శైశవము చేత శీతలములైనవి. గమనరీతి మదపుటేనుగు చేత శ్లాఘింపదగినది. అటువైపు నుండి మథురాపుర వీథులలో ప్రవేశించు ఈ సుందరుడెవరు?

వ్యాఖ్యానము

ఈ శ్లోకము శ్రీరాధా తన ప్రక్కన గల సఖిని ప్రశ్నిస్తున్నట్లుగా వర్ణించును, ఆతడు కుంజపు దారి వెంట వస్తున్నట్లుగా చూచెను. ఆతడు నిరంతరము నవనవలాడు అందముతో మిక్కిలి మనోహరుడుగా ఉండెనని భావించెను. "హే ‹ ei!*(ఆయే బాలే!)* కుంజవీథుల్లో మందగతితో ఒంటరిగా తిరుగాడుతున్నట్టి ఆతడు ఎవరు*(మిథో)*? ఆతడు విలాసముగా వీథుల వెంట నడిచి వస్తుండెను. ఆతడు శిఖిపింఛముతో కూడిన శిరోముకుటమును ధరించి ఉండెను. ఆతని దేహము పచ్చటి మరకత స్తంభముకు మించి ఆకర్షణీయముగా ఉండెను. ఆతని శ్రీముఖము ముగ్ధమనోహర స్మితముతో మధురముగా ఉండెను. ఆతని నేత్రాలు మిక్కిలి చంచలములు. ఆతని పలుకులు శైశవముతో శీతలములై ఉండెను. గమనములో, కటాక్షములో మరియు హస్తకదలికలలోని ఆతని విలాసస్థితి మదగజముల చేత శ్లాఘింపబడినది."

ఆ మనోహరమైన ప్రవర్తన ఏ విధముగా వర్ణింపబడెను? అది వీక్షకుల *(మథురా)* మనస్సులను కలిచివేయును. *'మథురా'* అనగా వీక్షకుల మనస్సును ఉత్తేజపరుచునది*(గణితము)*. *'మథురా'* అనే పదము *'మథ'* అనే గణిత ధాతువుతో పాటు *'ఉరు'* మరియు *'అ'* అనే అనుబంధముల ద్వారా ఏర్పడెను. వివిధ రకాల పదబంధాలను లింగమార్పుతో *'మథురా'* అనే విశేష పదము ద్వారా సవరింప వచ్చును. ఉదాహరణకు, ఆతడు మనస్సును ఆకర్షించునట్లుగా ముకుటమును కలిగి ఉండెను; ఆతడు మనస్సును కదిలించు మధురమైన శ్రీముఖమును కలిగి ఉండెను.

అంతరార్థము, బిల్వమంగళుడు తన సఖిస్వరూపములో శ్రీకృష్ణుని దర్శిస్తూ ప్రక్కన గల సఖికి సమాధానమిచ్చును. బాహ్యార్థము, బిల్వమంగళుడు మథురలో ప్రవేశించి భగవానుడిని దర్శిస్తున్నట్లుగా వర్ణించును. *'అయే'* ఆకాశమును సంబోధించుట(సఖిని కాదు). మథుర వీథుల్లో చంచల నేత్రాలతో ప్రేమమత్తుతో ఉన్నట్టి ఈ వ్యక్తి ఎవరు*(బాలే)*? మిగితా సమస్తము యథాతథము.

(58)

పాదౌ వాదవినిర్జితామ్బుజవనౌ పద్మాలయాలమ్బితౌ
పాణీ వేణువినోదనప్రణయినౌ పర్యాప్తశిల్పశ్రియౌ
బాహూ దోహదభాజనం మృగదృశాం మాధుర్యధారాకిరౌ
వక్త్రం వాగ్విషయాతిలంఘనమహో బాలం కిమేతన్మహః

పాదములు వాదము చేత పద్మవనమును జయించినవి, మహాలక్ష్మి చేత ఆ పాదములు సేవింపబడినవి. హస్తములు వేణునాదమున ప్రీతి కలిగినట్టివి, సంపూర్ణ శిల్పశోభను కలిగినట్టివి. మాధుర్యధారలను ప్రవహింపజేయు భుజములు వ్రజస్త్రీల సర్వాభీష్టాలకు నిలయములైనట్టివి. శ్రీముఖము వాక్కుల విషయాలను అధిగమించెను. ఆహో! బాలరూపమును వహించిన ఈ తేజస్సు మిక్కిలి అనిర్వచనీయము!

వ్యాఖ్యానము

అతిశయముతో ఇట్టి దర్శనానంతర సంశయముతో సంభాషిస్తున్నట్టి శ్రీరాధ పలుకులను ఈ శ్లోకము వర్ణించును. "అహో! నా ఎదుట గల*(ఏతత్)* ఈ సౌందర్యపు ~Œ*(మహః)* ఏమిటి? ఇది యవ్వనమ్*(బాలం)* ఆకారమును కలిగి ఉండెను. పద్మవనమును తన పాదవాదముతో జయించెను. అట్టి పద్మవనమును త్యజించిన పిమ్మట, అది లక్ష్మీదేవికి ఆశ్రయమయ్యెను. ఆతని హస్తాలు వేణువినోదములో నెలకొని ఉండెను మరియు అది సంపూర్ణమైన శిల్పనైపుణ్యత శోభను ఉత్పన్నము చేసి ఉండును. ఆతని బాహువులు మాధుర్యధారలను వెదజల్లుతుండెను, అవి *(మృగ-దృశా)* జింకపిల్ల నేత్రాలు గల వ్రజస్త్రీల అభీష్టాలకు పాత్రములైనవి. ఆతని శ్రీముఖము వాక్కుల పరిధికి(విషయమును) అతీతమయ్యెను. మరోమాటలో చెప్పవలెననిన ఆతడు అనిర్వచనీయుడు."

లేక, నిర్విశేషమైన మాధుర్యస్ఫూర్తితో ఈ శ్లోకములో శ్రీరాధ పలుకును. "అహో! ఇది *'బాలం'* కిశోరుడు." పిమ్మట ఆమె తన మనోనేత్రముతో వివరాలను పరిశీలించి, మాధుర్యానుభూతితో, ఆతని పాదాలను వర్ణిస్తూ పలుకును. మిగితా శ్లోకము కూడ దానినే తెలుపును. బిల్వమంగళుని అంతరంగ మరియు బహిరంగ అర్థాలను సులభముగా గ్రహింపవచ్చును.

(59)

ఏతన్నామ విభూషణం బహుమతం వేషాయ శేషైరలం
వక్త్రం ద్విత్రివిశేషకాన్తి-లహరీవిన్యాసధన్యాధరమ్
శిల్పైరల్పధియామగమ్యవిభవైః శృంగారభంగీమయం
చిత్రం చిత్రమహో విచిత్రమహహో చిత్రం విచిత్రం మహః

నామవేషముకు ఒక్క శిఖిపింఛము చాలు. ఇతర ఆభరణములు ఎందుకు? రెండు మూడు విశేష ఆభరణముల కాంతిలహరీల విన్యాసముతో, ఎర్రని అధరములతో ఆ శ్రీముఖము మిక్కిలి అందమైనది. మందబుద్ధులు పొందలేని ప్రౌఢవిలాసములు గల ఈ తేజస్సు మిక్కిలి చిత్రమైనది!

వ్యాఖ్యానము

ఈ శ్లోకము శ్రీకృష్ణుని ముఖమాధుర్యమును దర్శించిన శ్రీరాధ సంభాషిస్తున్నట్లుగా వర్ణించును. ఆతని శ్రీముఖము అలంకారముకు *(వేషాయ)* గొప్ప విభూషణము. నానారకాల మణులతో చేసిన ఇతర అలంకారాలకు *(శేషైరలమ్)* ఉపయోగమేమిటి? "కాని వివిధరకాల మణుల యొక్క వివిధ రంగుల చేత ఇది విశేషశోభతో మరింత ఆకర్షణీయముగా ఉండును." కాని ఆతడు అనేక రంగులలో అందమైన కాంతిలహరుల అమరికతో మంగళకరమైన అధరములను కలిగి ఉండెను. తెలుపు, ఎరుపు మరియు నలుపు రంగులు ఆతని మంద స్మితములలో, అధరములలో మరియు చెక్కిళ్ళలో వ్యక్తమగును. ఆతని మాధుర్యాతిశయపు అనుభూతితో, ఆమె తిరిగి శ్రీకృష్ణుడిని కాంతిపుంజముగా దర్శించును. అటుపిమ్మట అతడు తిరిగి సమస్త అవయవముల అనుభూతితో, ఆభరణముల గుణలక్షణములు అట్టి అవయవాలను కలిగి ఉండెనని గ్రహించి ఆశ్చర్యముతో పలుకును. మహాకాంతి *(మహాస్)* మిక్కిలి ఆశ్చర్యకరమైనది. ఎందుకనగా దానికి అవయవాలు ఉండును. ఆమె తిరిగి మరలా అవయవాలను దర్శించి ఆశ్చర్యముగా పలికెను. ఆ మహాకాంతికి ఏదోఅద్భుత శిల్పకళా నైపుణ్యముతో ఏర్పాటు చేయబడిన అవయవాల రూపములో ఆభరణములు కలవు. అది గొప్ప అద్భుతము. అట్టి గొప్ప మాధుర్యతను దర్శించిన ఆమె అతిశయముతో పలుకుతుండెను. అహహో! అద్భుతము, మహాద్భుతము. నైపుణ్యతల యొక్క ఉన్నతస్థితిని *(విభవైః)* అల్ప మేధస్సులే కాకుండ ఈ సృష్టిని ఏర్పరచిన వ్యక్తి కూడ గ్రహింపలేదు. ఆమె కంఠము సంకోచముతో, ఆమె 'అహో'కు మారుగా 'అహహో'

అని ప్రకటించును. అంతరంగ మరియు బాహ్యార్థాలను సులభముగా గ్రహింపవచ్చును.

(60)

అగ్రే సమగ్రయతి కామపి కేలిలక్ష్మీ-
మన్యాసు దిక్ష్వపి విలోచనమేవ సాక్షి
హా హన్త హస్త-పథదూరమహో కిమేత-
దాశాకిశోరమయమమ్బ జగత్రయం మే

నా నేత్రముల ఎదుటనే అనిర్వచనీయమైన క్రీడాశోభను చక్కగా అన్నిదిక్కులలో ప్రకాశింపజేస్తుండెను. అందుకు నా విశాల నేత్రములే సాక్ష్యము. ఆహా! ఇది ఒక హస్తము కందునంత దూరములోనే ఉన్నదే! ఆహా! తల్లి! ఈ త్రిభువనాల్లోని దిక్కులన్నీ నాకు నందకిశోరుని నిలయములు గానే ఉండెను.

వ్యాఖ్యానము

శ్రీరాధ తన అదృష్టముకు సంబంధించిన అతిశయముతో తన అనుభూతి సత్యమేనా అని విచారిస్తూ ఎలా సంభాషిస్తుండెనో ఈ శ్లోకము వివరించును. ఆతడు ప్రత్యక్షముగా నా ఎదుట తన లీలాసంపదను *(సంగ్రయతి)* ప్రకటిస్తుండెనా? ఇది సత్యము. ఆమె తన ప్రక్కన మరియు వెనుక చూచి సంభాషింప నారంభించెను. ఇతర దిక్కులలో కూడ చూచెను. ఆమె సంశయముతో, "ఆతడు సర్వత్రా ఎలా ఉండగలడు?" అని భావించెను. పిమ్మట ఆమె సునిశ్చితితో సంభాషించును. నేత్రమే సాక్షి. నేను ఆతడిని ప్రత్యక్షముగా దర్శిస్తుంటిని. ఆతడు ఇతర మరొక చోట ఎలా ఉండగలడు? ఆ విషయమును అట్లు ఉండనిమ్ము! నేను ఆతడిని స్పృశించి సత్యమును నిర్ధారించెదను. ఆమె హస్తాలను విస్తరించి, ఆతని వైపునకు వెడుతున్నను, ఆతడు దూరముగా ఉన్నట్లుగానే చూచెను. దానితో ఆమె విషాదముతో సంభాషించెను. అహో! ఏమి దౌర్భాగ్యము! ఆతడు నా హస్తముకు అందనంత దూరములో ఉండెను. దానితో ఆమె తర్కముతో పలుకును. "ఆతడు నా హస్తముకు దూరముగా ఉన్నట్లుగా కనిపిస్తుండెను." దానితో ఆమె విషాదముతో ఆకాశమును సంబోధించును. *"అహో(అమ్బ)!* నాకు, త్రిభువనాలు ఆశాకిశోరమై ఉండెను." అంతరంగ మరియు బాహ్యార్థాలను గ్రహించుట సులభము.

(61)

చికురం బహలం విరలం భ్రమరం
మృదులం వచనం విపులం నయనమ్
అధరం మధురం వదనం మధురం
చపలం చరితం చ కదా ను విభోః

శ్రీకృష్ణుని దట్టమైన జుట్టును, లాలటము పైని పలుచని ముంగురులను, మృదు వాక్కులను, విశాల నేత్రాలను, మధురమైన అధరమును, అందమైన ముఖమును, చంచలమైన నడవడిని ఎప్పుడు అనుభవించెదనో?

వ్యాఖ్యానము

శ్రీకృష్ణుని దర్శనమును పొందలేకపోవుటతో, ఆమె మధుర వీధుల్లోకి వచ్చి భూమిపై పడి మూర్ఛిల్లెను. సఖిలు, "ఆతడు ఇప్పుడు విచ్చేస్తుండెను, నీవు ఆతని మాధుర్యమును అనుభవించెదవు" అని పలుకగనే ఆమె తిరిగి స్పృహలోకి వచ్చెను. కుంజలీలల సమయములో తాను కోరుకొనిన సేవలను తాను పొందలేకపోతినని గ్రహించి మూసిన నేత్రాలతోనే సంభాషించును. అదే ఇక్కడ వివరింపబడెను.

"ఓ సఖిలారా*(ను)*! దుఃఖమును హరింపజేయువాడు*(విభోః)* దట్టమైన జుట్టుతో ఉండెను. నేను ఎప్పుడు ఆతని జుట్టును కొప్పుగా*(చూడా)* ముడిచెదను?" ఈ వాక్యను తప్పక ఇట్లు పూర్తి చేయవలెను. ఈ వాక్యలోని ఇతర అంశాలు ఒకే రకమైన వాక్యలను కలిగి ఉండవలెను. ఆ జుట్టు మిక్కిలి దట్టముగా ఉండెను *(బహులం)*. "ఆతని లలాటము పైని పలుచటి ముంగురులను*(భ్రమరము)* నేను ఎప్పుడు సవరించెదను? అవి విచ్ఛినమైన భ్రమరముల క్రమముగా ఉండెను. నేను ఎప్పుడు ఆతని మధురమైన వాక్కులను విందును? నేను ఎప్పుడు ఆతని విశాల నేత్రాలను దర్శించెదను? నేను ఎప్పుడు ఆతని మధురమైన అధరాలను చవి చూచెదను? నేను ఎప్పుడు ఆతని సుందరమైన శ్రీముఖమును చుంబించెదను?" ఆతని చంచలమైన నడతను నేను ఎప్పుడు అనుభూతి చెందెదను? ఆమె తీవ్ర విషాదము మరియు లజ్జచేత తన వాక్యను పూర్తి చేయలేకపోయెను. అంతరార్థము మరియు బాహ్యార్థములు సులభముగా గ్రహింపబడును.

(62)

పరిపాలయ నః కృపాల ఏత్య-
సకృజ్జల్పితమార్తబాన్ధవః

మురలీమృదులస్వనాన్తరే
విభురాకర్ణయితా కదా ను నః

సఖిలారా! రండి, "దయామయా! కృష్ణా! అరుదెంచి మమ్ము రక్షింపుము" అని ఒక్కసారి చేయబడిన మన ప్రార్థనలను ఆర్తజన బాంధవుడైన శ్రీకృష్ణుడు కోమలమైన మురళీనాద ధ్వనుల నడుమ ఎప్పుడు వినగలడో?

వ్యాఖ్యానము

కొంత సమయము పిమ్మట పైకి లేచి, "నేను వృందావనముకు వెడుతుంటిని" అని పలికి తిరిగి మూర్ఛిల్లెను. సఖిలు తమలోతాము చర్చించుకోసాగిరి. ఆ చర్చ రెండు శ్లోకాలలో చిత్రింపబడెను.

ఓ సఖిలారా*(ను)*! సర్వరక్షాసమర్థా!*(విభుః)* మురళీనాద గమకముల నడుమ మన అపరిమిత పలుకులను*(అసకృద్-జల్పితమ్)*, మనలను ఎప్పుడు వినగలడు? "హే కృపాలా! వచ్చి మమ్ము రక్షించుము?" అందుకు కారణము చెప్పబడెను. ఆర్తజనులకు ఆతడు బాంధవుడు, మరొక సంస్కరణలో, '*కృపాల-యేత్యసక్షర జల్పితమ్*' – "హే కృపాలయ! దయచేసి మమ్ము పాలింపుము!"*(పరిపాలయ నః కృపాలయ ఇతి అసకృజ్జల్పితమ్)* అని మేము పదేపదే ప్రార్థించినను ఆతడు వినునా? అంతరార్థము మరియు బాహ్యార్థాలు సులభముగా గ్రహింపబడును.

(63)

కదా ను కస్యాం ను విపద్దశాయాం
కైశోరగన్ధిః కరుణామ్బుధిర్నః
విలోచనాభ్యాం విపులాయతాభ్యా-
మాలోకయిష్యన్ విషయీకరోతి

నవకిశోరుడు, కృపామయుడైన శ్రీకృష్ణుడు, తన విశాల దీర్ఘనేత్రాలతో ఏ ఆపత్సమయమందు ఎప్పుడు మమ్ము చూచునో?

వ్యాఖ్యానము

"సఖిలు దైన్యభావనతో సంభాషణలను కొనసాగించిరి, వారిలో ఒకరు ఇట్లు పలికిరి, "హే కృష్ణకృపాలా! భక్తుల ఆపదను చూచి సహింపలేని ఆతడు వచ్చి మమ్ములను పరిపాలించును." ఇక నుండి ఏ క్షణములో*(కదా)*, మహా ఆపత్సమయములోని వ్యక్తికి తన రెండు విశాలనేత్రాల కటాక్షముతో కరుణామ్బుదిగా

స్వయంగా ప్రకటించుకొనును? ఇప్పుడు ఏ క్షణములోనైనా ఆపద సంభవింప వచ్చును. ఆతడు ఏ విధముగా వర్ణింపబడెను? ఆతడు *'కైశోర గన్ధిః'*గా వర్ణింపబడెను. *'గన్ధిః'* పై సమాసపు చివరన ఇది 'స్వల్పము' అని సూచించును. కనుక *'కైశోరగన్ధిః'* అనగా నవకిశోరము. అంతరార్థము మరియు బాహ్యార్థాలు సులభముగా గ్రహింపబడును.

(64)

మధురమధరబిమ్బే మంజులం మన్దహాసే
శిశిరమమృతనాదే శీతలం దృష్టిపాతే
విపులమరుణనేత్రే విశ్రుతం వేణునాదే-
మరకతమణినీలం బాలమాలోకయే ను

మధురమైన అధరబింబముతో మృదుస్మితముతో మనోహరమైనవాడు, అమృతము వంటి నాదమున శీతలమైనవాడు, చూపునందు చల్లనైనవాడు, అరుణనేత్రాలతో విస్తారమైనవాడు, వేణునాదములో ప్రసిద్ధి చెందినవాడు, మరకతమణికి వలె నల్లనైనట్టి బాలకృష్ణుడిని ఎప్పుడు దర్శించెదనో?

వ్యాఖ్యానము

శ్రీరాధ ఉన్మత్తురాలికి వలె మేల్కొని, మూసిన నేత్రాలతో, ఉత్కంఠతో ఆమె సఖిలను ప్రశ్నిస్తున్నట్లుగా ఈ శ్లోకము వర్ణించును. ఓ సఖిలారా! *(ను)* నేను బాల కిశోరమును *(బాలం)* మరకతమణికి వలె చూస్తుంటిని. అనగా, "నేనెప్పుడు ఆతడిని చూడగలను?" ఉత్కంఠ మరియు చింతతో, ఆమె భవిష్యత్తు కాలముకు బదులుగా వర్తమాన కాలమును ప్రయోగించును. ఆతడు ఏ విధముగా వర్ణింపబడెను? ఆతడు మధురమైన అధర బింబములతో, మందహాసముతో మధురమైనవాడు, అమృతనాదముతో శీతలమైనవాడు, చల్లటి చూపులవాడు, అరుణనేత్రాలతో విస్తారమైనవాడు, వేణునాదముతో ప్రీతి కలిగించుటలో ప్రసిద్ధుడైనవాడు. అంతరార్థము మరియు బాహ్యార్థాలు సులభముగా గ్రహింపబడును.

(65)

మాధుర్యాదపి మధురం మన్మథతాతస్య కిమపి కైశోరమ్
చాపల్యాదపి చపలం చేతో బత హరతి హన్త కిం కుర్మః

మన్మథుని తండ్రియైన శ్రీకృష్ణుని యొక్క బాల్యము మాధుర్యము కంటెను

మధురమైనది, చాపల్యముకు కంటెను మించి చంచలమైనది. అది నా మనస్సును హరించుచుండెను. అయ్యో! ఏమి చేయవలెనో?

వ్యాఖ్యానము

శ్రీరాధ లేచి అక్కడ ఇక్కడ పరుగెత్తసాగెను. సఖిలు ఆమె కొంగును పట్టుకొనిరి. "హే సఖి! ఏమిటి ఈ ఉన్మత్తతా? ధైర్యముగా ఉండుము." ఆమె జాగృతమై, కొద్దిగా ధైర్యము కూడగట్టుకొని సంభాషించును. అది ఈ శ్లోకములో వర్ణింపబడెను.

'*మన్మథ*' అనగా 'మనస్సును మథించేవాడు' అని అర్థము. దీనర్థము కామము దుఃఖమును కలిగించునది. కామముకు జన్మనిచ్చు వ్యక్తి కామముకు తండ్రి. శ్రీకృష్ణుడు భావోద్వేగ నియంత్రణను కోల్పోవునట్లుగా చేయునందున మరియు ప్రతిఒక్కరిని సమ ప్రభావితము చేయునందున ఆతడు మన్మథ జనకుడిగా పిలువబడును. అనిర్వచనీయమైన*(కిమ్ అపి)* కైశోరుడు, మన్మథ జనకుడు, హృదయమును హరించును. '*హన్త*' దుఃఖమును వ్యక్తపరచును. మనము ఏమి చేయవలెను? ఆ కైశోరము ఆతని రూపమాధుర్యము కంటెను మధురమైనది. ఇది ఆతని గుణముల గొప్ప మాధుర్యతను సూచించును.

"ఓ ముగ్ధ! ఆతని కైశోరము ఏ కన్య హృదయమును హరింపకుండును, నీవు కన్యవు, కలత చెందినట్లుగా ఉంటివి." ఆమె హృదయము ఎట్టిది? అది ఆతని రూపము యొక్క చపలత కంటెను చంచలమైనది. అది ఆమె హృదయ దోషము.

లేక పదాలను వివిధ రకాలుగా విభజింపవచ్చు : '*మన్మథతా తస్య కైశోరమ్*'. శ్రీకృష్ణుని*(తస్య)* మన్మథ స్వభావము*(మన్మథతా)*తో, ఆతడు తన 'కైశోరము'ను విస్తరించి హృదయమును హరించును. '*కాలాధ్వనోరత్యన్త సంయోగే*' : పూర్తి కాల వ్యవధిని సూచించు పదము నిందారోపణ రూపములో పెట్టబడెను(ఉదా. *కైశోరమ్*). (పాణిని 2.3.50)

లేక, ఆతని కైశోర స్వభావమేమిటి? ఆతని కైశోరము మథించు స్వరూపమును కలిగి ఉండును*(మన్మథతా)*.

అంతరార్థము బిల్వమంగళుని స్వసమాన స్థితిలోని సఖిలకు చేసిన ప్రకటనను సూచించును. బాహ్యార్థము అతని సహచరులకు ఒక ప్రకటన.

(66)

వక్షఃస్థలే చ విపులం నయనోత్పలే చ
మన్దస్మితే చ మృదులం మదజల్పితే చ
బిమ్బాధరే చ మధురం మురలీరవే చ
బాలం విలాసనిధిమాకలయే కదా ను

సఖీలారా! విశాలమైన వక్షఃస్థలము, కలువల వంటి నేత్రములు కలిగినవాడు, మందస్మితముతో, మోహజనకములగు వాక్కులు కలిగినవాడు, మధురమైన బింబాదరములతో వేణునాదము చేయువాడు, సౌందర్యముకు నిధియైనవాడు అయిన బాలకృష్ణుని నేను ఎప్పుడు దర్శించెదనో కదా?

వ్యాఖ్యానము

"నీవు ఇప్పుడు ఆతడిని చూచెదవు. ఒక్క క్షణము ధైర్యము పట్టుము." శ్రీరాధ తిరిగి మరలా తన సఖిలతో స్వాంతన పరచబడగా, ఆమె మేల్కొని లాలసతో సంభాషించును. "హే సఖిలారా*(ను)*! నేను లీలాసాగరుడైన నవకిశోరమును *(బాలమ్)* ఎప్పుడు చూచెదను?" ఆతడు ఏ విధముగా వర్ణింపబడెను? ఆతడు విశాలమైన వక్షఃస్థలము మరియు పద్మనేత్రాలను కలిగి ఉండెను. మందస్మితుడు, మోహమును కలిగించునట్లుగా పలుకువాడు, కోమలుడు, బింబాధరములతో మరియు వేణునాదముతో మధురముగా ఉండెను.

అంతరార్థము మరియు బాహ్యార్థాలను సులభముగా గ్రహింపవచ్చును.

(67)

ఆర్ద్రావలోకితధురా పరిణద్ధనేత్ర-
మావిష్కృతస్మితసుధామధురాధరోష్ఠమ్
ఆద్యం పుమాంసమవతంసితబర్హిబర్హ-
మాలోకయన్తి కృతినః కృతపుణ్యపుంజాః

దయార్ద్రములగు విశాలమైన నేత్రాలతో చూచువాడు, బహిర్గతమవుచున్న స్మితముచే అతిశయించు అధరములు కలిగినవాడు, శిఖిపింఛమును శిరోభూషణముగా ధరించినవాడు, ఆద్యుడునగు పురుషోత్తముని పుణ్యవంతులైన విద్వాంసులు దర్శిస్తుండిరి.

వ్యాఖ్యానము

ఈ శ్లోకము శ్రీరాధ మిక్కిలి దైన్యస్థితికి గురగుట మరియు అట్టి దైన్య స్థితిలో శ్రీకృష్ణుని దర్శించినవారిని స్తుతించుటను వర్ణించును. ఆద్యులు పుణ్య సమూహము కలిగినవారు, పురుషశ్రేష్టులను చూచుదురు *(ఆద్యం పుమాంసమ్).* మరొక సంస్కరణలో *'ఆలోకయన్తీ'*కి బదులుగా *'ఆకర్ణయన్తీ'*గా కలదు. పురుష శ్రేష్టులను గూర్చి వినువారు ధన్యులు. ఇక భగవంతుని దర్శించు వారలను గూర్చి ఏమి చెప్పవలెను. *'ఆద్యం పుమాంసమ్'* అనగా ప్రేమ కలిగిన వ్యక్తులచే ఆస్వాదింప బడిన వ్యక్తి అని కూడ అర్థము. ఆతడు ఏ విధముగా వర్ణింపబడెను? ప్రణయము మరియు కరుణతో నిండిన రసాలతో ఆర్ద్రమైన చూపులతో కూడిన ఆతిశయముతో *(ధురా)* కూర్చబడిన నేత్రాలను కలిగి ఉండెను. ఆతని అధరములు మరియు ఆతని బహిర్గత స్మితామృతము చేత అమృతము మధురముగా ఉండెను. ఆతడు శిఖిపింఛముల అభరణములను కలిగి ఉండెను.

అంతరార్థము మరియు బాహ్యార్థాలను సులభముగా గ్రహింపబడును.

(68)

మారః స్వయం ను మధురద్యుతిమణ్డలం ను
మాధుర్యమేవ ను మనోనయనామృతం ను
వేణీమృజో ను మమ జీవితవల్లభో ను
బాలోఽ యమభ్యుదయతే మమ లోచనాయ

నా నేత్రాలకు గోచరిస్తున్నట్టి ఈ బాలుడు మన్మథుడా? లేక కాంతిమండలమా? సౌందర్యరాశియా? నా మనోనేత్రాలకు అమృతమా! నా జడలను సంస్కరించు కాంతుడు ప్రవాసము నుండి వచ్చెనా!

వ్యాఖ్యానము

వృందావనములో ప్రవేశించినపుడు, రాసక్రీడ సమయములో గోపికల నడుమ ప్రకటమైనట్లుగా, శ్రీకృష్ణుడు గోపికల నడుమ లీలలు చేస్తూ, బిల్వమంగళుని ఎదుట ప్రకటమయ్యెను.

తాసామవిరభూచ్ఛౌరిః స్మయమానముఖాంబుజః
పీతాంబరధరః స్రగ్వీ సాక్షాన్మన్మథమన్మథః

"అపుడు మందస్మిత ముఖారవిందుడైన శ్రీకృష్ణుడు గోపికల ఎదుట ప్రత్యక్షమయ్యెను.

ఆతడు పూమాలను ధరించి పీతవసనుడై సాక్షాత్తుగా మన్మథ మన్మథునిగా ప్రకటమయ్యెను."(శ్రీమద్భాగవతమును 10. 32. 2)

అతడు శ్రీకృష్ణుడిని చూచి భ్రమకు గురైనప్పటికినీ ఈ క్రింది దృశ్యమును వివరించెను.

శ్రీరాధ సఖిలతో కూడి విలపిస్తుండెను. "ఆతని దర్శనభాగ్య అదృష్టము మాకు లేదు." హఠాత్తుగా ఆమె కొంత దూరములో ఆతడిని చూచి మిక్కిలి భ్రమతో పలుకనారంభించెను. మొదట, గొప్ప విరహబాధతో, ఆతడిని చూచిన పిమ్మట కూడ ఆమె ఆతడిని కందర్పునిగా భ్రాంతి చెందుతూ భయముతో పలుకును. ఇంతకాలము అదృశ్యముగా ఉండి జగత్తును నాశము చేసిన మన్మథుడు వ్యక్తిగా విచ్చేసెనా? 'ను' అనుమానమును సూచించును. ఆతని మాధుర్యమును అనుభవిస్తూ ఆమె తిరిగి ఆశ్చర్యముతో పలుకుతుండెను. మన్మథుడు ఇప్పటివరకు అంత మధురముగా లేడు. ఇది మధురకాంతుల మండలమా? ఆమె మరింత అధికముగా ఆశ్చర్యపడెను. ఇది కాదు. అది స్వయం మాధుర్యమై ఉండవలెను. అది తన స్వ ధర్మమును పరిణత పర్చుకొని ఇక్కడకు వచ్చెనా? తిరిగి ఆతని అవయవానుభూతితో, సంభ్రమముతో పలుకును. నా జడలు సంస్కరించువాడు, ప్రవాసము నుండి ఇక్కడకు వచ్చెనా? ఇది నా ప్రియుడా? పిమ్మట ఆమె తిరిగి ఆతడిని పూర్తిగా దర్శించి హర్షముతో పలుకును.

"ఓ నా సఖిలారా*(ను)*! ఇతడు నా జీవితవల్లభుడు, బాలనవకిశోరుడు. నా నేత్రాలకు ఆనందమును కలిగించుటకు విచ్చేసెను. ఆతడిని దర్శింపుము!" ఈ చివరి వాక్యను జోడింపవలెను.

అంతరార్థము కూడ అట్లే వర్ణింపబడెను. బాహ్యార్థము కూడ అదే. ఈ శ్లోకములో సాహిత్య భూషణముగా *'నిశ్చయాన్తసందేహ'* అనగా సంశయముతో ముగిసేదిగా పిలువబడును.

(69)

బాలోऽ యమాలోలవిలోచనేన
వక్త్రేణ చిత్రీకృతదిఙ్ముఖేన
వేషేణ ఘోషోచితభూషణేన
ముగ్ధేన దుగ్ధే నయనోత్సవం నః

ఈ బాలకృష్ణుడు చంచలములైన నేత్రాలను కలిగి అన్నిదిక్కులను చిత్రింపబడినట్లు

వెలుగు ముఖము చేత, గొల్లపల్లెలకు తగిన అలంకారము చేత, వేషము చేత నయనోత్సవమును కలిగిస్తుండెను.

వ్యాఖ్యానము

శ్రీకృష్ణుని మాధుర్యముతో తన సర్వేంద్రియాలన్ని ఆకర్షింపబడగా, తాత్కాలిక బాహ్యస్వరూపములో సాక్షాత్తుగా శ్రీరాధ మరియు గోపికలతో కూడిన శ్రీకృష్ణుని దర్శించి, మన్మథునికి మన్మథ ప్రేరేపకుడైన శ్రీకృష్ణుడు సర్వేంద్రియాలకు ఎలా ఆనందమును కలిగించునో బిల్వమంగళుడు ఏడు శ్లోకాలలో వివరించెను. మొదట రెండుశ్లోకాలలో శ్రీకృష్ణుడు నేత్రానందమును ఎలా కలిగించునో వివరించెను. ఈ బాలకిశోరుడు తన ముఖము మరియు వేషధారణతో నిండుగా నయనోత్సవమును*(దుగ్ధే)* కలిగిస్తుండెను. ఆతని శ్రీముఖము ఏ విధముగా వర్ణింపబడెను? దానిని స్వాపరాధ భయముతో గోపికలందరూ దర్శించుదురు. ఆతడు పూర్తిగా*(ఆ)* చంచలమైన*(లోల)* నేత్రాలతో*(విలోకనేన)* దర్శింపబడును. ఆతడు స్మిత ధారాధికాంతుల ధారలతో అన్ని దిక్కులను చిత్రింపబడినట్లుగా వెలుగొందు శ్రీముఖమును కలిగి ఉండెను. ఆతని వస్త్రధారణ*(వేశ)* ఏ విధముగా వర్ణింపబడెను? ఆతని వేశము గోపాలురకు తగినట్లుగా శిఖిపింఛములు మరియు గుంజాది విభూషణములతో కూడి ఉండెను. ఆతని వస్త్రధారణ కూడ మిక్కిలి మనోహరమై *(ముగ్ధేన)* ఉండును.

(70)

ఆన్దోలితాగ్ర-భుజమాకులలోలనేత్ర-
మార్ద్రస్మితార్ద్రవదనామ్బుజచన్ద్రబింబమ్
శింజానభూషణచితం శిఖిపింఛమౌళిం
శీతం విలోచనరసాయనమభ్యుపైతి

భుజాగ్రములను కదలించుచు, చంచలమైన నేత్రాలతో, ఆర్ద్రస్మితముతో, శరీరముపై చిరుమువ్వల ఆభరణములతో కూడి శిఖిపింఛమును శిరస్సున దాల్చి, నేత్రాలకు ఆనందమును కలిగించు శీతలమైన ఒక పదార్థము(శ్రీకృష్ణుడు) నాకు ఎదురుగా వచ్చుచుండెను.

వ్యాఖ్యానము

ఈ క్రింది విధముగా బిల్వమంగళుడు శ్రీకృష్ణుడు గోపికలతో కూడి నర్తిస్తూ వచ్చుచున్నట్లుగా దర్శించెను :

కాచిత్కరాంబుజం శౌరేర్జగృహేఽఞ్జలినా ముదా
కాచిద్దధార తద్బాహుమంసే చందన భూషితమ్

"ఒక గోపిక ఆనందముతో తన రెండు హస్తాలతో శ్రీకృష్ణుని కరాంబుజమును పట్టుకొనెను. మరొక గోపిక చందన చర్చితమగు ఆతని బాహువును తన భుజముపై నిలుపుకొనెను."(శ్రీమద్భాగవతము 10.32.4)

ఆతడు నేత్ర తృప్తితో హర్షముతో పలుకుతుండెను. నేత్రాలకు శీతలమైన రసాయనామృతము నా ఎదుటకు వస్తుండెను. ఆతడు ఏ విధముగా వర్ణింపబడెను? ఆతని నర్తించు నడత చేత, గోపికలను స్పృశించుట చేత కంపిస్తున్నట్టి ఆతని భుజాలు ఆందోళనకు గురయ్యెను. ఆతని నేత్రాలు చంచలములై కరుణతో *(ఆకుల)* నిండి ఉండెను. మృదుస్మితముతో సరసమైన చంద్రబింబము వంటి శ్రీముఖమును కలిగి ఉండెను. ఆతని ముఖము పద్మము వంటిది. ఎందుకనగా అది గోపికలను దర్శింపగనే ప్రఫుల్లితమై ఆహ్లాదకరముగా వికసించు స్వభావమును కలిగి ఉండును. ఆతడు చిరుమువ్వల కంకణములు మరియు భూషణములతో కూడి ఉండెను. అది శ్రవణానందమును కలిగించును. ఆతడు శిఖిపింఛముతో కూడిన ముకుటముతో ఉండెను.

(71)

పశుపాల-బాల-పరిషద్విభూషణః
శిశురేష శీతలవిలోలలోచనః
మృదుల-స్మితార్ద్రవదనేన్దుసమ్పదా
మదయన్మదీయహృదయం విగాహతే

గోపబాలుర సమూహముకు అలంకారమైనవాడు, శీతలమైన చంచల నేత్రాలను కలిగిన ఈ బాలుడు మృదుస్మితముతో, సరసమైన ముఖచంద్రుని సంపదచే*(శోభచే)* నా హృదయమును మోహింపజేస్తూ, దానియందు ప్రవేశిస్తుండెను.

వ్యాఖ్యానము

శ్రీమద్భాగవతములో వర్ణింపబడినట్లుగా, బిల్వమంగళుడు గోపికలతో పరివేష్టితుడైన శ్రీకృష్ణుని లీలలను దర్శించెను :

తత్రోపవిష్టో భగవాన్ స ఈశ్వరో
యోగేశ్వరాన్తర్హృది కల్పితాసనః

చకాస గోపీపరిషద్గతోఽ ర్చితస్
త్రైలోక్యలక్ష్మ్యేకపదం వపుర్దధత్

"యోగీశ్వరులు ఎవనికి తమ హృదయములో ఆసనము నొసగుదురో అట్టి దేవాదిదేవుడైన శ్రీకృష్ణుడు గోపికల సభలో ఆసీనుడయ్యెను. ముల్లోకాల్లోని సౌందర్యముకు, ఐశ్వర్యముకు ఏకైక ధామమైన ఆతని దివ్యదేహము దేదీప్య మానముగా శోభిల్లుతుండుగా గోపికలు ఆతడిని అర్చించిరి."(శ్రీమద్భాగవతము 10. 32. 14)

ఆతడు హర్షముతో పలుకుతుండెను. ఈ యువకుడు*(శిశుః)* విశేషముగా ఆతని సన్ముఖములోని శ్రీరాధ, లలిత వంటి నా స్నేహితులందరి*(మదీయ)* హృదయాలకు ఆనందమును కలిగించును, ఆతని ప్రేమపూరిత వాక్యల సంపదతో చంద్రకాంతికి వలె ప్రశాంతముగా ఉండును. మృదుస్మితముతో చంద్రబింబముకు వలె కోమల వదనమును కలిగినవాడు. గోపికల అంతర్గత కోపమును వ్యక్తపరిచే ప్రశ్నలను శ్రవణము చేసిన శ్రీకృష్ణుడు పలుకుతుండెను. గోపికల ప్రశ్న ఇట్లు కలదు :

శ్రీ గోప్య ఊచుః
భజతోఽ నుభజన్త్యేక ఏక ఏతద్విపర్యయమ్
నోభయాంశ్చ భజన్త్యేక ఏతన్నో బ్రూహి సాధు భోః

గోపికలు పలికిరి : "కొందరు జనులు తమ పట్ల అనురాగము చూపు వారి పట్ల మాత్రమే అనురాగమును చూపుదురు, కాగా ఇంకొందరు ఉదాసీనులు లేక వైరీ భావము కలిగిన వారి పట్ల కూడ అనురాగమును చూపుదురు. మరింకొందరు ఎవరి పట్లను అనురాగము చూపరు. కృష్ణా! ఈ విషయమును మాకు చక్కగా వివరింపుము."(శ్రీమద్భాగవతము 10. 32. 16)

శ్రీకృష్ణుని పట్ల ప్రేమతో నిండిన ప్రతిస్పందన ఇది :

ఏవం మదర్థోజ్ఝిత లోకవేద –
స్వానాం హి వో మయ్యనువృత్తయేఽ బలాః
మయాపరోక్షం భజతా తిరోహితం
మాసూయితుం మార్హథ తత్ప్రియం ప్రియాః

"ఓ అబలలారా! మీరు కేవలము నా కొరకే లోకాభిప్రాయమును, వేదప్రమాణమును,

బంధువులను త్యజించితిరని ఎరిగి నా పట్ల మీ అనురాగమును వృద్ధి చేయదలచియే నేను అట్లు చేసితిని. మీ దృష్టి నుండి నేను అకస్మాత్తుగా అంతర్ధానుడైనను మిమ్ము ప్రేమించుటను మానలేదు. కనుక ఓ ప్రియమైన గోపికలారా! మీ ప్రియుడనైనను నా పట్ల ఎట్టి దురభిప్రాయముకు పూనవలదు." (శ్రీమద్భాగవతము 10.32.21)

శ్రీకృష్ణుడు వారి హృదయాలకు ఆనందమును కలిగించును మరియు ఆ ఆనందమును అక్కడ విస్తరింపజేయును *(విగాహతే)*. నేను అట్టి లీలలను దర్శించినపుడు, అతడు నా హృదయములోకి కూడ ప్రవేశించును.

ఆతడు ఏ విధముగా వర్ణింపబడెను? ఆతడు పశుపాల బాలల సభను అలంకరించెను. లేక ఆతడు గోపకిశోరిణుల సభతో అలంకరింపబడెను. అనగా ఆతడు వారి చేత పరివేష్టితుడై ఉండెను. ఇది రాబోవు 76 మరియు 77 శ్లోకపు వర్ణనల నుండి తెలియబడును. ప్రేమ వివశతతో బిల్వమంగళుడు పశుపాల బాలలను సూచించుటకు *'బాలా'(స్త్రీ)* అనే పదముకు బదులుగా *'బాలా'(పురుష)* పదమును ప్రయోగించెను. లేక, ఈ పదబంధముకు అర్థము కూడ ఇలా ఉండి ఉండవచ్చును : 'ఆతడు పశుపాల శ్రీరాధ *(పశుపాల-బాలా)* మరియు గోపికల గోష్ఠి భూషణము *(పరిషద్).'* ఈ *'కర్మ-ధారయ'* సమ్మేళన విషయములో, *'బాలా'* అను లింగనిర్ధారణకు సరిపోవునట్లుగా పురుష రూపములో ఉండవచ్చును. లేక ఆతడు గోపబాలురకు తగిన ఆభరణాలను కలిగి ఉండెను. ఇది 69వ, శ్లోకములో పేర్కొనబడెను.'ఆతడు తన సమవయస్కులైన గోపబాలురచే చుట్టుముట్టబడి ఉండెను' అనే అర్థము ఇక్కడ పరిగణింపబడలేదు. ఆతడు శీతలమైన చంచల నేత్రాలను కలిగి ఉండెను.

(72)

కిమిదమధరవీథీక్లుప్తవంశీనినాదం
కిరతి నయనయోర్నః కామపి ప్రేమధారామ్
తదిదమమరవీథీదుర్లభం వల్లభం న-
స్త్రిభువనకమనీయం దైవతం జీవితం చ

ఈ విలక్షణమైన వస్తువేమిటి? ఇది మా నేత్రాలలో అనిర్వచనీయమైన ఒకానొక ప్రేమ ధారను వర్షిస్తుండెను. ఇది అధరవీథిలో వంశీనాదము చేస్తుండెను. ఇది త్రిభువనాల్లోకి మనోహరమైనది, దేవతలకు కూడ దుర్లభమైనది, మాకు ఇష్టమైనది, జీవితమై ఉండెను.

వ్యాఖ్యానము

ఈ విధముగా మూడు శ్లోకాలలో బిల్వమంగళుడు శ్రీకృష్ణుని సామాన్య విధానములో వివరించెను. ఇప్పుడు అతడు ఇక్కడ శ్రీకృష్ణుడిని తన జీవితముగా వర్ణించెను. మొదట శ్రీకృష్ణుడు తన మధురమైన పలుకులతో(ఉదా, శ్రీమద్భాగవతము 10.32.22లో, *'న పారయేఽ హం'*) గోపికల క్రోధ రేణువులతో రూపొందింపబడిన లేపనముపై తన వంశీనాదామృతమును వర్షించెను. ఆతడు వారి హృదయాలలో తిరిగి ప్రేమవాంఛ లహరులను వృద్ధి చేయదలిచెను. ఆతని మురళి నుండి మేఘామృతము వర్షించును. ఇది శ్రీకృష్ణుని పట్ల తీవ్రప్రేమ హర్షమును ఉత్పన్నము చేయును.

సంశయముతో, "ఇది ఏమిటి?" అని ప్రశ్నించినపుడు, అతడు తన అవగాహనను నిర్ధారిస్తుండెను. మా నేత్రాలపై అనిర్వచనీయమైన ప్రేమధారలను ప్రదర్శించు ఈ వస్తువేమిటి? క్షణమాలోచించి, అతడు దానిని గుర్తించెను. అది మన ఆరాధ్య వస్తు. ఆతడు తిరిగి సంశయిస్తూ, అతడు మన ఆరాధన వస్తు కంటెను అధికముగా మనకు ప్రేమ వస్తు*(వల్లభమ్)* అని తెలిపెను. పిమ్మట ప్రేమతో ఆతడు మా వల్లభుడు*(జీవితమ్)* అనెను. ఆతడు ఎలా తెలియబడును? ఆతని అధరవీధిలో వంశీనాదము చేయబడుతుండెను. ముల్లోకాల్లోకి మనోహరమైనది, దేవతలకు కూడ దుర్లభుడు. ఆతడు మనస్సు మరియు నేత్రాల ద్వారా గ్రహింపబడును. అనగా, "మనది ఎంతటి సౌభాగ్యమో!"

(73)

తదిదముపనతం తమాలనీలం
తరలవిలోచనతారకాభిరామమ్
ముదితముదితవక్త్రచన్ద్రబిమ్బం
ముఖరితవేణువిలాసి జీవితం మే

చంచలములైన కన్నుల యొక్క కనుపాపల చేత మనోహరమైనది, ఉదయించిన పూర్ణచంద్ర బింబము వంటి వికసించిన వదనముతో కూడినది, ధ్వనించుచున్న వేణువిలాసముతో కూడినది, తమాల వృక్షముకు వలె నీలమైనది, నాకు ప్రాణ స్వరూపమైన ఈ తేజస్సు నా సమీపముకు వచ్చెను.

వ్యాఖ్యానము

శ్రీమద్భాగవతములో వివరింపబడినట్లుగా లీలల నారంభించు వాని ఉనికిని బిల్వమంగళుడు నిర్ధారించును :

రాసోత్సవః సంప్రవృత్తో గోపీమణ్డలమణ్డితః
యోగేశ్వరేణ కృష్ణేన తాసాం మధ్యే ద్వయోర్ద్వయోః

"గోపికలు వలయాకారములో నిలువగా రాసోత్సవము ఆరంభమయ్యెను. శ్రీకృష్ణుడు విస్తరించినవాడై యోగేశ్వరునిగా ఇరువురు గోపికల నడుమ ప్రవేశించెను."

(శ్రీమద్భాగవతము 10.33.3)

నా జీవితము *(ఉపనతం)* నా సమీపముకు వస్తుండెను. అది ఏ విధముగా వర్ణింపబడెను? అది వేణునాదముతో రాస విలాసమును *(విలాసి)* ఆరంభించును. లేక శబ్ధవిలాసమును కలిగి ఉండును. కనుక స్వర్ణ లతలకు వలె ఉండు గోపికల నడుమ అది తమాల వృక్షముకు వలె ప్రకాశిస్తుండెను. గోపికలందరి ముఖాలను దర్శించుటకు, కదలాడుతున్నట్టి దాని నేత్రాలకు ఆహ్లాదకరముగా ఉండెను. అది చంద్ర బింబముకు వలె వదనమును కలిగి ఉండెను, అది మిక్కిలి ఆహ్లాదకరముగా ఉండెను*(ముదిత ముదిత)*. లేక, ఆ వస్తువు ఆనందమును కలిగించును*(ముదితమ్)* మరియు ప్రస్ఫుటమైన చంద్రబింబము వంటి వదనమును కలిగి ఉండును.

(74)

చాపల్యసీమ చపలానుభవైకసీమ
చాతుర్యసీమ చతురాననశిల్పసీమ
సౌరభ్యసీమ సకలాద్భుతకేలిసీమ
సౌభాగ్యసీమ తదిదం వ్రజభాగ్యసీమ

ఆ ఈ శ్రీకృష్ణుడను వస్తు చాపల్యము నెలవైనది, చాంచల్యము గల వారి అనుభూతికి పొలిమేరయైనది, చాతుర్యముకు హద్దుయైనది, బ్రహ్మదేవుని శిల్పకళకు హద్దుయైనది, పరిమళముకు ఇరవైనది, సమస్తములైన అద్భుత క్రీడలకు అవధి యైనది, వ్రజవాసుల అదృష్టముకు పొలిమేరయైనది.

వ్యాఖ్యానము

రాసక్రీడలో చాంచల్యత వంటి శ్రీకృష్ణుని గుణాలను అనుభూతి చెందిన బిల్వమంగళుడు ఆశ్చర్యముతో పలుకును. మొదట అతడు శ్రీకృష్ణుని నృత్యగతులను దర్శించెను. నా జీవితముకు ఈ వస్తు చాంచల్యతకు సీమయ్యెను. ఆతడు తన కదలికలలో సీమయ్యెను. అతడు శ్రీకృష్ణుడు గోపికలను చుంబించుటను మరియు ఆలింగనము చేసుకొనుటకు చూచి పలుకసాగెను. శ్రీకృష్ణుడు నృత్య చుంబనార్థము

చాంచల్యతతో వివిధ కదలికలతో స్పర్శ మరియు ఇతర ఇంద్రియాల నుండి సుఖాన్ని గ్రహించే ప్రధాన చాంచల్యానుభూతికి సీమయ్యెను. అనగా గోపికల ద్వారానే శ్రీకృష్ణుడు సుఖమును అనుభూతి పొందగలడు. అతడు శ్రీకృష్ణుని చాతుర్యతను దర్శించి పలుకుతుండెను. ఆతడు సర్వోన్నత చతురుడు. ఆతని సౌందర్యమును దర్శించి అతడు పలుకుతుండెను. ఆతడు బ్రహ్మ యొక్క శిల్పకళకు సీమయ్యెను. అతడు ఆతని సుగంధమును ఆఘ్రాణిస్తూ పలుకుతుండెను. ఆతడు సుగంధముకు సీమయ్యెను. అతడు లీలల్లో ఆతని నిపుణతను చూచి పలుకుతుండెను. ఆతడు అన్ని అద్భుతలీలలకు సీమయ్యెను. ఆతని సౌందర్యము మరియు వారి ప్రేమావేశమును చూచి అతడు పలుకుతుండెను. ఆతడే ఒకరి సౌభాగ్యముకు సీమయ్యెను. క్షణమాలోచించి పలికెను. ఆతడు మా గోపికలకే కాదు, వ్రజ వాసులందరికీ భాగ్యసీమయ్యెను.

(75)

మాధుర్యేణ ద్విగుణశిశిరం వక్త్రచన్ద్రం వహన్తీ
వంశీవీథీవిగలదమృతస్రోతసా సేచయన్తీ
మద్వాణీనాం విహరణపదం మత్తసౌభాగ్యభాజాం
మత్పుణ్యానాం పరిణతిరహో నేత్రయోః సన్నిధత్తే

మాధుర్యముచే ద్విగుణ శిశిరమైన ముఖచంద్రుడు ధరించిన వేణువు నుండి అమృత ప్రవాహముకు వలె స్రవించుచున్న మధుర స్వరములచే కర్ణములకు ఆనందమును కలుగజేస్తూ, నా వాక్కులకు విహరణ స్థానమైనట్టి, మత్త సౌభాగ్యములను పొందిన నా పుణ్యములకు ఫలమైనట్టి శ్రీకృష్ణుడు నా రెండు నేత్రాలకు గోచరిస్తుండెను.

వ్యాఖ్యానము

ఈ లీలల సాక్షాత్తు దర్శనానుభూతి చేత బిల్వమంగళుడు తన సౌభాగ్యముకు ఆశ్చర్యపడుతూ పలుకుతుండెను. "ఏమి ఆశ్చర్యము*(అహో)*! నా పుణ్యకార్యాల ఫలము సాక్షాత్తుగా నా నేత్రాల ఎదుట దర్శనమిచ్చెను." దీనర్థము, "అహో! ఇది నా భాగ్యము." ఈ పరిపూర్ణత ఏమిటి? ఇది చంద్రుని పోలిన వదనమును కలిగి ఉండును, ఇది శీతల స్వభావమును కలిగి ఉన్నప్పటికినీ, మాధుర్యము కంటెను రెండు రెట్లు శీతలమై ఉండును. వంశీ వీథుల నడుమ*(అధర)* చక్కగా ప్రవహించు అమృత ప్రవాహాలతో వ్రజగోపికలతో పాటు నన్ను, ఈ జగత్తును చిలుకరించును. ప్రేమోన్మత్తతో, ఆశ్చర్యముతో తన సౌందర్యాదులను వర్ణించు సౌభాగ్యమును

ప్రసాదించు నా పలుకులకు*(వాణీనామ్)* విహార ప్రదేశము.(ఇది 101వ, శ్లోకములో 'పలుకులు మాధుర్యముతో నిండి ఉండెను'.)

(76)

తేజసే-స్తు నమో ధేనుపాలినే లోకపాలినే
రాధాపయోధరోత్సఙ్గశాయినేఽ శేషశాయినే

గోపాలుడు, లోకపాలుడు, శ్రీరాధ యొక్క పయోధరాల పైన, ఆదిశేషువు పైన శయనించునట్టి తేజోరూపమైన శ్రీకృష్ణునకు నమస్కరిస్తుంటిని.

వ్యాఖ్యానము

బిల్వమంగళుడు అద్భుతముగా నర్తించు ఆ ఏకదేహము పట్ల తత్పరత చేత అసంఖ్యాకమైన గోపికలు క్షణకాలము కూడ తమ హృదయము నుండి ఆతడిని తొలగింప లేకుండుటను చూచెను. అంతేకాకుండ, ఆతని అనిర్వచనీయమైన సౌందర్యలహరుల చేత అతిశయింపబడిన ఆతడు ఆశ్చర్యముతో పలుకుతూ పరిస్థితిని వర్ణింపలేకుండెను. కనుక అతడు రెండు శ్లోకాలలో తన నమస్సులను అందించెను.

ఆ తేజోకాంతికి నేను నమస్కరిస్తుంటిని. నిరంతరము శ్రీరాధ పయోధరాలపై నివసించు*(శాయినే)* వానికి నేను నమస్కరిస్తుంటిని. శ్రీకృష్ణుడు క్షణకాలము కూడ ఆమెను విడిచి ఉండలేదు. బిల్వమంగళుడు చుట్టూ పరిశీలించి తిరిగి ఆశ్చర్య పడుతూ, "ఆతడు నిరంతరము గోపికల పయోధరములపై*(అశేష-శాయినే)* నివసించును" అని పలికెను. అతడు మరలా తిరిగి ఇట్లు యోచించెను, "ఇది ఒక వ్యక్తికి ఎట్లు సాధ్యపడగలదు?" ఆతడు *'బ్రహ్మ-మోహన'* లీలను ప్రదర్శించి ఉన్నందున, ఇదేమీ ఆశ్చర్యకరమైన విషయము కాదు. అట్టి ధేనుపాలకునికి నేను నమస్కరిస్తుంటిని.

తత్రోద్వహత్ పశుపవంశశిశుత్వనాట్యం
బ్రహ్మాద్వయం పరమనన్తమగాధబోధమ్
వత్సాన్ సఖీనివి పురా పరితో విచిన్వ-
దేకం సపాణికవలం పరమేష్ఠ్యచష్ట

"అద్వితీయుడు, పూర్ణజ్ఞానమయుడు, అనంతుడు అయిన పరబ్రహ్మము గోపాల బాలుని రూపమును ధరించి, చేతిలో పెరుగన్నపు ముద్దను పట్టుకొని పూర్వముకు

వలెనే ఒంటరిగా గోవత్సములు మరియు గోపబాలుర కొరకు సర్వత్రా అన్వేషిస్తుండుటను బ్రహ్మదేవుడు చూచెను."(శ్రీమద్భాగవతము 10.13.61)

ఏకస్వరూపు డైనప్పటికినీ, అసంఖ్యాకముగా గోపాలుర రూపాలు ఆతనిలో కలవు. ఆతడు అసంఖ్యాకమైన బ్రహ్మాండములకు పాలకుడు, చతుర్భుజ రూపములో ప్రతి విశ్వములో లోకపాలకునిగా *(లోక-పాలినే)* ప్రకటమగును. లేక ఆతడు అనేక వైకుంఠ లోకాల *(అలోక-పాలినే)* పాలకుడు. *'అ'* అకారము అనగా విష్ణువు. *'అలోక'* అనగా విష్ణులోకము.

(77)

ధేనుపాలదయితాస్తనస్థలీ-
ధన్యకుంకుమసనాథకాన్తయే
వేణుగీతగతిమూలవేధసే
బ్రహ్మరాశిమహసే నమో నమః

గోపకాంతల స్తనముల పైన కుంకుమచే కూడుకొనిన నల్లనికాంతి కలిగినది, వేణుగాన స్వరగతుల విశేషాలకు మూలస్థానమగు శ్రీకృష్ణ సమూహ తేజముకు పదేపదే నమస్కరిస్తుంటిని.

వ్యాఖ్యానము

శ్రీరాధ యొక్క స్తనముల పైన కుంకుమతో మనోహరమైన శ్రీకృష్ణుని కాంతిని మరియు ఆతని దివ్యవేణువాదమును దర్శించి బిల్వమంగళుడు ఆశ్చర్యముతో పలుకుతుండెను. నేను ఆతనికి నమస్కరిస్తుంటిని. గౌరవముతో ఆతడు *'నమః'* అను పదమును పునరావృతము చేసెను. ఆతడు ఏ విధముగా వర్ణింపబడెను? గోపాలుర సతుల కుచములచే ధన్యత నొందిన కుంకుమ చేత ఆతని కాంతి లేక సౌందర్యము మరింత అధిక కాంతిని *(సనాథ)* పొందెను. సహజ సౌగంధముతో మరింత అధికముగా ప్రకాశవంతమయ్యెను. వియోగము చేత వారి అందము క్షీణించినను, వారు శ్రీకృష్ణుని ఆలింగనమును పొందినపుడు అది ఆనందముగా వికసించును.

వేణుగీత గతుల యొక్క మూల సృష్టికర్త *(మూల-వేధసే)* గా చెప్పబడెను.

వివిధగోపచరణేషు విదగ్ధో వేణువాద్య ఉరుధా నిజశిక్షాః
తవ సుతః సతి యదాధరబింబే దత్తవేణురనయత్స్వరజాతీః

సవనశస్తదుపధార్య సురేశాః శక్రశర్వపరమేష్ఠిపురోగాః
కవయ ఆనతకన్ధరచిత్తాః కశ్మలం యయురనిశ్చిత-తత్త్వాః

“ఓ యశోదాదేవి! గోపాలనాది కార్యము లన్నింటిలో పరమ నిపుణుడైన నీ తనయుడు వేణువాద్యములో పలు నూతన రీతులను కనుగొనెను. బింబాధరముల నడుమ వేణువుతో ఆతడు వివిధ తాళాలతో స్వరాలాపనము చేసినపుడు బ్రహ్మ, శివుడు, ఇంద్రుడు వంటి ప్రముఖ దేవతలు కూడ దానిని విని మోహితులగుదురు. పరమ పండితులు కూడ ఆ స్వరతత్త్వమును ఎరుగజాలక తమ శిరస్సులను, హృదయాలను వంచిరి.”(శ్రీమద్భాగవతము 10.35. 14,15)

ఆతడు ఆ శబ్దముకు ఎలా సృష్టికర్త అని యోచిస్తూ శ్రీకృష్ణుని పూర్వలీలలను స్మరిస్తూ అదేమి గొప్ప ఆశ్చర్యము కాదని భావించెను. స్తోత్రములు చేస్తున్నట్టి చతుర్భుజ సమూహాలు *(బ్రహ్మ-రాశి)* ఆతని నుండి వెలువడుతుండెను *(మహసే)*. బ్రహ్మలందరినీ సృష్టించిన వ్యక్తికి ఈ ధ్వనిసృష్టి కొరకై ఎట్టి శ్రమ అవసరము?

‘బ్రహ్మ-సంహిత’ ప్రకారము భగవంతునికి చెందిన నిరాకార బ్రహ్మ ప్రకాశముగా పిలువబడు కాంతి ద్రవ్యరాశిని కొందరు *‘మహాస్’* అనే పదముతో వివరించుదురు :

యస్య ప్రభా ప్రభవతో జగదండకోటి-
కోటిష్వశేషవసుధాది విభూతిభిన్నమ్
తద్ బ్రహ్మ నిష్కలమనంతమశేషభూతం
గోవిందమాదిపురుషం తమహం భజామి

“ఆదిపురుషుడైన ఆ గోవిందుని ప్రకాశము ఉపనిషత్తులలో వర్ణింపబడిన నిర్విశేష బ్రహ్మకు ఆధారము. ఆతడు కోట్లాది బ్రహ్మాండములలో అనంత విభూతుల రూపాలలో వైవిధ్యమును కలిగి ఉన్నప్పటికినీ, ఉపాధిరహితుడు, అనంతుడు, సంపూర్ణునిగా ప్రకటమవుతుండును. అట్టి గోవిందుని నేను భజించుచుంటిని.”
(బ్రహ్మ-సంహిత 5.40)

అదేవిధముగా యమునాచార్యుని (స్తోత్ర-రత్న17) ఇట్లు చెబుతుండెను :

యదండనన్తర-గోచరం చ యద్
దాశోత్తరాణ్యావరణాని యాని చ
గుణాః ప్రధానం పురుషః పరం పదం
పరాత్పరం బ్రహ్మ చ తే విభూతయః

"హే భగవన్! విశ్వము మరియు విశ్వములో గోచరించునది, భూమితో మొదలయ్యే సమస్త మూలకాలు, ప్రతి ఆవరణము పదిరెట్లు వృద్ధి చెందు కొలతలతో, త్రిగుణాలు, జీవుల సంపూర్ణత, ప్రకృతి, పరంపదం, బ్రహ్మము సమస్తము నీ విభూతులే."

శ్రీ భగవద్గీత ప్రకారము శ్రీకృష్ణుడు బ్రహ్మన్‌కు ఆశ్రయము :

బ్రహ్మణో హి ప్రతిష్ఠాహమమృతస్యావ్యయస్య చ
శాశ్వతస్య చ ధర్మస్య సుఖస్యైకాన్తికస్య చ

"అమరము, అనశ్వరము, శాశ్వతము అయిన పరమానందముకు సహజ స్థితియైన నిరాకార బ్రహ్మముకు నేను మూలాధారమునై ఉంటిని."(భ.గీ. 14.27)

(78)

మృదుక్వణన్నూపురమన్థరేణ
బాలేన పాదామ్బుజపల్లవేన
అనుస్మరన్మంజులవేణుగీత-
మాయాతి మే జీవితమాత్త కేలి

మ్రోగుచుండు కాలియందెల చేత, కోమలమైన పాదామ్బుజ పల్లవుల చేత, అందెల మ్రోతకు అనుకూలముగా, మధురముగా వేణునాదము చేస్తూ, ఈ రకముగా క్రీడలను సలుపుతూ, నాకు ప్రాణము వలె అత్యంత ప్రియమైన శ్రీకృష్ణుడు వచ్చుచుండెను.

వ్యాఖ్యానము

శ్రీకృష్ణుని లీలలను దూరము నుండి దర్శించిన బిల్వమంగళుడు వేణు నాదముతో అతడిని సమీపించుటను చూచెను. అతడు 34 మరియు 8వ,శ్లోకములో తన కోరికను వ్యక్తపరిచెను :

"మిక్కిలి నిర్మలమైన ముఖచంద్రుని కాంతితో అవతరించి, కృపాసాగరుడైన శ్రీకృష్ణుని వేణునాదామృతము నా మనోవేదనను ఎప్పుడు తొలగించునో కదా?" (శ్లో. 34)

"భగవానుడు శిరస్సున మదశిఖిపింఛముతో, మన్మథుని తిరస్కరించు మనోహరమైన ముఖపద్మముతో, వ్రజస్త్రీల నేత్ర అంజనముచే రంజితమైనది, నా కవిత్వముకు లేక నా సాహిత్య జీవితముకు ప్రాణస్వరూపమైన వస్తు(శ్రీకృష్ణుడు) జయమును పొందుగాక!" (శ్లో. 8)

నాలుగు శ్లోకాలలో బిల్వమంగళుడు ఇప్పుడు గొప్ప హర్షముతో శ్రీకృష్ణుడు సమీపించుటను వర్ణించెను, లీలలను సలుపుతూ నా ప్రాణము మరియు జీవితము సమీపిస్తుండెను*(ఆత్త-కేలి).* ఆ లీలలను స్మరిస్తూ ఆతడు తన వేణువు పై క్రొత్తక్రొత్త గీతాలను సృష్టించును. ఆతడు కోమల పాదపద్మాలను కలిగి స్నేహము మరియు బాధతో పలుకును. "అహో! ఆతడు తన పదామ్బుజ పల్లవులతో సమీపిస్తుండెను, అవి మిక్కిలి కోమలమై*(బాలేన)* ఉండును!" ఆతడు మృదుక్వణ నూపురముల చేత, అపారసృష్టి చేత, ఆతని గీతస్మరణ చేత ఆ పాదాలు మంద గమనమును కలిగి ఉండెను.

(79)

సోఽ యం విలాసమురలీనినదామృతేన
సిఞ్చన్నుదఞ్చితమిదం మమ కర్ణయుగ్మమ్
ఆయాతి మే నయనబన్ధురనన్యబన్ధో-
రానన్దకన్దలితకేలికటాక్షలక్ష్మీః

ఆనందముచే వికసించిన క్రీగంటి శోభలు కలిగినవాడు, నా నయనాలకు బంధువైన శ్రీకృష్ణుడు లీలార్థమైన వేణుగానముకు, ఉత్కంఠితమైన నా కర్ణయుగ్మములకు ఆనందమును కలిగిస్తూ వస్తుండెను.

వ్యాఖ్యానము

బిల్వమంగళుడు తిరిగి తన పూర్వపు భాగవత దర్శనపు ఉత్కంఠ సాఫల్యత యొక్క హర్షముతో పలుకుతుండెను. అది 43వ, శ్లోకములో తెలుపబడెను: "పద్మాల వంటి విశాలనేత్రాలు కలిగిన బాలకృష్ణుని నా రెండు కన్నుల కరువు దీరునట్లుగా ఒక్కమారు సేవించెదనని తలచిన నాకెన్నటికినీ ఆ అదృష్టము కలుగ లేదు కదా!"

నా నయనబంధువైన ఆతడు సమీపిస్తుండెను. నేనెవరిని? నేను ఇతర అన్య బంధువును ఎరుగను*(అనన్య-బన్ధోః).* ఆతడెవరు? ఆనందముతో వికసించిన లక్ష్మీదేవి కటాక్షశోభలు*(కన్దలిత)* కలిగినవాడు. ఆతడు తన విలాసమురళీ నాదముతో నా కర్ణములను నింపును. నా కర్ణములు దానిని వినుటకు ఉత్సకతతో ఉండెను *(ఉదంచితమ్).*

(80)

దూరాద్విలోకయతి వారణకేలిగామీ
ధారాకటాక్షభరితేన విలోకితేన
ఆరాదుపైతి హృదయఙ్గమవేణునాద-
వేణీముఖేన దశనాంశుభరేణ దేవః

మదగజముకు వలె నడత కలిగిన శ్రీకృష్ణుడు కటాక్ష పరంపరలచే దూరము నుండి చూచుచుండెను. దంతకాంతులు కలిగిన మనోహరమైన మురళీధ్వనుల ప్రవాహముతో కూడిన శ్రీముఖముతో దగ్గరకు వచ్చుచుండెను.

వ్యాఖ్యానము

బిల్వమంగళుడు 45వ, శ్లోకములో వ్యక్తపరచినట్లుగా హర్షముతో పలికెను:

"విలాసముల చేత విశాలములైనవి, ప్రేమరస ప్రవాహముచేత చల్లనైనది, కనుగ్రుడ్డు కాంతులచే నల్లనైనది, కనుగొలుకల ఎరుపుచే ఎర్రనైనది, ఆశ్చర్య కరములైన విలాసములు కలిగినట్టి కన్నుదామరలచే దయ కలిగినవాడైన బాలకృష్ణుడు ఎప్పుడు నన్ను చూచునో?"

ఆతడు నన్ను చాలాదూరము నుండి వీక్షించెను. లేక శ్రీరాధ నన్ను దూరము నుండి వీక్షించెను. అవి ధారాప్రవాహ రూపాలుగా కటాక్షచూపులతో నిండి ఉండెను. మదగజపు నడత వంటి నడత కలిగిన శ్రీకృష్ణుడు కటాక్ష పరంపరలతో దూరము నుండి వీక్షిస్తుండెను. ఆతని సహజ వదన స్మితము నుండి వ్యాపించు అనేకకాంతులు ఆతని దంతముల నుండి వెలువడుతుండెను. లేక ఈ పదబంధమును దంత కాంతులతో మనోహరమైన మురళీధ్వనుల ప్రవాహాలను కలిగిన వదనముతో, "శ్రీకృష్ణుడు సమీపిస్తుండెనని గ్రహింపవచ్చును." ఈ శ్లోకము దంతాలు, కటాక్షములు, అధరధారలు గంగా, యమునా మరియు సరస్వతులను సూచించును.

(81)

త్రిభువనసరసాభ్యాం దివ్యలీలాకులాభ్యాం
దిశి దిశి తరలాభ్యాం దృప్తభూషాదరాభ్యామ్
అశరణశరణాభ్యామద్భుతాభ్యాం పదాభ్యా-
మయమయమనుకూజద్వేణురాయాతి దేవః

ముల్లోకాల్లోను మాధుర్య రసను విస్తరింపజేయు దివ్యలీలలతో వ్యాప్తములైనవి,

నలువైపుల చంచలగతి విశిష్టములైనవి, చక్కగా ప్రకాశించు నూపురాది భూషణములకు ఆదరణీయమైనవి, అశరణులకు శరణములైనవి అయిన పాదములతో శ్రీకృష్ణుడు వేణునాదముతో వచ్చుచుండెను.

వ్యాఖ్యానము

బిల్వమంగళుడు ఈ క్రింది వ్యక్తీకరణలో తన ఉత్కంఠ నేరవేరినందున హర్షముతో పలుకుతుండెను.

"సమస్త లోకాలలోని లక్ష్మీదేవి యొక్క నిత్యలీలలకు ఆశ్రయములైనట్టి, పద్మవన శ్రేణుల గర్వమును అణుచునట్టి, నమస్కరించు జనులకు అభయ మిచ్చుటలో నేర్పు కలిగినట్టి శ్రీకృష్ణుని పాదపద్మాలు నా మనస్సుకు అనిర్వచనీయమైన ఆనందమును చేకూర్చుగాక!"(శ్లో. 12)

లీలాపురుషోత్తముడు రెండు పాదాలతో నడిచి వస్తుండెను. అవి ఏ విధముగా వర్ణింపబడెను? అవి గొప్ప అద్భుతములుగా వర్ణింపబడెను. అవి త్రిభువనాలకు హర్షమును కలిగించును లేక త్రిభువనాలకు *'శృంగార రస'* ను విస్తరింపజేయును. అవి మత్తగజపు నడతను ఓడించు శోభతో*(దివ్య-లీలా)* నిండి ఉండెను. ఆ పాదాలు నలువైపుల నృత్యగతులతో నిరంతరముగా కదలాడుతుండెను. మరొక కథనములో *'దృశి దృశి సరసాభ్యామ్'* : ఆ పాదాలు దర్శించుటకు ఎల్లప్పుడు నూతనములై ఉండును. ఆ పాదాలు అనేక ప్రజ్జ్వలిత నూపుర భూషణములను కలిగి ఉండెను. అవి గృహాలను వీడిన గోపికలకు ఆశ్రయములు*(ఆశరణ)*. ఆతడు ఏమి చేస్తుండును? ఆతడు వేణునాదము చేస్తుండెను. ఆతని నూపురధ్వనుల పాదతాళము ననుసరించి ఆతని వేణువు మ్రోగును. *'అనుకూజత'* అనగా 'నిరంతరముగా ధ్వనించును' అని కూడ భావింపబడును.

(82)

సోఽ యం మునీన్ద్రజనమానసతాపహారీ
సోఽ యం మదవ్రజవధూవసనాపహారీ
సోఽ యం తృతీయభువనేశ్వరదర్పహారీ
సోఽ యం మదీయహృదయామ్బురుహాపహారీ

మునిశ్రేష్టుల మనస్సులలోని తాపమును హరించువాడు, మదించిన గోపికల వస్త్రాలను అపహరించినవాడు, స్వర్గాధిపతియైన ఇంద్రుని దర్పమును అణచిన వాడు, నా హృదయ కమలమును అపహరించినట్టివాడు అయిన ఆ పురుషుడు ఇతడే.

వ్యాఖ్యానము

భగవంతుని సాక్షాత్తు దర్శన ప్రాప్తితో ఆతడు పరమానందములో మునిగి ఆశ్చర్యముతో పలికెను. ఎల్లప్పుడు ముని జనుల మనోతాపాలను హరించువాడు మరియు నారదుడు వంటివారు ధ్యానించునపుడు వారి ఎదుట ప్రత్యక్షమయ్యే వ్యక్తి ఇతడు. గర్వముతో*(మద)* ఆతడిని నిందించు వ్రజస్త్రీ వస్త్రాలను అపహరించిన వ్యక్తి ఇతడు. గిరి పర్వతమును ఎత్తుట ద్వారా స్వర్గేశ్వరుని*(తృతీయ భువనేశ్వర)* దర్పమును హరించిన వ్యక్తి ఇతడు. గోపికల కమల హృదయమును*(మదీయ)* హరించు వ్యక్తి ఇతడు. ఆతడు విచ్చేస్తుండుట గొప్ప ఆశ్చర్యమును కలిగించును.

(83)

సర్వజ్ఞత్వే చ మౌగ్ధ్యే చ సార్వభౌమమిదం మహః
నిర్విశన్నయనం హన్త నిర్వాణపదమశ్నుతే

సర్వజ్ఞత్వము నందును, ముగ్ధత్వము నందును, అత్యంత శ్రేష్టమైన ఈ కృష్ణతేజము నా నేత్రాలలో ప్రవేశించి పరమానందమును పొందుతుండెను(ఆతడిని చూచుట చేత నాకు సుఖము కలుగుటయే కాకుండ, నన్ను చూచుట చేత కూడ ఆతనికి సుఖము కలుగును).

వ్యాఖ్యానము

బిల్వమంగళుడు శ్రీకృష్ణుని సర్వజ్ఞతను అనుభూతి చెంది పూర్తి ఆశ్చర్యము మరియు ఆనందముతో పలికెను – అతడు పూర్వము ప్రార్థించినట్లుగానే శ్రీకృష్ణుడు స్వయంగా ప్రకటమయ్యెను మరియు రాసక్రీడలో గోపికల హృదయేశ్చను నెరవేర్చెను. శ్రీకృష్ణుని ముగ్ధత్వపు అనుభూతితో – ఆతడు తన లీలావిశిష్టతతో, సహజ పరమైశ్వరత్వమును ప్రకటింపలేదు. శ్రీకృష్ణుని తేజోరాశిగా పిలుచుట చేత ఆతడు పూర్వముకు వలెనే స్వయంగా ప్రకటమయ్యెను. ఆ మహాతేజస్సు *(మహన్)* నా నేత్రాల ద్వారా ప్రవేశించి, పరమ ఆనందముకు*(నిర్వాణ–పదమ్)* నివాసమైన నా హృదయమంతటా వ్యాపించెను. ప్రభువు బిల్వమంగళుని ఆశ్చర్యముతో స్తంభింపజేసెను. ఓహో*(హన్త)*! ఆ తేజస్సు సర్వజ్ఞత మరియు ముగ్ధత్వముతో మిక్కిలి శ్రేష్టమైనది*(సార్వభౌమమ్)*.

(84)

పుష్ణానమేతత్పునరుక్తశోభా–
ము ష్ణేతరాంశోరుదయాన్ముఖేన్దోః

తృష్ణామ్బురాశిం ద్విగుణీకరోతి
కృష్ణాహ్వాయం కించన జీవితం మే

అనిర్వచనీయమై నాకు ప్రాణతుల్యమైన ఈ శ్రీకృష్ణుడను వస్తువు చంద్రుని మించిన కాంతి గలిగి మిక్కిలి సంతోషమును కలిగిస్తూ తన ముఖచంద్రమును చూడవలెనను నా ఆశాసముద్రమును పెంపొందిస్తుండెను.

వ్యాఖ్యానము

శ్రీకృష్ణుడు ప్రతిక్షణము తన శ్రీముఖ శోభపట్ల తృష్ణను పెంపొందిస్తుండెనను అనుభూతితో, ఆశ్చర్యముతో బిల్వమంగళుడు పలుకుతుండెను. శ్రీకృష్ణునిగా పిలువబడు అనిర్వచనీయుడు*(కించన)* నా జీవితము. ఆతని శశి వదనము ఉదయించుటతో నా తృష్ణమ్బురాశి రెండింతలయ్యెను. ఆ తృష్ణ ఏమిటి? ఆ శీతలచంద్రుడు ఉదయించుటతో, శ్రీకృష్ణుడు వ్యర్థశోభను పోషించెను. దీనర్థము ఆతడు తన శ్రీముఖ చంద్రకాంతిని మరింత అధికముగా పెంపొందించి పూర్వపు కాంతిని త్రోసిపుచ్చెను. లేక, శ్రీకృష్ణుని దర్శింపగానే వృద్ధిచెందునట్టి గోపికల శోభను చూచి పలుకును. శ్రీకృష్ణుని దర్శింపనందున వారి శోభ వ్యర్థము లేక శుష్కమగును, మరియు ఆతడిని దర్శింపగనే పోషింపబడును లేక స్థిరమగును. ఆ ముఖచంద్రము ఏ విధముగా వర్ణింపబడెను? అది మిక్కిలి శీతలమై ఉండెను*(ఉష్ణేతరాంశోః)*.

(85)

తదేతదాతామ్రవిలోచనశ్రీ -
సమ్భావితాశేషవినమ్రగర్వమ్
ముహూర్మురారేర్మధురాధరోష్ఠం-
ముఖామ్బుజం చుమ్బతి మానసం మే

శ్రీకృష్ణుని మధురమైన అధరోష్టముతో కూడిన ముఖారవిందమును నా మనస్సు పదేపదే చుంబిస్తుండెను. ఆ ముఖారవిందము ఎర్రనైన నేత్రశోభతో భక్తుల సౌభాగ్య గర్వమును పెంపొందించును.

వ్యాఖ్యానము

బిల్వమంగళుడు విశేష*'భావ'*ముకు ఆశ్రయమైనందున, శ్రీకృష్ణుని పట్ల తృష్ణతో నిండిన అతడు సలాలసతో పలికెను. అతడు పూర్వము శ్రీకృష్ణుని

వదనామ్బుజమును దర్శింపదలచి ప్రార్థించెను :

"హే కృష్ణా! నిరంతర మందస్మితముతో, మిక్కిలి ఎర్రనైనా పెదవులు కలిగినది, హర్షముచే రెట్టింపైన వేణుగాన మాధుర్యము కలిగినది, చంచలమైన అరమోడ్పు నేత్రాలతో మనోహరమైనది అయిన నీ ముఖపద్మమును నేను ఎప్పుడు వీక్షింపగలనో కదా!"(శ్లో,44)

ఇప్పుడు ఆ తృష్ణ నెరవేరెను. నా మనస్సు నిరంతరము మురారి ముఖామ్బుజమును చుంబిస్తుండెను. దీనర్థము తన నేత్ర భృంగముల ద్వారా అతడు ఆ వదనమును గ్రోలుతూ ఆస్వాదించెను. అతడు తన *'భావ'* విశేషము ననుసరించి వదనమును వర్ణించును. ఆ వదనము మధురమైన అధరములను కలిగి ఉండెను. ఆ వదనము ఎర్రనైనా కన్నుల కాంతితో అశేషముగా అనుకూలమైన *'వినమ్ర'* భక్తుల యొక్క సౌభాగ్య గర్వమును మరింత అధికముగా*(సంభావిత)* పెంపొందిస్తుండెను.

(86)

కరౌ శరదిజామ్బుజక్రమవిలాసశిక్షాగురూ
పదౌ విబుధపాదప్రథమపల్లవోల్లంఘినౌ
దృశౌ దలితదుర్మదత్రిభువనోపమానశ్రియౌ
విలోకయ విలోచనామృతమహో మహః శైశవమ్

నయనాలకు అమృతము వంటిదైన ఈ కిశోరజ్యోతిని చూడుము. దీని హస్తములు శరత్కాలములో వికసించిన తామరలకు క్రమవిలాసములను బోధించుటలో ఆచార్యులైనవి, పాదాలు కల్పవృక్షముల నూతన చిగురుటాకులను తిరస్కరించునవి. దీని నేత్రాలు ముల్లోకాలలో గర్వాతిశయము గల ఉపమాన వస్తుల శోభను తిరస్కరించునవి.

వ్యాఖ్యానము

బిల్వమంగళుడు అనంతమైన మాధుర్య సాగరములో మునిగి, ప్రేమ యొక్క ఆనందము చేత కలిగే శ్రమ సమస్తమును విస్మరించెను. అతడు పూర్వము అన్వేషించినట్లుగా శ్రీకృష్ణుని దర్శనము కొరకు అన్వేషింప నారంభించెను. పిమ్మట అతడు తన ప్రక్కన కనిపించిన శ్రీరాధతో పలుకసాగెను. బాహ్యముగా అతడు తన సహచరులలోని ఒక స్నేహితునితో పలికెను. మొదటి శ్లోకములో, "ఆ పాదాలు

తమ బొటనవ్రేలు నఖకాంతితో సమస్త వస్తువులను జయించును" అని తెలుప బడినట్లుగా, అతడు తన హృదయమున దర్శించిన శ్రీకృష్ణుని దివ్య అవయవపు స్వభావమును గూర్చి పలికెను.

ఏమి ఆశ్చర్యము*(అహో)*! నా ఎదుట గోచరించు ఈ కాంతిపుంజము *(మహాస్)*ను దర్శించుము. ఇది నేత్రాలలో అమృతమును కలిగి ఉండెను. ఇది అమృతముకు వలె నేత్రాలను ఉత్తేజపరుస్తుండెను. పిమ్మట అతడు ఆశ్చర్యముతో శ్రీకృష్ణుని గూర్చి కొంతవరకు వర్ణిస్తుండెను. ఈ కాంతిపుంజము శైశవమును కలిగి ఉండును. దాని స్వభావము కైశోరమై ఉండెను. 'శైశవము' అనేది *'శిశు'* పదము నుండి ఉద్భవించినను, *'కైశోరమ్'* అనగా యవ్వనము అని అర్థము. *'శైశవమ్'* లేక కైశోర రూపాలు అనగా *'మహాస్'* కిశోర రూపమును దాని అంతర్గత స్వభావముగా కలిగి ఉండునని అర్థము. ఈ కాంతిపుంజము నుండి రెండు హస్తాలు విస్తరించెను. అవి శరదృతు పద్మముల శోభకు శిక్షాగురువులు. కాంతిపుంజము రెండు పాదాలను కలిగి ఉండెను. దాని స్వభావము మొదట దేవతల కల్పవృక్షాల నుండి వెలువడు అంకురాలను అధిగమించును, అది కల్పవృక్షాల యొక్క సమస్త లక్షణాలను కలిగి ఉండును. కాంతిపుంజము నేత్రాలను కలిగి ఉండెను, ఇది త్రిభువనాలలో అహంకారము నాశము చేయబడిన సమస్త వస్తువులకు(ఉదా, పద్మము) సుందరతను కలిగించును.

(87)

ఆచిన్వానమహన్యహన్యహని సాకారాన్విహారక్రమా-
నారున్ధానమరున్ధతీహృదయమప్యార్ద్రస్మితార్ద్రశ్రియా
ఆతన్వానమనన్యజన్మనయనశ్లాఘ్యామనర్ఘ్యాం దశా-
మానన్దం వ్రజసున్దరీస్తనతటీసామ్రాజ్యముజ్జృమ్భతే

వ్రజసుందరీమణుల కుచప్రదేశములే విశాల సామ్రాజ్యముగా గల ఆనంద ఘనమైన శ్రీకృష్ణతత్త్వము ప్రతిక్షణము, నిత్యనూతనరీతిలో విరాజిల్లుతుండెను. ఆ పరతత్త్వము ప్రతిదినము సాకారములగు విహార విశేషములను సృజిస్తుండెను. ఆర్ద్రస్మితముల శోభతో పతివ్రతా తిలకమగు అరుంధతి దేవి మనస్సును కూడ ఆకర్షిస్తుండెను. వ్రజసుందరీ వ్యతిరిక్తములగు ఇతర జన్మలలోని స్త్రీలు కన్నులతో శ్లాఘించుటకు కూడ వీలుకాని దశను కలిగిస్తుండెను.

వ్యాఖ్యానము

మరలా రెండు స్థితులను గమనించినచో – శ్రీరాధతో గోపిక పలికినట్లుగా మరియు బిల్వమంగళుడు తన స్నేహితులతో పలుకుతున్నట్లుగా – ప్రేమవ్యవహారాల కొరకు లాలసను కలిగించు శ్రీకృష్ణుని మాధుర్యమును దర్శించిన 'ఆనందము'లో మునిగినట్టి బిల్వమంగళుడు ఆ ఆనందమును గూర్చి ఆలోచిస్తూ, ఆపై ఇట్లు పలుకసాగెను. ఆ కాంతిపుంజమే ఆనందము. అది ఆనందమయుడైన శ్రీకృష్ణుని నుండి వెలువడునందున, ఈ కాంతిపుంజము పూర్తి*(అ)* ఆనందమును ప్రకటించును, ఇది ప్రతిక్షణము క్రొత్తక్రొత్తగా ప్రకాశించును.(ఇది *'బ్రహ్మన్'* యొక్క అసంపూర్ణమైన ఆనందము కాదు.) చుట్టూ పరిశీలించి, శ్రీకృష్ణుని చూచిన పిమ్మట 76వ, శ్లోకములో తెలిపినట్లుగా, అతడు ఇట్లు పలుకసాగెను :

"గోపాలుడు, లోకపాలుడు, శ్రీరాధ యొక్క పయోధరముల పైన, ఆదిశేషువు పైన శయనించునట్టిది అయిన తేజోరూపమైన శ్రీకృష్ణునకు నమస్కరిస్తుంటిని."

ఆ కాంతి ఆనందరూపమైన వ్రజసుందరీమణుల స్తనపర్వతముపై ఆధిపత్యమును*(సామ్రాజ్యమ్)* కలిగినట్టిది. లేక ఇది గోపికల స్తనములపై ఆధిపత్యమును కలిగి ఉండెను. లేక ఆ గోపికల స్తనములచే నియంత్రింపబడును. దీని ద్వారా శ్రీకృష్ణుని పొందుట సులభము.

ఇది*(అతన్వానం)* ఒక అనుపమానమైన స్థితిని*(అనర్ఘ్యం)* ప్రకటించును, ఇది కోట్లాది మన్మథులను మోహింపజేయును. శ్రీకృష్ణుని అపరిమిత మాధుర్యమును తన నేత్రాలతో అనుభవింపలేక, అతడు కోటినయనాల కొరకు ప్రార్థించెను. ఆపై ఆతడు పురుషుడైనందున, పురుషశరీరము ఈ అనుభూతికి అయోగ్యముగా భావించి, సహజ స్త్రీత్వము కొరకు ప్రార్థించును. పిమ్మట ఆతడు ఇట్టి వరముకు అయోగ్యునిగా భావించి, అతడు 'దైన్య'తతో పలుకును. ఆ స్థితి ఎట్టిది? వ్రజస్త్రీల జన్మలో తప్ప అన్యజన్మలలో పొందిన నేత్రాలతో కీర్తించుట సాధ్యపడదు. ఇక ఆ వస్తును అనుభవించుటను గూర్చి ఏమి చెప్పవలెను? దానిని వ్రజస్త్రీలు మాత్రమే అనుభవించగలరు.

అతడు శ్రీకృష్ణుని విలాస సౌష్టవమును దర్శించి ఇట్లు పలికెను. ఇది ప్రతి దినము, ప్రతి నిమిషము, ప్రతిక్షణము సాకారమైన*(సాకారాన్)* లీలాక్రమము యొక్క పరిపూర్ణతను సృష్టించును*(ఆచిన్వానం).* "ఒకవేళ కాంతిపుంజము అట్లు చేయుటలో నెలకొని ఉండినచో, ఇతర వ్యక్తులు, ఆకాంక్షను విడిచి, సుఖముగా ఉండవచ్చును."

అతడు విమర్శనాత్మకముగా పలుకసాగెను. ఇది సహజముగానే ఆర్ద్రస్మితము మరియు శోభ చేత మహా పతివ్రతయైన అరుంధతి హృదయమును కూడ అపహరించును. ఆమె ఆత్మ అపహరింపబడి అక్కడ స్థాపింపబడెను. సుందర పురుషుని చూచిన పురుషుడు కూడ ఆతడిని ప్రశంసించును. కాని అరుంధతి అట్లు ఒక సుందర పురుషుని కీర్తింపదు(ఆమె విశ్వాసపాత్రురాలు). కాని ఆమె కూడ శ్రీకృష్ణునిచే ప్రభావితమయ్యెను. ఇక అన్యజనులు ఎలా ప్రభావితులు కాకుండ సుఖముగా ఉండగలరు?

(88)

తదుచ్ఛ్వసితయౌవనం తరలశైశవాలంకృతం
మదచ్ఛురితలోచనం మదనముగ్ధహాసామృతమ్
ప్రతిక్షణవిలోభనం ప్రణయపీతవంశీముఖం
జగత్త్రయమనోహరం జయతి మామకం జీవితమ్

చక్కగా వికసించుచున్న ప్రాయము అల్పావశిష్టమగు శైశవము చేత, యౌవన సౌందర్యముచే మదించిన చూపులు కలిగినదియై, మన్మథుని కూడ ముగ్ధుని చేయు అమృతము వంటి మందస్మితము కలిగినదియై ప్రతిక్షణము లోభమును కలుగజేస్తూ ప్రేమచేత వేణుముఖమును చుంబిస్తూ, ముల్లోకముల్లోకి మనోహరమైనది, నాకు ప్రాణప్రదమై ఒలరాడు శ్రీకృష్ణుడను వస్తు సర్వోత్కృష్టమై వర్తించుగాక!

వ్యాఖ్యానము

బిల్వమంగళుడు తిరిగి మరలా అంతరంగ లాలస చేత హర్షముతో పలుకసాగెను. నా జీవిత ఆధారము ఆ కృష్ణతత్త్వము సర్వోత్కృష్టముగా*(జయతి)* నిలిచి ఉండెను. పిమ్మట అతడు ఆ సర్వోత్కృష్టము యొక్క స్వభావమును వివరించును. అది మహాపతివ్రత అరుంధతికి మాత్రమే కాదు, త్రిభువనాలకు కూడ మనోహరముగా ఉండును. అది యవ్వనపు ఆరంభ దశతో*(ఉచ్ఛ్వసిత)* ఉండును. యవ్వనారంభ చంచల శైశవము చేత*(తరల–శైశవ)* అలంకరింపబడెను. అది ప్రేమ మదముచే నిండిన నేత్రాలు కలిగినది. అది మన్మథుడిని కూడ ముగ్ధునిగా చేయు అమృతము వంటి మృదుస్మితము కలిగినది. అది ప్రతిక్షణము మిక్కిలి ఆశ గొలుపునదై ఉండును. *'విలోభన'* అనేది *'కృత్'* అనుబంధముతో ఏర్పడును. ఇది ప్రేమ చేత వేణుముఖమును చుంబించును.

(89)

చిత్రం తదేతచ్చరణారవిన్దం
చిత్రం తదేతన్నయనారవిన్దమ్
చిత్రం తదేతద్వదనారవిన్దం
చిత్రం తదేతద్వపురస్య చిత్రమ్

ఆ శ్రీకృష్ణుని ఈ పాదారవిందము అద్భుతమైనది, వాని ఈ నయనారవిందము, ముఖపద్మము, శరీరము మిక్కిలి అద్భుతములు.

వ్యాఖ్యానము

శ్రీకృష్ణుని ప్రతి అంగము అనంతమైన మాధుర్యముతో ప్రకటమగుటతో బిల్వమంగళుడు ఆశ్చర్యముతో పలుకుతుండెను. 12వ, శ్లోకములో : "శ్రీకృష్ణుని పాదపద్మాల ఆనందమును శ్రీరాధా హృదయము ధరించు గాక!" ఆ ప్రార్థనకు ఇక్కడ సమాధానము లభించును. ఈ ప్రార్థనలో ప్రస్తావింప బడినట్టివే*(తత్)* ఆ అద్భుత పాదపద్మాలు. అతడు 54వ, శ్లోకములో : "జగన్మోహనుడైన ఆ బాలకృష్ణుని రూపమును నా కన్నులు వాంఛించు గాక!" అని ప్రార్థించి ఉండెను. అట్టి అతని ప్రార్థన నెరవేరెను. ఇక్కడ ప్రస్తావింపబడినదే అట్టి అత్యద్భుత రూపము*(వపుః)*. అతడు 6వ,శ్లోకములో: "శ్రీకృష్ణుని ముఖపద్మము నా మనస్సున ప్రకటమగు గాక!" అని ప్రార్థించెను. అట్టి అతని ప్రార్థన నెరవేరెను. ఇందులో అత్యంత అద్భుతరమైన ముఖపద్మమును గూర్చి ప్రస్తావింపబడెను. 13వ, శ్లోకములో అతడు : "ఆ కిశోరుడు ప్రకాశించు నేత్రాలతో మా హృదయమున ప్రవహించు గాక!" అని ప్రార్థించెను. ఆ ప్రార్థన కూడ ఇక్కడ నెరవేరబడెను. పూర్వము తెలుపబడినదే ఇప్పుడు అత్యద్భుత తమమైన నయనార విందములను కలిగి ఉండెను. నా ప్రార్థలన్నీ ప్రత్యక్షముగా గోచరిస్తుండెను. ఇది అతి తమాద్భుతతమము. మరొక సంస్కరణలో *'వపురంబ'* కు బదులుగా *'వపురస్య'* అని కలదు. *'అంబ'* అనేది ఆశ్చర్యమును సూచించు సంబోధన.

(90)

అఖిలభువనైకభూషణమధి –
భూషితజలధిదుహితృకుచకుమ్భమ్
వ్రజయువతీహారవల్లీమరకత –
నాయకమహామణిం వన్దే

అఖిల లోకాలకు భూషణమైనది, అలంకారమైనది, గోపస్త్రీల హారములకు నాయకమణి వంటివాడైన శ్రీకృష్ణునికి నమస్కరిస్తుంటిని.

వ్యాఖ్యానము

కొద్దిదూరములో స్థితుడైన శ్రీకృష్ణుడు గోపికలతో చుంబన, ఆలింగనాదులతో ఆనందించుటను చూచెను. ఆశ్చర్యముతో, బిల్వమంగళుడు క్షణమాలోచించి, పిమ్మట ఇట్లు పలుకసాగెను : "ఇది ఆశ్చర్యము కలిగించదు." నేను ఈ లక్షణములు గల శ్రీకృష్ణునికి నమస్కరించెదను. ఆతడు వ్రజ వనముకే కాకుండ అఖిల భువనాలకు శ్రేష్ట ఆభరణమైన ఏకైక నీలమణి. జయదేవుడు ఇట్లు తెలిపెను, *"త్రైలోక్య–మౌళీ–స్థలీ–నేపథ్యోచిత–నీల–రత్నమ్"*: ఆతడు త్రైలోక్యపు కిరీటములో ఆభరణముగా స్థితుడైన నీలమణి (గీత–గోవింద 5.20). వివిధ విష్ణు స్వరూపాలుగా, ఆతడు తన పాదస్పర్శతో విష్ణువుగా పాదసంవాహన పరాయణు రాలైన లక్ష్మీదేవి యొక్క కుచకుంభములను అలంకరించును. కాని ఆశ్చర్యమేమనగా, ఆతడు గోపికల కంఠస్థితుడైనట్టి నాయక రత్నము *(నాయక– మహామణిమ్)*.

లేక మరొక అర్థము కలదు. భగవంతుడు అఖిల వైకుంఠాలకు ఏకైక భూషణము, ఆ వైకుంఠ ప్రదేశాలలో తన వివిధ రూపాలలో స్థితుడైనట్టి భగవానుడు అనేక విస్తార రూపాలను కలిగి ఉండుట ఆశ్చర్యమును కలిగింపదు. ఆతని రూపము తన ప్రియమైన గోపికల యెదలను అలంకరించును. అతడు క్షణమాలోచించి ఇట్లు పలికెను, "కాని ఇవి ఆతని విస్తార రూపాలు కాదు." వారందరికినీ ఆతడు ఒక రూపము, నాయకమణి. అది ఆశ్చర్యమును కలిగించును. అందుచేత మరింకేమి విచారింపకుండ నమస్కరించెదను.

లేక, లక్ష్మీదేవిని తన మాధుర్యముతో ఆకర్షిస్తూ, లక్ష్మీదేవి కుచకలశాలను తన యజమాని *(అదిభూ)* కొరకు విరహజ్వాలతో దహించునట్లుగా చేయును.

కస్యానుభావోఽ స్య న దేవ విద్మహే
తవాంఘ్రి రేణుస్పర్శాధికారః
యద్వాంఛయా శ్రీర్లలనాచరత్తపో
విహాయ కామాన్ సుచిరం ధృతవ్రతా

"హే ప్రభు! నీ పాదపద్మధూళిని స్పృశించెడి మహాద్భాగ్యమును ఈ కాళీయుడు ఎట్లు పొందగలిగెనో మేమెరుగజాలము. దీనికొరకు, లక్ష్మీదేవి తన ఇతర సమస్త

కోరికలను త్యజించి కఠోర వ్రతములతో చిరకాలము తపస్సు నొనరించి ఉండెను.”
(శ్రీమద్భాగవతము 10.16.36)

నాయం శ్రియోఽఙ్గ ఉ నితాన్తరతేః ప్రసాదః
స్వర్యోషితాం నలినగన్ధరుచాం కుతోఽన్యాః
రాసోత్సవేఽస్య భుజదండగృహీతకంఠ–
లబ్ధాశిషాం య ఉదగాద్వ్రజవల్లభీనామ్

“గోపికలతో రాసలీల సల్పునప్పుడు శ్రీకృష్ణుడు తన బాహువులతో వారిని ఆలింగనము చేసుకొనెను. ఇట్టి దివ్యానుగ్రహము లక్ష్మీదేవికి గాని, వైకుంఠములోని ఇతర స్త్రీలకు గాని ఎన్నడును లభింపలేదు. పద్మమును బోలిని దేహకాంతి మరియు శరీర సౌగంధమును కలిగిన గొప్ప సుందరీమణులైన స్వర్గస్త్రీలు నిజముగా అట్టి విషయము నెన్నడును ఊహింపలేరు. ఏమైనను లౌకిక గణాంకములతో సౌందర్య వతులైన లౌకిక స్త్రీలను గూర్చి తెలిపేదేమిటి?” (శ్రీమద్భాగవతము 10.47.60)

(91)

కాన్తాకచగ్రహణవిగ్రహలబ్ధలక్ష్మీ–
ఖణ్డాఙ్గరాగవరంజితమంజులశ్రీః
గణ్డస్థలీముకురమణ్డలఖేలమాన–
ఘర్మాఙ్కురః కిమపి గమ్ఫతి కృష్ణదేవః

శ్రీకృష్ణుడు అనిర్వచనీయమగు మాధుర్యమను పూలమాలను గూర్చుచుండెను. ఆయన రాధాకుచమును గ్రహింపబోగా ఆమె హస్తాలతో నిరోధించెను. అట్టి కలహములో ఆమె మైకము పూని శ్రీకృష్ణుని మేనిపై పడెను. దానితో ఆతని శరీరశోభ మనోహరమైనది, అప్పుడు అద్దముల వంటి ఆయన చెక్కిళ్ళపై చెమట బిందువు లేర్పడి క్రీడిస్తుండెను.

వ్యాఖ్యానము

శ్రీరాధతోను మరియు గోపికలందరితోను తన విశేష లీలలను సల్పు శ్రీకృష్ణుని విశేషశోభను దర్శించి బిల్వమంగళుడు హర్షముతో పలికెను. శ్రీకృష్ణుడు *(కృష్ణ–దేవః)* అనిర్వచనీయమైన మాధుర్యము అను పూలమాలతో తన లీలలనే మాలలను గూర్చుతుండెను. ఆతడు ఏ విధముగా వర్ణింపబడెను? ఆతడు శ్రీరాధ లేక గోపికల నుండి కుంకుమ, గంధము, అంజనము, సింధూరము *(అంగ–రాగ)*

వంటి పొడులతో చిలుకరింపబడి మనోజ్ఞమైన సౌందర్యకాంతితో నిండి ఉండెను. ఆతడు శ్రీరాధ లేక గోపికల కుచములను చుంబించుటకు, వారిని ఆలింగనము చేసుకొనుటకు, అధరములను ఆస్వాదింపదలచి బంధింపచూడబోగా, వారు ఆతడిని తమ హస్తాలతో *'కుత్తమిత్తా'* భావనతో నిరోధించిరి. అట్టి ప్రతిఘటనలో ఆతడు కుంకుమ మరియు గంధములతో చిలుకరింపబడి సహజ మనోజ్ఞమైన సౌందర్యముతో విరాజమానుడయ్యెను. శ్రీరాధతో పెనుగులాట చేత ఏర్పడిన సంపర్కములో ఆ పొడులు కొంతవరకు తొలగింపబడెను. అట్టి పరిశ్రమలో ఆతని అద్దముల వంటి రెండు చెక్కిళ్ళపై స్వేదబిందువు లేర్పడెను.

లేక *'గుంఫతి'* యొక్క అర్థమేమనగా, "ఆమె చతురపదాలతో జయింప బడెను, ఆతడు ఆమెను జయించుటకు ఒక అద్భుతమైన పదకేళిని రచించెను."

(92)

మధురం మధురం వపురస్యవిభో-
ర్మధురం మధురం వదనం మధురమ్
మధుగన్ధి మృదు స్మితమేతదహో
మధురం మధురం మధురం మధురమ్

ప్రాణనాథుడైన ఈ శ్రీకృష్ణుని శరీరము అతి మధురము. ఈతని శ్రీముఖము అతితర మధురము. మకరందముకు వలె పరిమళము గల ఇతని మృదుస్మితము అత్యుత్తమ మధురము.

వ్యాఖ్యానము

శ్రీకృష్ణుని అనంతమైన మాధుర్యపు విశేషాలను కొన్ని అనుభూతి చెందుతూ బిల్వమంగళుడు ఆశ్చర్యముతో పలుకును. భగవంతుని శరీరము అతి మధురము *(మధురం మధురమ్).* ఆతని శ్రీముఖమును దర్శించి తలనాడిస్తూ పలుకుతుండెను. కాని ఆతని శ్రీముఖము అతితర మధురముగా ఉండును*(మధురం మధురం వదనం మధురమ్).* శ్రీకృష్ణుని మందస్మిత ముఖమును ఆస్వాదిస్తూ, తన చూపుడు వ్రేలితో నిర్దేశిస్తూ, శ్వాసపీల్చుతూ పలికెను. మృదుస్మితము అతి మధురమైనది *(మధురం మధురం మధురం మధురమ్).* అది ఏ విధముగా వర్ణింపబడెను? అది మధురమైన సౌగంధమును*(మధు-గంధి)* కలిగి ఉండును. దీనర్థము, ఆతని ముఖామ్బుజము మకరంద రూపమును కలిగి, అందుకు సంబంధించిన సమస్తము మత్తుగా ఉండును. లేక, రాసక్రీడ సమయములో మకరందమును గ్రోలుట చేత

ఆతని శ్రీముఖము కొంత మధుపాన సౌగంధమును కలిగి ఉండెను.

(93)

శృఙ్గారరససర్వస్వం శిఖిపిచ్ఛవిభూషణమ్
అఙ్గీకృతనరాకారమాశ్రయే భువనాశ్రయమ్

శృంగార రసకు సర్వస్వమైనవాడు, శిఖిపింఛమును ఆభరణముగా కలిగినవాడు, నరాకారమును కలిగినవాడు, లోకములకు ఆశ్రయమైనవాడు అయిన శ్రీకృష్ణుని ఆశ్రయించెదను.

వ్యాఖ్యానము

అతడు శ్రీకృష్ణుడు శృంగార రసలో మునిగిపోవుటను చూచి పలుకసాగెను, "రసరాజగుట చేత నేను రసలన్నింటికినీ సర్వస్వమైన శృంగార రసను ఆశ్రయించెదను. "ఏమైనను ఆ రస నిరాకారము కాకుండ ఉండునా?" అది నరాకారమును ధరించి భువనమండలిలోని జీవులందరికి ఆశ్రయమయ్యెను *(భువనం)*, ఇంకను అది నరాకార రూపమును కొనసాగించును. మరొక వివరణలో *'నరాకార'* ముకు బదులుగా *'నవాకార'* ముగా కలదు. ఈ రసనూతన ఆకారమును పొందెను. అనగా ఆతడు రసస్వరూపుడు. "*శృంగారః సఖి మూర్తిమాన్*" గా తెలుప బడెను : "హే సఖీ! శ్రీకృష్ణుడు శృంగారమూర్తి."(గీత–గోవిందము 1.48) ఆ శృంగార రసమూర్తి ఏ విధముగా వర్ణింపబడెను? అది శిఖిపింఛముతో అలంకరింపబడెను.

లేక శ్లోకముకు మరొక అర్థము ఈ క్రింది విధముగా కలదు. శిఖిపింఛముతో అలంకరింపబడిన వానిని నేను ఆశ్రయించెదను. ఆతడు ఏ విధముగా వర్ణింప బడెను? నరాకారమును తన శాశ్వత స్వరూపముగా అంగీకరించెను. అందుకు కారణమేమిటి? *'బ్రహ్మ–విమోహన'* సమయములో తన స్వరూప లీలలను ఉపయోగించి, సమస్త భువనాలకు మరియు వైకుంఠ లోకాలకు ఆశ్రయమిచ్చును. ఆతనిలో మాత్రమే సమస్త లోకాలు ఉత్పన్నమై అదృశ్యమగును, ఆతడు ఈ రకమైన స్వభావమును కలిగి ఉన్నప్పటికినీ, ఆతడు కూడ *'శృంగార రస'* లో పూర్తిగా మునిగే *(సర్వస్వం)* స్వభావమును కలిగి ఉండును. లేక *'శృంగార రస'* సర్వస్వము ఆతనికే చెందును.

(94)

నాద్యాపి పశ్యతి కదాపి నిదర్శనాయ
చిత్తే తథోపనిషదాం సుదృశాం సహస్రమ్

స త్వం చిరాన్నయనయోరనయోః పదవ్యాం
స్వామిన్ కయా ను కృపయా మమ సన్నిధత్సే

స్వామి! సుందర జ్ఞానదృష్టి కలిగిన వేలాది ఉపనిషత్తులు కూడ నేటివరకు ఎన్నడును ఒక్కసారి కూడ నిదర్శనమును చూపుటకు హృదయమున కనగొనలేకుండెను. అట్టి నీవు నా ఈ కన్నుల ఎదుట మిక్కిలి సన్నిహితుడవై ఉంటివి. ఇది ఏ కృపకు ఫలము?

వ్యాఖ్యానము

బిల్వమంగళుడు శ్రీకృష్ణుడు సమీపముకు వచ్చుటతో, ఆతని సాక్షాత్తు దర్శన ఆనందముతో ఉన్మాదుడయ్యెను మరియు ఆశ్చర్యముతో శ్రీకృష్ణుని సంబోధించెను. పూర్వము అతడు శ్రీకృష్ణుని దర్శించుకోదలిచెను. 48వ, శ్లోకములో, "వ్రజస్త్రీల నేత్రాలతో చూడబడువాడు" అని వర్ణించి ఉండెను. "హే స్వామి! గోపికలకు దర్శనమిచ్చు నీవు ఏదో అవ్యాజకృపచే నా నేత్రాలకు సన్నిహితముగా ఉంటివి." 'ను' అనే పదము సందేహమును సూచించును.

"ఇది కూడ పూర్వపు దర్శనముకు వలె తాత్కాలిక దర్శనము కావచ్చును." ఈ విధముగా సవిమర్శ చేసుకొంటూ పలికెను. ఇది ఎక్కువ కాలము నిలిచి ఉండును *(చిరాన్).* అది అప్పుడు దర్శనము *(స్ఫూర్తి)* కాదు. "సత్యము, నేను ఈ విధముగా ఇతరులకు ప్రత్యక్షముగా గోచరించను, కాని నీవు నన్ను ప్రత్యక్షముగా చూడవచ్చును, ఎందుకనగా నీవు వారికి భిన్నము. ఇది ఆశ్చర్యము కలిగిస్తుండెనా?" అని అతడు పలికెను. నా నేత్రాలు దురదృష్టమైనవి *(అనయోః),* ప్రాకృత పురుష దేహముకు చెందిన అవయవము. అట్టి నేత్రాలకు నిన్ను దర్శించుట కష్టము.

"ఏమైనను, నీవు ప్రాకృత దేహముతో ఉన్నచో, కష్టమేమిటి? ఈ 'మాధుర్య రసభావన'తో నన్ను దర్శించు వారెవరికైనను నేను ప్రత్యక్షము కావలెను." బిల్వమంగళుడు తలనాడిస్తూ, *"కైముత్య-న్యాయ"* ముతో పలుకుతుండెను, త్రిభువనాల్లోని వేలాది స్త్రీలు నీ వేణునాదముకు పరవశించి, ఈనాటికినీ వారు నిన్ను సాక్షాత్తుగా దర్శించుకోలేకపోయిరి, వారి హృదయాలలో స్వల్ప 'నిదర్శనము'ను కూడ వారు దర్శింపలేకుండిరి, ఇక నీ సాక్షాత్తు దర్శనమును గూర్చి ఏమి తెలిపేది.

లేక మరొక అర్థము కూడ కలదు. "వారిని ఈ రూపమును దర్శింప నీయుము!" ఏమైనను, నిన్ను దర్శింపదలిచి కఠిన తపస్సు చేసిన సుదృశ్యులైన

వేలాది స్త్రీలు కూడ నిన్ను సాక్షాత్తుగా దర్శించుకోలేరు. నీవు కేవలము అందమైన గోప యువతుల ద్వారా మాత్రమే గోచరింపబడుదువు. అది ఇట్లు సూచిస్తుండెను, "దయచేసి నాకు తెలుపుము, ఏ కృప చేత నీవు నాకు సాక్షాత్తు దర్శనమిస్తుంటివి?"

(95)

కేయం కాన్తిః కేశవ త్వన్ముఖేన్దోః
కోఽ యం వేషః కాపి వాచామభూమిః
సేయం సోయం స్వాదతామంజలిస్తే
భూయో భూయో భూయశస్త్వాం నమామి

శ్రీకృష్ణా! నీ ముఖచంద్ర కాంతి, నీ వేషధారణ అనిర్వచనీయములు? రెండును వాక్కులకు అతీతమైనవే. ఈ కాంతి ఈ అలంకారము నీ ద్వారానే ఆస్వాదింప దగినది. నీ కొరకు అంజలి జోడిస్తుంటిని. నీకు పదేపదే నమస్కరిస్తుంటిని.

వ్యాఖ్యానము

ఆతని ముఖకాంతి మరియు వేషధారణ *(అలంకరణ)* నైపుణ్యతను చూచిన బిల్వమంగళుడు తిరిగి ఆతడిని వర్ణించుటకు ఉత్సాహుడయ్యెను. అతడు ఆశ్చర్యము మరియు సందేహముతో విచారిస్తుండెను – హే కేశవా!(దట్టమైన వంకీలకేశాలను చూఢముగా రచింపబడినవాడా!) చంద్రుని వంటి నీ ముఖ సౌందర్యమేమిటి? ఈ వేషధారణమేమిటి? "పూర్వము నీవు వీటికి సంబంధించి వర్ణించుటను నివారించితివి." ఈ శ్రీముఖము మరియు వేషధారణ వర్ణనాతీతము *(కాపి)*, వాక్కులకు లోబడవు *(వాచామభూమిః)*. అవి కేవలము అనిర్వచనీయములు. లేక శ్రీముఖము అనిర్వచనీయము *(కాపి)* మరియు వేషధారణ వచనాతీతములు *(వాచామభూమిః)*.

"నీవు వాటిని వర్ణింపలేకున్నచో, ఇక నేత్రాలు మరియు మనస్సుతో ఆస్వాదించుము." అది కూడ చేయలేక అతడు సునిశ్చితితో పలుకును. పూర్వపు శ్లోకములో నీ స్వరూప విషయములో చెప్పబడినట్లుగా, నీ శ్రీముఖము కూడ మా నేత్రాలతో చూడబడకుండెను. కేవలము గోపికల నేత్రాలతో మాత్రమే చూడబడుదువు. నీ వేషధారణ కూడ మా నేత్రాలతో చూడబడకుండెను. కేవలము ఒకరు వాటిని ఆస్వాదింపవలెను *(స్వాదతామ్)*. నేను వాటిని స్వయంగా ఆస్వాదింప దలచినందున వాటిని వర్ణింపనవసరము లేదు. కనుక చేతులను జోడించి నేను నీకు అంజలి ఘటిస్తుంటిని. నేను నీకు పదే, పదే, పదే నమస్కరిస్తుంటిని.

లేక భగవంతుని పట్ల లోభముతో, అతడు ఉద్రేకముతో పలుకును. నేను నీకు అంజలి ఘటిస్తుంటిని. నీకు పదే పదే నమస్కరిస్తుంటిని. నీ శ్రీముఖము మరియు వేషధారణ నాలో ఆస్వాదనను కలిగించుగాక! 'మహ్యామ్' (నాకు) అనే పదముకు 'స్వాదతమ్' అనే పదముకు కారణవాచక రూప అర్థమై ఉండవలెను. దానర్థము, "నేను మీ శ్రీముఖమును మరియు వేషధారణను ఆస్వాదించుటకు ఏదైనా చేయుము."

(96)

వదనేన్దువినిర్జితః శశీ
దశధా దేవ పదం ప్రపద్యతే
అధికాం శ్రియమశ్నుతేతరాం
తవ కారుణ్యవిజృమ్భితం కియత్

శ్రీకృష్ణా! నీ ముఖచంద్రునిచే వివర్జితుడైన ఈ చంద్రుడు పది రకాలుగా విభజింపబడి నీ చరణములను సాధించి అధిక శోభను పొందుతుండెను. ఆహా! నీ కరణావిలాసము ఏమి అద్భుతము!

వ్యాఖ్యానము

బిల్వమంగళుడు శ్రీకృష్ణుని వర్ణింపలేక నమస్కరించెను. ఎందుకనగా అతడు గోపికల 'ఉన్మాద' చర్చలను విని ఆనందించెను. శ్రీకృష్ణుని దర్శించుట చేత ఉత్పన్నమైన ఆనందము మరియు ఆతడిని దర్శింపలేనందున ఏర్పడిన దుఃఖము, శ్రీకృష్ణునికి 'కర్ణామృతము'లయ్యెను. బిల్వమంగళుడు మౌనముగా నిలుచుండుటను చూచిన శ్రీకృష్ణుడు అతడిని వినదలచి అతనితో వాదింప నారంభించెను. బిల్వమంగళుని ప్రేమనిష్ఠను స్థాపింప దలచుటకు, అతని ఆంతరంగిక ఆరాధన మరియు తన శ్రీముఖ వర్ణన సామర్థ్యము కొరకు, మరియు అతడు తన ప్రాకృత శరీరమును విడుచుట కొరకు వరమును అందింపదలిచెను. పదిహేడు శ్లోకాలలో బిల్వమంగళుడు శ్రీకృష్ణుని వాదనలను ప్రతిఘటించెను.

మొట్టమొదట శ్రీకృష్ణుడు ఇట్లు పలికెను, "ఓ లీలాశుకా! చంద్రుడు మరియు పద్మముతో పోల్చి నా ముఖమును ఎందుకు వర్ణింపరాదు?" ఆ పలుకులకు క్షణమాలోచించి, బిల్వమంగళుడు బదులిచ్చును. పదాలను అనుచితమైనవిగా భావించి, అతడు శ్రీకృష్ణుని పాదపద్మాలపై దృష్టి సారించి, 'కైముత్య న్యాయం' మరియు 'ప్రజ్ఞ'తో ప్రథమ శ్లోకములోకి వలె భగవంతుని నఖములను సూచిస్తూ

పలికెను : "ఓ దేవా! శ్రీకృష్ణుని ముఖచంద్రము ఉదయించుటతో చంద్రుడు తాను పరాజయము పొందినట్లుగా భావిస్తూ, నిర్మలముగా మరియు నిరంతర జాజ్వల్య మానముగా ప్రకాశిస్తూ, మీ నఖరూపములో, అది తనను పది విభాగాలుగా విభజించుకొని మీ పాదాలను సేవిస్తుండెను." భగవంతుని సంబోధనా విభక్తికి బదులుగా *'దేవ'* అనే పదము (భగవంతుని పాదాలు) సంయోగములో భాగముగా కూడ గ్రహింపవచ్చును.

"చాలా బాగుంది! అపుడు ఆ నఖములను చంద్రులుగా వర్ణించుము." లేదు, లేదు, నీ కారుణ్యముతో, నీ పాదాలు నిరంతరము అనేక అధిక గుణాలను *(అధికాం శ్రియమ్)* పొందును. నీ నఖచంద్రులకు మరియు చంద్రునికి నడుమ గొప్ప భేదము కలదు. నీ నఖములు దోషరహితములు మరియు చంద్రుడు దోషాలను కలిగి ఉండును. ఆ నీ పాదాలను నేను పొందగలుగుట నీ కారుణ్యము. నీ నఖములు నిండు చంద్రునితో పోల్చుటకు ఏ మాత్రము తగదు.

(97)

తత్త్వన్ముఖం కథమివామ్బుజతుల్యకక్షం
వాచామవాచి నను పర్వణి పర్వణీన్దోః
తత్కిం బ్రువే కిమపరం భువనైకకాన్త-
వేణు త్వదాననమనేన సమం ను యత్స్యాత్

శ్రీకృష్ణా! అనిర్వచనీయమైన నీ శ్రీముఖము పద్మముతో ఎన్నటికినీ సమానము కాదు. ప్రతి అమావాస్య యందును క్షీణించు చంద్రునితోను సమానము కాదు. త్రిభువనాలలో అద్వితీయమైన వేణువు కలిగిన నీ శ్రీముఖముతో సమానమైన ముఖము ఎక్కడ ఉండును?

వ్యాఖ్యానము

"హే! నీవు బాలుడవు! ఈ విధముగా చెప్పబడెను, *'ఏకో హి దోషో గుణ-సన్నిపాతే, నిమజ్జతీన్దోః కిరణేష్వివాఙ్కః'* – 'చంద్రునిలోని మచ్చలు దాని కిరణ కాంతిలో మునిగి పోవునట్లుగానే, ఒక దోషము దానితో గల సద్గుణ సంబంధము చేత అది అందులో కలిసిపోవును'(కుమార సంభవ 1.3). ఏమైనను, నా వదనమును చంద్రునితో పోల్చి ఎందుకు వర్ణింపరాదు?"

బిల్వమంగళుడు ప్రజ్ఞను ఉపయోగించి ఆతనితో వాదింపసాగెను. మీ

శ్రీముఖవర్ణనకు*(తత్)*, పద్మము ఎట్లు సమానమగును*(తుల్య-కక్ష్యం)*? "పద్మములోని దోషమేమిటి?" చంద్రుని మరోవిధముగా దూషిస్తూ పద్మమును మరింతగా దూషించెను. క్షీణచంద్రుని ప్రతిదశ క్షీణతను*(అవాచి)* ఉత్పన్నము చేయును. అట్టి పదాలను ప్రయోగించి పోల్చినచో అదే జరుగును. దాని నశింపబడు అమంగళకర స్వభావము చేత, శ్రీకృష్ణునికి సంబంధించి చంద్రుని సంబంధించి చర్చించుటకు తగినట్టిది. చంద్రుడు క్షీణించు స్థితిని కలిగి ఉన్నచో, చంద్రుని చేత తన్నబడి(మిక్కిలి నిమ్నస్థితి), తిరస్కరింపబడిన పద్మముతో మీ శ్రీముఖము ఎలా పోల్చదగును?

"ఒకవేళ చంద్రుడిని నా వదనముతో పోల్చుటకు తగదని అంగీకరించినచో, నా ముఖమును వర్ణించుటకు మరొక ముఖచంద్రముతో పోల్చుము." బిల్వమంగళుడు క్షణకాలము యోచించి ఇట్లు పలికెను, "అయ్యో! నీ వ్రజ స్వరూపముకు భిన్నమైన(భగవానుని) ఇతర ముఖమును*(అపరం)* గూర్చి నీవు పలుకుతుంటివా? హే స్వామి! మీ ముఖము ఇతర మరొక ముఖముతో*(అనేక)* సమానమని నేను ఎలా పోల్చిచెప్పగలను? నేను అట్లు ఎట్లు చెప్పగలను? నేను అట్లు చెప్పలేను."

"ఎందుకు ఆందోళన చెందుదువు? ఆ ముఖము ఈ ముఖము ఒకటే. అట్టి భేదముకు కారణమేమిటి?" బిల్వమంగళుడు తన హృదయములో అనేక కారణాలను యోచిస్తూ, శ్రీకృష్ణుని వాదలన్నింటిని నశింపజేయుటకు ఒక కారణమును తెలియ జేసెను. నీ శ్రీముఖము సమస్త భువనాలకు ప్రీతికరమైన ఒక వేణువును కలిగి ఉండును. ఇతరులకు ఆ దివ్యమాధుర్యము లేదు. నేనేమి చేయగలను?

మరొక అర్థము ఈ క్రింది విధముగా కలదు. నీ ముఖము ఏదో పద్మముతో లేక చంద్రునితో*(అనేనా)* సమానమని నేను*(కిం బ్రువే)* ఎలా చెప్పగలను? అందమైన శ్రీముఖము కలిగిన నీవు ఇతర మరో విషయము*(అపరం)* గూర్చి చర్చిస్తుంటివా? జగత్తుకంతటికినీ మిక్కిలి ప్రియమైన వేణువు నీ శ్రీముఖమును ధరించి ఉండెను. కనుక నేను నీ ముఖమును పద్మముతో లేక చంద్రునితో సమానమని ఎలా చెప్ప గలను? ఎవరైనా *'అపరం'* అనే పదముకు అన్య అర్థమును సమకూర్చినచో (ఉదా, *'అపరం'* అనగా సాటిలేనిదని అర్థము కావచ్చును), అప్పుడు *'భువనైక-కాంత-వేణు"* అనే పదవిశేష పదమును సవరించుట వ్యర్థమగును.

దర్శే దర్శే క్షయీ చన్ద్రస్తేనాప్యర్థితమమ్బుజమ్
నిర్వేణూన్యపరాస్యాని కేన తుల్యం త్వదాననమ్

"ప్రతి వీక్షణతో, చంద్రుడు క్షీణిస్తూనే ఉండును మరియు పద్మము వాడిపోతుండును. ఇతర ముఖములతో మీ శ్రీముఖము సమానమని ఎట్లు వర్ణింపబడును?" (వ్యాఖ్యాత కూర్పు)

(98)

శుశ్రూషసే శృణు యది ప్రణిధానపూర్వం
పూర్వైరపూర్వకవిభిర్న కటాక్షితం యత్
నీరాజనక్రమధురాం భవదాననేన్దోః
నిర్వ్యాజమర్హతి చిరాయ శశిప్రదీపః

శ్రీకృష్ణా! ప్రాచీనులైన మహాకవుల చేత గమనింపబడని విషయమును వినదలచినచో శ్రద్ధగా వినుము. ఈ చంద్రుడను దీపము నీ శ్రీముఖము చుట్టూ క్రమానుసారముగా నీరాజనముగా త్రిప్పుటకు మాత్రమే తగి ఉండెను. ఇందులో కపటమేది లేదు.

వ్యాఖ్యానము

"అలాగైనచో, కవులు నా మందస్మిత ముఖమును మరియు ఇతర గుణ లక్షణాలను ఆ విధముగా పోల్చుతూ ఎందుకు వర్ణించుదురు? నీవు నన్ను ఎందుకు ఆ విధముగా వర్ణింపలేవు?" రెండు శ్లోకాలలో బిల్వమంగళుడు గర్వము మరియు పరిహాసముతో పలికెను.

ఓ విదగ్ధ శేఖరా! నీవు వినదలచినచో, ప్రాచీన, అపూర్వకవులు శ్రద్ధా విషయా లైనప్పటికినీ వారు చూడనట్టి దానిని*(కటాక్షితమ్)* వినుము. లేక బిల్వమంగళుడు పరిహాసముగా శ్రద్ధగా వినుము అని పలికెను. సావధానుడవై వినుము! అది ఏమిటి? చంద్రుడు ఒక దీపముగా, నీ ముఖచంద్రునికి క్రమ పద్ధతిగా ఆరతినిచ్చుటలో శ్రద్ధతో బాధ్యత వహింపవలెను. అనగా చంద్రుడు అనే దీపమును ఆరతి ఇచ్చుటకు వినియోగించి పిమ్మట దూరముగా విసిరివేయవలెను.

(99)

అఖణ్డనిర్వాణరసప్రవాహై-
ర్విఖణ్డితశేషరసాన్తరాణి
ఆయన్త్రితోద్వాన్తసుధార్ణవాని
జయన్తి శీతాని తవ స్మితాని

కృష్ణా! అఖండ పరమానందరస ప్రవాహముచే ఇతరములైన సమస్త రసలు ఖండింపబడినవి. ఆ అఖండ రస ప్రవాహము చేత ఇతరములైన ప్రాకృత సుధా సాగరములను తిరస్కరించి శీతలములైన నీ మృదుమధుర స్మితములు సహజముగనే జయించి వర్తించు గాక!

వ్యాఖ్యానము

అంతేకాకుండ, మీ మందస్మితములు సమస్త సామ్యములను జయిస్తూ సర్వోత్కర్షణ*(జయతి)*తో నిలిచి ఉండును. ఆ మందస్మితము లేమిటి? అవి మిక్కిలి శీతలములు*(శీతాని)*, సహజ సుధారససాగరములు ఉత్పన్నములై*(అఖండ నిర్వాణ)* *'రస'* పరమానంద ప్రవాహాలను కలిగి, అంతటా వ్యాపించి అపరిమితమైన ఇతర *'రస'* లన్నింటిని అధిగమించును. అనగా ఆ మందస్మితములు శీతలములై, మధురములై ఆనందకర *'రస'* కు పరిపూర్ణత్వము అని అర్థము.

(100)

కామం సన్తు సహస్రశః కతిపయే సారస్యధౌరేయకాః
కామం వా కమనీయతాపరిమలస్వారాజ్యబద్ధవ్రతాః
నైవైవం వివదామహే న చ వయం దేవ ప్రియం బ్రూమహే
యత్సత్యం రమణీయతాపరిణతిస్త్వయ్యేవపారం గతా

దేవా! సరసత్వ భారమును వహించువారు, ఎందరో లేక కొందరో ఉండిన ఉండ వచ్చును; అట్లే సుందరులు ఎందరో లేక కొందరు గాని ఉండిన ఉండవచ్చును. ఈ విషయమున మేము వివాదపడుట లేదు. నీకు ప్రియమైన పలుకులను గూడ పలుకుట లేదు. సత్యము చెబుతుంటిమి. నీ యందే సౌందర్య పరాకాష్ట కలదు.

వ్యాఖ్యానము

"అత్యద్భుతమైన, మనోహరమైన మాధుర్యము కలిగిన వ్యక్తులు అనేకము ఉందురు. నీవు ఎందుకు వారిని తిరస్కరించి నాతో వాదిస్తుంటివి. మీ అభిప్రాయాలను స్థాపించు మీ సొంత వాక్యలను అతిశయోక్తితో ప్రశంసించితిరి." బిల్వమంగళుడు వినయముతో, ఇతర సుందర వ్యక్తులను తిరస్కరిస్తూ ఆతనికి బదులిచ్చెను.

"హే దేవా! గొప్ప సారస్వత సౌందర్య భారమును*(సారస్య-ధౌరేయకాః)* వహిస్తున్నట్టి వ్యక్తులు వేలాదిగా ఉండవచ్చును. వారిలో కొందరు సౌందర్యము

యొక్క సౌగంధపు ఐశ్వర్యముతో బద్ధులై ఉండవచ్చును. మీ విషయములో, మేము అట్లు జరగదని వివాదపడుట లేదు. అట్లే నీకు లేనట్టి గుణాలను ఆపాదించి నిన్ను స్తుతించము. కాని మేము సత్యము పలుకుతుంటిమి. ఎందుకనగా సౌందర్య పరాకాష్ట మీలో మాత్రమే కలదు. ఎందుకనగా ఇది మీ స్వభావము యొక్క వాస్తవ ప్రకటన, ఇది ఏమాత్రము వివాదము లేక స్తుతి కానేరదు."

(101)

గలద్వ్రీడా లోలా మదనవినతా గోపవనితా
మదస్ఫీతం వీతం కిమపి మధురా చాపలధురా
సముజ్జృమ్భా గుమ్ఫా మధురిమకిరాం మాదృశగిరాం
త్వయి స్థానే యాతే దధతి చపలం జన్మ సఫలమ్

శ్రీకృష్ణదేవా! నీవు లక్ష్యమగుట చేత , మన్మథావేశమున అధిక ప్రేమగల గోపవనితలు నిన్ను పొందవలెనను తృష్ణతో సిగ్గును విడిచిరి. నవయవ్వనము ఉదయించుట చేత అనిర్వచనీయమైన బాల్యము వెనుకబడినది. మధురమైన చాంచల్యము అనిర్వచనీయము. మాధుర్యాధికవితా గుణములతో కూడిన మా వంటి వారి వాక్కుల కూర్పుల విజృంభణము నా జన్మము నీకు స్తోత్రస్థానమగుటచే సాఫల్యతను పొందుతుండెను.

వ్యాఖ్యానము

పైగా నేను వర్ణించని కొన్ని విషయాలు కలవు. ఏమైనను ఇప్పుడు నా కవితా ప్రతిభ సాఫల్యతమును సాధించెను. బిల్వమంగళుడు హర్షముతో పలుకుతుండెను. నా వాక్కుల కూర్పులు*(గుంఫా)*, నా ప్రార్థనలు, నీకు స్తుతి స్థానమగుట చేత నా జన్మను సార్థకత*(స్థానే)* చేయుము. కొన్నిసార్లు *'యాతే'* కు బదులుగా, *'జాతే'* (ఉండుట) అనే పదము కనిపించును. అన్ని ఉత్తమ వస్తువులలోకి మిమ్మల్ని ఆశ్రయించుటయే నా వాక్కుల వాస్తవ సాఫల్యత. వాక్కులతో సాధించిన గొప్పదనమేమిటి? వాక్కుల కూర్పు మాధుర్యము*(మధురిమ-కిరాం)* తో వెదజల్లబడి ఉండెను. అవి మాధుర్యాధి కవితాగుణాలతో నిండి ఉండెను. కూర్పుల పూమాలలు పూర్తిగా విస్తరింపబడి ఉండెను*(సముజ్జృంభా)*. భౌతిక గుణవర్ణనల చేత గతములో నా పదాలు పరిమితము చేయబడెను. మీ అనంతమైన సహజగుణాలను వర్ణించుట చేత ఇపుడు నావాక్కుల కూర్పుల పూమాలలు వికసిస్తుండెను. నా జన్మము ఎట్టిది? ఇది తాత్కాలికమైనది *(చపలం)*. పూర్వము ఇది తాత్కాలికమైనందున వ్యర్థమైనది.

గోపికలను సమీపములో చూచిన ఆతడు ప్రగల్భాలు పలుకసాగెను. నా వాక్కుల కూర్పుల పూమాలలు అధమములు కావు. అవి నాజన్మకు సాఫల్యతను చేకూర్చెను. అదేవిధముగా శ్రీమద్భాగవతములో కూడ ఇట్లు చెప్పబడెను :

ఏతాః పరం తనుభృతో భువి గోపవధ్వో
గోవిన్ద ఏవ నిఖిలాత్మని రూఢభావాః
వాంఛన్తి యద్భవభియో మునయో వయం చ
కిం బ్రహ్మజన్మభిరనన్తకథారసస్య

"గోవిందుని పట్ల అనన్యమైన ప్రేమను పొందినందున ధరణి పైన గల సమస్త జనులలో ఈ గోపికలే నిజమునకు జన్మను సార్థకము చేసుకొనిరి. భవభీతులగు మహామునులు, మేము కూడ వారికున్నట్టి విశుద్ధ ప్రేమకు ఆశపడుదుము. అనంతుడైన దేవాదిదేవుని కథలను రుచి చూచిన వానికి, ఉత్తమ బ్రాహ్మణ జన్మతో గాని లేక బ్రహ్మ వంటి జన్మతో గాని అవసరమేముండును?"

(శ్రీమద్భాగవతము 10.47.58)

"వ్రజస్త్రీలు కూడ ఉత్తమ పతులను కలిగి ఉండుట చేత జన్మలు సఫలమయ్యెను." లేదు, అది అట్లు కాదు. పూర్వము నిన్ను పొందలేకపోవుటతో వారు దేహత్యాగము చేయదలచుటతో, వారు కేవలము తాత్కాలిక జన్మలను మాత్రమే కలిగి ఉండిరి. వారిలో కొందరు, రాసక్రీడ ఆరంభ సమయములో మిమ్ములను దర్శించి సఫలీకృతులైరి. వారి గుణములు వివరింపబడెను. వారు మీ పై ప్రేమ చేత వినమ్రులు*(మదన–వినతా).* దీనర్థము వారు ప్రేమలో పూర్తిగా మునిగిపోయిరి, కామములో కాదు. *"ప్రేమైవ గోప–రామాణం కామ ఇత్యగమత్ ప్రథామ్"*: "గోపికల యొక్క 'కామ–రూప–భక్తి' కేవలము ప్రేమగా ప్రసిద్ధి చెందెను." ('భక్తిరసామృత సింధువు'1.2.285) వారు మిమ్ములను పొందుటకు చంచలము లేక తృష్ణులైరి*(లోలా).* వారు లోకుల దృష్టిలో నిర్లజ్జులైరి*(గలద్–వ్రీడాః).*

శ్రీకృష్ణుని కైశోర మాధుర్యమును వీక్షించి, శ్వాసపీల్చుతూ, *'ఇదమ్–వయస్'* (అతని వయస్సు) అని చెప్పదలచి, ఆతని మాధుర్యమును దర్శించి స్తంభించుకు పోయి, గద్గద స్వరముతో *'ఇదం కిమపి'*(ఇది విశేషమైనది) అని పలికెను. శ్రీకృష్ణుడు *'కైశోర'* వయస్సును చేరుకొనుటతో ఆ వయస్సు సఫలమయ్యెను. *'వీతం'* అనగా ఆతని బాల్యలక్షణాలు దాదాపు అంతరించిపోయెను. *'స్ఫీతమ్'* అనగా ఆతని నూతన యవ్వనము మరియు ప్రేమ మదతో కైశోర వయస్సు లక్షణాలతో ప్రఫుల్లితుడయ్యెను.

"కానీ, ఈ ప్రపంచము మరియు ఇతర స్వర్గలోకాలలోని జనుల ఏ వయస్సు సఫలమగును." లేదు, ఇతరుల 'కైశోర' వయస్సులో అది అట్లు జరుగదు. పూర్వము 'కైశోర' వయస్సులు వ్యర్థములు. ఎందుకనగా అవి రాసక్రీడ మరియు కుంజలీలలను సలుపలేవు, మిగితా సమస్తము తాత్కాలికము.

సోఽ పి కైశోరక-మయో మానయన్ మధుసూదనః
రేమే స్త్రీ-రత్న-కూటస్థః

"శ్రీకృష్ణుడు, కైశోర వయస్సును గౌరవిస్తూ, ఉత్తమ స్త్రీల నడుమ నిలుచుని ఆనందించెను."(విష్ణుపురాణము 5.13.60)

వాచా సుచితశర్వరీరతి కలాప్రాగ్లభయా రాధికాం
వ్రీడా కుంచితలోచనాం విరచయన్నగ్రే సఖినామసౌ
త ద్వక్షోరుహచిత్ర కేలిమకరీ పాణ్డిత్య పారం గతః
కైశోరం సఫలీ కరోతి కలయన్ కుంజే విహారం హరిః

"శ్రీకృష్ణుడు శ్రీరాధను సిగ్గుతో తల ద్రించుకొనునట్లుగా చేసెను, ఆతడు ఆమె స్నేహితుల ఎదుట వారి గతరాత్రి క్రీడలను నిర్భయముగా వివరించెను. అట్టి అవకాశమును సద్వినియోగ పరచుకొంటూ, ఆమె యెదపై 'మకారిక' చిత్రాలను నేర్పుగా రచించి తన నైపుణ్యమును ప్రదర్శించెను. ఈ విధముగా శ్రీకృష్ణుడు కుంజములలో క్రీడలు సలిపెను. కైశోర వయస్సును సఫలము చేసెను."

(భక్తిరసామృత సింధువు 2.1.231)

శ్రీకృష్ణుని వేగవంతమైన నృత్యగతులను దర్శించిన బిల్వమంగళుడు ఆతడిని మిక్కిలి ఉత్సాహవంతుడు మరియు చంచలుడు*(చాపల-దురా)* అని పలికెను. ఈ విధముగా చంచలత సాఫల్యతను సాధించెను.

"ఏమైనను మెరుపు, మనస్సు మరియు పవనాలు కూడ మిక్కిలి వేగవంతములు మరియు చంచలములు." లేదు, ఆతని కదలికలు మధురమైనవి *(మధురా)*. ఆతడు అసంఖ్యాక గోపికల ప్రక్కన ఏక శరీరముతో స్థితుడై మిక్కిలి మనోహరముగా ఉండెను.

అఘహర తవ వీర్య-ప్రోషితాశేష-చిన్తాః
పరిహృత-గృహ-వాస్తు-ద్వార-బంధానుబద్ధాః
నిజ-నిజమిహ రాత్రౌ ప్రాంగనం శోభయన్తః
సుఖమవిచలద్-అంగాః శేరతే పశ్య గోపాః

"ఓ అఘాహారా! చూడుము! మీ వీర్యలీలలను స్మరిస్తూ, నిశ్చింతులై గోపాలకులు తమ గృహద్వార బంధాలను బిగించుటను మాని, రాత్రిళ్ళు తమ గృహ ప్రాంగణములో ఎట్టి చలనము లేకుండ సుఖముగా నిద్రింపసాగిరి."

(భక్తిరసామృత సింధువు 2.4.174)

ఇప్పుడు అట్టి చపలత*(చాపల)* సాఫల్యతను సాధించెను. ఎందుకనగా ఇదివరకు ఈ రకమైన చర్య అనుభూతిలోకి రాలేదు. నీ 'కైశోర' వయస్సు చంచలత కేంద్రముగా, సుఖవస్తువుగా ఉన్నందున, నా వాక్కుల కూర్పుల మాలలు మాత్రమే కాకుండ గోపస్త్రీలు కూడ నీ స్వరూప దర్శనము చేత సాఫల్యతను సాధించిరి.

(102)

భువనం భవనం విలాసినీ శ్రీ-
స్తనయస్తామరసాసనః స్మరశ్చ
పరిచారపరమ్పరాః సురేన్ద్రా-
స్తదపి త్వచ్చరితం విభో విచిత్రమ్

కృష్ణా! ఈ జగత్తు నీకు నివాసగృహము, లక్ష్మీదేవి నీ పత్ని, బ్రహ్మ మరియు మన్మథుడు నీ కుమారులు, దేవేంద్రాదులు పరిచారకులు. అయినను నీ నడవడి అత్యద్భుతమైనది.

వ్యాఖ్యానము

భావోద్భావిత-హర్షేర్ష్యా-ప్రౌఢి-దైన్యార్తి-మిశ్రితమ్
పునః స తద్వచః శ్రోతుం కౌతుకీ తమవాదయత్

"శ్రీకృష్ణుడు అతని పలుకులను వినదలచి ఆత్రుతతో, హర్షము, క్రోధము, గర్వము, దైన్య, ఆర్థి వంటి మిశ్రిత భావములు ఉద్భవించిన బిల్వమంగళునితో తిరిగి పలికెను."(వ్యాఖ్యాతల శ్లోకము)

"ఈశ్వరః సర్వ-భూతానాం హృద్దేశే" : "భగవానుడు జీవులందరి హృదయాలలో నెలకొని ఉండెను."(భ.గీ. 18.61) ఇట్టి పదాలతో భగవద్గీత వంటి గ్రంథాలలో భజింపబడిన భగవంతుని మీరు ఎందుకు త్యజించుదురు. నన్ను ఆశ్రయించుటకు బదులుగా నన్ను సర్వోన్నత పురుషునిగా స్తుతించుదురా?" భావవివశత మరియు ఆత్మన్యూనత భావనతో బిల్వమంగళుడు చేతులనాడిస్తూ పలుకసాగెను.

హే *విభోః!* నీవే అవతారము లన్నింటికినీ*(విభోః)* మూలము! మీ కార్యకలాపాలలో, మీరు భువనమును మీ భవనముగా*(భవనమ్)* సర్వాంతర్యామిగా ఆశ్రయించెదవు. కాని*(తత్)* నేత్రామృతమైన మీ లీలలు*(త్వచ్చరితం)* ప్రత్యక్షముగా గ్రహింపబడును, సర్వాంతర్యామి వంటి అద్భుత లీలల కంటెను ఉన్నతములు *(విచిత్రమ్)*, శక్తిప్రదర్శనను కలిగినట్టివి, అవి మాకు మాత్రమే దృశ్యమానమగును. లేక, మరోఅర్థము ఈ క్రింది విధముగా కలదు. జాబితా చేయబడిన మీ కార్యకలాపాలు అద్భుతములుగా లేవని ఎవరు వాదించెదరు? ఆ లీలలు వాస్తవముగా*(అపి)* అద్భుతములు. *'అపి'* అనగా *'ఏవ'(సముచితం)*. శ్లోకములోని ఇతర అంశాలను కూడ అదేవిధముగా పరిగణింపవలెను.

"అలాగైనచో, విష్ణువు, వామనుడు, అజిత మరియు ఇతర అవతారాలలో భగవంతుని శక్తులు అనేకము స్పష్టముగా ప్రదర్శితమగును (కేవలము ఊహాగానాలు కాదు). ఆ రూపాలను పూజించుము." ఆతడు నవ్వుతూ స్పందించును. ఆ లీలల్లో, ఇంద్రుడు మరియు ఇతరులందరూ అనుచరులు*(పరిచార–పరంపరాః)*. కాని శక్తి మరియు మాధుర్యముతో నిండిన మీ లీలలనేవి, దేవతలను రక్షించుటకు యుద్ధ లీలలను కలిగి ఉన్నట్టి అవతారముల యొక్క ఆశ్చర్యకరమైన లీలల కంటెను మిక్కిలి అద్భుతములు*(విచిత్రమ్)*.

"ఏమైనను,'గర్భోదక–శాయి' విష్ణువు వంటి యుద్ధవిముఖుడు కూడ లీలలను రచిస్తుండెను." బిల్వమంగళుడు నేలను చూస్తూ బదులిచ్చును. ఆ లీలల్లో, బ్రహ్మ *(తామరస–ఆసనః)* ఆతని సంతానము. *'మధుర–రస'* తో నిండిన నీ లీలలు, సృష్టి లీలలకు సంబంధించిన అత్యద్భుతమైన లీలల కంటెను అతి అతి సర్వోత్తమములు.

"నీవు *'మధుర–భక్తి'* ని ఆస్వాదించు భక్తుడవు. ఏమైనను ఆధ్యాత్మిక జగత్తుకు ప్రభువుయైన లక్ష్మీనాథుని పూజించుము." బిల్వమంగళుడు తన కనుబొమ్మలను పైకెత్తి బదులిచ్చును. ఆ లీలల్లో ఒక లక్ష్మీదేవి మాత్రమే రమించునది. *'మధుర రస'* తో నిండిన విష్ణువు మరియు లక్ష్మీదేవికి సంబంధించిన అత్యంత ఆశ్చర్యకరమైన లీలల కంటెను మీ లీలల్లో కోట్లాది సహచరిణులతో కూడి సలుపు లీలలు అతి, అతి, అతి సర్వోత్తమ తరములు.

"అలాగైనచో, రుక్మిణి మరియు ఇతర రాణులతో రమించు నన్ను మాత్రమే పూజించుము." బిల్వమంగళుడు తలనాడిస్తూ బదులిచ్చును. ఆ లీలల్లో ప్రద్యుమ్నుడు *(స్మర)* ఆతని పుత్రుడు. *'చ'* అనే పదము సాంబ మరియు ఇతర కుమారులను సూచించును. అనేక నృత్యసమూహాలు, వివాహిత స్త్రీలతో కూడిన నీ రాసనృత్యము

అనేకమంది రాణులతో, ప్రతిఒక్కరికినీ పదిమంది పుత్రులు కలిగిన వారితో అతి సర్వాద్భుతమైన లీలల కంటెను అతి సర్వోత్తములు. నేను ఆ ఈ స్వరూపమును మాత్రమే సేవించెదను.

బహూని త్వచ్చరితాని చిత్రాణ్యేవ తథాప్యదః
మత్సేవ్యం మధురైశ్వర్యరూప కేలిభిరుత్తమమ్

"మీ అద్భుత లీలలు అనంతము. కనుక నేను మాధుర్యము మరియు ఐశ్వర్యముతో కూడిన లీలలతో గల సర్వోన్నత వస్తువును మాత్రమే సేవించెదను."(వ్యాఖ్యాతల శ్లోకము)

(103)

దేవస్త్రిలోకీసౌభాగ్యకస్తూరీమకరాఙ్కురః
జీయాద్వ్రజాఙ్గనానఙ్గకేలిలాలితవిభ్రమః

ముల్లోకముల సౌభాగ్యమును సూచించు కస్తూరీ మకరాంకురాలను కలిగినవాడు, గోపికల మన్మథక్రీడల చేత సంవర్ధితములైన విలాసములు కలిగినవాడు అయిన శ్రీకృష్ణుడు సర్వోత్తముడై వర్థిల్లు గాక!

వ్యాఖ్యానము

"వ్రజలీలలు నీకు మిక్కిలి ప్రీతికరములని నేనెరుగుదును. అది ఉత్తమము. ఏమైనను బాల్య, పౌగంధ లీలలు కూడ కలవు." ఈ సగ వాక్యమును విని, అతడు సంభ్రమముతో, తన చూపుడు వ్రేలితో నిర్దేశిస్తూ, ప్రజ్ఞతో కూడి పలుకును. రాసక్రీడ*(దేవః)*లో లీనమైన ఈ కిశోరశేఖరుడు అన్నింటికి*(జీయాత్)* పైన శాశ్వతముగా విరాజమానుడై ఉండుగాక! ఇక నాకు ఇతర అన్యమైన వాటితో ఉపయోగమేమిటి?

"ఓ ఆ కైశోర లీలలు నీకు మిక్కిలి ప్రీతికరములు. అది అత్యుత్తమము. ఏమైనను, ఆ సమయములో కూడ గోచరణాది లీలలు కలవు." అతడు తన కనుబొమ్మలను పైకెత్తి పలికెను. నీవు లీలలు*(విభ్రమః)* చేస్తుందువు, అవి వ్రజస్త్రీలలో మన్మథకేళిల ద్వారా పెంపొంది మధురముగా*(లాలిత)* చేయబడెను. అది నీ స్వభావము.

"నేను అట్లు మిక్కిలి దుర్లభముగా దర్శనమిస్తుందును. నీవు కూడ ఇట్లు తెలిపితివి :

'ఈ విశ్వములోని వేలాది సుందరీమణులు మరియు ఉపనిషత్తులు కూడ తమ హృదయాలలో మిమ్ము స్వల్పముగా ఈరోజు వరకు కూడ దర్శింపలేదు.'" (శ్లో,94)

అది సత్యము. మీరు కస్తూరీకతో రచించిన మకరిగాపత్రరచనల చిహ్నములు నాకు మాత్రమే కాకుండ త్రిభువనాలకు కూడ మంగళమును సూచించును. మీరు శ్రీరాధ శరీరము పై ఈ చిత్ర రచనలను రచించినందున, నీవు ఆ రచనల చేత ఆమె శరీరముపై చిహ్నాలుగా మారుదువు(మీరు ఆమెకు విధేయులవుదురు). ఆమె కరుణ మిమ్ములను పొందుటను మాకు సులభతరము చేయును.

(104)

ప్రేమదం చ మే కామదం చ మే
వేదనం చ మే వైభవం చ మే
జీవనం చ మే జీవితం చ మే
దైవతం చ మే దేవ నాపరమ్

కృష్ణా! నీవే నా సర్వస్వము. నీవే నాకు ప్రేమను ఒసగువాడవు, నీవే నా కోరికలను నేరవేర్చువాడవు. నీవే నాకు జ్ఞానమును బోధించువాడవు, నీవే నా ఐశ్వర్యము. నీవే నా ప్రాణము, నా జీవితము, నా దేవతవు. నేను నిన్ను తప్ప మరొకరిని ఎరుగను.

వ్యాఖ్యానము

బిల్వమంగళుడు తన ఆశ్చర్యమును నియంత్రిస్తూ, సంభ్రమము, దైన్యతతో పలికెను, ఏమి పలుక వాంఛింపని శ్రీకృష్ణుడు మందస్మితముతో మౌనముగా నిలుచుండెను. "హే దేవా! నీవు మాకు ఆశ్రయింపదగిన 'దైవతము'." కిశోర శేఖరుడైన నిన్ను మించిన*(చ)* అన్యమైన వ్యక్తి*(అపరం)* లేనే లేదు*(న)*.

శ్రీకృష్ణుని సూచిస్తూ, "అందుకు కారణమేమిటి?" అని పలుకుతుండెను. "ఆతడు నాకు ప్రేమను ప్రసాదించును. ఇతరులు ఎవరును అట్లు చేయలేరు."(దీనిని గ్రహింపవలెను.) ఇతర పదబంధాలకు కూడ అదే పద్ధతిని అనుసరింపవలెను. నీవు మాత్రమే నాకు *'ప్రేమ'*ను ప్రసాదించువాడవు. అదే నిన్ను పొందుటకు కారణము.

"నేను కూడ *'కౌమార'* మరియు *'పౌగండ'* లీలల్లో నెలకొని ఉంటిని. ఆ

రూపాలలో కూడ నేను ప్రేమను ప్రసాదించెదను. ఆ విధముగా నేను ఆ రూపముల ద్వారా పొందబడుదును.” నీవు నాకు *‘కామ-రూప-ప్రేమ’(కామదం)*ను ప్రసాదించుము. నీవు మాత్రమే ఆ*‘మధుర-ప్రేమ’*ను ప్రసాదింపగలవు. కైశోర స్వరూపము *‘భావ’*ముకు సంబంధించినందున నేను ఇతరులెవరినీ ఆశ్రయించను. అంతేకాకుండ, ఆ విధానముకు*(వేదనం)* మీరే శిక్షాగురువు. *వేదనం, ‘వేద్’* అనే ధాతువు నుండి *‘అనా’* అనే అనుబంధముతో ఏర్పడెను, అనగా జ్ఞానమును గ్రహించువాడు, బోధించువాడు. ఇది మొదటి శ్లోకములో చెప్పబడెను, “మీరు నా శిక్షా-గురువు.” మరొక అర్థము కూడ కలదు, “ఓ మూర్ఖుడా! భక్తి ద్వారా నీవు ఆత్మజ్ఞానమును సాధించెదవు. అప్పుడు నీకు మోక్షము లభించును. అది నీ ఆకాంక్షగా ఉండవలెను.” నీవు మాత్రమే నా జ్ఞానము*(వేదనమ్)*.

“నీవు శుద్ధభక్తిని ఆచరిస్తున్నందున, నీవు జ్ఞాన అనాదరణకు అనుమతింప బడుదువు. కాని నీవు కనీసము వైకుంఠ సంపత్తి కొరకైనను ప్రార్థింపవలెను.” నీవు మాత్రమే సమస్త సంపత్తి, వైభవముల*(వైభవం)* గూర్చి ఎందుకు చర్చింప వలెను? అది లేకున్నను, జనులు జీవించుదురు. కాని నీవు లేనిచో నేను జీవింప లేను. నీవు నా జీవితముకు మూలము.” *‘జీవనం’* అనగా ‘జీవితమిచ్చేది’. నీవు నా జీవితమూలము. “జీవిత మూలమును గూర్చి ఎందుకు చర్చించుట?” నీవే నా జీవితము. ఇతరమైనదేది కాదు. “ఇతర బోధనలను బోధించి నన్ను నిర్లక్ష్యపరచ దలిచితివా?” అనేది బిల్వమంగళుని భావన.

(105)

మాధుర్యేణ వివర్ధన్తాం వాచో నస్తవ వైభవే
చాపల్యేన వివర్ధన్తాం చిన్తా నస్తవ శైశవే

కృష్ణా! మా పలుకులు నీ వైభవమును వర్ణించుటలో మధురములై వృద్ధి పొందు గాక! నిన్ను పొందవలెనను మా ఆలోచనలు నీ శైశవము నందు చాంచల్యముతో వృద్ధి పొందుగాక!

వ్యాఖ్యానము

“జయహో! లీలాశుకా! జయహో! నీ దృఢసంకల్పముకు నేను ప్రీతి చెందితిని. నీవు నన్ను దర్శించుట విఫలము కారాదు. నీవు ఏదైనా కోరికను కోరుకొనుము.” హాస్యాస్పదముగా ప్రశ్నను పదేపదే అడిగెను, దానితో

బిల్వమంగళుడు ప్రజ్ఞతో తన వాంఛిత లక్ష్యమును అర్థించెను.

పలుకులకు అతీతమైన నీ సౌందర్యమును, లీలలను, ఐశ్వర్యాదులను*(తవ వైభవే)* వర్ణించు మా పలుకులు మధురములై వృద్ధి పొందుగాక! మా పలుకులు విషయ మాధుర్యమును వర్ణింప సమర్థవంతములగు గాక! నిన్ను పొందవలెనను మా *'భావ'*ములు*(శైశవే)* చాంచల్యముతో వృద్ధి పొందుగాక! మేము అనర్హమైన దేహాలను కలిగి ఉన్నప్పటికినీ, నిన్ను పొందవలెనను ఉత్కంఠ పెంపొందుగాక! ఇది ఒక్కటే నేను ప్రార్థించు వరము.

(106)

యాని త్వచ్చరితామృతాని రసనాలేహ్యాని ధన్యాత్మనాం
యో వా శైశవచాపలవ్యతికరా రాధావరోధోన్ముఖాః
యా వా భావిత వేణుగీతగతయో లీలా ముఖామ్భోరుహే
ధారావాహికయా వహన్తు హృదయే తాన్యేవ తాన్యేవ మే

ధన్యాత్ములైన శుకాదుల నాలుకలకు లేహ్యములైన నీ చరితములు, శ్రీరాధను నిలువరించుటకు ఉన్ముఖములైన నీ శైశవ లీలలు, నీ ముఖపద్మము నుండి ఉత్పాదితములైన మురళీగానములు, నా మనస్సునందు నిరంతర ధారలై ప్రవహించుగాక!

వ్యాఖ్యానము

"నీకు వాక్చాతుర్యము సహజము. నీవు నీ ప్రార్థనలో దేనినైనను విశేషించి కోరుకొనుము." అన్యులు కాకుండ మీ మధుర చరితామృతములైన రాసనృత్యము మరియు శ్రీరాధతో నికుంజ రాసలీలలు, నా హృదయములో ధారారూపములో *(ధారావాహిక)* ప్రవహించనిమ్ము గాక! ఆ లీలలు ఏ విధముగా వివరింపబడెను? అవి శుకదేవ మరియు ఇతర ధన్యాత్ములచే*(ధాన్యాత్మనాం)* ఆస్వాదింపబడెను. రెండవ పంక్తిలోని *'వా'* అనే పదముకు అర్థము 'మరియు' ఆ నీ కైశోర వయస్సులో నీ చాపల్యత వర్ణనలు నా హృదయములో ప్రవహించు గాక! అవి ఏ విధముగా వర్ణింపబడెను? శ్రీరాధ పువ్వులు కోసేందుకు నడిచి వెళ్ళుదారిలో లేదా దాన్‌ఘాట్‌లో ఆమెను నిరోధించుటకు శ్రీకృష్ణుడు ఎల్లప్పుడు ఉత్సుకతతో*(ఉన్ముఖ)* ఉండును. నీ ముఖపద్మములోని లీలలు – ప్రేమమత్తును వెదజల్లే నీ మందస్మితముల విశేష వ్యక్తీకరణలు నా హృదయములో ప్రవహించు గాక! అవి ఏ విధముగా వర్ణింప బడెను? అవి వేణుగానముల యొక్క స్వరభేదాలను ఉత్పన్నము చేయును లేక

అవి మీ మాధుర్యముతో*(భవితః)* మిశ్రితమైన వేణుగానముల యొక్క నూతన నవల గతులను ఉత్పన్నము చేయును.

(107)

భక్తిస్త్వయి స్థిరతరా భగవన్ యది స్యా-
ద్దైవేన నః ఫలతి దివ్యకిశోరమూర్తిః
ముక్తిః స్వయం ముకులితాంజలిః సేవతేఽ స్మాన్
ధర్మార్థకామగతయః సమయప్రతీక్షాః

ప్రభు! నీ యందు సుస్థిరమైన భక్తి ఉన్నచో, అదృష్టము చేత నీ దివ్యకిశోరమూర్తి మాకు దర్శనమిచ్చును. ముక్తిదేవి చేతులు జోడించి మమ్ము సేవించును. ధర్మార్థకామములు మా సేవకొరకై ఎదురుచూచును.

వ్యాఖ్యానము

"జీవితముకు సంబంధించిన నాలుగు పురుషార్థాలను, ఐదవ పురుషార్థము ప్రేమ మరియు సాక్షాత్తుగా నన్ను సాధించుటను కూడ తిరస్కరిస్తూ, ఎందుకు నా లీలాదర్శనము కొరకు ప్రార్థిస్తుంటివి?" బిల్వమంగళుడు తన భక్తిసిద్ధాంతమును సమర్థిస్తూ తన చాతుర్యపు ప్రజ్ఞతో పలికెను, హే భగవన్! సర్వజ్ఞా! నీ పట్ల ప్రేమభక్తి లక్షణముతో, ప్రత్యక్ష లీలలతో నిన్ను పొందగల భక్తి సుస్థిరమైనచో, దివ్యకిశోరమూర్తి*(దైవేన)* అదృష్టము చేత సహజముగానే ప్రాప్తింపబడును. 'ముక్తి, *ముకులితాంజలి'* తో స్వయంగా నన్ను సేవించును. అట్లే ధర్మార్థకామములు కూడ నా వెనుక నిలుచుని, "ఆతడు ఎన్నడు నా వైపుకు చూచునా?" అంటూ సమయము కొరకు ప్రతీక్షిస్తుండును. అతడు "ఇది ఏమిటి? మిమ్ములను మీరు సమర్పించుకొనిన పిమ్మట, నీవు నన్ను వరములతో మోహింప చూస్తుంటివా?" అనే భావనను వ్యక్తపరిచెను.

(108)

జయ జయ జయ దేవ దేవ దేవ
త్రిభువనమఙ్గలదివ్యనామధేయ
జయ జయ జయ దేవ కృష్ణ - దేవ
శ్రవణమనోనయనామృతావతార

హే ప్రభు! నీకు జయమగు గాక! హే ప్రభు! నీకు జయమగు గాక! హే ప్రభు!

నీకు జయమగు గాక! నీ నామము దివ్యమైనది, ముల్లోకాలకు శుభమును చేకూర్చునది. హే ప్రభూ! శ్రీకృష్ణభగవన్! నీకు జయమగు గాక! జయమగు గాక! జయమగు గాక! నీవు కర్ణములకు, మనస్సులకు, నేత్రాలకు అమృతావతారమై ఉంటివి.

వ్యాఖ్యానము

"ఓ లీలాశుకా! నీ పలుకులను వినిన పిమ్మట, నీ వృందావన యాత్ర మంగళాచరణతో ఆరంభమై 95వ, శ్లోకముతో ముగిసి, నా కర్ణములకు అమృతము లయ్యెను. కనుక మరింత అధికముగా వినదలచి నేను నిన్ను ఉద్రేకపరిచితిని. నీవు మాత్రమే నా మాధుర్య వర్ణనను ఎరుగుదువు. కనుక నీ పలుకుల వర్ణనలు 'శ్రీ కృష్ణకర్ణామృతము' నామముతో పిలువబడుగాక!"

శ్రీకృష్ణుని మధురమైన, స్నేహముతో కూడిన వాక్యలను వినిన బిల్వమంగళుడు హర్షోద్వేగముకు గురయ్యెను. హే *దేవ జయ*, హే *దేవ జయ*, హే '*దేవ జయ*'. ఇది ఇట్లు మిక్కిలి ఆదరణ మరియు హర్షము చేత మూడుసార్లు పునరావృతమయ్యెను. త్రిభువనాలకు మంగళకరమైన మరియు దివ్యమైన(దివ్య) నామధేయము గల హే ప్రభు!

ఈ పంక్తుల యొక్క మరొక అర్థము ఈ క్రింది విధముగా కలదు, హే దేవ–దేవ–దేవ! మానవజాతిచే పూజింపబడు దేవతలను మొదట వాడబడిన 'దేవ' సూచించును. రెండవది, దేవతలచే పూజింపబడి భక్తులచే పూజింపబడుతున్న హే భగవన్! జయము*(జయ)*! అది ఈ విధముగా చెప్పబడెను, '*అనువ్రత యాత్ర సురాసురార్చితాః*' : 'వైకుంఠవాసులు పూర్తిగా భగవంతునికి అంకితులు. అంతేకాకుండ వారు దేవతలు, అసురులు మరియు భక్తులచే పూజింపబడుదురు (శ్రీమద్భాగవతము 2.9.10). "హే త్రిభువనమంగళా! జయము(జయ)! దివ్యానందమయా మరియు స్వస్వరూప నామధేయమా జయము!"

హే దేవ జయము, హే 'కృష్ణదేవ' జయము, శ్రవణ మనోనయనామృత వదవాతర ప్రకటనకు జయము!

(109)

తుభ్యం నిర్భరహర్షవర్షవివశావేశస్ఫుటావిర్భవద్–
భూయశ్చాపలభూషితేషు సుకృతాం భావేషు నిర్భాషిణే

శ్రీమద్గోకులమణ్డనాయ మనసాం వాచాం చ దూరే స్ఫురన్-
మాధుర్యైకమహార్ణవాయ మహసే కస్మైచిదస్మై నమః

ధ్యానమున హర్షపారవశ్యము చేత అధికమైన తమ చాంచల్యతను స్పష్టముగా తెలుపుతున్నట్టి పుణ్యవంతుల హృదయములలో ప్రకాశిస్తుండెను, గోకులముకు అలంకారమైనది, గొప్పది, వాక్కులకు మనస్సులకు అగోచరమైనది, అనిర్వచనీయమైనది అయిన మాధుర్యపుంజ రూపమైన నీకు నమస్కారము.

వ్యాఖ్యానము

శ్రీకృష్ణుని యొక్క అతిశయమైన మాధుర్యానుభూతి అతిశయానంద ఉన్మత్తత చేత బిల్వమంగళుడు శ్రీకృష్ణుడిని వర్ణింపదలచినను అట్లు చేయలేకుండెను. అతడు కేవలము నమస్సులను అందించెను, ఇది అతని పలుకుల ముగింపును సూచించును. హాస్యము కొరకు తనతో వాదించు శ్రీకృష్ణునితో వాదిస్తూ పలుకును. అనిర్వచనీయమైన*(కస్మైచిత్)* మాధుర్య రూపముకు*(మహసే)* నా నమస్కారము.

"ఆ మాధుర్యమును వర్ణించుము. నేను వినదలచితిని." వర్ణనాతీతము, మాధుర్యపు మహాసాగరముకు నమస్కారము.

"ఇది వర్ణనాతీతమైనచో, నీ మనస్సును వినియోగించి, మాధుర్యమును గూర్చి యోచించుము." అది కూడ మనస్సుకు అతీతమైనది. ఆ మాధుర్యము వాక్కులు మరియు భావనల ద్వారా ప్రకటింపబడదు.

"మాధుర్యము వాక్కులతోనో, మనస్సుతోనో గ్రహింపబడనందున, అది ఎవరి చేత అనుభవింపబడదు." ఆ భావావేశితులైన*(భావేషు)* భావాక్రాన్తుల హృదయములో ఆ మాధుర్యము స్వయంగా*(నిర్భాషిణే)* ప్రకాశించు గుణమును కలిగి ఉండును. ఆ మాధుర్యము మీ కొరకు*(సుకృతాం)* విశేషప్రేమ కలిగిన వ్యక్తులకు చెందినది. ఆ భావాలు ఏమిటి? ఆ భావాలు మీ తాత్కాలిక దర్శనముల చేత ఆవిర్భవించు అనేక ఆందోళనచే అలంకరింపబడి ఉండును, ఇది మీ ఆవిర్భావము కొరకు*(అవేశ)* ఉత్కంఠను కలిగించును. హర్షపు జల్లుల చేత ఆ భావాలు నియంత్రింపబడవు.

"ఏమైనను, నీవు నన్ను బ్రహ్మానందముగా పిలుచుట చేత, నన్ను నీవు నిరాకార బ్రహ్మముగా నిరూపింపదలచి వర్ణిస్తుంటివా?" లేదు, నీవు గోకులముకు ఆభూషణము*(మణ్డనాయ)*, నీవు మాధుర్యోజ్జ్వల మణివి. కనుక నేను నీకు మాత్రమే నమస్కరించెదను.

(110)

ఈశానదేవచరణభరణేన నీవీ-
దామోదరస్థిరయశః స్తవకోద్భవేన
లీలాశుకేన రచితం తవ కృష్ణదేవ
కర్ణామృతం వహతు కల్పశతాన్తరేఽ పి

శ్రీకృష్ణా! ఈశాన దేవుని (రాధారాణి యొక్క) చరణములే నాకు భూషణములు, ప్రేమధనమను ధామము చేత వశుడైన శ్రీకృష్ణుని యొక్క సుస్థిరమైన కీర్తి అను పూలగుత్తి నుండి ఉద్భవించిన లీలాశుకుడనే నాచేత రచింపబడిన ఈ 'శ్రీకృష్ణకర్ణామృతము' వందలాది కల్పములు నిరంతరము ప్రవహించుగాక!

వ్యాఖ్యానము

"ఓ లీలాశుకా! నీ రచన, నా కర్ణములకు అమృతరూపముగా భాషించినందున, ఆప్యాయతతో నిన్ను సమీపిస్తుంటిని. ఏదైనా కోరికను కోరుకొనుము. నీకు ఇంకను ఏదైనా కోరిక మిగిలి ఉన్నదా?"

ఓ లీలాపురుషా! నీ సాక్షాద్దర్శనము చేత నేను పూర్తిగా సంతృప్తుడనైతిని. నేను ఇంక ఏమి ప్రార్థింపగలను? ఏమైనను, నాకిట్లు వరము నందించుము. పిమ్మట అతడు పలుకసాగెను.

హే కృష్ణదేవా! నీ కర్ణములకు అమృతము కలిగించు నా ఈ రచన, మీ పట్ల భక్తి కలిగిన రసిక జనచిత్తములలో వందలాది కల్పముల వరకు నిరంతరము ప్రవహించు గాక!

నన్ను నేను ఎట్లు వర్ణించుకోగలను? క్రీడలో నిమగ్నమైన *(దేవ)* దేవాదిదేవుని *(ఈశాన)* యొక్క పాదాలు నా శిరస్సు మరియు హృదయముకు ఆభరణములయ్యెను. *'ఈశాన'*కు శ్రీరాధా*(ఈశా)* యొక్క ప్రాణము*(ఆన)* అని కూడ అర్థము. లేక శ్రీరాధా*(ఈశా)* తన శ్రీముఖముకు*(ఆనన)* గర్వపడునని అర్థము. పద ప్రయోగముకు గల ఆవశ్యకత చేత *'ఆ'* అనే అక్షరము *'అభారణేన'* నుండి తొలగింపబడెను.

'నీవీ-దామోదర' అనగా 'కార్తీక మాసములో, ఆతని చేత నిరాశ చెందినట్టి శ్రీరాధ యొక్క కటిధామముతో ఉదరము బంధింపబడినట్టివాడు.' 'భవిష్య పురాణము'లో ఒక శ్లోకము ఇట్లు కలదు :

సంకేతావసరే చ్యుతే ప్రణయతః సంరబ్ధయా రాధయా
ప్రారభ్య భ్రుకుటీం హిరణ్యరశనాదామ్నా నిబద్ధోదరమ్
కార్తిక్యాం జననీకృతోత్సవవర ప్రస్తావనాపూర్వకం
చాటూని ప్రథయాన్తమాత్తపులకం ధ్యాయేమ దామోదరమ్

“శ్రీకృష్ణుడు తాను పంపిన సంకేతమును పాటింపనందున శ్రీరాధ కనుబొమ్మలను ముడివేసి, ఆతడిని బంధించి, తన బంగారు ధామముతో ఆతని ఉదరము చుట్టూ బంధించెను. శ్రీకృష్ణుడు తన జననీ కార్తీక ఉత్సవముకు వెళ్ళినందున రాలేక పోతినని తెలిపెను. చతురతతో పలుకుతున్నట్టి దామోదరుడిని రోమాంచితులమై ధ్యానించెదము.”

‘*నీవీ*’ అనగా ‘మూలధనము’ అని కూడ అర్థము. ఇది ‘*ప్రేమ*’ను సూచించును. కనుక ఈ వాక్యకు, “ప్రేమ అను సంపత్తితో ఉదరము చుట్టూ బంధింప బడినవాడు, లేక దామోదరుని కొరకు లేక శ్రీరాధ యొక్క కటిధామము చేత బంధింపబడిన దామోదరుని సుస్థిరమైన కీర్తి పూలగుత్తి నుండి నేను ఉత్పన్నమైతిని” అని అర్థము కావచ్చును. కొందరు ‘*ఈశాన*’ శివుడిని సూచించునని మరియు ‘*నీవీ–దామోదర*’ అనగా లీలాశుకుని తల్లిదండ్రుల నామాలను కూడ సూచింప వచ్చునని కొందరు చెబుతుందురు. ‘నా తల్లిదండ్రులు నీవీ మరియు దామోదరు లైనందున, నేను సుస్థిరమైన కీర్తి అను ఇపూలగుత్తిని తయారుజేసితిని’ అని కూడ అర్థము కావచ్చును.

(111)

ధన్యానాం సరసానులాపసరణీసౌరభ్యమభ్యస్యతాం
కర్ణానాం వివరేషు కామపి సుధావృష్టిం దుహానం ముహుః
వన్యానాం సుదృశాం మనోనయనయోర్మగ్నస్య దేవస్య నః
కర్ణానాం వచసాం విజృమ్భితమహో కృష్ణస్య కర్ణామృతమ్

రసవంతములైన సంభాషణల ప్రవాహముల యొక్క సౌగంధమును అనుభవించు చున్నట్టి భక్తుల కర్ణరంధ్రములలో అనిర్వచనీయమైన సుధావృష్టిని కురిపించునట్టిది, సులోచనలగు గోపికల మనోనేత్రాలలో ప్రవేశించునట్టిది, మా వాక్కులకు కర్ణములకు విలాసమైనట్టిది, శ్రీకృష్ణుని కర్ణములకు అమృతస్వరూపమైన ఈ ‘శ్రీ కృష్ణకర్ణామృత’ గ్రంథము ఎంతో అద్భుతమైనది!

వ్యాఖ్యానము

"ఆహా! దీని గుణముల చేత, మీరు సృష్టించిన ఈ రచన నా ప్రియమైన గోపికలు మరియు 'రస'తో నిండిన నా శుద్ధభక్తుల కొరకు కూడ కర్ణామృతములు." ఇంకను ఆలోచిస్తూ, "నా వాక్కులు కూడ ఇందుకు వినియోగపడు గాక!" మరియు అతని వాక్కులు అట్టి వ్యక్తులందరికినీ సంతృప్తిని కలిగించును, పిమ్మట బిల్వమంగళుడు హర్షముతో, విస్మయముతో పలుకసాగెను.

సకల కేలి కళలలో*(దేవస్య)* చతురుడైన రసిక శిరోమణి*(కృష్ణస్య)* కర్ణములకు నా వాక్కుల ప్రాకట్యము అమృతములు. ఇది నా భాగ్యము*(అహో)*.

"ఇది నిజమునకు ఆశ్చర్యకరమేమి కాదు, ఎందుకనగా ఇది కేవలము వియోగము మరియు సంయోగము చేత ఏర్పడిన ప్రలాప మరియు సంలాపాలతో కూడి ఉండును." ఏమైనను శ్రీకృష్ణుని నేత్రాలు సంయోగ సమయములో అందమైన గోపికలపై విలీనములై ఉండునట్లుగానే, వియోగ సమయములో ఆతని హృదయము వారిపై విలీనమై ఉండును. ప్రలాప సంలాపాల చేత ఆతని హృదయము మరియు ఇంద్రియాలు వారిపై విలీనమై ఉండును. ఆ స్త్రీలు వృందావనము*(వన్యానాం)* నుండి వచ్చినవారు, వారు లక్ష్మీదేవి కూడ ఆశించు యోగ్యతలను కలిగి ఉందురు.

అంతేకాకుండ, ఈ రచన నీ భక్తుల వాక్కుల పట్ల ప్రేమ కలిగిన నీకు మాత్రమే ఉచితములు కాకుండ, ఇది గోపికల కర్ణరంధ్రాలలో కూడ సుధావృష్టిని కురిపించును*(దుహానం)*. అది ఆశ్చర్యము! ఇది విరహము మరియు సంయోగ స్థితులను ప్రత్యక్షముగా ప్రకటించునందున, ఇది వారికి మాత్రమే కాదు, మీ భక్తులకు కూడ ఉచితములగును. ఇది విశేషముగా మీ ధన్యాత్ములైన భక్తుల *(ధాన్యానాం)* కర్ణరంధ్రాలలో సూధావృష్టిని కురిపించును. ఇది గొప్ప ఆశ్చర్యము.

"ఇది వారికి(ఒక్కసారైన వినుటకు) అనుకూలముగా ఉండగలదు, ఎందుకనగా వారు ఇదివరకు ఎన్నడును వినని మనోహరమైన భాషను వినగలుగుదురు." లేక, మీ 'మధుర–భక్తి–రస' సహితమైన సంభాషణలు *(అనులాప)* లహరీ ప్రవాహముల*(సరణీ)* సౌగంధమును అనుభవించు భక్తులను*(అభ్యస్యతామ్)* ఆస్వాదింపనీయుము. నీవు ఇదివరకు ప్రార్థింపమని కోరుట చేత నేను ఈ విధముగా అర్థిస్తుంటిని.

(112)

అనుగ్రహద్విగుణవిశాలలోచనై–
రనుస్మరన్ మృదుమురళీరవామృతైః

యతో యతః ప్రసరతి మే విలోచనం
తతస్తతః స్ఫురతు తవైవ వైభవమ్

శ్రీకృష్ణా! ఎక్కడెక్కడ నా దృష్టి ప్రసరించునో అక్కడక్కడ నీ వైభవము స్ఫురించు గాక! మృదు మురళీ రవామృతము చేత నీ అనుగ్రహము చేత రెండింతలుగా విశాలమైన నేత్రాలతో నీ ఈ వైభవమును నేనెల్లప్పుడు స్మరించుదును గాక!

వ్యాఖ్యానము

"ఓ లీలాశుకా! నీ వాక్కులు, నీ ప్రగాఢమైన, శుద్ధప్రేమతో ప్రకాశించుననేది సత్యము. నేను అట్టి అనురాగ మూల్యముతో విక్రయింపబడితిని. నేను నీకు వశుడనైతిని. కాని నీవు ఇపుడు వృందావనముకు విచ్చేసితివి. నీ ఈ ప్రస్తుత దేహముతో కూడ ఆస్వాదింపదగిన శ్రీ వృందావనములోని రాసక్రీడను దర్శించిన ఆనందమును కొంతకాలము ఆస్వాదించుము. పిమ్మట భవిష్యత్తులో, నీవు నా లీలల్లోకి ప్రవేశించెదవు." భగవానుడు అంతర్ధాన మయ్యేందుకు, అట్లు ఆ సమయమున బిల్వమంగళుడిని స్వాంతన పరిచెను.

శ్రీరాధతోపాటు శ్రీకృష్ణుడు కృపతో స్నేహపూర్వకముగా తన వైపునకు వీక్షించుటను చూచి, శ్రీకృష్ణుని దర్శన వియోగముకు కలత చెందుతూ, తన వేదనను జయించు ఉపాయము కొరకు దైన్యతతో ప్రార్థిస్తూ బిల్వమంగళుడు పలికెను. "హే దేవా! నీ మాధుర్యమును నిరంతరము స్మరించు*(అనుస్మరణ)* నా నేత్రాలు ఎక్కడెక్కడ ప్రసరించునో అక్కడక్కడ నీ సౌందర్యము, చతురత, లీలలతో పాటు*(వైభవము)*, నీ మృదుమురళీ రవామృతముల అనుగ్రహముతో రెండింతలు విశాలములైన నేత్రాలతో, నీ ఈ వైభవమును నేను సదా స్మరించెదను గాక!"

అక్ష్ణో రగ్రే సదా తిష్ఠ నయ వా మాం పదాన్తికమ్
ఇది దీనః కథం బ్రూయం నేత్రాగ్రేస్ఫురతాత్సదా

"నా నేత్రాల ఎదుట ఎల్లప్పుడు నిలిచి ఉండుము, లేదా నన్ను నీ పాదాల వద్దకు నడిపించుము." నా నేత్రాలతో నిన్ను ఎన్నడును దర్శింపని నా వంటి ధీనుడు, ఇలా ఎలా పలుకగలడు?

జయతాం సురతౌ పంగోర్మమ మన్దమతేర్గతీ
మత్సర్వస్వపదామ్భోజౌ రాధామదనమోహనౌ

"పరమ కరుణామయులైన శ్రీరాధామదనమోహనులకు జయము జయము! నేను

అవిటివాడను, మందమతినైనను వారే నాకు మార్గనిర్దేశకులు. వారి పాదపద్మములే నాకు సర్వస్వము.”

జయతి మధుర రాధాకృష్ణలీలారసోద్య-
న్నటనవిధిసుధాభిః సార్థసంజ్ఞామకార్షీత్
విషయవిషవిసంజ్ఞాం యో రసజ్ఞాం నటీం మే
సరసభజనలాస్యే సూత్రధారస్వరూపః

“శ్రీరాధ మరియు శ్రీకృష్ణుల మధురమైన లీలల్లోని ‘రస’ శాశ్వతముగా అద్భుతమై ఉండుగాక! మనోహరమైన నృత్యము మరియు ఆరాధన కొరకు రంగస్థల వేదికకు నిర్దేశకునిగా వ్యవహరిస్తూ, ఆ ‘రస’ యే నాకు రసజ్ఞానమును, స్పష్టమైన చేతనను కలిగి ఉన్నట్టి నటుడిగా చేసెను, దాని వివిధ మార్గాలలోని మాధుర్యము చేత నేను పూర్వము విషయ ఆనందముకు సంబంధించిన విషము చేత చేతనను కోల్పోతిని.”

అక్షుమ్నే పథి వేఽ న్ధస్య స్ఖలత్పాదగతేర్ముహుః
స్వకృపాయష్టిదానేన సన్తః సన్త్వవలమ్బనమ్
శ్రీరూపచరణాబ్జాలికృష్ణదాసేన వర్ణితా
కృష్ణకర్ణామృతస్యైషా టీకా సారంఙ్గరఙ్గదా

“నేను నూతన మార్గములో అంధుడను, నిరంతరము తడబడుతుంటిని. కనుక భక్తులు వారి కృపాయష్టిని ఉపయోగించి నాకు ఆలంబనముగా నిలుచుదురు గాక! ‘శ్రీకృష్ణకర్ణామృతము’పై ఈ వ్యాఖ్యానము ‘హంసలకు ఆనందమును చేకూర్చు వాడు’ (సారంగ రంగదా)గా పిలువబడునది, ఇది శ్రీరూప చరణామ్బుజముల వద్ద భృంగమైన ‘కృష్ణ-దాసు’ చేత రచింపబడెను.

శ్రీ కృష్ణదాస కవిరాజ గోస్వామి వారి ‘సారంగ-రంగదా’ వ్యాఖ్యానము
సమాప్తము

ఈ గ్రంథము విద్వాంసులు, భక్తులు, రసికులు అందరిచే ఆస్వాదింపదగినది. అందరికి కావల్సిన విషయములు ఇందులో కలవు. ఈ గ్రంథమును ఐదువందల సంవత్సరాల క్రితము దక్షిణ భారతదేశములోని ఒక మందిరములో కొందరు భక్తులు పఠిస్తుండగా వినిన శ్రీ చైతన్య మహాప్రభువు ఆనందభరితులై, దానిని సేకరించి పూరీ జగన్నాథ క్షేత్రముకు తీసుకువెళ్ళి అక్కడి భక్తులకు వితరణ చేసిరి.



భక్తివేదాంత బుక్ ట్రస్ట్